సాహితీ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM SRIKAKULAM, VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM
25-11-2022 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 295, పేజీలు : 10+6 వెల : 6.50

## చిరంజీవిని అభినందించిన గవర్నర్
2లో

## కోర్టు పత్రాల చోరీ కేసు సిబిఐకి




మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు మార్కెట్‌లోని సంక్షోభాలకు లోబడి ఉంటాయి, స్కీముకి సంబంధించిన అన్ని డాక్యుమెంట్స్‌నీ జాగ్రత్తగా చదవండి.

# ఇసి గోయల్ నియామకం తీరు సరైనదేనా?



## కేంద్రాన్ని మళ్లీ ప్రశ్నించిన సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ, నవంబరు 24:** కేంద్ర ప్రభుత్వం ఎన్నికల కమిషనర్ల నియామకంలో వ్యవహరిస్తున్న తీరుపై రెండు రోజులుగా నిప్పులు చెరుగుతున్న సుప్రీం కోర్టు గురువారం మరోసారి అదేస్థాయిలో స్పందించింది. కేంద్ర ఎన్నికల కమిషనర్‌గా అరుణ్ గోయల్‌ను నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తప్పుబట్టింది. కేంద్ర ఎన్నికల కమిషనర్‌గా అరుణ్ గోయల్‌ను మెరుపు వేగంతో నియమించాల్సిన అవసరం ఏమొచ్చిందని సుప్రీంకోర్టు కేంద్రాన్ని నిలదీసింది.
ఎన్నికల కమిషనర్ల స్వతంత్ర ప్రతిపత్తిని విచారణ జరుపుతున్న ఐదుగురు న్యాయమూర్తుల సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం వరుసగా మూడవ రోజు ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఈ నేపథ్యంలోనే ఎన్నికల కమిషనర్‌గా మాజీ ఐఎఎస్ అధికారి అరుణ్ గోయల్ నియామకానికి సంబంధించిన ఫైల్లను తమ ముందు ఉంచాలని బుధవారం ఆదేశాలు ఇచ్చింది. దీంతో కేంద్రం గురువారం సదరు ఫైళ్లను సుప్రీంకోర్టుకు అందించింది. ఎన్నికల కమిషనర్ నియామకం కోసం షార్ట్ లిస్ట్ చేసిన నలుగురిలో ఒకరిని న్యాయమంత్రి ఎంపిక చేస్తారని, మే 15వ తేదీ నుంచి కేంద్ర ఎన్నికల కమిషనర్ పోస్టు ఖాళీగా ఉందని, నాటి నుంచి నవంబరు 18వ తేదీ వరకు ఏం జరిగిందో చెప్పాలని రాజ్యాంగ ధర్మాసనం ఏజీని నిలదీసింది. కానీ ఈ నెల 18న అరుణ్ గోయల్ పేరుపై ప్రతిపాదన రాగానే అదే రోజు కేంద్రం ఆమోదించాల్సిన అవసరం ఏమొచ్చిందని కేంద్రాన్ని సుప్రీంకోర్టు సూటిగా ప్రశ్నించింది. ప్రధాన మంత్రి కూడా అదే రోజు ఈప్రతిపాదనకు ఆమోదం తెలపడాన్నీ తప్పు బట్టింది. తాము కేంద్రంతో ఘర్షణ కోరుకోవడం లేదని కానీ ఇదంతా తప్పని అనిపించడం లేదా అని సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. ఈ సందర్భంగాతాము గోయల్ అర్హతల గురించి ప్రశ్నించడంలేదని, కేవలం ఆయన నియామకం జరిగిన తీరుపైనే అభ్యంతరాలు ≫2

## గుజరాత్ మొదటిదశ ఎన్నికల్లో 21% నేర చరితులే
5లో

# సకాలంలో 'జగనన్న ఇళ్లు'

- ఈ ఆర్థికవత్సరంలో రూ. 5655 కోట్ల వ్యయం
- గృహ నిర్మాణం, టిడ్కో ఇళ్లపై సిఎం జగన్ సమీక్ష
- మొదటివిడతలో 1,10,672 మంది లబ్దిదారులకు అప్పగింత
- వ్యర్థ జలాల శుద్ధికోసం ట్రీట్‌మెంట్ ప్లాంట్లు



**విజయవాడ,నవంబరు24,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో జగనన్న ఇళ్ళ నిర్మాణం మరింత వేగవంతగా, మంచి నాణ్యత్తో జరగాలని ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ఇప్పటి వరకు ఈ ఇళ్ళ నిర్మాణానికి రూ.5,655 కోట్లును ఈ ఆర్థిక సంవత్సరంలో వ్యయం చేసామన్నారు.మనం ఇస్తామన్న నిర్దిష్ట వ్యవధిలో లబ్దిదారులకు ఇళ్ళను అందించాలన్నారు. ఇళ్లులేని వారందరికి ఇళ్లు ఇవ్వడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ఈ ఆర్థిక సంవత్సరంలో మనం అనుకున్నట్లుగానే మొదటి ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు. గృహనిర్మాణ శాఖపై సిఎం జగన్ తన వ్యక్తిగత కార్యాలయంలో గురువారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. టిడ్కో ఇళ్ల నిర్మాణం గురించి ఆయన అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా సీఎం జగన్మోహన రెడ్డి మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణంపై అధికారులు నిరంతరం పర్యవేక్షణను నిర్వహించాలన్నారు. లే అవుటుల్లో పర్యటన సందర్భంగా వెళ్లిన అధికారులు ఇళ్ళ నిర్మాణంపై ప్రగతిని సమీక్షించాలన్నారు. ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని సిఎం జగన్ అభిప్రాయ పడ్డారు.ఇళ్ళ నిర్మాణం అనుకున్న సమయానికి పూర్తి చేస్తేనే లబ్దిదారులకు మనమీద నమ్మకం కలుగుతుందన్నారు.ప్రతి ఇంటికి మంచి నీటి సదుపాయం, విద్యుత్తు. మురుగునీటి పారుదల అనుకూలత ఉండాలన్నారు.ఆప్షన్-3ని ఎంపిక చేసుకున్న లబ్దిదారులు ఇళ్ళ నిర్మాణంపై దృష్టి పెట్టాలన్నారు. వారికి లేఅవుట్లు వారిగా ప్రాధాన్యత పరంగా పనులు గుర్తించి. అనుకున్న సమయానికి ఆ పని పూర్తయ్యేలా చూడాలన్నారు.దీని వల్ల ఇళ్ళ నిర్మాణంలో చెప్పుకోగదగ్గ ప్రగతి కనిపిస్తోందన్నారు. ఇళ్ల నిర్మాణం నాణ్యతలో ఎలాంటి రాజీ వద్దు అన్నారు. ప్రతి దశలోను నాణ్యతా నిర్ధారణ పరీక్షలు జరగాలన్నారు. ఇళ్ల నిర్మాణంలో క్వాలిటీని నిరంతరం పాటించడానికి ఎస్ఎస్‌పీలను అందుబాటులో ఉంచాలన్నారు. గ్రామ సచివాలయాల్లో ఉన్న ఇంజినీరింగ్ అసిస్టెంట్ సేవలను విస్తృతంగా వాడుకోవాలన్నారు.
ఇళ్ల నిర్మాణంలో క్వాలిటీ ప్రమాణాలు పాటించే విషయంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్ భాగస్వామ్యం తీసుకోవాలన్నారు. ఇళ్ళు పూర్తయ్యే సరికి మూడు రకాల మౌలిక సదుపాయాలు ఉండాలన్నారు. విద్యుత్తు, మంచినీరు, డ్రైనేజీ సదుపాయాలు తప్పని సరిగా ఉండాలన్నారు.మిగిలిన మౌలిక సదుపాయాలను వృద్ధి చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు.ఈ పనులకు సంబంధించి ఇప్పటికే డీపీఆర్‌ల సిద్ధం అయ్యాయని సమావేశంలో అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.రాష్ట్రంలో ఎట్టి పరిస్ధితుల్లో డిసెంబర్ కల్లా 1,10,672 మంది మొదటి విడుత లబ్దిదారులకు టిడ్కో ఇళ్ళు అప్పగిస్తామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పునరుద్ఘాటించారు.
ఇప్పటికే 40,576 మంది లబ్దిదారులకు టిడ్కో ఇళ్ళను అప్పగించినట్లు వివరించారు.వచ్చే ఏడాది మార్చి నాటికి మరో విడుత టిడ్కో ఇళ్ళను 1,10,968మందికి అప్పగిస్తామన్నారు,మొదటి విడుతలో ఇళ్ళను అందించిన వారికి రిజిస్ట్రేషన్ దాదాపు పూర్తయిందన్నారు. పూర్తి మౌలిక సదుపాయాలతో టిడ్కో ఇళ్లను అందించాలని,రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.పేదలకు ఇళ్ళ నిర్మాణంలో ఎటువంటి అవినీతికి.అవకతవకలకు తావులేకుండా పనులు వేగవంతంగా జరగాలన్నారు. టిడ్కో ఇళ్ళ నిర్వహణ బాగుండాలన్నారు.టిడ్కో ఇళ్ళను పట్టించుకోకపోతే మురికివాడలుగా మారే అవకాశం ఉందన్నారు. అందువలన ఏరకంగా ఇళ్ళను నిర్వహించుకోవాలన్న దానిపై అసోసియేషన్లకు బాసటగా నిలవాలన్నారు.ఈ విషయంలో అధికారుల పూర్తి దృష్టి పెట్టాలన్నారు.అలసత్వం వహిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యమంత్రి జగన్ ఈ అంశంపై అధికారులతో మాట్లాడుతూ విశాఖలో పట్టాలు పంపిణీ పూర్తికాగానే, వాటికి సంబంధించిన ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభం అవుతాయన్న అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు.దాదాపు 63 లే అవుట్లలో ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం సమాయత్తమవుతున్నట్లు వివరించారు.
విశాఖలో ఇచ్చిన 1.24 లక్షల ఇళ్ళ నిర్మాణం ప్రారంభానికి సిద్ధమవుతున్నట్లు అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు.అక్టోబరు చివరి నాటికి ఈ ఇళ్ళ నిర్మాణాన్ని అధికారులు చెప్పినట్లుగా ప్రారంభించాలని సీఎం జగన్ ఆదేశించారు.అంతే కాకుండా వీటి నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. రాష్ట్రంలో పేదలకు ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి అవినీతికి. అవకతవకలకు తావులేకుండా పనులు వేగవంతంగా జరగాలని సీఎం వైఎస్ జగన్మోహన రెడ్డి స్పష్టం చేసారు.ల్యాండ్ సర్వేని పూర్తి చేయడానికి తగినంత సాంకేతిక పరికరాలను సమకూర్చుకోవాలన్నారు.సర్వేకు సంబంధించి డేటా భద్రతపైనా తగిన చర్యలు తీసుకో ≫2

# 26 జిల్లాలకు వైఎస్సార్సీ సారథులు

- పార్టీ అనుబంధ విభాగాల కోఆర్డినేటర్‌గా చెవిరెడ్డి
- రీజనల్ కోఆర్డినేటర్ల నియామకం


చెవిరెడ్డి భాస్కరరెడ్డి


చెరుకువాడ శ్రీరంగనాథరాజు


పేర్ని నాని


ఆళ్ల నాని


వెల్లంపల్లి శ్రీనివాసరావు

**విజయవాడ, నవంబరు24, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని వివిధ జిల్లాల అధ్యక్షులు జాబితాను వైకాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటించింది. వారితోపాటుగా పార్టీ రీజనల్ కోఆర్డినేటర్లును ప్రకటించింది.ఈ జాబితాను అనుసరించి 26 జిల్లాలకు జిల్లాల వారిగా నియమితులైన పార్టీ అధ్యక్షుల వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాకుళం ధర్మాన కృష్ణదాస్, విజయనగరానికి మజ్జి శ్రీనివాస రావు, పార్వతీపురం మన్యం జిల్లాకు పరీక్షిత్‌రాజు, అల్లూరి సీతారామరాజుకు కోటగుళ్ల భాగ్యలక్ష్మి, విశాఖపట్టణానికి పంచకర్ల రమేష్,అనకాపల్లికి కరణం ధర్మశ్రీ.కాకినాడకు కురసాల కన్నబాబు, అంబేద్కర్ కోనసీమకు పొన్నాడ వెంకట సతీష్ కుమార్, తూర్పుగోదావరి జిల్లాకు జక్కంపూడి రాజా, పశ్చిమగోదావరి జిల్లాకు చెరుకువాడ శ్రీరంగనాథరాజు,ఏలూరుకు ఆళ్ళనాని, కృష్ణాకు పేర్ని నాని,ఎన్టీఆర్ విజయవాడ జిల్లాకు వెల్లంపల్లి శ్రీనివాసరావు,గుంటూరు జిల్లాకు డొక్కా మాణిక్య వర ప్రసాద్, బాపట్లకు మోపిదేవి వెంకటరమణ, పల్నాడుకు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ప్రకాశం జంకె వెంకటరెడ్డి, నెల్లూరుకు ≫2



# హైకోర్టు జడ్జిల బదలీకి సిఫారసు

## ఎపి, తెలంగాణ, తమిళనాడు నుంచి న్యాయమూర్తుల మార్పులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 24:** దేశంలోని పలు హైకోర్టుల జడ్జీలను బదిలీ చేయాలని సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది. ఈ మేరకు ఎపి, తెలంగాణ,తమిళనాడు హైకోర్టులకు చెందిన ఏడుగురు జడ్జీలను బదిలీ చేయాలని సుప్రీంకోర్టు కొలీజియం గురువారం నాడు సిఫారసు చేసింది. తెలంగాణ హైకోర్టు నుంచి న్యాయమూర్తి జస్టిస్ కన్నెగంటి లలితను కర్ణాటక హైకోర్టుకు, తెలంగాణ హైకోర్టుకు చెందిన మరో జడ్జీ జస్టిస్ నాగార్జున్‌ను మద్రాసు హైకోర్టుకు, మరో జడ్జీ జస్టిస్ ఎ.అభిషేక్‌రెడ్డిని పట్నా హైకోర్టుకు బదిలీ చేయాలని సిఫార్సు చేసింది. ఏపీ హైకోర్టు నుంచి న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్‌ను మద్రాసు హైకోర్టుకు, ఏపీ హైకోర్టుకు చెందిన మరో జడ్జీ జస్టిస్ ≫2

# 'వసంత', రమేష్‌ల రగడకు తెర



## రాజీ కుదిర్చిన సజ్జల

**విజయవాడ,నవంబరు24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న మైలవరం నియోజకవర్గంలో సిటింగ్ వైకాంగ్రెస్ ఎంఎల్ఎ వసంత కృష్ణ ప్రసాద్, మంత్రి పెడన ఎంఎల్ఏల నడుమ తలెత్తిన విభేదాలకు ఒక రకంగా తెరపడింది.ఈ ఇద్దరు నేతల వైఖరిపై సీఎం జగన్ తీవ్ర అసహనం వ్యక్తం చేసిన నేపథ్యంలో కృష్ణప్రసాద్, జోగి రమేష్‌లను వైకాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి విడివిడిగా పిలిపించి మాట్లాడారు.కెపి కొన్నిఅంశాల్లో సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు.2018 పార్టీ అభ్యర్థిగా టిడిపికి చెందిన దేవినేని ఉమాపై కృష్ణప్రసాద్ గెలిచారు.తెలుగుదేశం పార్టీ కచ్చితంగా మేజార్టీని ఇచ్చే స్థానాల్లో కెపిమంచి మేజార్టీ సాధించారు. టీడీపీకి సంప్రదాయకఓటును వసంత కొల్లగొట్టారు. ఆయన నానయనమ్మ పుట్టిన ఊరు నియోజకవర్గంలో ఉండటం, విస్తారంగా నియోజకవర్గంలో ఉన్న బంధుత్వం కలిసి వచ్చాయి.
జగన్ ప్రభంజనం కుడా ఆయనను 10వేలకుపైగానే ఓట్ల మేజార్టీతో గెలిచారు.ఇదే నియోజకవర్గంకు చెందిన జోగి రమేష్ అప్పటికి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభానుల సహకారంతో పెడన నుంచి పోటీ చేసి గెలుపొందారు. అయితే 2014లో ఆయన పట్టుబట్టి మరి మైల వరంలో పోటీ చేసి, దేవినేని ఉమాతో ఓడిపో యారు. ఆయన 2019లో పెడన నుంచి గెలిచారు. రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం సంపాదించారు. కొద్ది నెలలుగా ఆయన మైలవరం నుంచి పోటీ చేస్తారనే ప్రచారం జరుగుతుంది.అందుకు అనుగుణంగా ఆయన క్యాడర్ హంగామా చేస్తోంది. ఈ పరిణామం తనకు ఇబ్బందిగా ఉందని వసంత కృష్ణ ప్రసాద్ అదిష్టానానికి తెలుపుతున్నారు. నియోజకవర్గంలో ఆయన మంచి పట్టునే సాధించారు. మూడు రాజధానుల పరిణా ≫2

# 14 మంది పింఛనుదారులకు రూ. 4 లక్షల జరిమానా

## ఇప్పటం కేసులో పిటిషనర్లకు హైకోర్టు చురకలు

**విజయవాడ,నవంబరు24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయం వివాదాలకు దారి తీసిన ఇప్పటంలో నిర్మాణాలను అక్రమంగా కూల్చి వేసారనే అభియోగ ఘటనలో పిటిషనుదారులకు ఏపీ హైకోర్టులో చెదు అనుభవం ఎదురయింది. ఇప్పటం గ్రామంలో అక్రమ నిర్మాణాల తొలిగించారంటూ హైకోర్టుకు వెళ్ళిన 14 మంది పిటిషనర్లు ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున హైకోర్టు జరిమానా విధించింది.కోర్టును తప్పుదోవ పట్టించినందుకు 14 మందికి 14 జరిమానాను కోర్టు విధించింది. అయితే తమకు ఎటువంటి నోటీసులు ఇవ్వలేదని కోర్టుకు అబద్దం చెప్పి పిటిషనర్లు స్టే తెచ్చుకున్నారు.ఈ కేసును విచారిస్తున్న సంద ర్భంలో హైకోర్టుకు పిటి షన్ తరపు న్యాయవాది అక్రమణల కూల్చివేతకు సంబంధించి ముందస్తు నోటీసులు ఇచ్చినట్లు న్యాయస్థానం ఎదుట అంగీకరించారు.షోకాజ్ నోటీసులు ఇచ్చినప్పటికి ఇవ్వలేదంటూ కోర్టుకువచ్చి కూల్చివేతపై పిటిషన్ దారులు స్టేపొందారు. వారిలా చేయడంపై హైకోర్టు తీవ్ర అసహనం వ్యక్తంచేసింది. ఈ కేసులో క్రిమినల్ కోర్టుధిక్కరణ కింద ఎందుకు తీసుకోరాదో వివరించాలని పిటిషనర్లును ఆదేశించారు. 14మంది పిటిషన్లు తమ ఎదుట హాజరు కావాలని హైకోర్టు ఆదేశించింది.

# కళాకారులకు ఇతోధిక ప్రోత్సాహం

## జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాలలో మంత్రి రోజా

## జోనల్‌స్థాయి పోటీలు ప్రారంభం


గురువారం గుంటూరులో జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాలు జోనల్‌స్థాయి పోటీలను జ్యోతివెలిగించి ప్రారంభించిన మంత్రి రోజా. చిత్రంలో మంత్రి అంబటి , ఎమ్మెల్సీలు తదితరులు

**గుంటూరు, నవంబరు24, ప్రభాతవార్త ప్రతినిధి:** కళామతల్లి ముద్దుబిడ్డలకు సరైన గుర్తింపు కల్పించటం కోసమే జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాలు ద్వారా ఒక గొప్ప వేదికను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేశారని రాష్ట్రపర్యాటక, యువజన సర్వీసులు, క్రీడలు, సాంస్కృతి శాఖ మంత్రి ఆర్‌కె రోజా అన్నారు. గురువారం శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాలు జోనల్‌స్థాయి పోటీల ప్రారంభ సభను మంత్రులు రోజా, అంబటి రాంబాబు, రాష్ట్ర సాంస్కృతిక శాఖ చైర్‌పర్సన్ వంగపండు ఉషా, గుంటూరుజిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, తదితరులు జ్యోతిప్రజ్వలన చేసిప్రారంభించారు. మంత్రి రోజా మాట్లాడుతూ, గుంటూరు జిల్లాకు చెందిన బుర్రిపాలెం బుల్లోడు, అందాల నటుడు సూపర్‌స్టార్‌కృష్ణ, కళారంగం నుంచి రాజకీయాల్లోకి వచ్చి రాష్ట్రానికి సిఎంగా సేవలందించిన ఎన్టీఆర్ పుట్టిన ఎన్టీఆర్ జిల్లాకు చెందిన కళాకారులు జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాల్లో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో కళాకారుల వివరాలు నమోదు కోసం పోటీలో పాల్గొంటున్న కళాకారులందరూ వారి వివరాలను నమోదుచేసుకోవాలన్నారు. దీని ప్రకారం కళాకారులకు సంక్షేమ పథకాలు అమలు చేయటంతో పాటు జాతీయ, అంతర్జాతీయ ≫2



గురువారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన ప్రి-బడ్జెట్ సమావేశం దృశ్యం

# నెల్లూరు కోర్టులో పత్రాలు చోరీ కేసును
# సిబిఐకి అప్పగించిన హైకోర్టు

**విజయవాడ,నవంబర్24,ప్రభాతవార్తప్రతినిధి:** నెల్లూరు కోర్టులో పత్రాలు చోరీ కేసు విషయంలో ఏపీ హైకోర్టు కీలక నిర్ణయం తీసుకొంది. కేసును సిబిఐకి అప్పగిస్తూ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ పికె మిశ్రా ఆదేశాలు జారీ చేసారు.ఈ కేసులో రాష్ట్ర పోలీసుల దర్యాప్తు సరైన దిశలో జరగడంలేదని నెల్లూరు జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి (పీడెజె) హైకోర్టు నివేదికను సమర్పించారు. స్వతంత్ర దర్యాప్తు సంస్థతో విచారణ చేస్తేనే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ఆయన హైకోర్టుకు తన నివేదికలో వివరించారు.ఈ నివేదిక ఆధారంగా హైకోర్టు సుమోటో పిల్‌గా పరిగణించింది. విచారణను చేపట్టింది.కేసును సిబిఐకి అప్పగించినా తమకు ఎటువంటి అభ్యంతరం లేదని ఏపీ ప్రభుత్వ అడ్వకేట్ జనరల్ రామ్ ఇప్పటికే ఉన్నత న్యాయస్థానానికి తెలిపారు.

ఆ సందర్భంలో ఇప్పటి వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తిరిగి గురువారం మళ్లీ ఈ కేసు విచారణకు హైకోర్టు చేపట్టింది. చోరీ కేసును సీబీఐకి అప్పగిస్తూ నిర్ణయం తీసుకుంది. మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రధాన నిందితుడిగా ఉన్న పోర్జరీ, చీటింగ్, తప్పుడు పత్రాల సృష్టి కేసుకు సంబంధించిన ఆధారాలు ఈ ఏడాది ఏప్రిల్‌లో నెల్లూరు నాలుగో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నుంచి చోరీకి గురయ్యాయి.

# చిరంజీవిని అభినందించిన గవర్నర్

**విజయవాడ,నవంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఇండియన్ ఫిల్మ్ పర్సనాలిటీ ఆఫ్ ది ఇయర్ 2022 పురస్తారానికి ఎంపికైన చిరంజీవికి గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అభినందనలు తెలిపారు. అంతర్జాతీయ భారత చలనచిత్రోత్సవ కమిటీ మెగాస్టార్ చిరంజీవిని ఇండియన్ ఫిల్మ్ పర్సనాలిటీ ఆఫ్ ది ఇయర్ 2022 పురస్కారానికి ఎంపిక చేయడం పట్ల గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్ అభినందనలు తెలిపారు. గోవాలో ప్రారంభమైన 53వ అంతర్జాతీయ బారత చలనచిత్రోత్సవాల సందర్భంగా చిరంజీవికి ఈ అరుదైన గౌరవాన్ని ఇస్తున్నట్లు ప్రకటించారు. మెగాస్టార్‌గా అభిమానులతో పిలుపునందుకునే చిరంజీవి 150కి పైగా చిత్రాలలో తనదైన నటనతో అందరినీ అలరిస్తున్నారని, ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కేవలం నటునిగానే కాక, రక్తనిధి నిర్వహణతో పరోపకారిగా,కేంద్ర మంత్రిగా విభిన్న రూపాలలో సేవలందించారని ప్రస్తుతించారు. నాలుగు దశాబ్దాలుగా 150కి పైగా చలనచిత్రాలలో నటించి అద్భుతమైన రికార్డులను సొంతం ఏస్తున్న చిరంజీవి ఈ అవార్డుకు అర్హుడని గవర్నర్ పేర్కొన్నారు. చిరంజీవి భవిష్యత్తులో మరెన్నో అవార్డులు సాధించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాజ్‌భవన్ నుండి ఒక ప్రకటనను విడుదల చేసారు.

# 'జగనన్న ఇళ్లు'

≫ వాలన్నారు.దీనిపై అనుభవం ఉన్న వ్యక్తులు,సంస్థలతో మాట్లాడాలని అధికారులకు సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.ఈ మాసాంతానికి కల్లా కోర్టు కేసుల వివాదాల్లోని ఇళ్ళ పట్టాలపై స్పష్టత కోసం ప్రయత్నించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారుసమగ్ర భూసర్వే కోసం అత్యాధునిక టెక్నాలా జీతో రూపొందించిన డ్రోన్‌లను సరిగ్గా వినియోగించాలన్నారు. కాలనీల్లో అన్ని మౌలిక సదుపాయాలు కీలకంగా మురుగునీటి పారుదల వ్యవస్థ,మంచినీటి సదుపాయం.అందుబాటులో విద్యా,వైద్యవంటి సౌకర్యాలు అత్యావసరం ఏర్పాటు కావాలన్నారు.ఇటుకల తయారీ యూనిట్లు కాలనీలకు దగ్గరలో ఏర్పాటు చేయాలన్నారు. జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాల కోసం రూ.30,691కోట్లను వ్యయమవుతుందన్నారు,ఇందుకు అనుగుణంగా ప్రాథమిక అంచనాను వేయడం జరిగిందన్నారు,.మొత్తం కాలనీల సామాజిక రూపకల్పన కోసం రూ.33,406కోట్లు అంచనా అవుతుందన్నారు ఈ సమీక్షా సమావేశంలో గృహనిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్, పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, సీఎస్ సమీర్‌శర్మ, ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు,పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి, గృహనిర్మాణశాఖ ప్రత్యేక కార్యదర్శి రాహుల్ పాండే ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఇతోధిక ప్రోత్సాహం

≫ స్థాయిలో మన రాష్ట్ర సాంస్కృతిక, సంప్రదాయాలు ప్రతిభించేందుకు నిర్వహించే కార్యక్రమాల్లో వీరికి అవకాశం కల్పించటం జరుగుతుందన్నారు. మన ప్రాచీన సంస్కృతి సంప్రదాయ కళలనుభావితరాలకు అందించటమే లక్ష్యంగా ఒక కళాకారిణిగా కళాకారులకు అండగా ఉంటామన్నారు. సిఎం జగన్ పుట్టినరోజును పురస్కరించుకుని మొదటగా జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాలు రాయలసీమ జోనల్‌స్థాయి పోటీలు వెంకన్న పాదాల చెంత ప్రారంభించటం జరిగిందన్నారు. రాష్ట్రంలో కళలను ప్రోత్సహించటంలో భాగంగా సాంస్కృతిక శాఖ కూచిపూడి నాట్యం పితామహులు వెంపటి చినసత్యం పేరుతో రూ.5లక్షల పురస్కారం, రచయితలకు రెండు లక్షల నగదుబహుమతితో బోయిబీమన్న పురస్కారం అందిస్తున్నామన్నారు. విశాఖలో వంగపండు విగ్రహాన్ని ఆవిష్కరించటంతోపాటు వారి కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థికసాయం అందించామని, రెండు లక్షలతోప్రతి ఏటా నగదుపురస్కారాన్ని జాతీయ పతాక రూపశిల్పి పింగళివెంకయ్యకుటుంబానికి రూ.75 లక్షల నగదుసాయం అందించి గౌరవించటం జరిగిందన్నారు. సంక్షేమ పథకాల సామ్రాట్ అయిన సిఎం జగన్ కళాకారులకు అండగా నిలుస్తూ కళాకారుల పెన్షన్, అమ్మఒడి, ఆసరా, చేయూత వంటి పథకాలు అందిస్తున్నారని అన్నారు. జోనల్‌స్థాయి పోటీలకు సంబంధించి గుంటూరు, ప్రకాశం, బాపట్ల, పల్నాడు, ఎన్టీఆర్ కృష్ణాజిల్లాల కళాకారులకు గురు,శుక్రవారాలు పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నవంబర్ 29, 30, డిసెంబర్1న రాజమండ్రి, 7,8,9 తేదీల్లో విశాఖలో జోనల్ పోటీలు, ఫైనల్స్ 19, 20 విజయవాడలో నిర్వహిస్తున్నామని తెలిపారు.

పోటీల్లో పాల్గొన ప్రతి ఒక్కరికీ సర్టిఫికెట్లు అందించటంతోపాటు విజేతలకు నగదుబహుమతి అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మంత్రి అంబటి రాంబాబు, రాష్ట్ర సాంస్కృతి శాఖ చైర్మన్ వంగపండు ఉషా,ఎమ్మెల్సీ చీఫ్ విప్ డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ డొక్కా మాణిక్యవరప్రసాద్, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, కల్పలతారెడ్డి, బాపట్ల ఎంపి నందిగం సురేష్, గుంటూరు జిల్లాపరిషత్ చైర్‌పర్సన్‌హెనీ క్రిస్టీనా, గుంటూరు నగరపాలక సంస్థ మేయర్ కావటి మనోహర్‌నాయుడు, ఎమ్మెల్యేలు మహ్మద్ ముస్తఫా,మద్దాళి గిరిధర్ రావు, కిలారి వెంకట రోశయ్య, నంబూరు శంకరరావు,డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి ప్రసంగించారు.

కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర సృజనాత్మక సంస్కృతి సమితి సిఇఒ మల్లికార్జునరావు, రాష్ట్ర కృష్ణ బలిజ పూసల కార్పొరేషన్ చైర్‌పర్సన్ కోలా భవానీ, నగర పాలక సంస్థ డిప్యూట మేయర్లు సజీలా, బాలవజ్రబాబు, గుంటూరు, ప్రకాశం, బాపట్ల, పల్నాడు, ఎన్టీఆం‌ కృష్ణాజిల్లాలకు చెందిన కళాకారులు పాల్గొన్నారు.



గురువారం గోవాలో జరిగిన 'ఇఫి' చిత్రోత్సవాల్లో మీడియాతో మాట్లాడుతున్న తమిళ, హిందీ చిత్రాల దర్శకులు

# వైఎస్సార్సీ సారథులు

≫ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కర్నూలుకు బీవై రామయ్య, నంద్యాల కాటసాని రాంభూపాల్‌రెడ్డి, అనంతపురానికి పైలా నరసింహయ్య,శ్రీ సత్యసాయి జిల్లాకు మాలగుండ్ల శంకరనారాయణ,కడపకు కొట్టమద్ది సురేష్‌బాబు, అన్నమయ్యకు గడికోట శ్రీకాంత్‌రెడ్డి, చిత్తూరుకు కె.నారాయణస్వామి, తిరుపతికి నెదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి వైకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఉన్నారు. వైకాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల కోఆర్డినేటరుగా చెవిరెడ్డి భాస్కరరెడ్డి నియమితులయ్యారు. శ్రీకాకుళం, పార్వతీపుకం, అల్లూరి జిల్లాల కోఆర్డినేటరుగా బొత్స సత్యనారాయణ,విజయనగంం.విశాఖ, అనకాపల్లి జిల్లా కోఆర్డినేటర్‌గా వైవీ సుబ్బారెడ్డి, కాకినాడ,తూర్పుగోదావరి. అంబేద్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి,ఏలూరు జిల్లాల కోఆర్డినేటరుగా పిల్లిసుభాష్, మిథున్‌రెడ్డి. కృష్ణా,ఎన్టీఆర్, గుంటూరు జిల్లా కోఆర్డినేటర్లుగా మర్రి రాజశేఖర్, ఆళ్ల అయోధ్యా రామిరెడ్డి, పల్నాడు,బాపట్ల, ప్రకాశం జిల్లా కోఆర్డినేటర్లుగా బీద మస్తాన్‌రావు,భూమన కరుణాకర్‌రెడ్డి, నెల్లూరు,తిరుపతి,కడప జిల్లాల కోఆర్డినేటర్లుగా బాలినేని శ్రీనివాస్‌రెడ్డి, అన్నమయ్య, చిత్తూరు. అనంతపురం, సత్యసాయి జిల్లాల కోఆర్డినేటరుగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,కర్నూలు.నంద్యాల జిల్లాల కోఆర్డినేటర్లుగా ఆకేపాటి అమరనాథ్‌రెడ్డిలను వైకాంగ్రెస్ పార్టీ అదిష్టానం నియమించింది.

# బదలీకి సిఫారసు

≫ డి.రమేష్‌ను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేస్తూ సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. మద్రాస్ హైకోర్టు నుంచి న్యాయమూర్తి జస్టిస్ వి.ఎం.వేలుమణిని కోల్‌కత్తా హైకోర్టుకు, మరో జడ్జీ జస్టిస్ టి.రాజాను రాజస్తాన్ హైకోర్టుకు బదిలీ చేయాలని కొలీజియం పేర్కొంది. తెలంగాణ హైకోర్టు నుంచి జస్టిస్ అభిషేక్‌రెడ్డిని బదిలీ చేయొద్దని కోరుతూ హైకోర్టు లాయర్లు ధర్నాలు చేశారు, ఆందోళనలు చేపట్టారు. ఈ విషయంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని కూడా కలిసి వినతిపత్రం అందజేశారు. అయినప్పటికీ అభిషేక్‌రెడ్డి బదిలీ తప్పలేదు.

## వారం - వర్జ్యం

**25-11-2022 శుక్రవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, మార్గశిర మాసం, శుక్ల పక్షం, కార్తి అనూరాధ

విదియ రా.12-44; జ్యేష్ఠ రా.07-50

వర్జ్యం లేదు

రా.కా.ఉ.10-30-12.00

యమగండం మ.3-00 ల 4-30 వ

దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ

మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. దేశాంతర ప్రయాణం చేస్తారు.

**వృషభం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. సంయమనంతో ప్రవర్తిస్తారు.

**మిథునం:** నూతన వ్యక్తులతో పరిచయం ఏర్పడుతుంది. ఆకస్మిక ధన లాభం.

**కర్కాటకం:** దేవాలయాలు సందర్శిస్తారు. వృత్తి వ్యాపారస్తులకు యథాతథం.

**సింహం:** ఉద్యోగులకు పదోన్నతి/స్థాన చలనం. క్రయ-విక్రయాలు సామాన్యం.

**కన్య:** కుటుంబంలో కలతలకు ఆస్కారం. విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఫలిస్తాయి.

**తుల:** వ్యవసాయదారులకు బాగుంటుంది. వాక్చాతుర్యంతో ముఖ్యమైన పనులు పూర్తి.

**వృశ్చికం:** ప్రముఖులతో పరిచయం ఏర్పడుతుంది. ప్రయాణం లాభిస్తుంది.

**ధనుస్సు:** చిరకాల కోరిక తీరుతుంది. తాహతుకు మించిన రుణాలు చేస్తారు.

**మకరం:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. ప్రభుత్వ సంబంధమైన పనులు వాయిదా.

**కుంభం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది.

**మీనం:** శత్రువులు మిత్రులవుతారు. ఆర్థిక ఇబ్బందులను అధికమిస్తారు. గృహ ప్రాప్తి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:24/11/22

DAY - SINGAM SERIES Dr No:162
1st Prize Rs.100000/- 123685
2nd Prize Rs.7000/- 48205
3rd Prize Rs.3500/-
03347 25966 26182 49141 49721
70077 75143 89645 90236 96376
4th Prize Rs.200/-
0106 0714 2317 2942 5005 5018 5580
7667 9009 9349
5th Prize Rs.100/-
1435 2365 2638 3334 3965 4514 5936
6605 6839 8077
6th Prize Rs.50/-
0101 1544 3181 4594 6261 7615 9244
0120 1669 3203 4606 6315 7690 9351
0145 1683 3390 4811 6333 7719 9375
0286 1692 3463 4833 6430 7742 9530
0400 1828 3486 5039 6442 7885 9710
0437 1913 3599 5124 6732 8057 9779
0601 1933 3899 5289 6762 8378 9794
0684 2089 3987 5295 6870 8439 9843
0688 2226 3988 5341 7171 8708 9931
0824 2354 4121 5509 7295 8759 9965
0867 2460 4248 5738 7311 8954
0911 2660 4344 5884 7363 9007
0966 2712 4527 5900 7391 9041
1251 2900 4540 5902 7464 9065
1429 3089 4545 5921 7614 9088

DAY - KUIL SERIES Dr No:162
1st Prize Rs.100000/- 979169
2nd Prize Rs.7000/- 88481
3rd Prize Rs.3500/-
07138 11351 26747 43494 43958
44929 49095 89804 95786 98660
4th Prize Rs.200/-
1620 2794 2984 4307 4497 4674 4877
5827 6458 9521
5th Prize Rs.100/-
2474 4398 4427 6085 6142 7316 7528
8947 9006 9806
6th Prize Rs.50/-
0042 1497 3113 4742 5707 6913 8538
0120 1564 3137 4781 5751 7050 8624
0148 1595 3172 4814 5925 7084 8644
0215 2228 3215 4906 5929 7111 8676
0284 2230 3326 4925 5930 7197 9027
0561 2521 3560 5167 6046 7230 9136
0574 2533 3605 5261 6055 7448 9203
0681 2626 3806 5262 6258 7458 9547
0717 2639 3927 5314 6265 7901 9823
0808 2697 4011 5322 6321 7923 9890
0823 2778 4041 5334 6512 7975
0827 2841 4153 5388 6586 8031
1143 2991 4236 5422 6592 8099
1271 3055 4273 5503 6841 8429
1352 3082 4474 5516 6880 8487

ROSA DEER PLATINUM THURSDAY
DrawDate on:24/11/22

DAY - ROSA SERIES Dr No:162
1st Prize Rs.100000/- 963798
2nd Prize Rs.7000/- 90007
3rd Prize Rs.3500/-
12452 20492 38277 56335 72913
79025 81941 85118 89350 92174
4th Prize Rs.200/-
0304 1568 1732 3473 3561 4556 5476
6403 7460 8506
5th Prize Rs.100/-
0908 1995 2432 2848 3560 3589 3756
3884 8421 9282
6th Prize Rs.50/-
0060 1334 2771 4460 5940 7980 9090
0099 1337 2862 4500 6001 8140 9104
0105 1361 2903 4523 6080 8159 9190
0127 1383 3001 4591 6238 8224 9193
0137 1488 3328 4730 6503 8404 9294
0358 1658 3519 4785 6638 8416 9646
0437 1753 3547 4836 6651 8502 9771
0513 1827 3579 4847 6844 8505 9793
0687 2320 3605 4973 7472 8545 9849
0707 2382 3635 5303 7553 8570 9969
0803 2540 3688 5335 7622 8635
0857 2563 3943 5485 7634 8665
1088 2586 4103 5624 7659 8887
1105 2613 4152 5791 7689 8912
1244 2697 4346 5812 7694 9002

DAY - DEER SERIES Dr No:162
1st Prize Rs.100000/- 482321
2nd Prize Rs.7000/- 01216
3rd Prize Rs.3500/-
05288 05334 05899 07660 08088
10196 19849 37850 51260 97875
4th Prize Rs.200/-
0534 1566 3896 4019 4854 5450 6073
6608 8466 9109
5th Prize Rs.100/-
0662 0836 1747 2243 3453 3781 4566
4877 4985 7265
6th Prize Rs.50/-
0129 1570 2916 4418 5775 7200 8462
0222 1771 2934 4431 5816 7287 8820
0289 1794 3047 4463 5873 7414 8931
0305 1878 3116 4657 5944 7427 9301
0615 1984 3146 4808 6019 7587 9391
0627 2064 3174 4954 6034 7590 9505
0655 2182 3412 5063 6113 7604 9721
0858 2187 3536 5359 6389 7677 9758
0923 2249 3566 5411 6445 7770 9850
0930 2330 3653 5506 6570 7833 9981
0947 2394 3725 5567 6573 7943
1001 2470 3771 5592 6576 8040
1100 2661 4132 5599 6814 8263
1164 2689 4249 5600 6833 8269
1407 2909 4342 5720 7023 8326

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:24/11/22

DAY - THANGAM SERIES Dr No:162
1st Prize Rs.100000/- 545247
2nd Prize Rs.7000/- 88087
3rd Prize Rs.3500/-
00283 01682 05425 17161 46696
58129 63491 64708 82258 92565
4th Prize Rs.200/-
1724 1776 2933 3073 3566 5101 5670
7296 7436 8951
5th Prize Rs.100/-
0403 0971 2530 2690 5889 6572 8437
8832 9443 9589
6th Prize Rs.50/-
0124 1564 3015 4692 6042 6889 8293
0134 1596 3327 4740 6063 7065 8397
0142 1859 3409 5068 6072 7068 8446
0198 1879 3484 5132 6079 7079 8469
0205 1937 3518 5150 6109 7184 8833
0546 1997 3533 5224 6151 7243 8988
0917 2165 3593 5334 6185 7446 9152
1015 2170 3646 5371 6385 7500 9530
1083 2197 3659 5392 6394 7722 9729
1111 2216 3727 5395 6395 7855 9972
1187 2300 3833 5458 6439 7912
1201 2337 3872 5630 6451 7950
1367 2511 4077 5673 6468 8133
1421 2629 4108 5810 6539 8252
1477 2995 4357 5842 6561 8276

DAY - VAIRAM SERIES Dr No:21
1st Prize Rs.50000/- 341862
2nd Prize Rs.7000/- 85930
3rd Prize Rs.3500/-
03910 04291 18569 34612 37122
37149 50935 56895 67281 69934
4th Prize Rs.200/-
0521 1351 1881 2553 3083 3956 4367
5386 5814 7905
5th Prize Rs.100/-
0150 2016 4928 5615 6051 7427 9062
9272 9421 9756
6th Prize Rs.50/-
0268 1430 2886 4545 6904 7786 9139
0322 1488 2899 4935 6930 7839 9151
0332 1540 2906 4951 6939 7958 9238
0548 1670 2950 5073 7077 8139 9254
0695 1750 3139 5162 7115 8180 9260
0769 1939 3302 5613 7124 8204 9316
1034 1948 3359 5614 7148 8462 9361
1049 2170 3457 6209 7203 8469 9446
1050 2267 3517 6341 7250 8473 9524
1224 2274 3579 6348 7267 8493 9682
1312 2415 3590 6585 7373 8709
1319 2567 3755 6646 7495 8844
1343 2580 3762 6680 7531 8847
1394 2614 3991 6881 7584 8895
1409 2846 4077 6887 7613 8910

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:24/11/22

DAY - NALLANERAM SERIES Dr No:162
1st Prize Rs.50000/- 347380
2nd Prize Rs.7000/- 93688
3rd Prize Rs.3500/-
03982 10042 20474 38046 40784
57896 60459 72519 73650 82819
4th Prize Rs.200/-
0149 2143 3648 4000 4235 5940 6156
7917 7995 9641
5th Prize Rs.100/-
0831 2021 3188 3655 4099 4376 4895
5619 5967 6714
6th Prize Rs.50/-
0164 1373 2675 4279 6131 7741 8920
0226 1471 2726 4368 6197 8051 8987
0297 1568 3011 4608 6256 8062 9093
0342 1963 3063 4683 6313 8176 9339
0392 2067 3303 4775 6369 8222 9417
0406 2088 3374 4855 6538 8347 9513
0457 2173 3421 4959 6660 8364 9744
0502 2205 3543 4999 6670 8383 9775
0512 2206 3610 5103 6800 8503 9837
0600 2303 3719 5245 6810 8506 9851
0992 2324 3850 5262 7061 8537
1195 2414 3909 5266 7189 8761
1210 2523 4036 5438 7459 8794
1225 2546 4068 5545 7611 8802
1246 2556 4232 6031 7709 8804

DAY - MANI SERIES Dr No:21
1st Prize Rs.50000/- 751964
2nd Prize Rs.7000/- 73142
3rd Prize Rs.3500/-
10443 30169 70305 73489 74583
88402 94131 95884 98384 99090
4th Prize Rs.200/-
0133 1764 2201 3177 3477 5810 6995
8617 8687 9269
5th Prize Rs.100/-
0125 3453 4579 4702 5460 5754 7765
8596 8899 9339
6th Prize Rs.50/-
0079 1641 3110 5366 6647 7884 9482
0092 1746 3204 5498 6765 7932 9513
0109 1748 3398 5618 6871 7991 9514
0128 1840 3567 5780 6887 7998 9521
0257 1908 3592 5796 6914 8006 9710
0316 2075 3607 5801 6924 8076 9767
0351 2206 3643 5866 7066 8124 9888
0438 2349 3736 5976 7195 8261 9928
0510 2460 3748 6222 7322 8738 9931
0848 2695 3795 6261 7354 8763 9956
0953 2769 3844 6330 7356 8873
1036 2871 4920 6335 7488 8879
1354 3037 4997 6414 7775 9234
1501 3054 5126 6473 7810 9342
1528 3059 5266 6503 7834 9446

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:24/11/22

DAY - KUMARAN SERIES Dr No:162
1st Prize Rs.50000/- 522835
2nd Prize Rs.7000/- 36878
3rd Prize Rs.3500/-
01744 04317 23892 26104 28916
44050 61162 85340 86358 93484
4th Prize Rs.200/-
0723 2832 3009 3635 3729 5345 5769
8319 8812 9036
5th Prize Rs.100/-
0656 2564 3305 3666 5109 6798 7285
7409 9473 9602
6th Prize Rs.50/-
0094 1245 2772 4376 5812 7026 8653
0119 1313 2817 4566 5930 7039 8739
0150 1487 3214 4572 6000 7283 8817
0153 1588 3224 4655 6020 7545 8910
0191 1612 3326 4690 6171 7712 9134
0199 1624 3488 4983 6188 8090 9432
0267 1721 3578 5040 6269 8199 9533
0454 1724 3603 5042 6327 8207 9891
0529 1767 3629 5248 6561 8219 9954
0591 1768 3642 5298 6630 8238 9998
0664 1913 3788 5355 6666 8489
0702 2178 4068 5604 6697 8515
0823 2182 4072 5630 6721 8539
0927 2390 4195 5656 6892 8581
1188 2496 4347 5749 6936 8600

DAY - VISHNU SERIES Dr No:162
1st Prize Rs.50000/- 937483
2nd Prize Rs.7000/- 53106
3rd Prize Rs.3500/-
02116 24493 30558 36695 53910
56304 58513 62183 80485 84009
4th Prize Rs.200/-
0071 2086 2718 3276 6370 8871 8936
9519 9664 9744
5th Prize Rs.100/-
5102 5547 6270 6422 6782 7802 8004
8549 8750 9543
6th Prize Rs.50/-
0044 1394 2442 4239 5739 7757 9295
0134 1452 2462 4317 6143 7785 9358
0246 1459 2535 4330 6237 7845 9389
0293 1475 2577 4554 6363 7853 9415
0392 1799 2658 4834 6451 8031 9417
0431 2012 2947 4910 6865 8076 9649
0702 2030 2959 5038 6892 8085 9699
0708 2135 3047 5136 6932 8173 9738
0727 2141 3151 5207 7186 8472 9759
0784 2161 3295 5320 7368 8558 9877
0790 2216 3438 5344 7524 8645
0912 2237 3848 5468 7567 8654
1027 2365 4024 5516 7604 8763
1277 2390 4127 5618 7704 8771
1296 2437 4234 5674 7725 9156

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:24/11/22

SWARNALAXMI SERIES Dr No:162
1st Prize Rs.50000/- 913219
2nd Prize Rs.7000/- 79126
3rd Prize Rs.3500/-
13627 24428 35246 46307 46845
57122 68427 79541 81786 92660
4th Prize Rs.200/-
0156 1073 2635 2704 3131 4644 7178
8398 8885 9442
5th Prize Rs.100/-
0323 0743 3741 4516 5145 5291 6762
7537 9120 9229
6th Prize Rs.50/-
0063 2484 3719 4657 6262 7409 8270
0137 2792 3804 4887 6277 7440 8307
0140 2865 3811 4936 6314 7492 8706
0370 2869 3876 5001 6319 7503 8876
0903 2921 4002 5017 6388 7560 8883
1199 2941 4075 5057 6466 7712 8953
1249 2989 4119 5080 6541 7898 9220
1366 3098 4371 5086 6588 7932 9458
1619 3144 4383 5151 6632 7948 9544
1905 3239 4396 5206 6732 7966 9660
1957 3253 4471 5509 6745 7994
1958 3375 4507 5649 6857 8109
2071 3377 4548 5935 7067 8166
2247 3449 4577 5975 7172 8225
2315 3566 4591 6000 7403 8262

DAY - LION SERIES Dr No:21
1st Prize Rs.50000/- 745432
2nd Prize Rs.7000/- 89142
3rd Prize Rs.3500/-
12300 23537 34480 45859 56438
67508 78219 89334 91107 91413
4th Prize Rs.200/-
0068 0356 1280 3719 3738 5963 6545
7207 9707 9925
5th Prize Rs.100/-
0166 0554 1152 2792 3009 4662 5187
6532 7928 9330
6th Prize Rs.50/-
0073 1983 2986 4884 6589 7761 8797
0081 1993 3002 5366 6616 7892 8807
0496 2114 3142 5389 6709 7908 8889
0500 2119 3293 5490 6762 8036 9029
0622 2193 3378 5560 6838 8056 9051
0648 2215 3430 5568 6845 8127 9114
0692 2287 3514 5569 6887 8172 9649
0904 2372 3726 5774 6967 8257 9756
1068 2382 3754 5782 7344 8286 9892
1164 2454 3821 5995 7430 8337 9978
1252 2596 3896 6043 7503 8432
1777 2675 3900 6275 7547 8557
1790 2774 4340 6318 7591 8579
1800 2857 4347 6477 7678 8604
1843 2866 4518 6478 7688 8615

# బిసి కులాల తొలగింపుపై
# తెలంగాణా గవర్నర్‌కు వినతి
## ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్

**హైదరాబాద్, ప్రభాతవార్త:** తెలంగాణా ప్రభుత్వం ఏర్పడిన తరువాత 26 కులాలతో పాటు గౌడ కులంలో ఒకటైన శెట్టిబలిజ కులాన్ని బిసి/ఓబిసి జాబితా నుంచి తొలగించడం ద్వారా 26 కులాలకు తీవ్ర అన్యాయం జరిగిందని పేర్కొంటూ, బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ పీవీయన్ మాధవ్ ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు, జాతీయ బీజేపీ పార్లమెంట్ కమిటీ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్‌తో కలిసి తెలంగాణా రాష్ట్ర గవర్నర్ తమిళిసైను కలిసి వినతిపత్రం అందించారు. అనంతరం మాధవ్, లక్ష్మణ్‌లు మీడియాతో మాట్లాడుతూ బిసి రిజర్వేషన్ కోల్పోయిన 26 కులాలకు వెంటనే బిసి రిజర్వేషన్ కల్పించకపోతే ఆలిండియా ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో కొప్పుల వెలమ, తూర్పు కాపు, కాళింగ, నగరాలు, నాగవంశి, గవర, శెట్టి బలిజ తదితర ఉప కులాలను కులపుకుని ఉద్యమిస్తామని హెచ్చరించారు. త్వరలో తెలంగాణా ప్రభుత్వం విడుదల చేస్తున్న ఉద్యోగ నియామకాల్లో 26 కులాలకు న్యాయం జరిగేలా చూడాలని తెలంగాణా గవర్నర్‌ను కోరినట్లు తెలిపారు. ఇప్పటికే బిసి జాబితా నుంచి తొలగించిన 26 కులాల విద్యార్థుల అడ్మిషన్లు, స్కాలర్ షిప్‌లు, ఫీజు రియంబర్స్ మెంట్ కోల్పోవడమే కాకుండా, వివిధ రంగాల్లో జరిగిన ఉద్యోగ నియామకాల్లో కూడా తీవ్ర నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొ.ముత్యాలనాయుడు, గేదెల శ్రీనుబాబు, పాతాశారది, ఓబీసీ మోర్చ జాతీయ కార్యదర్శి కంటిభక్త రామునాయుడు, గాదు వెంకటప్పడు, హేమసుందర్, పివివి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రగడకు తెర

≫ మాల అనంతరం కుడా ఒక కీలక సామాజిక వర్గం అధికంగా ఉండే ప్రాంతం కొండపల్లి ఇబ్రహింపట్టణ మున్సిపాలిటీని టై చేయగలిగారు.ఈ క్రమంలో జోగి రమేష్ బంధువర్గం పార్టీ కార్యక్రమాల విషయంలో వేరుకుంపటి రాజకీయాలు చేస్తున్నాయి.కెపి,జోగి వర్గాలు ఈ సందర్భంలో వాగ్వాదాలకు దిగుతున్నాయి.కెపి తన సామాజిక వర్గానికి ఇచ్చిన ప్రాధాన్యతను బీసీ,ఎస్సీ,ఎస్టీ వర్గాలను నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆరోపించారు.ఈ క్రమంలో కెపి వర్గం ఈ విషయాన్ని ఖండించాయి. బీసీ,ఎస్టీ.ఎస్సీ వర్గాలు కెపిని సమర్ధించాయి.ఈ నేపథ్యంలో ఇటీవల కెపి తండ్రి మాజీ మంత్రి వసంత నాగేశ్వరరావు ప్రసార మాధ్యమాలకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రభుత్వంలో కమ్మవారికి ప్రాధాన్యత లేకపోవడాన్ని తప్పుపట్టారు.ఆయన దాదాపు ప్రతి మీడియాకు అంశాన్ని ఫోన్ చేసి తప్పారు.1994 నుంచి 1999 వరకు వసంత నాగేశ్వరరావుకు మధ్య రాజకీయం కొన్ని వైరుద్యాలు ఉండేవి.అప్పట్లో రాజశేఖరరెడ్డి 1999లో నంది గామలో వసంత నాగేశ్వరరావును కాదని కేపికే కాంగ్రెస్ టిక్కెట్టు ఇచ్చారు.ఆయన గెలవకున్నా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.2004లో వసంత నాగేశ్వరరావు టిడిపి అభ్యర్ది దేవినేని ఉమాచేతిలో ఒడిపోయారు.దేవినేని ఉమాపై ఎక్కడైనా పోటీ చేసి గెలవాలనే తలంపుతోనే వసంత కృష్ణ ప్రసాద్ మైలవరం నుంచి పోటీ చేసి దేవినేని ఉమాపై అనుహ్యాంగా గెలిచారు.ఈ విషయంలో ఆయన ఉమాతోనే తన సన్నిహితులను ఉంచి అప్డేట్ సమాచారం తెచ్చుకుని వ్యూహాత్మకంగా గెలుపొందారు. ఇప్పటికి కెపికి అత్యంత సన్నిహితులు ఉమా అనుచరవర్గంలో ఉన్నారంటారు.ఈ పరిణామాల మధ్య తనకు పట్టుగా మారిన మైలవరం నియోజకవర్గంలో ఇతరులకు అవకాశం ఇస్తారనే అంశాన్ని కెపి అధిష్టానం వద్ద ప్రస్తావించారు. తన తండ్రి వ్యాఖ్యలను పట్టించుకోవద్దని ఆయన సజ్జల వద్దకు వెళ్లి మరి చెప్పారు.ఆ తరువాత తాను మైలవరం నుంచి పోటీ చేస్తానన్నారు. బతికున్నంతకాలంలో జగన్‌తో ఉంటానన్నారు. ఇది నిన్న జరిగితే గురువారం మంత్రి జోగి రమేష్‌ను సజ్జల పిలిపించి మాట్లాడారు.ఈ సందర్భంలో తనకు పెడన నియోజకవర్గం మారే ఆలోచన లేదని స్పష్టం చేసారు. కెపిని కలుసుకుని, ఇరు మధ్య చోటు చేసుకున్న మనస్పర్ధలను సరిచేసుకుంటామని తెలిపారు.తమ అనుచరణ వర్గంతోను మాట్లాడ తానని స్పష్టం చేసారు.ఇక ఈ పంచాయతీ స్వస్తి చెప్పాలని సజ్జల ఆదేశించారు. దీంతో మైలవరం పంచాయతీకి ఫుల్‌స్టాప్ పడినట్లయింది.

# సరైనదేనా?

≫ వ్యక్తం చేస్తున్నట్లు రాజ్యాంగ ధర్మాసనం తెలిపింది. వ్యక్తిగత కేసులు తీసుకోవడం సరికాదని అట్నార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి వ్యక్తంచేసిన అభ్యంతరాలను కూడా సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. అయితే సుప్రీం ప్రశ్నలకు అటార్నీ జనరల్ స్పందిస్తూ ఎన్నికల కమిషనర్ ఎంపిక ప్రక్రియలో ఎక్కడా తప్పు జరగలేదు.

గతంలో కూడా 12 నుంచి 24 గంటల్లో నియామకాలు జరిగిన సందర్భాలున్నాయి. న్యాయశాఖ ప్రతిపాదించిన నాలుగు పేర్లను డిఒపిటి డేటాబేస్ నుంచే తీసుకున్నారు. ఆ వివరాలన్నీ బహిరంగంగానే అందుబాటులో ఉన్నాయి. ఇక పేరు ఎంపిక సమయంలో సీనియార్టీ, పదవీ విరమణ వయసు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. వయసుకు బదులుగా బ్యాచ్ ఆధారంగా సీనియార్టీని పరిగణిస్తారు అని బదులిచ్చారు. సుప్రీం తీరుతో ఎగ్జిక్యూటివ్‌లోని చిన్న చిన్న విషయాలను కూడా సమీక్షిస్తారా అనే ప్రశ్న తలెత్తుతోందని ఏజీ అన్నారు. ధర్మాసనం ఈ కేసులోని పూర్తి అంశాలను పరిశీలించాలని ఏజీ కోరారు. ప్రస్తుతం ఈ కేసులో వాదనలు కొనసాగుతున్నాయి.

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 64.46కోట్లు

మరణాలు-66.31 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 408

మరణాలు - 5

**తెలంగాణలో**

తాజా కేసులు- 10

మృతులు -0

# అంతరిక్షం నుంచే సముద్ర గర్భంలో చేపల ఉనికి

## ఓషన్ శాట్ ఉపగ్రహంతో సాధ్యం

### ఇఓఎస్ 06 శాటిలైట్‌తో మత్స్యకారులకు మహర్దశ

### రేపే పిఎస్ఎల్‌వి సి-54 ద్వారా షార్ నుంచి ప్రయోగం

### నేటి నుంచి కౌంట్‌డౌన్



రాకెట్‌లోని ఉష్ణ కవచంలో భద్రంగా ఇఓఎస్ 06 ఉపగ్రహం

**శ్రీహరికోట (తడ), నవంబరు 24 ప్రభాతవార్త:** అంతరిక్షం నుంచి సముద్ర గర్భంలోని చేపల ఉనికిని తెలుసుకోవడానికి ఓషన్ శాట్ ఉపగ్రహాలు ఉపయోగపడుతున్నాయి. ఇప్పటికే రెండు ఓషన్ శాట్ ఉపగ్రహాలను భారత్ స్వయంగా అభివృద్ధి చేసి ప్రయోగించి ఉంది. ముచ్చటగా మూడవ ఓషన్ శాట్‌ను శనివారం మధ్యాహ్నం 11.56 గంటలకు శ్రీహరికోట నుంచి ప్రయోగిస్తున్నారు. వాస్తవానికి ఇఓఎస్ 06 పేరుతో 1117 కిలోల బరువు ఉన్న ఉపగ్రహాన్ని నిర్మించారు. ఇది ఓషన్ శాట్ ఉపగ్రహం. సముద్రాల అధ్యయనం కోసం దీన్ని ఇస్రో అభివృద్ధి చేసింది. ప్రస్తుతం ఈ ఉపగ్రహం పిఎస్ఎల్‌వి సి-54 రాకెట్‌లోని నాలుగు దశలకు పైన అమర్చిన ఉష్ణ కవచం (హీట్ షీల్డ్)లో భద్రంగా ఉంది. అంతరిక్షంలోని సూర్యానువర్తన ధ్రువకక్ష్యలో చేరిన తర్వాత అందులోని సోలార్ ప్యానళ్లు విచ్చుకొని ఈ ఉపగ్రహంలో శక్తివంతమైన కెమెరాలు పనిచేయడం ప్రారంభిస్తాయి. దేశానికి ఐదేళ్ల పాటు ఇది సేవలు అందిస్తుంది.

ఈఉపగ్రహ ప్రయోగం విజయవంతమైతే దేశంలోని మత్స్యకారులకు మరింత ఉపయోగపడుతుందన్న అంచనాలు ఉన్నాయి. మనం ఏదైనా వాహనంలో ప్రయాణిస్తూ గమ్యస్థానాన్ని గూగుల్ ద్వారా ఎలా తెలుసుకుంటామో సముద్రాల్లో మత్స్య సంపద వేటాడేటప్పుడు ఆ విధంగా ఈ ఉపగ్రహ సేవలు అందుతాయని శాస్త్రవేత్తలు అంటున్నారు. ఓడల మీద సముద్రంలో వేటకు వెళ్లేటప్పుడు తమ సెల్‌ఫోన్‌లో అందే సిగ్నల్స్‌ను బట్టి సముద్రంలో ఒకేచోట చేపలు తిరుగాడే ప్రదేశాన్ని గుర్తించి మత్స్యకారులు ఎక్కువ లబ్ధి పొందడానికి ఇది సహకరిస్తుంది. కొన్ని రకాల చేపలు గొర్రెల మందలలాగా సముద్ర గర్భంలో ఒకేచోట తిరుగుతుంటాయని, అటువంటి ప్రదేశాన్ని తెలుసుకోవడం వల్ల జాలర్లకు ఎక్కువ చేపలు దొరికే అవకాశం ఉందని చెప్తున్నారు. దీంతో పాటు సముద్ర గర్భంలోని ఇతర ఆనవాళ్లను ఈ ఉపగ్రహం కనుగొని శాస్త్రవేత్తలకు అందిస్తుంది. ఇప్పటికే నావిగేషన్ తరహా ఉపగ్రహాల తయారీ, వాటి ప్రయోగాలలో భారత్ దూసుకెళ్లింది. శక్తివంతమైన రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహాల ద్వారా దేశంలోని వివిధ రంగాల అభివృద్ధికి సాయ పడుతున్న ఇస్రో ఉపగ్రహాలు సముద్ర అధ్యయనం, మత్స్య సంపద ఉనికి కనుక్కునేందుకు ఓషన్ శాట్ తరహా ఉపగ్రహాలను మరిన్ని రూపొందించి మన శ్రీహరికోట నుంచి రాకెట్ల ద్వారా ప్రయోగించనుంది.

**నేటి నుంచే షార్‌లో కౌంట్‌డౌన్**

ఇఓఎస్ 06 (ఓషన్ శాట్) ఉపగ్రహంతో పాటు మరో ఎనిమిది నానో ఉపగ్రహాలను అంతరిక్షంలోకి మోసుకెళుతున్న పిఎస్ఎల్‌వి సి54 రాకెట్ ప్రయోగానికి సంబంధించి శుక్రవారం ఉదయం 10.26 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభించనున్నట్లు గురువారం ఇస్రో వర్గాలు వెల్లడించాయి. 25 గంటల 30 నిమిషాల పాటు కౌంట్‌డౌన్ నిర్వహించి రాకెట్‌ను శనివారం మధ్యాహ్నం 11.56 గంటలకు శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి అంతరిక్షంలోకి ప్రయోగించ నున్నారు. ఇటీవల తుపాను హెచ్చరికలు ఈ ప్రయోగ తేదీని మారుస్తాయన్న సందేహాల మధ్య షార్‌లో ఏర్పాట్లు కొనసాగించగా, గురువారం సాయంత్రానికి వాతావరణం పూర్తిగా మారిపోయి రాకెట్ ప్రయోగానికి అనుకూలంగా మారడంతో నిర్ణీత సమయానికి ఈ ప్రయోగం నిర్వహించడానికి శాస్త్రవేత్తలు సిద్ధమయ్యారు.



గురువారం సచివాలయంలో మాట్లాడుతున్న పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి

# తడిసిన ధాన్యం కొనుగోలులో రాజీ లేదు

## పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి

**సచివాలయం, నవంబరు 24, ప్రభాతవార్త:** వినియోగదారులు హక్కుల పరిరక్షణకు సంబంధించి పౌర సరఫరాలశాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర పౌర సరఫరాలశాఖ మంత్రి కారుమూరి నాగేశ్వర రావు అన్నారు. గురువారం సచివాలయంలోని పబ్లిసిటీ సెల్‌లోఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వాలకు భిన్నంగా వినియోగదారులను మోసగించేవారిపై ఫిర్యాదు చేసేందుకు ప్రత్యేకమైన చట్టాన్ని తీసుకొచ్చామన్నారు. ఇందుకు సంబంధించి పెట్రోల్ బంకులు, ఎరువులు, చిల్లర సరుకులు బంగారం దుకాణాలు, షాపింగ్ మాల్స్ లో నిర్ధేశించిన ధరలకే అమ్మాలని క్వాలిటీ, క్వాంటిటీ సక్రమంగా వ్యవహరించాలని సూచించారు. ఎవరినైనా మోసగించినా గ్రామ సచివాలయాల్లో గానీ పౌరసంబంధాల శాఖకుగానీ ఫిర్యాదు నేరుగా చేయొచ్చన్నారు. ఆన్‌లైన్‌లో అందిని ఫిర్యాదులపై తక్ష ణమే చర్యలు చేపడతామని హెచ్చరించారు. అవసరమైతే అపరాధ రుసుముతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేసి వినియోగదారులకు అండగా ఉంటామన్నారు. వినియోగదారులు ఫిర్యాదు చేసేందుకు 1967, 18004250082 టోల్ ఫ్రీ నంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయొచ్చన్నారు.గత పది మాసాల్లో 1748 కేసులు నమోదు అవడం జరిగిందని పాత ఫిర్యాదులతో కలుపుకుని 4407 కేసులు ఉండగా 2139 కేసులు పరిష్కరించడం జరిగిందన్నారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యం మొత్తానికి ప్రభుత్వం డబ్బులు చెల్లించిందని ఆన్‌లైన్‌లో ధరకాస్తు చేసుకున్న రైతులకు అదే రోజు డబ్బులు అందించామన్నారు. ఆఫ్‌లైన్‌లో నమోదు చేసుకున్నవారికి 21 రోజుల గడువు ఉందని నిధులు ఉంటే తక్షణమే చెల్లింపులు చేసేందుకు ప్రభుత్వం వెనకాడబోదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపౌరసరఫరాల శాఖ సంచాలకులు విజయ సునీత పాల్గొన్నారు.

# ఆక్వా కల్చర్ సంక్షోభానికి వైఎస్సార్సీ ప్రభుత్వమే కారణం

## టిడిపి అధినేత చంద్రబాబునాయుడు



**మంగళగిరి, నవంబరు 24, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఆక్వా కల్చర్ అంతా సంక్షోభవంలో ఉందని,ఈ సంక్షోభానికి ప్రభుత్వమే కారణ మని టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.ఆక్వా రంగ సంక్షోభంపై టిడిపి కేంద్ర కార్యాలయంలో ఇదేం ఖర్మ ఆకా వ్రైతాంగానికి పేరుతో సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని నారా చంద్రబాబు మాట్లాడుతూ రైతులకు న్యాయం చేసే విధంగా ప్రభుత్వ చర్యలు ఉండాలి కానీ ఆయా వర్గా లపై పెత్తనం కోసం ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు.రాష్ట్రాన్ని ఎంతో మంది పరిపాలించారని,కానీ రాష్ట్రంలో ఇప్పుడు ఒక దుర్మార్గమైన ముఖ్యమంత్రి కారణంగా ఆక్వారైతులకు ఈ తీవ్ర అవస్థలు వచ్చాయని మండి పడ్డారు.దేశంలో ఎక్కడా లేని పెట్రోల్,డీజిల్ ధరలు మన రాష్ట్రంలోనే ఉన్నాయి. వంటగ్యాస్, నిత్యావసరాలు, కరెంట్ చార్జీలు కూడా దేశంలో ఎక్కడా లేనంతగా మన రాష్ట్రంలో ఉన్నాయని విమర్శించారు.ఇంటిపన్ను,మరుగుదొడ్డి పన్ను అంటూ రకరకాల పన్నులతో ప్రజలను బాదేస్తున్నారని ఆరోపించారు.ఆక్వా రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితికి ఈ ముఖ్యమంత్రి తీసుకువచ్చారన్నారు.దేశంలో ఎక్కువ అప్పులున్న రైతులు మన రాష్ట్ర రైతాంగమే,ఆత్మహత్యలు కూడా మన రాష్ట్రంలోనే ఎక్కువ అన్నారు. రాష్ట్రానికి ఈ ఖర్మకు కారణమైన ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపేయాలని పిలుపు నిచ్చారు. ఇప్పటికైనా జగన్‌రెడ్డి మారకపోతే చరిత్రహీనుడిగా మిగిలిపోతాడని అన్నారు.



# అయ్యవారి నుంచి దేవేరికి చేరిన లక్ష్మీకాసులహారం

## భక్తితో శోభాయాత్ర

**తిరుమల, నవంబరు 24ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠవాసుడు ఏడుకొండల వేంకటేశ్వరునికి ఉత్సవాల్లో ,ముఖ్యంగా గరుడసేవరోజు అలంకరింపజేసే లక్ష్మీకాసుల హారాన్ని గురువారం ఉదయం తిరుమల ఆలయం నుంచి తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారికి చేర్చారు. ఎంతో భక్తిప్రపత్తులతో, వేడుకగా ఈ లక్ష్మీకాసులహారాన్ని తిరుమల ఆలయంలోపల ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంప తులు, అర్చకులు మంగళవాయిద్యాల నడుమ భక్తిశ్రద్ధలతో తిరుమల మాఢవీధుల్లో ఊరేగిం పుగా తిరుచానూరుకు తీసుకెళ్ళారు. తిరుచా నూరులో అంగరంగవైభవంగా జరుగుతున్న పద్మావతి అమ్మవారి కార్తీకబ్రహ్మోత్సవాల్లో ఐదవరోజు గురువారంరాత్రి జరిగిన గజవాహన సేవలో, శుక్రవారం జరిగే గరుడసేవలో అమ్మ వారికి ఈ కాసుల హారాన్ని అలంకరింపజేస్తారు. తిరుమలలో శోభాయాత్రలో ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, అర్చకులు, విజిఒ బాలిరెడ్డి, పేష్కార్ శ్రీహరి పాల్గొన్నారు. తిరుచానూరు సమీపంలోకి చేరిన ఈ లక్ష్మీ కాసుల హారాన్ని తిరుపతి జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం,అర్చకులకు ఇఒ ధర్మారెడ్డి దంపతులు అందజేశారు.



# తలనీలాల ఈ వేలంద్వారా రూ. 48 కోట్లు ఆదాయం

**తిరుమల,నవంబరు 24ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామికి భక్తులు మొక్కుబడుల రూపంలో సమర్పించుకునే తలనీలాలు ఈ వేలం ద్వారా టిటిడి గురువారం విక్రయించింది. టిటిడి గోదాముల్లో నిల్వఉన్న ఈ తలనీలాలు అన్ని రకాలను 21,100 కిలోలు వేలంవేయగా 48కోట్ల రూపాయలు ఆదాయం లభించింది.

# సనాతన హిందూ ధర్మంలో అర్చకులకు గౌరవస్థానం

## పదేళ్ల తరువాత పునశ్చరణ తరగతులు

**తిరుమల,నవంబరు 24ప్రభాతవార్తప్రతినిధి:** సనాతన హిందూ ధర్మంలో అర్చకులకు గౌరవ స్థానం ఉందని, దశాబ్దకాలం తరువాత అర్చకు లకు తిరుమల తిరుపతి దేవస్థానం పునశ్చరణ తరగతులు నిర్వహించడం సంతోషకరమని టిటిడి జెఇఒ సదాభార్గవి తెలిపారు. తిరుపతి లోని శ్వేత ఆధ్వర్యంలో ఎస్వీవేదవిశ్వవిద్యా లయంలో మూడురోజుల అర్చకుల పునశ్చరణ తరగతులు గురువారం ప్రారవభమయ్యాయి. ఈ సందర్భంగా జెఇఒ సదాభార్గవి మాట్లా డుతూ అర్చకులుతమ హావభావాలు, ఆహార్యం, వేష,భాషల్లో సంప్రదాయాలు పాటిస్తూ అంద రికీ ఆదర్శంగా ఉండాలని కోరారు. అర్చకులు అప్పుడప్పుడూ ఇలాంటి పునశ్చరణ తరగతుల్లో పాల్గొనడం వల్ల తమకు తెలిసిన విషయాలు ఇతరులతో పంచుకోవడం, తెలియని విషయాలు తెలుసుకోవడానికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

# తిరుమల మొదటి ఘాట్‌లో ప్రమాదం

**తిరుమల, నవంబరు 24ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల నుంచి తిరుపతికి వెళ్ళే మొదటి ఘాట్‌లో భక్తుల కారు అదుపుతప్పి రోడ్డుపక్కన రెయిలింగ్‌ను ఢీ కొంది. ఈ సంఘటనలో కారు ముందుభాగం దెబ్బతింది. విజయవాడకు చెందిన నలుగురు భక్తుల కుటుంబం తిరుమలకు చేరుకుని గురువారం మధ్యాహ్నం స్వామివారి దర్శనానంతరం తిరుగుప్రయాణమయ్యారు. కారు ఘాట్‌లో దిగే సమయంలో మాల్వాడిగుండం పైభాగాన రోడ్డు మలుపు వద్ద అదుపుతప్పి రెయిలింగ్‌ను ఢీ కొని ఆగిపోయింది. స్వల్పగాయాలతో భక్తులు బయటపడ్డారు.

# రైల్వేలో పనిచేయనివారు ఇంటికే

## గతేడాది 177 మంది అధికారులకు ఉద్వాసన

**న్యూఢిల్లీ, నవంబరు 24:** కేంద్ర ప్రభుత్వ సంస్థలో అధికారి హోదాలో ఉన్నానని రిలాక్స్ అయితే కుదరదని రైల్వే శాఖ స్పష్టం చేసింది. విధుల్లో అలసత్వం ప్రదర్శించిన వారిని ఇంటికి పంపించేస్తోంది. గతేడాది ఇదే కారణంతో 177 మందిని రైల్వే తొలగించినట్లు సమాచారం. అయితే అందులో కొంతమందిని స్వచ్ఛంద పదవీ విరమణ చేసేలా ఒత్తిడి తేవడం, మరికొందరిని నేరుగా సస్పెండ్‌చేసినట్లు అధికార వర్గాలు తెలిపాయి. రూ.5లక్షలు లంచం తీసు కుంటూ హైదరాబాద్‌లో పట్టుబడిన ఇద్దరు ఉన్నతాధికారులను తొలగిస్తూ రైల్వే శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఎలక్ట్రికల్, సిగ్నలింగ్, మెడికల్, సివిల్ సర్వీస్ శాఖలలో విధులు నిర్వహిస్తున్న 139 మంది ఉద్యోగులకు విఆర్ఎస్ ఇచ్చి రైల్వే శాఖ వారిని ఇంటికి పంపించింది. విధి నిర్వహణలో నిర్లక్ష్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని తేల్చి చెప్పారు. పనిచేయకుండా సంస్థకు భారంగా మారిన ఉద్యోగులను ఇంటికి పంపించేస్తామని చాలా సందర్భాలలో మంత్రి పేర్కొన్నట్లు అధికారులు చెప్పారు.

# పవన్‌కల్యాణ్ చంద్రబాబుకు బంట్రోతు కావాలనుకుంటున్నాడా?

## మంత్రి పెద్దిరెడ్డి ఘాటు విమర్శ



**పుంగనూరు, నవంబరు 24 ప్రభాతవార్త :** పవన్‌కల్యాణ్ సిఎం కావడానికి పనిచేస్తున్నారా లేక చంద్రబాబు బంట్రోతుగా ఉండడానికి రాజకీయాలలో పనిచేస్తున్నారా ప్రజలకు తెలియాలి స ఉందని రాష్ట్ర ఇంధన, అటవీ, పర్యావరణ, భూగర్భ గనులశాఖల మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఘాటుగా విమర్శించారు. గురువారం చిత్తూరు జిల్లా పుంగనూరులో జరిగిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్ ప్రజలకు ఎన్నిచెప్పినా, చుట్టుతిరిగి చంద్రబాబుకు అధికారం తెప్పించడానికే ఉబలాటపడుతున్నారని ప్రజలకు బాగా తెలుసన్నారు. చంద్రబాబుకు రాష్ట్రంలో ఒకటో,రెండో పత్రికలు తప్ప తక్కినవన్నీ వంతపాడుతున్నాయన్నారు.ఎలాగైనా చంద్రబాబును అధికారంలోనికి తీసుకురావాలని తీవ్రంగా ఆపత్రికలు తపన పడుతున్నాయన్నారు.వారి అంచనాలన్నీ తలక్రిందులై 2024 ఎన్నికలలో ప్రజల మద్దతుతో తాము మరింత ఘన విజయం సాధిస్తామన్నారు.

తంబళ్ళపల్లి ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు కుమారుడు లోకేష్‌కు కనీసం వార్డు సభ్యుడుగా కూడా గెలిచే అర్హత లేకపోయినా ముఖ్యమంత్రిని,పెద్దిరెడ్డికుటుంబాన్ని ఇష్టంవచ్చినట్లుగా మాట్లాడుతున్నాడని,ఇది సహించబోమన్నారు. తాను రాజీనామా చేసి కుప్పంలో పోటీచేస్తానని గతంలోనే చంద్రబాబుకు ఛాలెంజ్ చేసిన విషయాన్ని గుర్తుచేశారు. అంత వయసులో ఆయన కొందరితో తమను తిట్టించే పనిలో పడ్డారని, ఇక ఏమి చేసినా చంద్రబాబు అధికారంలోనికి రావడం కల్ల అన్నారు. ఎంపి మిధున్‌రెడ్డి మాట్లాడుతూ పుంగనూరు ప్రజలకు మరిన్ని పథకాలు,పరిశ్రమలు అందించడానికి కృతనిశ్చయంతో ఉన్నామన్నారు.అనంతరం మంత్రి పట్టణంలోని 12వ వార్డులో గడపగడప కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్రంలో ఈ గడప గడప కార్యక్రమంలో పూర్తయితే ఒక్కఛాన్స్, లాస్ట్‌ఛాన్స్ అనేవారికి ప్రజలు ఎవరూ ఎటువంటి ఛాన్సు ఇవ్వబోరన్నారు. కార్యక్రమాలలో పార్టీనాయకులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# వ్యభిచారం చేయిస్తున్న మహిళా నేత అరెస్ట్

**విజయవాడ క్రైం,నవంబరు 24,ప్రభాతవార్త:** బెజవాడలో వ్యభిచారం చేయిస్తున్న మహిళా నేతను పోలీసులు అరెస్ట్ చేయడం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఆమెకు అధికార పార్టీ అండదండలున్నాయని పోలీ సుల దర్యాప్తులో వెల్లడైనట్లు సమాచారం. తూర్పు నియోజక వర్గానికి చెందిన సదరు మహిళానేత పటమటలో వస్త్ర దుకాణం నిర్వహిస్తుండేది. షాపుకు వచ్చిన యువతులను మాయమాటలతో బురిడీ కొట్టించి,వారితో స్నేహం పెంచుకుంటూ వారిని కిట్టీ పార్టీలకు ఆహ్వానించేదని,పార్టీలో శీతల పానీయంలో మత్తుమందు కలపి మద్యానికి బానిసలుగా చేసి, మద్యం సేవించే చిత్రాలు,వస్త్రాలు మార్చుకునే సమయంలో రహస్యంగా న్యూడ్ చిత్రాలనుతీసి వారిని బ్లాక్‌మెయిల్ చేసేదని పోలీసుల దర్యాప్తులో వెల్లడైనట్లు సమాచంరం. హైప్రొఫైల్ వ్యక్తులో పరిచయాలు ఏర్పాటు చేసుకొని వ్యభిచార కూపంలోకి వారినినెట్టి తన పబ్బం గుడుపుకునేది. ఇటీవల ఒక యువకునికి సదరు ఫోటోలుచూపి లక్షలు బేరం కుదుర్చు కుంది. అది బయటకు పొక్కడంతో సదరు యువతి మరో భాధితురాలితో

### నేరంలో పాలుపంచుకున్న హై ప్రొఫైల్ వ్యక్తుల్లో ఆందోళన

కలిసి విజయవాడ పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా టాటాను కలిసి,తన వద్ద ఉన్న ఆధారాలన్నీ ఆయనకు అప్పచెప్పడంతో తీవ్రంగా స్పందించిన సిపి క్రాంతి రాణా టాటా దీనిపై లోతుగా దర్యాప్తు చేయాలని టాస్క్ ఫోర్స్‌ను ఆదేశించారు.

పోలీసుల దర్యాప్తులో ఆమె పలువురు యువతులకు వలవేసి వారిని వ్యభిచార కూపంలోకి నెట్టినట్లు వెల్లడైంది. మహిళా నేతను అదుపులోకి తీసుకున్న పోలీసులు ఆమెతో పాటు ఇంకె వరన్నా ఉన్నారా అనే విషయంపై లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. మహిళా నేత సెల్‌ఫోన్‌లో పలువురు యువతుల న్యూడ్ ఫోటోలు,హై ప్రొఫైల్ వ్యక్తుల వివరాలను సేకరించిన పోలీసులు ఆ దిశగా దర్యాప్తును వేగవంతం చేశారు.దీంతో ఈ నేరంలో పాలు పంచుకున్న హై ప్రొఫైల్ వ్యక్తులలో కూడ అలజడి మొదలైంది.

# కార్తీక మాసం దర్శనాలు విజయవంతం

## సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సభలో చైర్మన్



కళాకారులతో చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి,నవంబరు 24 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో వెలసిన స్వయంభువు శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో కార్తీక మాసం సందర్భంగా వచ్చిన భక్తులకు సత్వర సుదర్శనం అవకాశం కల్పించ టంలో ఉద్యోగుల సహకారం అనిర్వచనీయం అన్నారు. అయితే కొన్ని సమయాల్లో తమ అంచనాలకుమించి భక్తులు హాజరు కావటంతో కొందరికి ఇబ్బంది కల్గిందన్నారు.

అయితే ఎప్పటి కప్పుడు సమన్వయం చేసుకుంటూ భక్తులకు సేవలందించామని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు. గురువారం కార్తీక మాసో త్సవం సాంస్కృతిక కార్యక్రమాలు ముగింపు సందర్భంగా కళాకారుల సత్కార సభకు చైర్మెన్ ముఖ్యఅతిధిగా విచ్చేసారు. సభకు ఎసి మల్లికార్జున్ ప్రసాద్ పర్యవేక్షణలో నిర్వహించారు.

**కార్తీక మాసం కార్యక్రమాలు విజయవంతం:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తీక మాసంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ముఖ్యంగా కార్తీక సోమవారాలు, ఆకాశ దీపం,ముఖ్యంగా స్వర్ణముఖి నదిలో 'నదీహారతుల' కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించామ న్నారు. మహిళల మనోభావాలకు అనుగుణంగా కార్తీక దీపాలు వెలిగించుకొనుటకు ప్రత్యేక షెడ్డులు ఏర్పాటు చేసామన్నారు.ఇక కార్తీక మాసంలో భక్తులకు సుదర్శనం కోసం లఘుదర్శనం, వచ్చిన భక్తులు అంతరాలయం దర్శనాలకు డ్రెస్‌కోడ్ అమలు చేసామన్నారు. అంతేకాక ఆలయంలో కార్తీకమాసంలో నిర్వహించే లక్ష బిల్వార్చన, కుంకు మార్చన కార్యక్రమాల నిర్వహణకు అధికారులుచక్కటి ఏర్పాట్లు చేసామని భక్తుల నుంచి విశేష స్పందన వచ్చిందన్నారు. ధార్మిక కార్యక్రమాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చిందన్నారు. రెండేళ్ల పాటు కోవిడ్ నిబంధ నలతో ఏకాంతంగా నిర్వహించిన ధార్మిక కార్యక్రమాలు ఈ ఏడాది భక్తుల భాగస్వామ్యంతో నిర్వహించటంతో అంచనాలకు మించి భక్తులు హాజరయ్యారని వివరించారు.

**కళలు అభివృద్ధికే సాంస్కృతిక కార్యక్రమాలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో దేవాదాయశాఖ ఆదేశాలతో కార్తీక మాసంలో సాంస్కృతిక మాసోత్సవం నిర్వహించమన్నారు.ఇక్కడ నెల రోజుల పాటు భారతీయ సంస్కృతి సంప్రదాయలకు అద్దం పట్టే 'కళలను కళా కారులను' గుర్తించేందుకు కార్యక్రమాలు ఏర్పాటు చేసామన్నారు.

ఈ కార్యక్రమాల్ని నిర్వహించటంతో రిటైర్డ్ ఉపాధ్యాయుడు పోలస్వామి స్వర్ణమూర్తి కోఆర్డినేటర్‌గా సమర్థవంతంగా నిర్వహించినందుకు ఆయన్ను సత్కరించారు. దుశ్శాలువతో సత్కరించారు.నెల రోజుల పాటు చిన్నా రులు తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించారన్నారు.ముగింపు సంద ర్భంగా గురువారం చిన్నారుల నృత్యప్రదర్శనలతో వేదిక దద్దరిల్లింది. ఇలాంటి కార్యక్రమాలు మన సంప్రదాయాలను భావి తరాలకు అందించుటకు ఉపయోగపడతాయని చైర్మెన్ అన్నారు.

# ప్రత్యేక రైలు సర్వీసులు డిసెంబర్ వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, నవంబరు 24 ప్రభాతవార్త:** .ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, రైల్వే శాఖ ప్రస్తుతం నడుపుతున్న పలు ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను డిసెంబర్ ఆఖరు వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విశాఖపట్నం నుంచి మహబూబ్ నగర్ వెళ్లే నెంబర్ 08585 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు డిసెంబర్ 6, 13, 20, 27 తేదీల్లో ప్రతి మంగళవారాల్లో సాయంత్రం 5:35 గంటలకు విశాఖ నుంచి బయల్దేరి, బుధ వారం ఉదయం 10:30గంటలకు మహబూబ్‌నగర్ చేరుకుం టుంది. తిరుగు ప్రయాణంలో మహబూబ్ నగర్ నుంచి విశాఖవెళ్లే నెంబర్ 08586 ప్రత్యేకఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు డిసెంబర్ 07, 14, 21, 28 తేదీల్లో ప్రతి బుధవారం సాయంత్రం 6:20 గంటలకు మహబూబ్ నగర్ నుంచి బయల్దేరి గురువారం ఉదయం 9:50 గంటలకు విశాఖ పట్నం చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యలో దువ్వాడ, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, ఏలూరు, విజయ వాడ, గుంటూరు, సత్తెనపల్లి, మిర్యాలగూడ, నల్గొండ, మల్కాజిగిరి, ఉందానగర్, షాద్‌నగర్, జడ్చర్ల రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. అలాగే విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నంకు ప్రతి ఆదివారం బయల్దేరే నెంబర్ 08580 ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 29 వరకు, విశాఖపట్నం నుంచి బెంగుళూరు కంటోన్‌మెంట్‌కు ప్రతి ఆదివారం బయల్దేరే నెంబర్ 08543 ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 25 వరకు, బెంగుళూరు కంటోన్‌మెంట్ నుంచి విశాఖపట్నం ప్రతి సోమవారం బయల్దేరే నెంబర్08544 ఎక్స్‌ప్రెస్‌ను డిసెం బర్ 26 వరకు భువనేశ్వర్ నుంచి తిరుపతికి ప్రతి శనివారం బయల్దేరే నెంబర్02809 ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 31 వరకు, తిరుపతి నుంచి భువనేశ్వర్‌కు ప్రతి ఆదివారం బయల్దేరే నెంబర్ 02810 ఎక్స్‌ప్రెస్‌ను జనవరి 01 వరకు పొడిగించారు.

25-11Pg4 :Layout 1 11/25/22 12:39 AM Page 1



వార్త


మనుషుల వెనుక చెప్పే మాటలను వారి ముఖాలమీదనే చెబితే సమాజం నిలబడటం కష్టం.

-బాల్జాక్

# మాదకద్రవ్యాల ముప్పు

మాదకద్రవ్యాల వ్యసనం వినాశానికి దారితీస్తుందని, దానిపై రాజీలేని పోరాటం చేసి సమష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉన్నదని పాలకులు ఏనాటి నుంచో చెప్తూనే ఉన్నారు. కానీ అంతకు రెట్టింపు స్థాయిలో యేడాదియేడాదికి విస్తరించడం ఆందోళన కలిగించే అంశం. ఇటీవల ముఖ్యంగా ఈ వ్యసనం ఇరవైఏళ్లలోపు పిల్లలపై తీవ్రప్రభావం చూపుతున్నది. మరోవైపు నేరాల సంఖ్య అదుపులేకుండా పెరిగిపోతున్నది. మాదకద్రవ్యాల మత్తులో వారు ఏం చేస్తున్నారో వారికే తెలియని పరిస్థితుల్లో చేయరాని, చేయకూడని పనులకు పాల్పడుతూ, అవి కప్పిపుచ్చుకోవడానికి హత్యలు చేయడానికి కూడా వెనుకాడడం లేదు. ఇక్కడా, అక్కడా అనికాదు. అనేక దేశాలతోపాటు ఇటు తెలంగాణ, అటు ఆంధ్రప్రదేశ్ మారుమూల అటవీ ప్రాంతాల్లో మాదకద్రవ్యాల ముఠాలు ప్రమాదకరంగా విస్తరిస్తున్నాయి. మెక్సికోలోనే మాదకద్రవ్యాల అక్రమ రవాణా వ్యాపారం యేటా ఇరవైవేల కోట్ల డాలర్లకుపైగా పెరిగిందని అనధికార అంచనా. ఇది యేడాదియేడాదికి పెరిగిపోతున్నది. అఫ్ఘానిస్థాన్, ఇతర గల్ఫ్‌దేశాల్లో కూడా పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఐక్యరాజ్యసమితికి చెందిన మాదకద్రవ్యాల నేరాల విభాగం లెక్కల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా మత్తుమందు వినియోగదారుల సంఖ్య యేడాదికియేడాదికి పెరిగిపోతున్నదని, భారతదేశానికి సంబంధించి మత్తుబానిసలు దాదాపు పది, పన్నెండు కోట్ల వరకు ఉండవచ్చునని అంచనా. గల్ఫ్‌లోని ఒమన్‌లో సాగు ఆదిలో ఎనిమిది ఎకరాల్లో కట్ అనే మాదకద్రవ్యం మొక్క నేడు దాదాపు ఎనభై లక్షల ఎకరాలకు పెరిగిపోయింది. అంతర్జాతీయంగా పరిశీలించినా, ఒక్క హెరాయిన్ వాడకం దాదాపు రెండు వేల టన్నులకుపైగా మించి ఉంటుందని మాదకద్రవ్యాల ప్రపంచ అధ్యయన నివేదిక గతంలో వెల్లడించింది. భారత్‌తోసహా బల్గేరియా, అమెరికా, మయన్మార్, అఫ్ఘానిస్థాన్, టర్కీ, తదితర దేశాల్లో మాదకద్రవ్యాల వినియోగం అంతకంతకు పెరిగిపోతున్నది. భారత్‌లో పదేళ్ల క్రితం హెరాయిన్ వినియోగం ఇరవై, ముప్పై టన్నులుకాగా ఇప్పుడు పది, ఇరవై రెట్లకు పెరిగిపోయింది. దేశంలో ప్రతి ఇరవై మందిలో ఒకరు ఆల్కహాల్, ప్రతి నలభై మందిలో ఒకరు ఈ మత్తుపదార్థాలకు అలవాటుపడుతున్నారని, ఇది అనేక అనర్థాలకు దారితీస్తున్నదని అధ్యయనాలు వివరిస్తున్నాయి. దీనికితోడు మెదడు, గుండె జీర్ణాశయం కాలేయం వంటి శరీర భాగాలపై ప్రభావం చూపడంతో వ్యాధిగ్రస్తులు అవుతున్నారు. అన్నింటికంటే మించి నల్లమందుతో ఆరోగ్యాన్ని సర్వనాశనం చేసుకుంటున్న యువత ఐదుదేశాల్లో భారీగా ఉన్నట్లు బయట పడింది. ఈ జాబితాలో భారత్ కూడా ఉండడం గమనార్హం. బంగ్లాదేశ్, పాకిస్థాన్, కజికిస్థాన్ వంటి దేశాల్లో నిషేధ మత్తుమందులను దాదాపు ముప్పై కోట్ల మంది వాడుతున్నట్లు అంచనా. ఇక థాయిలాండ్ కంబోడియా, మయన్మార్ మాఫియా రాజ్యాంగత్రయంగా రూపాంతరం చెందాయి. ఆ దేశాల నుంచి అనేక రహస్య మార్గాల ద్వారా బంగ్లాదేశ్‌కు చేరుకొని అక్కడ నుండి సరిహద్దులు దాటి భారత్‌లోకి రవాణా అవుతున్నాయి. ఇప్పుడు మత్తుపదార్థాలకు భారత్ అతిపెద్ద కేంద్రంగా రూపుదిద్దుకొన్నది. అన్నింటికంటే ముఖ్యంగా కొందరు విద్యార్థినీవిద్యార్థులను ఒక వ్యూహం ప్రకారం ఈ వ్యాపారంలోకి దించుతున్నారు. ఇటీవల హైదరాబాద్ నగరంలో ఐటి ఉద్యోగులు ఒకరు వైజాగ్ ప్రాంతం నుండి హాషిష్ ఆయిల్‌ను తీసుకువచ్చి అమ్ముతూ పట్టుబడ్డాడు. లీటరుకు మూడు లక్షలవరకు సంపాదిస్తున్న ఆ యువకుడుచివరకు పోలీసులకు చిక్కాడు. ఇక మరో యువకుడు డార్క్‌నెట్ ద్వారా ఎల్ఎస్‌టీ వ్యాపారం చేస్తూ హైదరాబాద్ నార్కోటిక్ విభాగానికి పట్టుబడ్డాడు. ఇలా తరుచుగా ప్రొఫెషనల్ కోర్సు చేసిన విద్యార్థినీ విద్యార్థులు ఈ మత్తుపదార్థాల రవాణాలో పాల్గొంటూ పట్టుబడుతూనే ఉన్నారు. మారుతున్న జీవన విధానం, అధిక మొత్తాల్లో లభించే ఆదాయం యువతను ఆ దిశగా నడిపిస్తుండడం దురదృష్టకరం. పట్టణాలు,నగరాల్లోని పిల్లలను మాదకద్రవ్యాల మాఫియా ముఠాలు లక్ష్యాలుగా చేసుకొని వాళ్లను ఒక వ్యూహం ప్రకారం ఈ ఉచ్చులోకి దించుతున్నాయి. వారి ద్వారానే వ్యాపారాన్ని పెంచుకుంటున్నారు. బాలలహక్కుల పరి రక్షణకోసం ఏర్పాటు చేసిన జాతీయ సంఘం గతంలో వెలువరించిన నివేదికలో కొన్ని అంశాలు దిగ్భ్రాంతే కాదు ఆవేదన, ఆందోళన కలిగిస్తున్నాయి. పదిహేను నుంచి పంతొమ్మిది దేళ్ల మగపిల్లలు దాదాపు ఇరవైతొమ్మిది శాతం పొగాకుకు, పదకొండు శాతం ఆల్కహాలుకు అలవాటు పడుతున్నారని స్పష్టంచేసింది. పదిహేనేళ్లలోపే ఒపియం, హెరాయిన్ లాంటి మాదకద్రవ్యాలు విరివిగా వాడుతున్నారని ఆ నివేదిక వెల్లడించింది. ఇంత ప్రమాదకరంగా మారుతున్న ఈ మాదకద్రవ్యాల విస్తరణను అడ్డుకొని యువతను కాపాడేందుకు ప్రభుత్వపరంగా ఆశించిన మేరకు చర్యలు తీసుకోవడం లేదు. కేసులు పెడుతున్నా, శిక్షలు పడినవారు జైళ్లకు వెళ్లితిరిగి వచ్చిమళ్లీ అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్‌కు సంబంధించి నైజీరియన్లు ఎక్కువగా పట్టుబడుతున్నారు. కోట్లాది రూపాయల విలువైన మాదకద్రవ్యాలు పట్టుబడు తున్నా పెద్దఎత్తున అరెస్టులు చేస్తున్నా ఈ వ్యాపారం మాత్రం ఆగడం లేదు. ఈ మాదకద్రవ్యాల సవాల్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవాల్సిన తరుణమిది. మాటలతోకాకుండా ఆచరణలో చూపాల్సిన అవసరం ఉంది. ఇది ప్రభుత్వంపైనే పూర్తిబాధ్యత వదిలిపెట్టకుండా స్వచ్ఛంద సంస్థలు, పౌరులు అందరూ కలిసికట్టుగా, త్రికరణశుద్ధిగా మాదకద్రవ్యాల నిర్మూలన యజ్ఞంలో పాల్గొంటే తప్పా ఈ ముప్పు తప్పే అవకాశాలులేవు.

ప్రపంచంలో ప్రతి మనిషీ ఏదో ఒక విధంగా పనికి వస్తాడు. ప్రతి జీవితానికి ఓ అర్థం, పరమార్థం విధిగా ఉంటాయి.



నథానియల్ హాథోర్న్

మహాత్ముల జీవితాలు గుమ్మడి పాదుల వంటివి. అవి పుట్టిన స్థలం నుంచి చాలా దూరం పాకి అచ్చట కాయలనిస్తాయి.



శ్రీ మళయాళ స్వామి

## ప్రజావాక్కు



### రైల్వేఆస్తుల విక్రయం

రైల్వే భూములను లీజుపద్ధతిలో ప్రైవేట్ రంగానికి కట్టబెట్టేందుకు వీలుగా కేంద్రప్రభుత్వం జారీచేసిన జీవోపై దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. రైల్వేలకు ఎక్కువ ఆదాయాన్నిసమకూర్చి, రమారమి లక్షపాతికవేల ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో కేంద్రమంత్రివర్గం తీసుకున్న విధాన నిర్ణయం వలన భవిష్యత్తులో రైల్వేకు సంబంధించి ఒక్క భూమి కూడా మిగలదని, తక్కువ ధరలలో ప్రైవేట్,కార్పొరేట్ సంస్థలు ఈ భూములను చేజిక్కించుకునే విధానం ఎంతమాత్రం సరైనది కాదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. లీజుకు తీసుకున్న సంస్థల నుండి వసూలు చేసే భూమి లైసెన్స్ రుసుము ఆరు శాతం నుంచి 1.5 శాతానికి గణనీయంగా తగ్గించారు. అంటే నామమాత్రపు రుసుముకే విలువైన రైల్వే భూమిని లీజుకు ఇవ్వదలచారన్న విషయంస్పష్టం అవుతోంది. రైల్వే ఆస్తుల గరిష్ట విలువ ఒక లక్షాపదిహేడువేల కోట్లు కాగా రైల్వే వద్ద 4.77 లక్షల హెక్టార్ల భూమి ఉందని సమాచారం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### దురాశ దుఃఖానికి చేటు

ఉత్తర భారతంలోని చాలా రాష్ట్రాలు బిజెపి గుప్పిట్లో ఉన్నాయి. ఆయా రాష్ట్రాల్లోని ప్రజలను మాయమాటలతో మోసం చేస్తూ చాలాఏళ్ల నుంచి అధికారంలో ఉన్న బిజెపి తెలంగాణలోను పాగావేయాలని చూస్తోంది. అందుకు పకడ్బందీ ప్లాన్లు వేస్తూ ఇప్పటి నుంచే హడావుడి చేస్తోంది. ఆ పార్టీకి చెందిన నేతల మాటలు, చేతలు తెలంగాణలో తమ పార్టీ అధికారంలోకి వచ్చేసినట్టుగా ఉంటున్నాయి. ఒక్క తెలంగాణలోనే కాదు అన్ని రాష్ట్రాలలోను తామే గెలవాలని అన్ని రాష్ట్రాలు తమకే దక్కాలని ప్రతిరాష్ట్రంలోను కాషాయ జెండా రెపరెపలాడాలని అనుకుంటున్నారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### పేదలకు రక్షణ కరవే

ప్రభుత్వం అందించే అన్ని పథకాలు పొందుకుంటూ ఆ గ్రామవాసులుగా గుర్తింపబడ్డ వారిమధ్య భూ వివాదాలుచోటు చేసుకుంటే ఆ వివాదాలను పరిష్కరించి న్యాయాన్ని అందించవలసిన అధికారులు, ప్రభుత్వం ఆ వివాదాలనే ఆసరాగా చేసుకొని సైబర్ నేరస్తులవలె గ్రామస్తులెవ్వరికి తెలియకుండా ఆరు నెలల క్రితమే ఒక ప్రైవేట్ కంపెనీకి మొత్తం ఆ గ్రామాన్ని డబ్బుకు అమ్మివేయడం కొత్తగా, వింతగా అనిపిస్తుంది. గ్రామస్తులకు చేసి ద్రోహంగానే భావించవలసి వస్తుంది. ప్రభుత్వాలే నేరాలకు మార్గాలు తెరవడం దిగ్భ్రాంతి కలిగించే విషయమే.

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

### పోలీసులకు వారాంతపు సెలవు ఇవ్వాలి

రాష్ట్రంలో గత అయిదు సంవత్సరాలుగా పోలీసు సిబ్బంది నియామకాలు చేపట్టలేదు. పలువురు సిబ్బంది కొవిడ్ తదితర కారణాలతో అసువులు బాశారు. మరికొంత మంది పదవీ విరమణ తదితరకారణాలతో ఉద్యోగాలనుంచి వైదొలిగారు. మరోవైపు నేరాలసంఖ్య గణనీయంగా పెరుగుతున్నాయి. ఇక వి.ఐ.పి.లబందోబస్తు ప్రతిపక్షాలను కట్టడి చేయడం తలకు మించిన భారంగా పరిణమించింది. ఈ నేపథ్యంలో విధి నిర్వహణలో చాలాఒత్తిడికి గురై అనారోగ్యం పాలవుతున్నారు. మరి పోలీసు సిబ్బందికి ముఖ్యమంత్రి ఇప్పటికే రెండు సార్లు వారాంతపు సెలవులు ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చినా అది అమలుకు నోచుకోలేదు. సర్వీసు నిబంధనల ప్రకారం వారు నోరు తెరిచి అడిగే పరిస్థితి లేదు.పోలీసు అధికారుల సంఘం ఈ విషయంలో జోక్యం చేసుకోవాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### వ్యవస్థలు బలోపేతం కావాలి!

సమర్థతే కాకుండా దృఢమైన వ్యక్తిత్వం కలవారినే ముఖ్య ఎన్నికల అధికారిగా నియమించాలన్న సుప్రీంకోర్టు సూచన ప్రతి ఒక్కరూస్వాగతించాలి. ఒక్క ఎన్నికల సంఘమేకాదు, రాజ్యాంగ వ్యవస్థలన్నీ కాలక్రమంలో బలోపేతం అవ్వాల్సి ఉంది. కానీ దురదృష్టవశాత్తు ఏ ప్రభుత్వంవచ్చినా వాటిని తన రాజకీయ అవసరాలకు దుర్వినియోగం చేయడం, బలహీనపరచడం పరిపాటి అయింది. బలహీన వ్యవస్థలతో నేరగాళ్లు చట్టంలో లోపాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవడం చూస్తున్నాం. ఈ పోకడలు మనప్రజాస్వామ్యవ్యవస్థ ఉనికికే ప్రమాదకరం. రాజకీయాలకు అతీతంగా ప్రతిఒక్కరూ రాజ్యాంగవ్యవస్థల బలోపేతానికి తమ వంతు సహకారం అందించాలి. ఆ దిశగా గట్టి కృషి జరగాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### అంతా మన మంచికే

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చాలా మంది పార్టీని వీడిపోయారు. వీరిలో కొంతమంది కూడా ముఖ్యమంత్రి వై.ఎస్.ఆర్‌కి అత్యంత సన్నిహితంగా మసలసినవారు. ఆయన ప్రచారం చేయడంవల్ల గెలిచినవారు, ఆయన ఇచ్చిన పదవులను అనుభవించినవారు, ఇప్పుడు బిజెపి, టిఆర్ఎస్ పార్టీలలో చేరి ఆ పార్టీ నాయకులకి గొడుగులు పడుతున్నారు. పార్టీని వీడిపోతున్న ఈ నాయకులకు ఏమాత్రం జనాకర్షణ లేదు. ఇలాంటి వారు పార్టీని వీడిపోవడమే మంచిది. సమర్థులు, నిజాయితీపరులు వారి స్థానంలోకి వచ్చే అవకాశం కలుగుతుంది.

-బి.పెంటయ్య, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# లక్ష్యానికి దూరంగా ఏకోపాధ్యాయ స్కూళ్లు

**సింగిల్ టీచర్ల సమస్యలు తీరాలంటే మరో టీచర్‌ను ఆ పాఠశాలలో నియమించాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న వివిధ విద్యా కార్యక్రమాలు నాడు, నేడు, జగనన్న విద్యాకానుక, ఆన్‌లైన్ స్టూడెంట్ అటెండెన్స్ విద్యార్థులమార్కుల ఆన్‌లైన్ ఎంట్రీ,టాయిలెట్స్, ఇన్స్పెక్షన్, మిడ్ డే మీల్ ఆన్‌లైన్ యాప్స్‌లో డేటా ఎంట్రీ ఇలాంటి పనులు రోజువారీ చేయాల్సిరావడం, టీచింగ్ ఎట్‌రైట్ లెవల్ వంటి అభ్యసన కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంది. ఇన్ని పనుల భారంతో పూర్తిస్థాయిలో విద్యార్థులకు విద్యను అందించడం సింగిల్ టీచరుకు సాధ్యంకాదని అర్థమవుతున్నది.**

ఆత్మకూరు భారతి

ఏకోపాధ్యాయ పాఠశాలల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే రెండోస్థానంలో నిలిచింది. గత ప్రభుత్వంలో ఇది 9.81 శాతంగా ఉన్నది. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం సింగిల్ టీచర్ స్కూళ్లను లేకుండా చేస్తానని హామీ ఇచ్చినప్పటికీ వాటి సంఖ్య 18.94 శాతంగా దాదాపు రెట్టింపు అయింది. విద్యారంగానికి అధిక శాతం నిధులను కేటాయించి జగనన్న విద్యాకానుక, గోరుముద్ద,నాడునేడు అనిఅనేక కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ప్రభుత్వ స్కూళ్లలో ఉపాధ్యాయుల కొరత ఉంది. దీంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 18.94 శాతం, తెలంగాణలో 11.23శాతం ఏకోపాధ్యాయ పాఠశాలలున్నట్లు ఇటీవల కేంద్ర విద్యాశాఖ సహాయమంత్రి రాజ్యసభలో ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. జాతీయ స్థాయిలో సగటున 6.80 శాతం మేర ఇలాంటి సింగిల్ టీచర్స్ స్కూళ్లు ఉన్నట్లు వెల్లడించారు. కేంద్రమంత్రి సమాధానం ప్రకారం అరుణాచల్‌ప్రదేశ్ (21.85శాతం) తర్వాత అత్యధిక ఏకోపాధ్యాయ పాఠశాలలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఉన్నాయి. తర్వాతి స్థానాల్లో గోవా (15.86శాతం), ఉత్తరాఖండ్ (13.70)శాతం, జార్ఖండ్ (13.58 శాతం) మధ్యప్రదేశ్ (12.81 శాతం) తెలంగాణ (11.23 శాతం) ఉన్నాయి. నూతన విద్యావిధానంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఒక కిలోమీటరు పరిధిలోని మూడు, నాలుగు, ఐదు తరగతులు రాష్ట్రవ్యాప్తంగా ఏడువేలకుపైగా ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం ఈ స్కూళ్లలో ఒక టీచరు మాత్రమే పనిచేస్తున్నారు. దీంతో రెండు తరగతులకు అన్నీ సబ్జెక్టులు బోధించడంతోపాటు రోజువారీ ఆన్‌లైన్ పనులు అయిన అటెండెన్స్,మిడ్ డే మీల్ జగనన్న గోరుముద్ద ఇన్స్పెక్షన్, టాయిలెట్లు, నిర్వహణ ఫొటోలు తీయడం చేయవలసి వస్తోంది. దీంతో ఏకోపాధ్యాయులకు పని భారం పెరిగిందని చెప్పవచ్చు. అంతేగాక అన్నీ స్కూళ్లను నాడు నేడు స్కీమ్‌లోకి తీసుకురావడంతో ఏకోపాధ్యాయ స్కూళ్లలో పనిచేసేవారు నాడునేడు పనులు చేస్తూ బోధనకు సమయం కుదరటం లేదు. దీంతో ఆయా స్కూళ్లలో బోధనకు కుంటుపడడంతో నాణ్యమైన విద్యను అందించడం సాధ్యంకావడం లేదు. అంతేగాక ఏకోపాధ్యాయ స్కూళ్లలో పనిచేసే ఉపాధ్యాయులకు ఆరోగ్యం బాగాలేనప్పుడు, వ్యక్తిగత పనుల నిమిత్తం సెలువులు పెట్టాలంటే చాలా ఇబ్బందిగా మారుతోంది. సాధారణంగా సింగిల్ స్కూల్ టీచర్ ఉన్న పాఠశాలలో ఆ ఉపాధ్యాయులు సెలవు పెడితే దగ్గరలోని వేరే స్కూల్ నుండి ఆ పాఠశాలకు డిప్యూటేషన్ వేయాల్సి ఉంటుంది. ఈ పని మండల విద్యాశాఖాధికారి చేయాల్సి ఉంటుంది. కానీ పక్కనున్న స్కూళ్లలోకూడా దాదాపు సింగిల్ టీచర్స్ మాత్రమే ఉంటున్నారు. మరోవైపు హైస్కూల్ నుండి పంపిద్దామంటే అక్కడ నుండి టీచర్లను పంపడానికి ఆయా స్కూళ్ల ప్రధానోపాధ్యాయులు ఇష్టపడడం లేదు. దీంతో ఉపాధ్యాయులను సర్దుబాటు చేయడం మండల విద్యాశాఖాధికారులకు కష్టమవుతున్నది. కానీ అవసరాల నిమిత్తం అదే రోజున తమకు సెలవు



కావాలని ఉపాధ్యాయులు పట్టుబడుతున్నారు.దీంతో ఏంచేయాలో అర్థంకాక మండల విద్యాశాఖాధికారులు సతమతమవుతున్నారు. సింగిల్ టీచర్ల సమస్యలు తీరాలంటే మరో టీచర్‌ను ఆ పాఠశాలలో నియమించాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న వివిధ విద్యా కార్యక్రమాలు నాడు,నేడు,జగనన్న విద్యాకానుక, ఆన్‌లైన్ స్టూడెంట్ అటెండెన్స్ విద్యార్థులమార్కుల ఆన్‌లైన్ ఎంట్రీ,టాయిలెట్స్, ఇన్స్పెక్షన్, మిడ్ డే మీల్ ఆన్‌లైన్ యాప్స్‌లో డేటా ఎంట్రీ ఇలాంటి పనులు రోజువారీ చేయాల్సిరావడం, టీచింగ్ ఎట్‌రైట్ లెవల్ వంటి అభ్యసన కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంది. ఇన్ని పనుల భారంతో పూర్తిస్థాయిలో విద్యార్థులకు విద్యను అందించడం సింగిల్ టీచరుకు సాధ్యంకాదని అర్థమవుతున్నది. కాబట్టి ప్రతి స్కూల్లో రెండో టీచరు పోస్టు ఏర్పాటు చేయడం లేదా అంగన్‌వాడీలతో సింగిల్ టీచర్ల స్కూళ్లతో విలీనం చేస్తే ఈ సమస్య శాశ్వతంగా పరిష్కారం అవుతుందని కొన్నిఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి. అంగన్‌వాడీల్లో సిబ్బంది కొరతలేదు. దీంతో ఈ రెండింటినీ విలీనం టీచర్లకు సెలవుల సంకటం తప్పుతుంది. కాగా ఇప్పటికే సింగిల్ టీచర్లపై బోధనేతర పనిభారం అధికంగా ఉంది. యాప్ ద్వారా పిల్లలహాజరు, బయోమెట్రిక్ నమోదు, మిడ్ డే మీల్ పర్యవేక్షణ, మండల విద్యాశాఖాధికారి కార్యాలయం నుంచి పుస్తకాలు, క్వశ్చన్ పేపర్లు తీసుకురావడం లాంటి పనులతో సింగిల్ టీచర్లు బోధించే సమయం తగ్గిపోతోంది.దీంతో ఆ పిల్లల చదువుకుంటుపడుతోంది. అదే అంగన్‌వాడీలలో విలీనం చేయడమో, రెండో ఉపాధ్యాయ పోస్టు ఇవ్వడం చేయాలి. లేకపోతే ఈ సమస్య పరిష్కారం కాదు. విద్యాసంవత్సరం సగంపూర్తయింది. అయినా పాఠశాలల్లో బోధకుల సమస్య కొలిక్కిరాలేదు. విద్యాశాఖ కొత్తగా ముఖ ఆధారిత యాప్ ద్వారా హాజరు విధానం ప్రవేశపెట్టింది.నిర్ణీత సమయంలో పనిచేసే పాఠశాల ప్రాంగణంలోనే అది నమోదవుతుంది. ఏకోపాధ్యాయులున్నచోట టీచర్ సెలవు పెట్టాలంటే ముందుగా మండల విద్యాశాఖాధికారికి తెలియచేయాలి. వాళ్లు సమీపంలోని ఇతర పాఠశాల నుంచి సర్దుబాటు చేస్తారు. ఎవరూ అందుబాటులో లేకపోతే క్లస్టర్ రిసోర్స్ పర్సన్ను ఆయా స్కూళ్లకు పంపుతారు. ఒకవేళ వేరేస్కూళ్ల నుంచి ఉపాధ్యాయులు లేదా సియార్పి వచ్చినప్పటికీ వాళ్లు ఆరోజు చేయాల్సిన రోజు వారి ఆన్‌లైన్ పనులు పూర్తి చేసివెళ్తున్నారు. కానీ బోధన చేసేందుకు అవకాశం లేదు. ప్రస్తుతం ఈ ప్రక్రియ సక్రమంగా జరగడం లేదు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సింగిల్ టీచర్స్‌లేని విధంగా స్కూల్స్ నడపాలి. ప్రతీ పాఠశాలలో కనీసంఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలాచర్యలు తీసుకోవాలి.ఉపాధ్యాయులకు బోధనా కార్యక్రమాలు తప్ప ఇతర పనులైన టాయిలెట్స్,మిడ్ డే మీల్ పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించరాదు.అంగన్‌వాడి కేంద్రాలను స్కూళ్లకు కలిపి ఆయా అంగన్‌వాడి కార్యకర్తల సేవలు స్కూళ్లలో వినియోగించుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.జగనన్న విద్యాకానుక, జగనన్న గోరుముద్ద, అమ్మఒడిలాంటి కార్యక్రమాల అమలు బాధ్యతలు పూర్తిగా గ్రామ వార్డుసచివాలయం ఉద్యోగులకు అప్పగించి ఉపాధ్యాయులను కేవలం బోధనా కార్యక్రమాలకు మాత్రమే వినియోగించాలి. నాడు, నేడు పనుల నుంచి ఉపాధ్యాయులను తప్పించాలి. ●

# మహిళల హక్కుల పట్ల అవగాహన అవసరం



రామకిష్టయ్య సంగనభట్ల

ఆధునిక సమాజంలో గృహ హింసలు, స్త్రీలపై అత్యాచారాలు, లైంగిక వేధింపులు నానాటికీ అధికం అవుతున్నాయి. ఆత్మనున్యతా భావానికిలోనై స్త్రీలు ఆత్మహత్యలు చేసుకోవడం కొనసాగుతూ ఉన్నాయి. వీటన్నింటిని అరికట్టే ప్రయత్నంలో 1999 డిసెంబరు 17వ తేదీన ఐక్యరాజ్యసమితి ఒక తీర్మానాన్నిచేసి, ప్రతియేడు నవంబరు 25న స్త్రీల హక్కుల పరిరక్షణ, స్త్రీ హింసా వ్యతిరేక దినముగా పాటించాలని తీర్మానించింది. ఆనాది నుండి అబలలుగా ముద్రవేయబడిన ఆడవారికి అడుగువేస్తే ఆపద, గడియగడియకో గండం.అనుక్షణం ఆందోళన. మహిళలపై అణచివేతలు కొనసాగుతుండడం నిత్యకృత్యాలే అవుతున్నాయి. మహిళలకు రాజ్యాంగం ఎన్నోహక్కులు కల్పించినా వాటిపై సరైన అవగాహన లేకపోవడం, కనీసం వాటి గురించి తెలియకపోవడంతో అతివలు మరింత అన్యాయాలకు గురవుతున్నారు. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెస్తున్నా,ఆచరణలో సాధ్యంకాని పరిస్థితి. పుట్టక ముందే భ్రూణహత్యలు, పుట్టిన తర్వాత వివక్షలు, మగువల జీవితాలను నరకప్రాయం చేస్తున్నాయి. తమపై వివక్షను, వేధింపులను ఎదుర్కోవడానికి వారు ఎలాంటి నేరాలకు ఎలాంటి శిక్షలు ఉంటాయో తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. అందులో భాగంగా భారతీయ శిక్షాస్మృతిలోని కొన్ని ప్రధాన సెక్షన్‌లుసెక్షన్ 100 ప్రకారం ఆత్మరక్షణ కోసం ఒక వ్యక్తిమీద దాడిచేస్తే సదరు వ్యక్తి చనిపోయినా శిక్ష పడదు.166(బి) సెక్షన్ ప్రకారం బాధితురాలికి ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స ఇవ్వకపోతే సంబంధిత సిబ్బంది, యాజమాన్యం మీద కేసు వేయవచ్చు. 228(ఏ) సెక్షన్ ద్వారాలైంగిక దాడికి గురైన మహిళ అనుమతి లేకుండా మీడియాలో ఆమె పేరు, ఫొటోలు ప్రచురించకూడదు. అలా చేసిన పక్షంలో సదరు సంస్థపై చర్యలు తీసుకోవచ్చు. 354 సెక్షన్ ప్రకారం స్త్రీశరీరాన్ని లైంగిక ఉద్దేశంతో చూసినా,తాకినా, అవమానపరిచినా, అనుమతి లేకుండా ఫొటో, వీడియో తీసినా ఈ సెక్షన్ కింద ఫిర్యాదు చేయవచ్చు. 376 సెక్షన్ కింద మహిళ అనుమతి లేకుండా సెక్సులో పాల్గొంటే అది అత్యాచారంగా భావించి అది చట్టరీత్యానేరం అవుతుంది. ఒకవేళ మైనర్ బాలిక ఆమె ఇష్టప్రకారమే చేసినా పురుషుడికి పోక్సో చట్టం కింద సుమారు పది సంవత్సరాల కఠిన కారాగారశిక్ష. భార్య ఉండగా మరో పెళ్లి చేసుకుంటే 494 సెక్షన్ ప్రకారం అతని మీద కేసు నమోదు చేయవచ్చు. కేసు రుజువైతే ఏడేళ్లజైలు శిక్షపడుతుంది. 498(ఏ) సెక్షన్ ఓ వివాహితను ఆమె భర్తకానీ, భర్త బంధువులు కానీ అదనపు కట్నం కింద ధన,వస్తు, ఆభరణాలుఅడిగితే



ఈ సెక్షన్ ప్రకారం శిక్షార్హులు. గృహినులను శారీరకంగా, మానసికంగా, హింసించినా, అందుకు ప్రేరేపించినా, ప్రోత్సహించినా గృహ హింసా చట్టంకింద కేసు వేయవచ్చు. కనీసం మూడేళ్ల జైలు శిక్షతోపాటు జరిమానా విధించబడుతుంది. 509 సెక్షన్ మహిళలతో అవమానంగా మాట్లాడినా, సైగలు చేసినా, అసభ్యకర వస్తువులను ప్రదర్శించినా ఈచట్టం ప్రకారం శిక్షకు అర్హులు. ఒంటరిగా ఉన్నప్పుడు అసభ్యకరంగా పాటలుపాడుతూ, శబ్దాలు చేస్తూ ఎవరైనా ఇబ్బంది పెడితే సెక్షన్ 294 ప్రకారం వారిపై ఫిర్యాదు చేయవచ్చు. కనీసం మూడు నెలలకు తగ్గకుండావారికి జైలుశిక్ష, లేదా కొంత జరిమానా వేయవచ్చు. ఉద్దేశపూర్వకంగా ఎవరైనా మహిళలను వెక్కిరించినా,అనుకరించినా, వారిపై సెక్షన్ 354(డి) ప్రకారం ఫిర్యాదు చేయవచ్చు. నిందితులకు మూడు నుంచి ఐదుఏళ్ల వరకు జైలుశిక్షపడే అవకాశముంది. పనిచేసే ప్రదేశాల్లో తోటిఉద్యోగులు కానీ, బాస్ కానీ ఆఫీసు పనుల్లో అలుసుగా తీసుకొని సెక్సువల్ కాంటాక్ట్ కోసం ఇబ్బంది పెడితే 2013 వేధింపుల చట్టం ప్రకారం ఫిర్యాదు చేయవచ్చు. ఒకరి ఫొటోను మార్ఫింగ్ చేసి వారి శరీరాలకు ముఖాన్ని అతికించి ఇబ్బందికరంగా ఇంటర్నెట్‌లో షేర్ చేస్తున్న సంఘటనలలోసెక్షన్ 499 ప్రకారం ఫిర్యాదు చేయవచ్చు. నిందితుడికి రెండేళ్ల జైలు శిక్ష పడవచ్చు. ఒక మహిళను దౌర్జన్యంగా, బలప్రయోగం వల్ల తన శరీరంపై ఉన్న దుస్తులను తీసివేసినా, ఆ వ్యక్తికి సెక్షన్ 354(బి) ప్రకారం మూడు నుంచి ఏడేళ్ల జైలు శిక్షపడుతుంది. 13/2013 సవరణ చట్టంద్వారా ఈ సెక్షన్ అదనంగా చేర్చబడింది. ఒక మహిళ విద్యార్థినికి సంబంధించిన రహస్య వ్యక్తిగత ఫొటోలుతీయడం, వీడియోలు తీసి వాటిని ఇతరులకు పంపించినా 354(సి)సెక్షన్ కింద ఏడాదినుంచి మూడేళ్లవరకు జైలుశిక్ష పడుతుంది. వ్యభిచారానికి, 18యేళ్లలోపు బాలికను కొనుగోలు చేసినా సెక్షన్ 373 ప్రకారం పదేళ్ల జైలుశిక్ష విధించడంతోపాటు జరిమానా విధిస్తారు.బాలికను వ్యభిచారానికి మారేందుకుప్రోత్సహించినా, ప్రలోభపెట్టినా సెక్షన్ 366(ఏ)కింద పదేళ్లజైలుశిక్షతో పాటు జరిమానా విధించబడుతుంది.నిండు గర్భిణిని చంపాలనే ఉద్దేశంతో చేపట్టిన ఒకచర్య పర్యవసానంగా ఆమె చనిపోతే నేరస్తుడిపై సెక్షన్ 316ప్రకారం ప్రాణహరణకింద నేరం మోపబడుతుంది. ఆమె మరణించడానికి బదులుగా గర్భంలోని శిశువు మరణిస్తే 10ఏళ్లవరకు జైలుశిక్షపడుతుంది. ఒక బృందంలోని సభ్యులు ఒక మహిళపై లైంగిక దాడి చేసిన సందర్భాల్లోనూ వారిలో ప్రతివ్యక్తి నేరానికి పాల్పడినట్లే పరిగణించబడుతుంది. సెక్షన్376-బి కింద ప్రతి ఒక్కరికీ 20ఏళ్లు తగ్గకుండా జీవిత ఖైదు శిక్షవిధిస్తారు. 13/2013 సవరణ చట్టం ద్వారా ఈసెక్షన్ సవరించబడింది. స్త్రీ, బాలికను గానీ తన ఇష్టానికి వ్యతిరేకంగా ఓ వ్యక్తిని వివాహం చేసుకునేందుకు బలవంతంగా అంగీకరించాలని ఒత్తిడి తేవడం,ఆ స్త్రీని అపహరిస్తే బలవంతంగా వివాహం చేసుకునే వ్యక్తికి సెక్షన్ 366 కింద పదేళ్ల జైలుశిక్షతోపాటు జరిమానా పడుతుంది. ఇలాంటి చట్టాల గురించి మహిళలు అవగాహన కలిగి ఉండాలి. అలాగే సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ స్త్రీలపట్ల బాధ్యతగా ప్రవర్తించాలి. ●

# ఎన్నికలపై డబ్బు ప్రభావం తగ్గించలేమా?

కనుమ ఎల్లారెడ్డి

ఎన్నికలు ప్రజాస్వామ్యానికి ఆయువు పట్టు లాంటివి. ఎన్నిక వ్యవస్థ భారతదేశంలో స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థ. ఎన్నికలు లేకపోతే ప్రజాస్వామ్యం మనుగడ ఉండదు. భారతదేశంలో ఎన్నికలు అనేవి ఓ ప్రహసనం లాంటివి.భారత్‌లో ఎన్నికలకు అయ్యే ఖర్చు అపారం. ఈ డబ్బుతో ఓ చిన్న దేశాన్ని బాగుపరచవచ్చు. ఇటీవల కాలంలో వచ్చిన మార్పులు మూలంగా ఎన్నికలు ప్రజలలో ఓ అభిప్రాయాన్ని కలిగిఉన్నారు. అదేమిటంటే డబ్బు ఈ రోజుల్లో ఎవరు ఎక్కువ వెదజల్లుతారో వారే విజయం సాధించడం జరుగుతోంది.డబ్బు ఇవ్వడం అనేది రాజకీయ పార్టీలే ప్రజలకు నేర్పించారు. గతంలో ఏ రాజకీయ పార్టీ నాయకులుకాని కార్యకర్తలు కాని ప్రజల గృహాలదగ్గరకు వచ్చి డబ్బు అందే ఏర్పాటు చేయలేదు. ఓట్లు వేయమనే అడిగేవారు. కాని రానురాను ఎన్నికలలో డబ్బే ప్రధాన పాత్ర పోషిస్తోంది. నాయకులు ఎలాంటి వాడో చూడడం లేదు.ఏ పార్టీవాళ్లు ఎక్కువ డబ్బిస్తేవాళ్లే గెలవడం కద్దు. స్వతంత్ర భారతదేశంలో ఎన్నికలు మొదటిసారిగా 1951లో జరిగాయి. అప్పుడు జాతీయ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అప్పుడే రాష్ట్రాలలో ఎన్నికల పట్ల ప్రజలు అప్రమత్తమయ్యారు. ప్రథమ ప్రధాని జవహార్‌లాల్‌నెహ్రూ నుంచి నేటి నరేంద్రమోడీ వరకు ఈ ప్రాస్థనం సాగింది. అయితే ఎవరూ ఎన్నికలలో సంస్కరణలు తీసుకురాలేదు. తీసుకువచ్చినా సంస్కరణలు సక్రమంగా అమలు కావడం లేదు. నెహ్రూ ప్రధానిగా ఉన్న కాలంలో కొన్ని సంస్కరణలు తీసుకువచ్చినా పాత సంస్కరణల స్థానంలో నూతన సంస్కరణలు రావడానికి అవకాశం ఉండాలి. ఎన్నికల సంఘంలో ఒక ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇద్దరు సాధారణ కమిషనర్‌లు ఉంటారు. వీరి పదవీకాలం ఆరేళ్లు లేదా అరవై అయిదు సంవత్సరాలు. ఇందులో ఏది ముందు వస్తే అది. తరచి చూస్తే 2004 నుంచి ఒక్క సి.ఇ.సి కూడా తమ ఆరుసంవత్సరాల పదవీకాలాన్ని పూర్తి చేయలేదు. ప్రధాన ఎన్నికల కమిషనర్లను నియమించాలి అంటే ఓ వ్యవస్థ ఉండాలి. ఎన్నికల కమిషనర్ల నియామకానికి కొలీజియంలాంటి వ్యవస్థ ఏర్పాటు చేయాలి అనే అభిప్రాయం ఉంది. సర్వోత్తముడైన వ్యక్తిని ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా ఉండాలని చెప్పింది. ఎన్నికల ప్రధాన కమిషనర్ సంస్కరణలు ప్రోదిచేసే వ్యక్తి అయి ఉండాలని అభిప్రాయపడింది. ఇంతవరకు ఎన్నికల వ్యవస్థలో సంస్కరణలు తీసుకురాగలిగిన వ్యక్తి శేషన్. ఆయన ఒక్కరే చేసిన సంస్కరణలు ఆమోదింపదగినవి. ముఖ్యంగా ఓటర్లకు గుర్తింపు కార్డు ఆయన హయాంలో ప్రవేశపెట్టినదే. ఆ సంస్కరణే ఇప్పటికీ నడుస్తోంది. రాజ్యాంగం ఎన్నికల సంఘంపై అపారమైన అధికారాలను మోపింది. అధికారాలు అయితే ఇచ్చింది కానీ ఇప్పటికీ ఇంకా తగిన సంస్కరణలు



లేకపోవడం శోచనీయం. ఏదో ఎన్నికల సంఘానికి కమిషనర్‌గా ఉన్నాంఅని అదేమాకు క్రెడిట్ అనేవిధంగా నేటి ఎన్నికల సంఘం భావిస్తున్నట్లుగా ఉంది. ఎన్నికల కమిషన్ తీరును పరిశీలిస్తే 2004 ఉంచి ఒక్క సి.ఇ.సి కూడా ఆరు సంవత్సరాలు పదవీ కాలం పూర్తి చేయలేదు. వచ్చినవాళ్లు ఏదో స్వల్పకాలానికి నియమించబడి మొక్కుబడిగా చేస్తున్నారు.అందుకే ఎన్నికల సంఘానికి దృఢమైన వ్యక్తులు రావాలని, ఓ స్పష్టమైన విధానం ఉండాలని తెలుస్తోంది. ఇప్పుడు సంస్కరణలు చేయాలంటే కమిషన్‌కు కత్తి మీద సాము లాంటిదే. కమిషనర్లను నియమించేది రాష్ట్రపతి అయినా ప్రధానమంత్రి, మంత్రివర్గం ఎన్నిక చేయబడిన వారే ఉంటారు. కమిషనర్లు అందరూ ప్రధానికి దగ్గరవాళ్లే అని స్పష్టమవుతోంది. ప్రధాన కమిషనర్, సాధారణ కమిషనర్లు గల వ్యవస్థ 'నిర్వాచన్ సదన్'కు అత్యవసరమని కమిషనర్ల ఎంపిక సరైన విధానంలో రూపొందించాలని అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణికి సూచించింది. ఎన్నికలలో అనేక లోపాలు ఉన్నాయి. ఇది తెలిసి చేస్తున్నారో, తెలియక చేస్తున్నారో అర్థంకావడం లేదు. భారతదేశంలో చాలావరకు ఎన్నికలలో డబ్బు విచ్చలవిడిగా పెడతారు. ఇంకా రిగ్గింగ్‌కు పాల్పడటం, ముఖ్యంగా మద్యం పంచడం మొదలగు వాటికి పాల్పడుతున్నారు. దీనిని అరికట్టాలి.ముఖ్యంగా కులం, మతం ఇవి ఓటర్లను ప్రభావితం చేస్తున్నాయి. దానికితోడు ఓటర్లు కూడా తమ కులంవారికి, తమ మతం వారికే ఓటు వేస్తున్నారు. ఈ విధానం పోవాలి. నాయకుల గుణగణాలు ఓటర్లు చూడాలి. ఎన్నికల్లో ప్రధానంగా అంగబలం, ఆర్థికబలంఉన్నవారు పోటీ చేస్తుండడంతో ఎన్నికల వ్యవస్థ నిర్వీర్యమైపోతుంది. ఎన్నికలలో అనేక అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. వీటిని అరికట్టాలంటే ప్రజాస్వామిక వ్యవస్థలో ఎన్నికల సంస్కరణలు ప్రస్తుతం అవసరం. అందు నిమిత్తం కొన్ని కమిటీలు తార్కుండేకమిటీ, గోస్వామి కమిటీ నియమించడం జరిగింది.ఈ కమిటీ కొన్ని సూచనలు చేసింది. వాటిలో ప్రధానంగా ఓటు వయస్సు తగ్గించడం (21 నుంచి 18) ఓటర్లకు గుర్తింపు కార్డులు ఉండటం వల్ల బోగస్ ఓట్లు తగ్గించడం ముఖ్యంగా రిగ్గింగ్ జరగకుండా ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ (ఇ.వి.ఎమ్) ప్రవేశపెట్టడం. ఇవన్నీ ఉత్తమోత్తమైన సంస్కరణలే అయితే ప్రధానంగా డబ్బుపంచడం ఆరికట్టలేకపోవడం ఎన్నికల విధానానికే అడ్డంకిగా ఉంది. ఎన్నికల్లో ఫలానా పార్టీ వారి డబ్బు దొరికింది అని వార్తలు వింటున్నామే కాని అవి ఏ పార్టీతాలూకు అనేది కచ్చితంగా తెలపడం లేదు. మీవంటే మీవి అని నాయకులు దుమ్మెత్తిపోసుకుంటారు. అది ఫలానా పార్టీ వారి డబ్బు అని చెబితే ఎన్నికల్లో పోటీ చేయకుండా నిరోధించాలి. లేకపోతే శాశ్వతంగా ఎన్నికలకు దూరంగా ఉంచాలి. అందుకు చట్టం రావాలి. తేవాలి. ఇటువంటి ప్రజోపకర చట్టాలు చేయరు. దీనికి ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకోవాలి. అప్పుడే డబ్బు ప్రభావం చాలా వరకు తగ్గుతుంది. ఓటర్లకు కూడా ఓ భరోసా ఉంటుంది. ఎన్నికలలో మనదేశ గౌరవం ఇనుమడించాలి అంటే ఇంకా మరిన్ని సంస్కరణలు తీసుకురా వాల్సిన అవసరం ఉంది. అప్పుడే విశ్వంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారత్‌కు గౌరవం లభిస్తుంది. భారత్ తీసుకున్న సంస్కరణలు మిగతా దేశాలకు కూడా స్ఫూర్తిగా ఉంటాయి. ●

25-11Pg5:Layout 1 11/25/22 12:39 AM Page 1



# మళ్లీ విజృంభిస్తున్న మీజిల్స్




## 13 మంది మృతి, ఒకరి నుంచి ఒకరికి వ్యాపించే వైరస్

**న్యూఢిల్లీ, నవంబరు 24:** తట్టు వ్యాధి మళ్లీ విజృంభిస్తోంది. కొన్ని దశాబ్దాలుగా నియంత్రణలో ఉన్న ఈ వైరస్ మరోసారి పంజా పంజా విసురుతోంది. ముంబయి నగరంలో నెల రోజుల వ్యవధిలోనే ఈ వ్యాధి 13 మంది చిన్నారులను బలి తీసుకుంది. ఆ నగరంలో ఏకంగా 233 మీజిల్స్ పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. వీటిలో గత రెండు నెలల్లోనే 200 కేసులు నమోదయ్యాయి. గడిచిన కొన్నేళ్లుగా ఈ స్థాయిలో కేసులు నమోదవడం ఇదే తొలిసారి. మహారాష్ట్రతో పాటు బీహార్, గుజరాత్, హర్యానా, జార్ఖండ్, కేరళ రాష్ట్రాల్లోనూ మీజిల్స్ కేసులు నమోదవుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోనూ మీజిల్స్ కేసులు నమోదయ్యాయి. కేసుల్లో పెరుగుదలకు కొవిడ్ సంక్షోభమే కారణమని వైద్య నిపుణులు చెబుతున్నారు. ముంబయితోపాటు మాలేగావ్, భీవాండి, థాణె, నాసిక్, అకోలా, కళ్యాణ్ తదితర ప్రాంతాల్లో మీజిల్స్ కేసులు నమోదవుతున్నాయి. మీజిల్స్ బారిన పడి 8 నెలల చిన్నారి మృత్యువాతపడింది. దీంతో ముంబయిలో ఈ వ్యాధి కారణంగా మరణించిన వారి సంఖ్య 13కు చేరింది. మృతి చెందిన చిన్నారుల్లో 11 నెలల మధ్య వయసు వారు ముగ్గురు 1,2 సంవత్సరాల మధ్య వయసు వారు 8 మంది, 3,5 యేళ్ల మధ్య వయసు వారు ఇద్దరు ఉన్నారు. మహారాష్ట్రలో మీజిల్స్ కేసుల్లో గత కొన్నేళ్లుగా ఇది భారీ జంప్. 2021లో 10 కేసులు, 1 మరణం నమోదయింది. 2020లో 29 కేసులు నమోదయ్యాయి. 2019లో 37 కేసులు నమోదు కాగా, 3 మరణాలు సంభవించాయి. తట్టు, పొంగు, గవదబిళ్లలు, ఆటలమ్మ ఒకే వర్గానికి చెందిన వ్యాధులు. ఇటీవల వ్యాప్తి చెందుతున్న మంకీపాక్స్ వైరస్ వీటికి మరో రూపం. మారుతున్న కాలంతో పాటు వైరస్‌లు రూపాంతరం చెంది, కొత్త లక్షణాలతో వ్యాప్తి చెందుతున్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇటీవలి కాలంలో వ్యాక్సినేషన్ సరిగ్గా జరగకపోవడమే మీజిల్స్ వ్యాధి విజృంభించడానికి కారణం అని వైద్యాధికారులు తెలిపారు. కొవిడ్ సంక్షోభం కారణంగా చిన్నారులకు మీజిల్స్ వ్యాక్సిన్ వేయించేందుకు చాలా మంది తల్లిదండ్రులు ముందుకు రాలేదని, దీంతో ఆ వ్యాధి కేసులు పెరుగుతున్నాయని వెల్ల డించారు. ఇలాంటి చిన్నారుల 20 వేల మంది ఉన్నట్లు గుర్తించామని వారికి వ్యాక్సిన్ వేయించేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

# కాంగ్రెస్‌లో మోసగాడు సచిన్ పైలట్



## పదిమంది ఎమ్మెల్యేలు కూడా లేని పైలట్ ఎలా సిఎం అవుతారు?: రాజస్థాన్ సిఎం అశోక్ గెహ్లాట్

**జైపూర్, నవంబరు 24:** కేవలం పది మంది ఎమ్మెల్యేల మద్దతుకూడా లేని సచిన్‌పైలట్‌ను కాంగ్రెస్ హైకమాండ్ ముఖ్యమంత్రిగా చేయలేదని రాజస్థాన్ సిఎం అశోక్ గెహ్లోత్ తన ప్రత్యర్థి పైలట్‌పై విమర్శలు కురిపించారు. పార్టీలో మోసగాడు సచిన్‌పైలట్ అని ఆయన పదేపదే పేర్కొన్నారు. అందులోనూ పార్టీపై తిరుగుబాటు ప్రకటించిన నాయకుడినిముఖ్యమంత్రిని ఎలా చేస్తుందని ప్రశ్నించారు. ఒక పార్టీ అధ్యక్షుడు తన పార్టీ ప్రభుత్వాన్ని తానే పడగొట్టాలని ప్రయత్నించడం బహుశా భారత చరిత్రలో ఒక్క రాజస్థాన్‌లోనే జరిగిందని పేర్కొన్నారు. 2020లో జరిగిన సచిన్‌పైలట్ తిరుగుబాటునే ఈసందర్భంగా ప్రస్తావించారు. అయితే ఇందుకు సంబంధించి గెహ్లోత్ ఎలాంటి ఆధారాలను మాత్రం చూపించలేకపోయారు. అలాగే బిజెపి ఇందుకు నిధులు సమకూర్చిందన్న ఆరోపణలపైనా ఆధారాలుచూపించలేదు. అయితే కేంద్ర మంత్రి అమిత్‌షాతోపాటు సీనియర్ బిజెపి నాయకులు మొత్తం ఆనాడు కుట్రలో పాల్గొన్నారని పేర్కొన్నారు. ఆనాడు పైలట్ రెండేళ్లపాటు డిప్యూటి సిఎంగా పనిచేసిన తర్వాత 19 మంది తన వర్గం ఎమ్మెల్యేలతోకలిసి ఢిల్లీకి సమీపంలోని ఒక ఫైవ్‌స్టార్ హోటల్‌లో బసచేసి క్యాంపు రాజకీయాలు షురూచేసారు. తనకు సిఎం పదవి ఇవ్వకపోతే తాను పార్టీనుంచే బైటికి వెళ్లిపోతానని ప్రకటించి పార్టీలో చీలికలకు బీజం వేసారని ఆరోపించారు. అందుకు ప్రతిగా అశోక్‌గెహ్లోత్ తన వర్గం 100 మంది ఎమ్మెల్యేలతో చేసిన బలప్రదర్శనతో తన పదవిని కాపాడుకోగలిగారు. పైలట్ చర్యలకుగాను ఆయన్ను పిసిసి పదవినుంచి తొలగించారు. దీనితో ఆయనకేడర్‌పై తీవ్ర ప్రభావంచూపించింది. ఆ తర్వాత ఆయన డిప్యూటి సిఎంగా కూడా ఉద్వాసనకు గురయ్యారు. దీనిపై గెహ్లోత్ తాజాగా మాట్లాడుతూ పైలట్ ఢిల్లీలో ఇద్దరు సీనియర్ కేంద్ర మంత్రులను కలిసారని, అమిత్‌షా, ధర్మేంద్ర ప్రధాన్‌లు ఈ కుట్రలో పాలుపంచుకున్నారన్నారు. ఢిల్లీలో వారు పైలట్‌తో సమావేశం అయ్యారని ఒక్కో ఎమ్మెల్యేకు ఐదు కోట్లు, మరికొందరికి పదికోట్లు కూడా ముట్టచెప్పారని ఆరోపించారు. ఈసొమ్ము ఢిల్లీ బిజెపి కార్యాలయంనుంచే వచ్చిందని అంతేకాకుండా పైలట్‌శిబిరాన్ని కేంద్ర మంత్రి ప్రధాన్ సందర్శించారని అదేసమయంలో కాంగ్రెస్ దూతలకు అక్కడ ప్రవేశం లేకపోయిందని అన్నారు. గెహ్లోత్ వ్యాఖ్యలపై బిజెపి స్పందించిఇవన్నీ నిరాధారమని కొట్టేసింది. గెహ్లోత్ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే బిజెపిని విమర్శిస్తున్నారని రాజస్థాన్ బిజెపి చీఫ్ సతీష్ పూనియా అన్నారు. పైలట్ కాంగ్రెస్‌లో ఇపుడు అత్యంత దిగువస్థాయికి ఆయన హోదాపడిపోయింది. ఒకవిధమైన అనిశ్చితి ఆయనవర్గంలో నెలకొంది. అశోక్ గెహ్లోత్‌ను ఎఐసిసి అధ్యక్షుడుగా పగ్గాలు చేపట్టాలన్న డిమాండ్‌కు స్పందించిన గెహ్లోత్ రాజస్థాన్ సిఎంగా కూడా కొనసాగితేనే పదవిని ఇచేపట్ట గలనని చెప్పడంతో ఎన్నికల్లో ఖర్గే అభ్యర్థిత్వం నిర్ణయించారు. పార్టీ బాస్‌గా గెహ్లోత్ నియమితులయితే పైలట్‌ను ముఖ్యమంత్రిని చేయాలని ఆయన వర్గం డిమాండ్‌చేసింది. దీనితో గెహ్లోత్ అప్రమత్తం అయి తన వర్గాన్ని కాపాడుకున్నారు. 90 మంది ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించి పైలట్‌ను సిఎం చేసేందుకు ససేమిరా వీలులేదని హైకమాండ్‌కు హెచ్చరికలుపంపించారు. అదే జరిగితే తామంతా రాజీనామాలుచేస్తామని కూడా స్పష్టంచేసారు. అసలు ఈ మొత్తం వివాదానికి కారణం 2018 ఎన్నికల్లో సిఎం పదవి రొటేషన్‌ప్రాతిపదికన కొనసాగుతుందన్న నిర్ణయాలకు రావడమేనని కేడర్‌చెపుతోంది. గెహ్లోత్ తనను కావాలనే ప్రతి అంశంలోను పక్కన పెట్టారని తన మద్దతుదారుల ఫోన్లు కూడా టాప్ చేసి రాజకీయంగా వారిని వేధింపులకు గురి చేసారని ఆరోపించారు. పైలట్‌కు కూడ సిఎంపదవి ఇచ్చేందుకు హామీ ఇచ్చారనడం అవాస్తవమని అది ఆయన అపోహ మాత్రమేనని గెహ్లోత్ చెపుతున్నారు. ఇప్పటికీ అదేభావనలో ఉంటే రాహుల్ గాంధీనే స్వయంగా అడగాలని గెహ్లోత్ చెపుతున్నారు. పైలట్ ఎట్టి పరిస్థితుల్లోను ముఖ్యమంత్రి కాలేరని అదే జరిగితే తమ వర్గంనుంచి తిరుగుబాటు తప్పదని గెహ్లోత్ చెపుతున్నారు. మరో ఏడాదిలో రాజస్థాన్ ఎన్నికలకు వెళుతున్న తరుణంలో ప్రభుత్వంపై ఎలాంటి వ్యతిరేకత లేదని పార్టీ ఎవరికి ప్రచార బాధ్యత ఇస్తే వారే చూసుకుంటారని గెహ్లోత్ చెప్పడంచూస్తే ఏపరిస్థితికైనా తాను సిద్ధమేనని స్పష్టంచేస్తున్నట్లుగా ఉంది.

## అగ్రవర్ణ పేదల రిజర్వేషన్లపై సుప్రీంలో రివ్యూపిటిషన్

**న్యూఢిల్లీ, నవంబరు 24:** ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు (ఇడబ్ల్యూఎస్) 10శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాజ్యాంగంలోని 103వ సవరణ రాజ్యాంగ చెల్లుబాటును సమర్థిస్తూ ఐదుగురు సభ్యులతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెల్లడించింది. అయితే ఈ తీర్పును సమీక్షించాలని కోరుతూ కాంగ్రెస్ నేత జయ ఠాకూర్ సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేశారు. రాజ్యాంగంలోని 103వ సవరణను సమర్థిస్తూ 2022, నవంబరు 7 జస్టిస్ దినేష్ మహేశ్వరి, జస్టిస్ బేలా త్రివేది, జస్టిస్ జెబి పార్దివాలా జారీచేసిన ఉత్తర్వులు సమీక్షించాలని పిటిషన్ కోరారు. వెనుకబడిన తరగతులను మినహాయించాలనే కారణంతో సవరణను పక్కనపెట్టిన భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి యుయు లలిత్, జస్టిస్ రవీంద్రభట్‌ల వైఖరిని తాము అంగీకరిస్తున్నట్లు పిటిషన్‌లో పేర్కొన్నారు. "భారత రాజ్యాంగం ప్రాథమిక నిర్మాణాన్ని మార్చే 103వ రాజ్యాంగ సవరణ తీవ్ర వైరుధ్యం. ఇది ఇంద్ర సాహ్నీఅండ్ ఓర్స్. వి.యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీం తీర్పుకు విరుద్ధం తరగతిని ఆర్థిక ప్రమాణాలకు సంబంధించి మాత్రమే. ప్రత్యేకంగా నిర్ణయించడం సాధ్యం కాదు" అని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ రిజర్వేషన్ దేశంలో సమానత్వ కోడ్‌ను ఉల్లంఘించడమేనని, ఇది వివక్షకు దారితీస్తుందని పిటిషనర్ పేర్కొన్నారు. మన దేశంలో ఎంతోకాలంగా రిజర్వేషన్లు అమల్లో ఉన్నప్పటికీ, ఎస్సీ, ఎస్టీ, ఇతర వెనుకబడిన తరగతులకు కల్పించే మొత్తం రిజర్వేషన్లు కేవలం 47.46 శాతమేనని అన్నారు. ఇప్పుడు కేవలం ఈడబ్ల్యూఎస్‌కే 10శాతం రిజర్వేషన్ ఎలా ఇస్తారని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ సర్వీసుల్లో చాలాకాలంగా రిజర్వేషన్లు అమల్లో ఉన్నప్పటికీ షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఇతర వెనుకబడిన తరగతుల మొత్తం శాతం 47.46శాతం మాత్రమేనని రివ్యూ పిటిషన్‌లో పేర్కొన్నారు. 3:2మెజారిటీ వీక్షణతో సుప్రీంకోర్టు రాజ్యాంగ బెంచ్ ఇటీవల ఇడబ్ల్యూఎస్‌కి 10శాతం అందించే 103వ రాజ్యాంగ సవరణను సమర్థించింది. అయితే మాజీ సికెఐ లలిత్‌తో పాటు జస్టిస్ ఎస్ రవీంద్ర భట్ ఇడబ్ల్యూఎస్ కోటాను వెనుకబడిన తరగతులను మినహాయించడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు.

## రాహుల్‌తో జోడోయాత్రలో ప్రియాంక



**న్యూఢిల్లీ, నవంబరు 24:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ప్రస్తుతం మధ్యప్రదేశ్ రాష్ట్రంలో కొనసాగుతోంది. ఈ యాత్రలో తాజాగా గురువారం రాహుల్ గాంధీ సోదరి కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ వాద్రా, ఆమె భర్త రాబర్ట్ వాద్రా, వారి కుమారుడు రైహాన్ వాద్రాలు పాల్గొని ఆయనతోపాటు కదం కలిపారు. కార్యకర్తలు, ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఐదు లోక్‌సభ, 26 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో నుంచి యాత్ర సాగుతోంది. మనం కలిసి నడిస్తే మన అడుగులు బలంగా ఉంటాయి అని రాహుల్ గాంధీ ట్విట్టర్ వేదికగా స్పందించారు. ప్రియాంకతో పాటు కాంగ్రెస్ నేతలు కమల్ నాథ్, సచిన్ పైలట్, దిగ్విజయ్ సింగ్ యాత్రలో పాల్గొన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర 380 కిలోమీటర్ల మేర కొనసాగనుంది. ఆ తర్వాత రాజస్థాన్ రాష్ట్రంలోకి ప్రవేశిస్తుంది. అన్ని వర్గాల ప్రజలను తన యాత్రలో కలుస్తుండడం తనకు సంతోషంగా ఉందన్నారు రాహుల్ గాంధీ. వారి సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. భారతదేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు తాను ఈ యాత్ర చేపట్టినట్లు చెప్పుకొచ్చారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు చేపట్టిన రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ రాష్ట్రాలను చుట్టేశారు. కన్యాకుమారిలో సెప్టెంబర్ 7న ఈ యాత్ర ప్రారంభమైంది. ఇటీవల మహారాష్ట్ర నుంచి మధ్యప్రదేశ్ రాష్ట్రంలోకి రాహుల్ యాత్ర ప్రవేశించింది. మధ్యప్రదేశ్ రాష్ట్రం నుంచి రాజస్థాన్‌లోకి రాహుల్ యాత్ర ప్రవేశిస్తుంది. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో బుర్హాన్పూర్, ఖండ్వా, ఖర్గోన్, ఇండోర్, ఉజ్జయినీ, అగర్ మల్వాలలో రాహుల్ యాత్ర కొనసాగుతుందని కాంగ్రెస్ నేతలు తెలిపారు.

## 64.46 కోట్లకు పెరిగిన వైరస్ బాధితులు 66.31 లక్షలకు చేరిన కరోనా మృతులు

**జెనీవా, నవంబరు 24:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గురువారం నాటికి 64.46 కోట్లమందికి కరోనాసోకి66.31 లక్షలమందిచనిపోయారు. మరో 36,326 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 62.34కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.45 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనా కేసులు 23.72 కోట్లమందిక ఇకరోనాసోకి వారిలో 19.57 లక్షలమందిచనిపోయారు. మరో 7610 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.16 కోట్లకుపైగా నమోదుకాగామరో 36.55 లక్షలమందికి సీరియస్‌గా ఉంది. ఉత్తరఅమెరికా దేశాల్లో మొత్తం 11.89 కోట్లమందికి వైరస్‌సోకి 15.62 లక్షలమందిచనిపోయారు. మరో 8120 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.43కోట్లకుపైగా నమోదుకాగా మరో 30.04 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు.

## గుజరాత్ మొదటిదశ ఎన్నికల్లో 21% నేరచరితులే వందమందిపై తీవ్రస్థాయి నేరాలున్నట్లు ఎడిఆర్ వెల్లడి



**అహ్మదాబాద్, నవంబరు 24:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో 21శాతం మంది అభ్యర్థులు నేరచరితులే ఉన్నట్లు తేలింది. వీరంతా మొదటిదశ గుజరాత్‌ఎన్నికల్లో పోటీచేస్తున్నారు. వీరిలో 100 మందిపై తీవ్రస్థాయి నేర అభియోగాలు ఉన్నాయి. హత్య, అత్యాచారం వంటి కేసులు ఉన్నట్లు ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక (ఎడిఆర్) వెల్లడించింది. దీనితో మొత్తం అభ్యర్థుల్లో 21శాతం మందిపై క్రిమినల్‌కేసులున్నట్లుప్రకటించింది. 13 శాతంమందిపై తీవ్రస్థాయి నేరాలున్నాయని వెల్లడి చేసింది. ఆమ్ ఆద్మీపార్టీ 88 స్థానాలకు పోటీచేస్తోంది. 36శాతం మంది ఆప్ అభ్యర్థులపై క్రిమినల్‌కేసులున్నాయి. వారిలో 30శాతం మంది అభ్యర్థులు తీవ్రస్థాయి నేరాల్లో ఉన్నారు. హత్య, అత్యాచారం, దాడి, కిడ్నాప్ వంటికేసులున్నట్లు వెల్లడించింది. క్రిమినల్‌కేసులున్న అభ్యర్థులు ఆప్‌నుంచి 32 మందిపోటీలో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల్లో 35శాతం మందిపై తీవ్రస్థాయి కేసులున్నాయి. 20శాతం మంది హత్య, అత్యా చారం, కిడ్నాప్ వంటి అభియోగాలున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికల్లో 89స్థానాల్లోపోటీచేస్తోంది. ఆపార్టీనుంచి 31 మంది నేరచరితులు ఉన్నట్లు ఎడిఆర్ వెల్లడించింది. ఇక అధికార బిజెపి కూడా 14 మంది నేరచరితులను పోటీకి దించింది. మొత్తం అభ్యర్థుల్లో 16శాతం మంది బిజెపిలో నేచరితులకు టికెట్లు ఇచ్చింది. 12 శాతంమందిపై తీవ్రస్థాయి నేరాలున్న కేసులున్నాయి. ఇక భారతీయ ట్రైబల్ పార్టీ 14సీట్లకు పోటీచేస్తోంది. నలుగురు అభ్యర్థులపై క్రిమినల్ కేసులున్నాయి. ఏడుశాతంమందిపై తీవ్రస్థాయి అభియోగాలున్నట్లు ఎడిఆర్ వివరించింది. జనక్ తలావియా బిజెపి, వసంత్ పటేల్ కాంగ్రెస్ పార్టీనుంచి పోటీచేస్తున్న వీరిపై తీవ్రస్థాయి నేర అభియోగాలు న్నాయి. మొదటి విడతలో 167 మందిపోటీలో ఉంటే 167 మందిపై క్రిమినల్‌కేసులున్నట్లు వారి అఫిడవిట్లు స్పష్టంచేస్తున్నాయి. మహిళలపై తొమ్మిదికేసులు, 12 హత్యకేసులు, హఅత్యాయత్నం కేసులు నమోదయ్యాయి. 2017 ఎన్నికల్లో 78 మంది నేరచరితులు పోటీచేసినట్లు ఎడిఆర్‌వివరించింది. మొదటి విడత పోలింగ్ జరుగుతున్న 89స్థానాల్లో 25స్థానాల్లో అప్రమత్తం కావాల్సిన అవసరం ఉందని ఎడిఆర్ రెడ్అలర్ట్‌ప్రకటించింది. నేరచరితులను నిలబెట్టినవైనంపై రాజకీయ పార్టీలు విచిత్రంగా వివరణ ఇస్తున్నాయి. వారు మంచి సామాజిక కార్యకర్తలని, ఆస్థానంలో అంతకంటే మంచి అభ్యర్థి లభించలేదని సమర్థించుకోవడం విశేషం.

## రష్యాను ఉగ్రవాద ప్రోత్సాహక దేశంగా ప్రకటించిన ఇయు పార్లమెంట్

**బ్రస్సెల్స్, నవంబరు24:** రష్యాను ఉగ్రవాద ప్రోత్సాహక దేశంగా యూరోపియన్ యూనియన్(ఇయు) పార్లమెంట్ తీర్మానం చేసింది. ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని కొనసాగిస్తున్నందుకు ఈ తీర్మానం చేసింది. ఉక్రెయిన్‌లో పౌర స్థావరాలు, విద్యుత్, ఆస్పత్రులు, పాఠశాలలపై రష్యా సైన్యం దాడులు చేస్తోందని ఇయు ఆరోపించింది. ఇది అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమేనని ఇయు పార్లమెంట్ స్పష్టం చేసింది. రష్యాను ఉగ్రవాద ప్రోత్సాహక దేశంగా ప్రకటించే తీర్మానానికి ఓటింగ్ నిర్వహించగా.. 494మంది సభ్యులు తీర్మానానికి అనుకూలంగా, 58మంది వ్యతిరేకంగా ఓటు వేశారు. 44మంది ఓటింగ్‌లో పాల్గొనలేదు.

## మలేసియా ప్రధానిగా అన్వర్‌ఇబ్రహీమ్

**కౌలాలంపూర్, నవంబరు 24:** సుదీర్ఘకాలంపాటు రాజకీయాల్లో కొనసాగిన సంస్కరణల నేత అన్వర్ ఇబ్రహీమ్‌ను మలేసియారాజు ప్రధాన మంత్రిగా నియమిస్తున్నట్లుప్రకటించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో హంగ్ పార్లమెంటుదిశగా ఎన్నికల ఫలితాలు రావడంతో రాజకీయ అనిశ్చితిని తొలగించేందుకు మలేసియా రాజు అన్వర్‌ఇబ్రహీమ్‌ను ప్రధానిగా ప్రకటించారు. మెజార్టీకి 112 మంది అవసరమైనా అన్వర్ కూటమి 82 స్థానాలు గెలిచింది. మాజీ ప్రధాని ముహుయుద్దీన్ యాసిన్ వామపక్ష నేషనల్ అలయన్స్ 73స్థానాలు గెలిచింది. మిత్రపక్షం పాన్ మలేసియన్ ఇస్లామిక్‌ఫార్టీ 49 సీట్లతో గెలుపును సాధించింది. యునైటెడ్ మలైస్ నేషనల్ ఆర్గనేజేషన్ సుదీర్ఘకాలం పాటు మలేసియానుపాలించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం అన్వర్ ప్రభుత్వానికి యుఎంఎన్ఒ మద్దతిచ్చేందుకు నిర్ణయించింది. రెండుపార్టీలమధ్య వైరం పతాకస్థాయిలో కొనసాగిన సందర్భాలున్నాయి. ఈసారి యుఎంఎన్ఒ మద్దతివ్వడాన్ని ప్రజలుఆసక్తితో చూస్తున్నారు. మలేసియా రాజు ఈసందర్భంగా అన్ని పార్టీలకు హితవుపలుకుతూ విజేతలు అన్నీ గెలవలేరని, పరాజితులు ప్రతి ఒక్కటీ ఓడిపోలేరని అందరూ గమనించి మసలుకోవాలని పేర్కొన్నారు. అన్వర్ ఆయన కొత్తప్రభుత్వం అన్ని పార్టీలతో సామరస్యంగా కొనసాగాలనిసూచించారు. సుస్థిర ప్రభుత్వం ఏర్పాటుకు మలేసియాలోని రాజకీయ సంక్షోభం నివారణకు కృషిచేయాలనిసూచించారు. 2018 ఎన్నికలనుంచి మలేసియాలో ముగ్గురుప్రధాన మంత్రులు మారారు. మలేసియాలోని 3.3కోట్ల ప్రజానీకంలో మాలేస్ మూడింట రెండొంతులమంది ఉన్నారు. ఎక్కువగా చైనీయులు, భారతీయ మైనార్టీలే ఉన్నారు. ఇతర పార్టీల ప్రజాప్రతినిధులను సమన్వయంచేసుకుంటూ పార్లమెంటును ముందుకు నడిపించాల్సిన బాధ్యత ఇపుడు అన్వర్‌పై ఉంది. మాజీ డిప్యూటి ప్రధానిగా పనిచేసిన అనుభవం కూడా ఉంది. 1990లో ఆయన్ను తొలగించి వివిధ అభియోగాలపై జైలుశిక్షను కూడా విధించడంతో అప్పట్లోతీవ్రస్థాయిలో నిరసనలు వెల్లువెత్తాయి. 1957లో బ్రిటన్‌నుంచి స్వాతంత్ర్యం పొందిన తర్వాత మలేసియాలో రెండోసారి సంస్కరణల ప్రభుత్వం ఏర్పడినట్లుగా ప్రస్తుత అన్వర్ నియామకం స్పష్టంచేస్తోంది.



## కర్ణాటక, మహారాష్ట్ర సరిహద్దు వివాదం ఇరు రాష్ట్రాల కీలక నేతల మధ్య మాటల యుద్ధం

**ముంబయి, నవంబరు24:** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపిని ఎదుర్కొనేందుకు విపక్షాలకు చెందిన పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఏకమయ్యేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటువంటి సమయంలో బిజెపికి విచిత్ర పరిస్థితి ఎదురవుతోంది. మహారాష్ట్ర, కర్ణాటకలో అధికారంలో ఉన్న సొంత పార్టీ నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఆ రెండు రాష్ట్రాల సరిహద్దులో ఉన్న గ్రామాల వివాదం దీనికి కారణమైంది. సరిహద్దు ప్రాంతంలో ఉన్న కన్నడ, మరాఠీ మాట్లాడే గ్రామాలు తమకే చెందినవంటూ ఇరు ప్రాంతాల నేతలు ప్రకటనలు చేయడం, కోర్టు కేసుపై దృష్టి సారించడం తాజా వివాదానికి తెరలేపింది. ఈ క్రమంలో మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ వ్యాఖ్యలను తీవ్రంగా పేర్కొన్న కర్ణాటక సిఎం బసవరాజ్ బొమ్మై రెచ్చగొట్టే ప్రకటనలు మానుకోవాలని హితవు పలికారు. ఇలా పార్టీని పక్కనబెట్టి స్థానిక మనోభావాలే ప్రాధాన్యంగా ఇద్దరు బిజెపి కీలక నేతలు మాటల యుద్ధం కొనసాగిస్తుండడంపై దేశ రాజకీయాల్లో ఆసక్తి నెలకొంది. మహారాష్ట్ర సాంగ్లీ జిల్లాలోని జాట్ తహసీల్‌కు చెందిన గ్రామాలు కర్ణాటకలో విలీనం అయ్యేందుకు తీర్మానం చేశాయంటూ ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై ఇటీవల పేర్కొన్నారు. దీనిపై మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ స్పష్టత ఇవ్వాలంటూ మరాఠా విపక్షనేత అజిత్ పవార్ డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన ఫడ్నవీస్ జాట్ తీర్మానం 2021లో జరిగింది. అది పాత ప్రతిపాదన. మహారాష్ట్రలోని ఏ గ్రామం కూడా కర్ణాటకలో విలీనం కావాలనుకోవడం లేదు. సరిహద్దులోని ఏ ప్రాంతం కూడా ఎక్కడికి పోయే ప్రశ్నే లేదు అని పేర్కొన్నారు. ఇక బెల్గాం, కార్వార్, నిపాని వంటి మరాఠీ మాట్లాడే ప్రాంతాలపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని మరోసారి చెప్పిన ఆయన వాటిని తమ రాష్ట్రంలోకి తీసుకువచ్చేందుకు సుప్రీం కోర్టులో రాష్ట్ర ప్రభుత్వం బలంగా పోరాడుతుందని స్పష్టం చేశారు. ఇరు రాష్ట్రాల సరిహద్దు సమస్యపై దేవేంద్ర ఫడ్నవీస్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. ఆయన కలలు ఎప్పటికీ నెరవేరవు. తమ భూమి, నీరు, సరిహద్దులను రక్షించుకునేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉంది. కర్ణాటకలోని సరిహద్దు జిల్లాల్లోని ప్రాంతాలను వదులుకునే ప్రసక్తే లేదు. మహారాష్ట్రలోని కన్నడ మాట్లాడే ప్రాంతాలైన సోలాపూర్, అక్కల్‌కోట్‌లు కర్ణాటకలో చేర్చాలి. సరిహద్దు అంశాన్ని మహారాష్ట్రలోని అన్ని ప్రభుత్వాలు రాజకీయంగా వాడుకుంటున్నాయి. దీనిపై మహా ప్రభుత్వం 2004 నుంచి సుప్రీంకోర్టులో పోరాడుతోంది. ఇప్పటికీ విజయం సాధించలేదు. అది జరగదు కూడా. న్యాయపరంగా తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేసేందుకు మేం సిద్ధంగా ఉన్నాం అంటూ కర్ణాటక సిఎం బొమ్మై ఘాటుగా స్పందించారు. గతంలో నీటి సంక్షోభం వచ్చినప్పుడు మహారాష్ట్రలోని కొన్నిగ్రామాలు కర్ణాటకలో విలీనం కావాలని తీర్మానం చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.

## పాక్‌సరిహద్దుల్లో డ్రోన్లద్వారా పేలుడు సామగ్రి చేరవేత రెండు పిస్టళ్లు, బుల్లెట్లు, ఐదు లక్షల నగదు స్వాధీనం




**జమ్ము, నవంబరు 24:** జమ్ముకాశ్మీర్‌లో పోలీసులు అత్యాధునిక మందుపాతర పేలుడు సామగ్రితోపాటు ఐదు లక్షల నగదును కూడా గుర్తించారు. ఒక డ్రోన్‌సాయంతో జమ్ముకాశ్మీర్‌లోని సాంబా జిల్లాలోని సరిహద్దుప్రాంతంలో వీటిని విడిచిపెట్టారని పోలీసులు తెలిపారు. ఎస్ఎస్‌పి అభిషేక్ మహాజన్ మాట్లాడుతూ స్థానిక పోలీసులు ఈ సామగ్రిని గుర్తించారని, రామ్‌ఘర్, విజయ్‌పూర్ మధ్యలో ఈ సామగ్రి లభించిందని తెలిపారు. అంతర్జాతీయ సరిహద్దుకు ఐదారు కిలోమీటర్ల దూరంలోనే ఈఘటన చోటుచేసుకుందని, ఉదయం 6.15 గంటలకు ఈసామగ్రిని గుర్తించి పోలీసులు ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారన్నారు. బాంబు నిర్వీర్యంచేసే సిబ్బంది నిర్వీర్యంచేసి ఐఇడిలను డిటొనేటర్లను నిస్తేజం చేసారని, రెండు చైనా పిస్టళ్లు, నాలుగు మ్యాగజైన్లు, 60 రౌండ్ల బుల్లెట్లు, ఐదు లక్షల నగదు గుర్తించారు. కరెన్సీ మొత్తం 500 నోట్లతోనే ఉందని ఎస్ఎస్‌పి తెలిపారు. ఒక చెక్కపెట్టెలో ఉంచి డ్రోన్‌సాయంతో వదిలేసి వెళ్లినట్లు సిబ్బంది తెలిపారన్నారు. సరిహద్దుల్లోడ్రోన్ల ద్వారా జారవిడుస్తున్న కేసుగా గుర్తించి దర్యాప్తుచేస్తున్నట్లు తెలిపారు. బహుశా కుట్రకోసమే ఇలా జారవిడిచి ఉంటారని, అయితేఈ కుట్రను భగ్నంచేసామని ఎస్ఎస్‌పి తెలిపారు. స్థానిక ప్రజలు, పోలీసులకు రివార్డులిస్తున్నట్లు ప్రకటించారు.



## అభిమన్యుడు మానాయకుడు పైలట్‌వర్గం నేత మంత్రి రాజేందర్‌సింగ్

**జైపూర్, నవంబరు 24:** కాంగ్రెస్ పార్టీలోను, రాష్ట్రంలోను తమ నేత సచిన్‌పైలట్ అభిమన్యుడని హీరోయిజంతో పోరాడగల సత్తా ఉన్న నాయకుడని రాజస్థాన్‌మంత్రి రాజేందర్‌సింగ్ గూడాపేర్కొన్నారు. పార్టీకి ద్రోహి మోసగాడు అంటూ రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లోత్‌చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా స్పందించారు. మానాయకుడు సచిన్‌పైలట్ ఒక అభిమన్యుడిగా పోరాడారని చక్రవ్యూహాన్ని ఎలా ఛేదించాలో ఆయనకు తెలుసునని రాజస్థాన్ మంత్రి పేర్కొన్నారు. వాస్తవానికి ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్ సోనియా మాటనను పెడచెవిన పెట్టారని, ఆయన సోనియా మాట వినరని, సచిన్ వర్గం ఎమ్మెల్యేలు పదికోట్లు తీసుకున్నట్లయితే తనను ఎందుకు మంత్రిని చేసారని ఆయన ప్రశ్నించారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 408, మృతులు 5 దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,70,483

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబర్24:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 408 కేసులు నమోదయ్యాయి. ఐదుగురు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,70,483కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,34, 001 మంది కోలుకోగా 5881 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,601కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

## జామా మసీదులో మహిళలు, యువతులకు ప్రవేశం నిషేధం మసీదు గేట్లకు వేలాడిన నోటీసులు



**న్యూఢిల్లీ, నవంబరు 24:** దేశరాజధానిలోని అత్యంత ప్రాచుర్యం కలిగిన జామా మసీదులోకి బాలికలు, మహిళలు ఒక్కరుగాకానీ, బృందాలుగా కానీ రావడానికి వీలులేదని మసీదు పాలకకమిటీ గేట్లకు నోటీసు బోర్డులు వేలాడదీసింది. జామా మసీద్ షాహి ఇమామ్ ఇందుకు సంబంధించి వివరణ ఇస్తూ ఎవరైనా ప్రార్థనలకోసం వస్తే వారికి మాత్రం మినహాయింపు ఉంటుందని వివరించారు. ఈ నోటీసులపై ఎలాంటి తేదీలు లేవు కానీ కొన్ని రోజులక్రితమే మసీదు గేట్లకు వేలాడదీసారని చెపుతున్నారు. మసీదుకు మూడు ప్రధాన ప్రవేశద్వారాలున్నాయి. మసీదు షాహీ ఇమామ్ సయ్యద్ అహ్మద్ బుఖారి మాట్లాడుతూ వారసత్వ సంపదగా భాసిల్లుతున్న ఈ ప్రాంగణంలో కొన్నిసంఘటనలు చోటుచేసుకున్నందున ఈ చర్యలు తీసుకోవాల్సి వచ్చిందని చెప్పారు. జామా మసీదు అంటేనే పవిత్ర ప్రార్థనాస్థలం అని ప్రజలందరూ ప్రార్థనలకు అర్హులేనని పేర్కొన్నారు. అయితే బాలికలు, యువతులు ఇక్కడకు ఒంటరిగా వచ్చి వారి సహచరులకోసం వేచి ఉంటున్నారని అందుకోసం ఈప్రాంతం ఏర్పాటయింది కాదని, మందిర పవిత్రతను కాపాడాలని ఆయన సూచించారు. అందువల్లనే ఆంక్షలు ప్రకటించినట్లు ఇమామ్ బుఖారి మీడియాకు తెలిపారు., ప్రార్థనా మందిరాలు మసీదు, దేవాలయం, గురుద్వారా ఏదైనా కాని ప్రార్థనామందిరాలేనని పనవిత్రతను పరిరక్షించుకోవాలని అన్నారు. ఆప్రయోజనంకోసం వచ్చేవారికి ఎలాంటి ఆంక్షలు ఉండవన్నారు. గురువారం రోజే 20నుంచి 25 మంది బాలికలు మసీదును సందర్శించారని వారిని అనుమతించినట్లు ఇమామ్‌బుఖారి తెలిపారు. ఈ సంఘటనపై ఢిల్లీ మహిళా కమిషన్ ఛైర్‌ఫర్సన్ స్వాతి మలివాల్ మాట్లాడుతూ మహిళా హక్కులకు భంగం కలిగించడమేనని ఈ సంఘటనపై మసీదు పాలకవర్గానికి నోటీసు జారీచేస్తామని తెలిపారు. జామా మసీదులో మహిళలపై ఆంక్షలు విధించడం తప్పు అని ఆమె పేర్కొన్నారు. ఒక పురుషుడు ప్రార్థనకు అనుమతిస్తే అదే హక్కు మహిళలకు ఉంటుందని మసీదు ఇమామ్‌కు నోటీస్ ఇస్తామన్నారు. ఈతీరులో మహిళలపై ఆంక్షలు, నిషేధం విధించే హక్కు ఎవ్వరికీ లేదన్నారు.

25-11Pg6exHMNWJQE~final:Layout 1 11/25/22 12:40 AM Page 1



# వైఎస్సార్సీ నాయకుల డీజిల్ దందా
# ప్రభుత్వానికి కోట్లలో గండి

## - నెలకు నికరంగా 30 కోట్లు ఆదాయం కోల్పోతున్న ప్రభుత్వం

## మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు



**అనంతపురం, నవంబర్ 24 ప్రభాతవార్త** బ్యాంగ్లో రాయలసీమలో సహజవనరులను యథేచ్ఛగాకొల్లగొట్టి, కోట్లాది రూపాయలు దోచుకుంటున్న వైసీపీ నాయకులు డీజిల్ సరఫరా పేరుతో సరికొత్త దందాకు తెరలేపారని మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు మండి పడ్డారు. గురువారం అనంతపురం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. రాయలసీమలో దొరికే ఇసుక, మట్టిని అక్రమంగా కర్ణాటక రాష్ట్రానికి ఎగుమతి చేయడంలో ఆరితేరిన వైసీపీ నాయకులు నేడు కర్ణాటక నుంచి పెద్ద ఎత్తున డీజిల్‌ను అక్రమంగా రాయలసీమలో విక్రయిస్తున్నారన్నారు. ప్రతినెలా లక్షల సొమ్మును కాజేస్తూ, పన్నుల రూపంలో ప్రభుత్వానికి రావాల్సిన కోట్ల ఆదాయానికి గండికొడుతున్నారన్నారు. ఒక లీటర్ డీజిల్ ఆంధ్రప్రదేశ్ కన్నా కర్ణాటకలో దాదాపు 10 తక్కువగా లభిస్తోందన్నారు. అనంతపురంలో లీటర్ డీజిల్ ధర రూ.99.42 ఉంటే బళ్లారిలో రూ.89.68 ధర ఉందన్నారు. ఒక్క లీటర్ డీజిల్‌పై 9.74 ధర వ్యత్యాసం ఉందన్నారు. ఆర్టీసితో వైసీపీ నాయకులు బినామిలు చేసుకుని డీజిల్ సరఫరా ఒప్పందాలు చాలా విచిత్రంగా ఉన్నాయనిఎద్దేవా చేశారు. రిటైల్ డీజిల్ బంక్ యజమానులకు ఒక్క లీటరుపై రూ.2.15 కమిషన్ వస్తోందన్నారు. కానీ ఆర్టిసికి ఒక్క లీటర్‌కు రూ.2.40 నుంచి 3.30 దాకా ధరను తగ్గించి సరఫరా చేస్తున్నారన్నారు. రాయదుర్గం ఆర్టిసి డిపోకు రూ.97.43 రూపాయలతో సరఫరా చేస్తున్నారన్నారు. ఆర్టిసికి తమ కొచ్చే కమిషన్ కన్నా తక్కువ ధరకు ఎలా సరఫరా చేస్తున్నారని కాలువ ప్రశ్నించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆర్టిసి డిపోల్లో రోజుకు సుమారు లక్ష లీటర్ల మేర డీజిల్ వినియోగం ఉంటుందన్నారు. రాయలసీమ జిల్లాల్లో దాదాపు 5 లక్షల లీటర్ల దాకా డీజిల్ ఖర్చవుతోందన్నారు. ఈ నేపథ్యంలో 5లక్షల లీటర్లకుగాను ప్రభుత్వానికి వ్యాట్ లేదా లోకల్ సేల్స్ ట్యాక్స్ రూపంలో దాదాపు రూ.కోట్ల ఆదాయం రావాలన్నారు. ఒక్క లీటర్ డీజిల్ ధరపైన 22.25 శాతం లోకల్ ట్యాక్స్ ఉంటుందన్నారు. దీనికి అదనంగా రోడ్ సెస్, స్పెషల్ సేల్స్ ట్యాక్స్‌లనురాష్ట్రప్రభుత్వం వసూలు చేస్తోందన్నారు. ప్రతిరూ.100లోను నికరంగా రూ.పాతిక పైగా పన్ను రూపంలో ప్రభుత్వానికి రావాల్సి ఉందన్నారు. ఈ లెక్కన రూ.5కోట్లకు సుమారు కోటి రూపాయలకుపైగాప్రభుత్వం ప్రతి రోజు నష్టపోతోందన్నారు. నెలకు నికరంగా ప్రభుత్వం రూ.30 కోట్ల ఆదాయాన్ని కోల్పోతోందన్నారు. రాయలసీమ వాసి ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఈ దందాపై ఎందుకు దృష్టి పెట్టడం లేదని కాలవ ప్రశ్నించారు. వైసీపీ నేతలే కర్ణాటక రాష్ట్రం నుంచి పెద్ద ఎత్తున డీజిల్ దందా సాగిస్తున్నారని ఆరోపించారు. అక్కడి నుంచి తెచ్చిన డీజిల్‌ను ఆర్టిసి, డీజిల్ వినియోగం ఎక్కువ ఉన్న సంస్థలకు అక్రమంగా సరఫరా చేస్తున్నారన్నారు. రాయదుర్గంలో గురువారం ఆర్టిసి డిపో దగ్గర కర్ణాటక నుంచి వస్తున్న డీజిల్ ట్యాంకర్‌ను అధికారలు పట్టుకుంటే, ఆర్టిసి డిపో మేనేజర్ నోరు మెదపకపోవడం ఏంటని ప్రశ్నించారు. కొన్ని ఆర్టిసి డిపోలకు ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి సారథ్యంలోనే కర్ణాటక నుంచి పెద్ద ఎత్తున డీజిల్ సరఫరా చేస్తున్నట్లు తెలుస్తోందన్నారు. అందువల్లే అధికారులు మౌనం వహిస్తున్నారన్నారు. ఇటీవల పెనుకొండలోని ఓ డీజిల్ బంక్‌లో అధికారులు తనిఖీ చేసి ఒక్క నెలలో దాదాపు రూ.22 కోట్ల లావేదేవీలు జరిగినట్లు గుర్తించారన్నారు. సదరు బంక్ నుంచి పుట్టపర్తి, కదిరి, కళ్యాణదుర్గానికి కూడా డీజిల్‌సరఫరా అయినట్లు అధికారులు నిగ్గు తేల్చారన్నారు. ఇంత పెద్ద ఎత్తున డీజిల్ దందా జరుగుతున్నా ప్రభుత్వంలో ఉన్న పెద్దలు, ముఖ్యంగా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఎందుకు పట్టించుకోవడం లేదని కాలవ నిలదీశారు.



నల్లదుస్తులు ధరించి నిరసన తెలుపుతున్న జె.సి

# అభివృద్ధి పనులు చేస్తుంటే ఎమ్మెల్యే అడ్డుపడుతున్నారు

## గాంధీ విగ్రహానికి జె.సి ప్రభాకర్‌రెడ్డి వినతి

**తాడిపత్రిఅర్బన్, నవంబర్ 24 ప్రభాతవార్త:** గాంధీమహాత్మా మేము అభివృద్ధిలో పోటీపడి పట్టణాన్ని అభివృద్ధి చేయాలనుకుంటే మా ఎమ్మెల్యే గారు మాత్రం గొడవలు, దాడులతో తమతో పోటీకి రమ్మన్నట్లు సవాల్ విసురుతున్నట్లు వుందని ఎక్కడైనా చిన్నపాటి అభివృద్ధి కార్యక్రమం మొదలు పెడితే చాలు వెంటనే దానికి ఏదో ఒక రకంగా అడ్డుపడాలని చూస్తారని అప్పటికీ పనులు ఆపకపోతే మీద పడి దాడులు చేస్తారని అనంతపురం జిల్లా తాడిపత్రి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. జె.సి అశ్మిత్‌రెడ్డిపై జరిగిన రాళ్లదాడిని నిరసిస్తూ గురువారం జె.సి ప్రభాకర్‌రెడ్డి నల్లదుస్తులు ధరించి స్థానిక గాంధీసర్కిల్‌లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జె.సి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ అండర్‌డ్రైనేజి మరమ్మతులు చేస్తుంటే దానిని ఓర్వలేక అక్కడ పనులు చేస్తున్న కౌన్సిలర్ మీద దాడి చేసి గాయపరిచారన్నారు. మున్సిపల్ కార్యాలయంలో పనులు చేసుకుని ఇంటికి వెళుతున్న కౌన్సిలర్ షెక్షావలిపై దాడి చేశారన్నారు. అది మరువక ముందే 30వవార్డు కౌన్సిలర్ మల్లికార్జునపై దాడి చేశారన్నారు. అదేవిధంగా కౌన్సిలర్ విజయ్‌కుమార్‌పై దాడి చేయడం జరిగిందన్నారు. ఇటీవల పట్టణ ప్రజలు తాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నారన్న ఉద్దేశ్యంతో పెన్నానదిలో నూతన పైపులైన్ వేయించి పట్టణ ప్రజలకు నీటి సమస్య లేకుండా చేయాలన్న ఉద్దేశ్యంతో సొంత ఖర్చులతో పనులు చేస్తుంటే తిరిగి దాడులు మొదలుపెట్టారన్నారు. వీరికి దాడులు చేయడం దాడులు చేసేవారిని ప్రోత్సహించడం అలవాటని, మాకు అభివృద్ధి చేయడమే తెలుసన్నారు. ఏమైనా అంటే 30 ఏళ్ల నుండి అని రాగం అందుకుంటున్నారు ఎమ్మెల్యే గారు మరి ఈ మూడు సంవత్సరాల్లో ప్రజలకు మీరు ఏమి చేశారో చెప్పాలన్నారు. ఇలాంటి అవరోదాలు, ముఠాతగాదాల నుండి ఈ ఎమ్మెల్యే నుండి తాడిపత్రి ప్రజలను కాపాడాలని జె.సి ప్రభాకర్‌రెడ్డి మహాత్మాగాంధీకి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కౌన్సిలర్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యవస్థల దుర్వినియోగంపై సుప్రీంకోర్టు వ్యాఖ్యలు శోచనీయం

## రాజకీయ ప్రయోజనాల కోసం మోడీ ప్రభుత్వ వ్యవస్థలను ఉపయోగిస్తున్నారు

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** వ్యవస్థల దుర్వినియోగంపై సుప్రీంకోర్టు వ్యాఖ్యలు శోచనీయమని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. రాజ్యాంగ, స్వతంత్ర, ప్రభుత్వ వ్యవస్థలను రాజకీయప్రయోజనాల కోసం దుర్వినియోగం చేయడంలో కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోడీ, బీజేపీలు నేరస్తులు అని అన్నారు. సీపీఐ రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు పశ్యపద్మ, ఈటీ నరసింహ, ఎన్ బాలమల్లేష్‌లతో కలిసి ఆయన గురువారం ముగ్ధూమ్ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ప్రత్యర్థి పార్టీల నాయకులను తమకు అనుకూలంగా లొంగదీసుకునేందుకు వ్యవస్థలను కేంద్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుంటే.. దానిని తట్టుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా అదేపని చేయాల్సిన పరిస్థితి తలెత్తుతోందన్నారు. తెలంగాణలో సైతం ఇదే పద్ధతిలో మంత్రులు గంగుల కమలాకర్, సీహెచ్ మల్లారెడ్డిలపై ఈడీ, ఐటీల దాడులు చేస్తున్నారని చెప్పారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కౌంటర్‌గా అదేపని చేయాల్సి వస్తోందన్నారు. కేంద్రం పారదర్శకంగా ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. సీబీఐ, ఈడీ, ఎన్నికల కమిషన్, ఐటీ వంటి సంస్థలను కేంద్రం దుర్వినియోగం చేస్తునందని కూనంనేని మండిపడ్డారు. స్వయంగా సుప్రీంకోర్టే వ్యవస్థల దుర్వినియోగంపై వాఖ్యలు చేసే పరిస్థితి వచ్చిందన్నారు. ప్రధానికి సంబంధించిన అంశమేదైనా వస్తే ప్రస్తుత ఎన్నికల కమిషనర్ ప్రశ్నించే పరిస్థితి ఉన్నదా? అని సుప్రీంకోర్టు ప్రశ్నించడమే నిదర్శనమన్నారు. గత పదేళ్లల్లో ఆరుగురు మాత్రమే ఎన్నికల కమిషనర్లు నియమితులైతే.. గడిచిన 8 ఏళ్లల్లో 10 మంది నియమితలయ్యారని,,, మోడీ ప్రభుత్వం తమకు అనుకూలమైన రిటైర్డ్ అధికారులను నియమించడమే ఇందుకు కారణమన్నారు. సీబీఐని పంజరంలో చిలక అని గతంలో సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలను కూనంనేని గుర్తు చేశారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఒక అజ్ఞాని అని కూనంనేని సాంబశివరావు మండిపడ్డారు.

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్‌కు సిట్ నోటీసులిస్తే బండి సంజయ్ ఎద్పుటమేంటని ప్రశ్నించారు.



# నిర్దేశిత వ్యవధిలో పద్మావతి చిన్నపిల్లల ఆస్పత్రి నిర్మాణం

**తిరుమల,నవంబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం రాష్ట్రంలోనే ఎంతో ప్రతిష్టాత్మకంగా, ప్రాధాన్యతగా దాతల సహకారంతో నిర్మిస్తున్న పద్మావతి చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి భవనాల నిర్మాణం సకాలంలో పూర్తిచేసేలా టిటిడి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఆస్పత్రి భవనాల నిర్మాణాలకు సంబంధించి మొత్తం 226 కాలమ్స్‌లో 69 కాలమ్స్ నిర్మాణం జరిగాయి. ఇంకా మిగిలిన పనులను త్వరగా చేపట్టాలని ,అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పనులు వేగవంతం చేయాలని తిరుపతి జెఇఓ సదాభార్గవి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ ఆస్పత్రిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆశయాలకనుగుణంగా నిర్మాణం చేపట్టడం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా జెఇఓ సదాభార్గవితోబాటు సిఇ నాగేశ్వరరావు, ఎలక్ట్రికల్స్ ఎస్ఇ వెంకటేశ్వర్లు, పిఆర్ఓ డాక్టర్ తలారి రవి, ఈఈ కృష్ణారెడ్డి, డిఎఫ్ఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబును చూసి జనం ఇదేం ఖర్మరా బాబూ అనుకుంటున్నారు

## ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ



గడప గడపకు మన ప్రభుత్వంలో జనంతో మమేకమైన ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

**తాడేపల్లిగూడెం,నవంబర్24,ప్రభాతవార్త:** చంద్రబాబును చూసి జనం ఇదేం ఖర్మరా బాబూ అనుకుంటున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవాదాయ,ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ అన్నారు. స్థానిక 33వ వార్డులో బుధ,గురువారాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ నిన్నటివరకు బాదుడే..బాదుడు...అంటూ వెళితే జనం బాదేలా ఉన్నారని, ఇప్పుడు తాజాగా ఇదేం ఖర్మ అనే పేరుతో తెలుగుదేశం అధినేత చంద్రబాబు కొత్త కార్యక్రమాన్ని ప్రకటించారని, తెలుగుదేశానికి ఇది సరైన సమయంలో సరైన కార్యక్రమమేనని ఎద్దేవా చేశారు. గతంలో ఐదేళ్లు జనం చంద్రబాబుకు అవకాశం ఇచ్చినందుకు తెలుగుదేశానికి ఎందుకు అవకాశం ఇచ్చాం, ఇదేం ఖర్మరా బాబూ అని ప్రస్తుతం జనం అనుకుంటున్నారన్నారు. గత మూడున్నరేళ్ళలో వైకాపా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్ చేసిన సంక్షేమాన్ని చూసి జనం గతంలో చంద్రబాబు పరిపాలన గురించి ఇదేం ఖర్మరా బాబు అనుకుంటున్నారన్నారు. చంద్రబాబు విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్నారని విమర్శించారు. సిఎం జగన్ ను చంద్రబాబు నోటికి వచ్చినట్లు మాట్లాడతారు, ఏనాడైనా వయసులో చిన్నవాడైనా జగన్ అలా తిట్టారా అని ప్రశ్నించారు. జగన్ పరిపాలనకు ప్రజల్లో ఆదరణ ఉండడంతో ఇదే ఖర్మరా బాబు అని చంద్రబాబు అనుకుంటున్నాడన్నారు. వయసుకు తగ్గ ఓపిక, సహనం చంద్రబాబుకు లేదు. కర్నూలు వెళ్లి ముఖ్యమంత్రి జగన్ ను నోటికి వచ్చినట్లు చంద్రబాబు తిట్టాడని, అలా తిడితే జనం చూస్తూ ఊరుకుంటారా అని ప్రశ్నించారు. ఏనాడైనా జగన్ అలా తిట్టారా అని ప్రశ్నించారు. చంద్రబాబు దుర్మార్గం, పాపం చుట్టుకుని ప్రజల శాపం తగిలి చంద్రబాబు రోజురోజుకు పతనమైపోతున్నాడన్నారు. దత్త పుత్రుడిని కూడా చంద్రబాబు తన వెంటే తీసుకువెళ్లిపోతాడన్నారు. చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయడానికి నువ్వు పార్టీ పెట్టడమేంటని దత్త పుత్రుడిని ప్రజలు నిలదీస్తున్నారన్నారు. తాడేపల్లిగూడెంకు ఉప ముఖ్య మంత్రి పదవి ఇచ్చి ఈ ప్రాంతానికి, కాపు సామాజిక వర్గానికి ముఖ్యమంత్రి జగన్ సముచిత స్థానం కల్పించారన్నారు. ఆర్థికంగా వెనుకబడిన అగ్ర వర్ణాలకు ప్రధాని నరేంద్ర మోది 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కల్పించారన్నారు. అయితే ఇందులో కాపులకు జనాభా నిష్పత్తిని బట్టి సుమారు 7 శాతం వరకు రిజర్వేషన్లు ఇడబ్ల్యూఎస్ కోటాలో కాపులకు వస్తాయని, అయితే గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగా దీనిని కాపులకు 5 శాతం, మిగిలిన వారికి 5 శాతం అని చెప్పి చంద్రబాబు కాపులకు ద్రోహం చేసారన్నారు. దీనిపై బి.సి.లను రెచ్చగొట్టి వారితో చంద్రబాబు కోర్టులో కేసు కూడా వేయించారన్నారు. కాని వైకాపా అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి జగన్ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు ఆదాయ పరిమితిని 8 లక్షలకు పెంచడం ద్వారా కాపులకు మేలు చేసారన్నారు. ఈ విధంగా సిఎం జగన్ కాపు యువతకు విద్య,ఉద్యోగ అవకాశాలను మెరుగుపరిచారన్నారు. ఇదే విషయాన్ని తాను ఇటీవల జరిగిన కాపు వన సమారాధనలో చెప్పడం జరిగిందన్నారు. అయితే కొంతమంది ముక్కు పచ్చలారని కుర్రాళ్లను కాపు వన భోజనాలలో అల్లరి చేయడానికి పురమాయించారని మంత్రి కొట్టు సత్యనారాయణ ఆరోపించారు. దానిని చూసి మహిళలు ఛీ కొట్టడం జరిగిందన్నారు. అరాచక శక్తులు కలిగిన జనసేన పార్టీ సమాజానికి పనికిరాదని జనం ఆలోచించుకుంటున్నారన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లుతో కాపు యువతకు ఆదాయ పరిమితిని పెంచడం ద్వారా విద్య,ఉద్యోగ అవకాశాలు పెంచడానికి సిఎం జగన్ కృషి చేస్తుంటే, మరోవైపు జనసేన కాపు యువతను రెచ్చగట్టి వారి భవిష్యత్తును నాశనం చేసేలా ఆరాచక శక్తులా తయారు చేస్తోందన్నారు. ఇలాంటి అరాచక శక్తితో కూడిన జనసేన రాజకీయంగా కొనసాగితే సమాజానికి మంచిది కాదని అందరూ భావిస్తున్నారన్నారు. రైతు భరోసా, అమ్మ ఒడి, అందరికీ ఇళ్లు...ఇలా అనేక సంక్షేమ పథకాలతో సమాజానికి మంచి చేస్తున్న వైకాపా ను ప్రజలు కోరుకుంటున్నారని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా యువ నాయకులు కొట్టు విశాల్, వైకాపా నాయకులు కొలుకులూరి ధర్మరాజు, తాళ్లూరి మురళీకృష్ణ, వెల్నాటి సత్తిబాబు, పలు వార్డుల ఇన్‌ఛార్జులు, అధికారులు పాల్గొన్నారు.

# జగన్ ప్రభుత్వంలో ప్రజా భాగస్వామ్యం లేదు

## సిఎం వైఫల్యాలపై కొత్త పిసిసి పోరాడాలి

## మాజీ పిసిసి అధ్యక్షుడు శైలజానాథ్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ పిసిసి అధ్యక్షుడు శైలజానాథ్

**అనంతపురం, నవంబర్ 24 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ప్రజా భాగస్వామ్యం లేదని ఉన్నదంతా ఆ పార్టీ నేతల భాగస్వామ్యమని తాజా మాజీ పిసిసి అధ్యక్షులు సాకే శైలజానాథ్ పేర్కొన్నారు. పిసిసి అధ్యక్షునిగా నూతనంగా ఆ పార్టీ అధిష్టానం నియమించిన సందర్భంలో గురువారం ఆయన జిల్లాకాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంత క్లిష్ట సమయంలో పిసిసి అధ్యక్షునిగా తాను బాధ్యతలు స్వీకరించారన్నారు. తాను మూడేళ్లు అధ్యక్షునిగాకొనసాగిన కాలంలో దేశంలోని ఇతర రాష్ట్రాలకు ధీటుగా జోడో యాత్రను రాష్ట్రంలో విజయవంతంగా చేపట్టడం జరిగిందన్నారు. జోడో యాత్ర విజయవంతంలో భాగస్వామ్యమైన అనంతపురం, కర్నూలు జిల్లాల నేతలు సంపూర్ణ సహకారం వల్లే కార్యక్రమాన్ని విజయవంతం చేయగలిగానని ఆయన పేర్కొన్నారు. మూడేళ్లపాటు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిజేశారు. అదే విధంగా కొత్తగా బాధ్యతలు తీసుకుంటున్న వారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని, ఇదే సందర్భంలో రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అప్రజాస్వామిక పరిపాలన చేస్తున్నారని, ప్రజా వ్యతిరేక విధానాలపై కొత్త కమిటీ పోరాటం చేయాలని ఆయన సూచించారు. తాను రాహుల్ గాంధీ అభిమానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. దేశ రాష్ట్ర రాజకీయాలు చూశానని, ఎప్పటికైనా సొంత జిల్లాకు, సొంతప్రాంతానికి రావాల్సిందేనన్నారు. ఇకపై నన్ను ఆదరించి ఇంతటి వాడిని చేసిన నా సొంత నియోజకవర్గం శింగనమల సమస్యలపై దృష్టి సారించాలనుకుంటున్నట్లు పేర్కొన్నారు. పార్టీ మారబోతున్నారన్న వ్యాఖ్యలపై ఆయన స్పందిస్తూ ఇప్పటికే ఎన్నో వందల సార్లు ఇలాంటి రూమర్స్ వచ్చాయన్నారు. ఎన్నికలకు ఇంకా ఒకటిన్నర సంవత్సరాలు సమయం ఉందని, ఇలాంటి రూమర్స్ ఇకపై కూడా వినాల్సి ఉంటుందని పార్టీ మార్పుపై సమాధానాన్ని దాటవేశారు. ఈ సందర్భంలో డిసిసి అధ్యక్షులుబండ్లపల్లి ప్రతాప్‌రెడ్డితోపాటుపలువురు నేతలు పాల్గొన్నారు.

# కాటేస్తున్న కాలుష్యం... కనికరించని ప్రభుత్వ యంత్రాంగం

## - కెమికల్ ఫ్యాక్టరీ నుండి వెలువడుతున్న విషవాయువులు - అస్వస్థతకులోనైన నలుగురు విద్యార్థులు

## - షేర్‌మహ్మద్‌పేట గ్రామ సచివాలయం వద్ద విద్యార్థుల ఆందోళన

**జగ్గయ్యపేట, నవంబర్ 24, ప్రభాతవార్త :** రెక్కాడితేగాని డొక్కాడని కుటుంబాలు, పేదరికంలో మగ్గుతూ అనారోగ్యాలతో కుంగిపోతున్న, ప్రాణాలు కోల్పోతున్న ప్రజలు, చివరికి విషవాయువుల కారణంగా తీవ్ర అస్వస్థతకు గురైన విద్యార్థులు, రోజురోజుకు పెరిగిపోతున్న రోగులు వెరసి కాలుష్యం కాటుతో కకావికలం అవుతున్న ప్రజానీక అవస్థలపై ప్రతిపక్షాలు, సామాజికవేత్తలు సైతం ఆందోళనలు చేస్తున్నా నిర్భీతితో, యధేచ్ఛగా కాలుష్యాన్ని వెదజల్లుతున్న కెమికల్ కర్మాగారాల దుశ్చర్యలు భయాందోళనలకు గురిచేస్తున్నాయి. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం షేర్‌మహ్మద్‌పేట గ్రామ శివార్లలోని కెమికల్ ఫ్యాక్టరీ, ఆటోనగర్‌లోని కెమికల్ ఫ్యాక్టరీలు పరిశ్రమల నిబంధనలను అతిక్రమించి కొనసాగుతున్న వైనంపై ఉన్నతాధికారుల పరిశీలనలో స్పష్టమైనా, రాజకీయ పార్టీలు పలుమార్లు ఆధారాలతో ఫ్యాక్టరీల నిర్వాకాన్ని తేటతెల్లం చేసినా, దశల వారీగా అధికారులు నమూనాలు సేకరించి నివేదికలు రూపొందించినా అవినీతి, అక్రమాలకు ఆలవాలంగా కెమికల్ కర్మాగారాలు ప్రభుత్వ గుడ్‌విల్‌ను దెబ్బతీస్తూనే ఉన్నాయి. వామపక్షాలు, ప్రజాపక్షాలు సదరు ఫ్యాక్టరీల ఎదుట నిరసనలు, ఆందోళనలు చేసినా ఫలితంలేకపోవటం ఎవరి లోపం అనేది ప్రస్తుతం సోషల్ మీడియాలో వర్తమానంలో ట్రోల్ అవుతున్న చర్చనీయాంశం అయ్యింది. రెండు రోజుల క్రితం షేర్‌మహ్మద్‌పేట గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాలలు సమీపంలోని గ్రీన్‌టెక్ ఎన్విరో సొల్యూషన్స్ పరిశ్రమ నుండి వెలువడుతున్న విషవాయువుల కారణంగా తీవ్ర అస్వస్థతకు లోనయ్యారు. ప్రభుత్వవైద్యులు ప్రథమ చికిత్సచేసి ప్రమాదం లేదని చెప్పటంలో విద్యార్థుల తలిదండ్రులు ఊపిరి పీల్చారు. గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రజాసంఘాలు, సిపిఎం నేతలు విద్యార్తులతో కలిసి గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహించి గ్రామ సచివాలయం వద్ద బైఠాయించి ఆందోళన చేశారు. సంవత్సరం నుండి సమస్యలు సృష్టిస్తున్న కెమికల్ ఫ్యాక్టరీలను మూసివేయాలని, లేదా ఇక్కడి నుండి తరలించాలని ఉద్యమాలు చేసినా ప్రభుత్వ యంత్రాంగంలో కదలిక కొరవడటం ప్రభుత్వ పాలకుల సామర్థ్యలోపంగా విమర్శలకు, పలు ఆరోపణలకు బలం చేకూర్చింది. 14 సంవత్సరాలుగా నడుస్తున్న ఉన్నత పాఠశాలలో పరిసర ప్రాంతాల బాలలు వందలాదిగా పాఠశాలలో విద్యనభ్యసిస్తుంటే సమీపంలో కెమికల్ ఫ్యాక్టరీకి ఏవిధంగా అనుమతులిచ్చారని ప్రశ్నించేవారికి సమాధానంచెప్పే యంత్రాంగం లేకపోయింది. మూడునెలల క్రితం ప్రభుత్వవిప్,స్థానిక ఎంఎల్ఏ సామినేని ఉదయభాను మున్సిపల్ కార్యాలయంలో ఆర్‌డిఓతో సంబంధిత ప్రభుత్వశాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. అప్పుడు మూడు ఫ్యాక్టరీలు నిబంధనలను ఉల్లంఘిస్తున్నట్లు, అసలు అనుమతుల్లేకుండా గంఢ్రాయి వద్ద ఒక ఫ్యాక్టరీ నడుస్తున్నట్లు తేలటంతో వెంటనే ఈఫ్యాక్టరీలు ఉత్పత్తులను నిలిపివేయాలని, అధికారులు పరిశీలనచేసి నిర్ధారణ చేసిన తర్వాతనే వీటిని తెరవాలని విప్ ఉదయభాను ఆదేశించారు. అయితే ఈ ఆదేశాలు అమలుకు నోచుకోకపోవటంతో కాలుష్యం సమస్య అడవిని కాల్చే కార్చిచ్చులా విస్తరిస్తూనే ఉంది. గతంలో విజయవాడ సబ్‌కలెక్టర్ ఆటోనగర్‌కు విచ్చేసి ఐదు ఫ్యాక్టరీలు నిబంధనలు పాటించటం లేదని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని ఫ్యాక్టరీస్, పర్యావరణశాఖ అధికారులను ఆదేశించారు. అయినా సమస్య తీరు మారలేదు. సబ్‌కలెక్టర్ కూడా బదిలీపై వెళ్ళిపోవటంతో ఫ్యాక్టరీల దుర్నీతి, అవినీతికి అడ్డుకట్టలేకపోయింది. రాజకీయాలకు అతీతంగా కాలుష్య సమస్య పరిష్కరించాలని సామాజిక మాధ్యమాలు, ప్రింట్-ఎలక్ట్రానిక్ మీడియా కోడైకూసినా పట్టించుకుని సమస్యను ఈడేర్చేవారు లేకపోయారు. ఎన్నిప్రయత్నాలు చేసినా ఫలితం లేకపోవటంతో ఇక కోర్టును ఆశ్రయించటమే శరణ్యమనే పరిస్థితులు నెలకున్నాయి. సామాజిక స్పృహ కలిగిన కొందరు స్థానిక అధికారులు కూడా కోర్టు ద్వారానే శాశ్వత పరిష్కారం లభిస్తుందనే అభిప్రాయాలను సామాజిక మాధ్యమాల ద్వారా వ్యక్తంచేస్తున్నారు. మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అస్వస్థతకు గురైన బాలలను ప్రభుత్వవైద్యశాలలో పరామర్శించి కాలుష్య సమస్యలకు కారణమయ్యే ఫ్యాక్టరీలపై చర్యలు తీసుకునే వరకు తమ తెలుగుదేశం పార్టీ ప్రజలపక్షాన ఉంటుందని అన్నారు. సిపిఎం నాయకురాలుసోమోజు నాగమణి సంవత్సరాల తరబడి ఈసమస్యపై పోరాడుతూ ప్రభుత్వాల వైఖరిని ఎండగడుతున్నారు. స్వచ్ఛందసేవా సంస్థలు, విద్యావంతులు కూడా సోషల్ మీడియా ద్వారా నిత్యం ఈసమస్యలపై తమ గళం విన్పిస్తున్నారు. జగ్గయ్యపేట ప్రాంతంలో నిర్ధేశిత నిబంధనలు అతిక్రమించే ఫ్యాక్టరీలపై శాస్త్రీయంగా పరిశీలనచేసి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు ప్రభుత్వవిప్ ఉదయభాను గురువారం విలేకరులకు తెలిపారు. షేర్‌మహ్మద్‌పేట ప్రాంతంలో వ్యవసాయరంగంతోపాటు పరిసర గ్రామాల ప్రజలు గ్రీన్‌టెక్ ఫ్యాక్టరీ కారణంగా ఇబ్బందులు పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అభివృద్ధి, ఉపాధులకు బాటలువేయాల్సిన పరిశ్రమలు నిబంధనలు ఉల్లంఘిస్తే క్షమించేది లేదని అన్నారు. సమస్యను ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు దృష్టికి కూడా తీసుకువెళ్ళినట్లు పేర్కొన్నారు.





# మిలీనియం శ్రీధర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్



అల్లిపురం, నవంబర్ 24, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులుగా (స్కిల్ ట్రైనింగ్ అండ్ జాబ్ ఫెయిర్స్) నియమితులైన మిలీనియం శ్రీధర్ రెడ్డికి ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ శివాజీపాలెం నివాసంలో శాలువ వేసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పలు పార్టీ కార్యక్రమాల్లో, జాబ్ ఫెయిర్ లు నిర్వహించుటలో కీలకపాత్ర పోషించిన శ్రీధర్‌రెడ్డికి పదవి రావడం పట్ల ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీధర్ మరిన్ని పార్టీ పదవులు పొంది ఉన్నత స్థితికి చేరుకోవాలని పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, పలువురు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### చినబాబుకు 40 ఏళ్ళు నిండుతున్నాయి...

# రాజకీయ పాఠాలు చెప్పించండి చంద్రన్నయ్యా..!

## ఎంపీ విజయసాయిరెడ్డి ఎద్దేవా



విశాఖపట్నం, నవంబర్ 24, ప్రభాతవార్త

టీడీపీ నేత లోకేష్‌కు రాష్ట్ర రాజకీయ చరిత్రపై మంచి అవగాహన కలిగించేందుకు ఒక 'పాలిటిక్స్ ప్రయివేటు మేస్త్రారు' కోసం చంద్రబాబు వెదకడం మంచిదని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ విజయసాయిరెడ్డి సలహా ఇచ్చారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటనను విడుదల చేశారు. ఏపీ ఆధునిక రాజకీయ చరిత్రపై అవగాహన లేకనో, టీడీపీ 'సీనియర్ నేతల' ప్రాంప్టింగ్‌లో లోపాల వల్లనో ఈ పార్టీ అధినేత పుత్రరత్నం ఈ మధ్య మాట్లాడేవన్నీ తప్పుల తడకలేనని పేర్కొన్నారు. పాలకపక్షం అధినేతపై అభాండాలు వేసేందుకు అతను అవాస్తవాలు కావాలని చెబుతున్నాడనే అనుమానం కూడా వస్తోందన్నారు. తండ్రి ఎన్ చంద్రబాబునాయుడు 'ప్లానింగ్' పుణ్యమా అని అమెరికాలో బీఎస్, ఎంబీఏ చదివిన నారా లోకేష్‌కు రాజకీయ పరిజ్ఞానం బొత్తిగా లేదని, రాజకీయ ప్రత్యర్థులపై అడ్డగోలు నిందలేయడం తప్ప ఏదీ రాదని పదే పదే రుజువవుతోందని చెప్పారు. తాజాగా తన 'సొంత' నియోజకవర్గం మంగళగిరిలో రాష్ట్ర ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై ఈ 'నిరంతర విద్యార్థి' చేసిన ఆరోపణ దీనికి చక్కటి ఉదాహరణ అని వివరించారు. కాంగ్రెస్ పార్టీకి ఏపీ సీఎం గతంలో ఎప్పుడో వెన్నుపోటు పొడిచారని లోకజ్ఞానం తెలియని లోకయ్యనాయుడు నోరు పారేసుకున్నాడన్నారు. అయితే... తాను సభ్యుడిగా ఉన్న కాంగ్రెస్ పార్టీ కేంద్ర నాయకత్వం ఒంటెత్తు పోకడలతో తనపై కక్ష సాధింపులకు పాల్పడిన కారణంగా 2011లో ఈ పార్టీ ఏపీ ప్రస్తుత సీఎం వైదొలిగారని గుర్తుచేశారు. అంతేగాదు, ఈ పార్టీ టికెట్‌పై తనకు దక్కిన పార్లమెంటు సభ్యత్వానికి కూడా అదే రోజు రాజీనామా చేశారని చెప్పారు. పార్టీపై తిరుగుబాటు, అందులో సంక్షోభం సృష్టించడం కానీ చేయలేదన్నారు. లోకేష్ తండ్రి చంద్రబాబు తనకు ఆశ్రయం ఇచ్చిన రెండో రాజకీయ పక్షమైన తెలుగుదేశం అధ్యక్షులు, స్థాపకుడు, ముఖ్యమంత్రి ఎన్టీ రామారావుకు 1995 ఆగస్టులో వెన్నుపోటు పొడిచారని, మామ ఎన్టీఆర్ ప్రారంభించిన టీడీపీని కబ్జా చేసి సొంతం చేసుకున్నారన్నారు. కోస్తా జిల్లాల యాసలో చెప్పాలంటే చంద్రబాబు టీడీపీని ఎన్టీఆర్ నుంచి గుంజుకుని వాల్చేసుకున్నారున్నారు. ఈ రాజకీయ దురాక్రమణతో ముఖ్యమంత్రి పదవిని కైవసం చేసుకున్నారన్నారు. రాజకీయ అవకాశవాదిగా అద్వితీయ నైపుణ్యం ప్రదర్శించిన చంద్రబాబు 1983లో తనను ఓడించిన టీడీపీలో ఎప్పుడు చేరినదీ ఎన్నడూ చెప్పరన ఆనరు. కానీ, 1985 అసెంబ్లీ ఎన్నికలకు దూరంగా ఉన్నా పార్టీ ప్రధాన కార్యదర్శి హోదాలో తెలుగుదేశంను మిగతా11లో

# వందే భారత్ రైలు డిసెంబర్‌లో వచ్చేస్తోంది ...!

### ఆకస్మిక తనిఖీలు చేపట్టిన రైల్వే డిఆర్ఎం అనూప్ సత్‌పతి
### వందేభారత్‌కు అవసరమైన రేకుల లభ్యతపై పరిశీలన



జ్ఞానాపురం, నవంబరు 24, ప్రభాతవార్త

వందే భారత్ రైలు డిసెంబర్‌లో విశాఖ వచ్చే అవకాశాలున్నట్టు వాల్తేరు రైల్వే డివిజనల్ మేనేజర్ అనూప్ సత్‌పతి తెలిపారు. విశాఖ నుంచి నడుపనున్న వందేభారత్ రైలుకు అవసరమైన కోచ్‌ల లభ్యతపై డిఆర్ఎం సత్‌పతి ప్రత్యేక శ్రద్ధను చూపిస్తున్నారు. డిఆర్ఎం పర్యవేక్షణలో రైల్వే అధికారుల బృందం న్యూకోచ్ కేర్ సెంటర్ (ఎన్‌సిసి)ను ఆకస్మిక తనిఖీ చేశారు. మర్రిపాలెంలో ఉన్న ఈ కేంద్రంలో జరుగుతున్న పనులపై ఆయన ఆరాతీశారు. కోచ్‌ల మెయింటెనెన్స్ పై ఆయన ప్రత్యేక దృష్టి పెట్టారు. పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. రోజువారిగా రైళ్ళకు అవసరమైన కోచ్‌ల నిర్వహణ తదితర అంశాలపై సత్‌పతి పరిశీలించారు. రైలు ప్రయాణికులతో ఆయన మాట్లాడారు. రైల్వే అందిస్తున్న సౌకర్యాలు ఇతర అంశాలను ప్రయాణికుల నుంచి అడిగి తెలుసుకున్నారు. రైళ్ళు నడిపేందుకు అవసరమైన రేక్స్(కోచ్)లు అందుబాటులో ఉన్న అవకాశాలను ఆయన



పరిశీలించారు. ఎన్‌సిసిలో ఆయన పర్యటించి అక్కడ అందుబాటులో ఉన్న రేకులు, అక్కడ నిర్వహిస్తున్న పనుల పర్యవేక్షణ వంటి అంశాలను ఆయన పరిశీలించారు. వందేమాతరం రైలుకు అవసరమైన రేకులు, ఇతర మౌళిక వసతుల సమకల్పనపై ఆయన ప్రత్యేక దృష్టిని చూపిస్తున్నారు. విశాఖ నుంచి తిరుపతికి నడుస్తున్న డబుల్‌డెక్కర్ రైలుకు మౌళిక వసతులపై ఆయన పర్యవేక్షణ చేశారు. డబుల్ డెక్కర్ రైలుకు ఏర్పడుతున్న సాంకేతిక అంశాలు, ప్రయాణికులకు సమకూరుతున్న వసతులతో పాటు పలు అంశాలపై డిఆర్ఎం సత్‌పతి రైల్వే అధికారులతో చర్చించారు. పట్టాలపై ఆయన నడుస్తూ తన పర్యటనలో ఎదురొచ్చిన సమస్యలపై అక్కడి సీనియర్ కోచ్ డిపో అదికారి మోనీస్ బ్రహ్మతో చర్చించి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో రైల్వే అధికారులు పాల్గొన్నారు.

### విశాఖ జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులుగా నియామకమైన

# పంచకర్లకు అభినందనల వెల్లువ



అల్లిపురం, నవంబర్ 24, ప్రభాతవార్త

వైసీపీ విశాఖ జిల్లా అధ్యక్షులుగా నియామకమైన మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబుకు గురువారం వైసీపీ శ్రేణులు, సీనియర్ నాయకులు, అభిమానులు అభినందనల వర్షం కురిపించారు. ఈ నేపథ్యంలో వైసీపీ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కె కె రాజు, వైసీపీ నాయకులు బెహరా భాస్కరరావులు ఆయనకు పూలబోకేను అందజేసి, శాలువతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ, వైసీపీ విశాఖ జిల్లా అధ్యక్షులుగా నియమించినందుకు మిగతా9లో

# పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించండి

- అసాంఘిక చర్యలకు పాల్పడే వారిపై ప్రత్యేక దృష్టి సారించండి
- పీఎం పర్యటన విజయవంతం కావడానికి కృషి చేసిన వారందరికి అభినందనలు
- రివ్యూ సమావేశంలో సీపీ శ్రీకాంత్



(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)


పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించాలని నగర పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ అధికారులను ఆదేశించారు. పోలీస్ కాన్ఫరెన్స్‌హాల్లో గురువారం లా అండ్ ఆర్డర్ డి.సిపి సుమిత్ సునీల్ గరుడ్ క్రైమ్స్ డి.సి.పి.జి నాగన్నతో పాటు ఏడీసీపీలు నుండి ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులతో రివ్యూ మీటింగ్‌ను నిర్వహిచారు. సందర్భంగా ప్రతి ఒక్క పోలీస్ మిగతా11లో





# ఘనంగా ప్రారంభమైన మార్గశిర మాసోత్సవాలు

### -సిరులు కురిపించే కల్పవల్లి శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారికి తొలి గురువారం పూజలు ప్రారంభం -పోటెత్తిన భక్తజనం





అల్లిపురం, నవంబర్ 24, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర భక్తుల ఇలవేల్పు, సిరులు కురిపించే కల్పవల్లి బురుజుపేటలో వేంచేసిన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో తొలి గురువారం పూజలతో వేదపండితుల మంత్రోచ్ఛరణ నడుమ సిరుల తల్లి శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకొని విశేష పూజలు నిర్వహించారు. అమ్మవారికి స్వర్ణాభరణాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశాఖ శారదా పీఠాధిపతి స్వరూపనందేంద్ర సరస్వతి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. పరమ పవిత్రమైన మార్గశిర మాసంలో భాగంగా శ్రీ అమ్మవారికి విశేష పంచామృతాభిషేకం, సహస్ర నామార్చన పూజలు చేశారు. గురువారం నాడు అమ్మవారిని దర్శించుకొని ఆమె కృపకు పాత్రులయ్యేందుకు అధిక సంఖ్యలో భక్తులు పోటేత్తారు. భక్తుల రద్దీ దృష్ట్యా దేవాదాయ పోలీస్, వివిధ శాఖల అధికారులు ముదస్తు చర్యలు చేపట్టి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దోహదపడ్డారు. మొదటి వారం అయిన నేపథ్యంలో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ దంపతులతో పాటు గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, ప్రభుత్వ సలహాదారులు గాది శ్రీధర్‌రెడ్డి, జీవీఎంసీ డిప్యూటీ మేయర్ జియాని శ్రీధర్, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు తదితరులకు శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి మిగతా11లో



### ఘనంగా సింహాద్రినాథునికి

# స్వర్ణపుష్పార్చన

సింహాచలం, ప్రభాతవార్త

శ్రీవరహలక్ష్మి నృసింహస్వామివారికి స్వర్ణపుష్పర్చాన.. ప్రతి గురువారం, ఆదివారం ఉదయం స్వామివారికి స్వర్ణపుష్పార్చన భక్తులు ప్రతివారం పెద్దసంఖ్యలో హాజరై స్వర్ణపుష్పార్చన చేయించుకున్నారు. స్వర్ణ సంపంగి పుష్పాలతో భక్తుల పేరున స్వామివారికి అర్చన చేశారు. అర్చకులు వేకువజామున స్వామిని సుప్రభాతసేవతో మేల్కోలిపి ప్రాతకాల పూజలు సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ముందుగా దేవాలయంలో సంప్రదాయ వైధికాధికాలు పూర్తిచేసి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి, భూదేవిలను సుందరంగా అలంకరించి కల్యాణ మండపానికి తీసుకువచ్చారు. విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనములతో స్వర్ణపుష్పాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రత్యక్షంగా పరోక్షంగా భక్తులు శ్రీస్వామివారి ఆర్జిత సేవలో పాల్గొని తరించారు.

# దంతేశ్వర్ వరకు కిరండోల్ రైళ్ళు

### రైల్వే సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎ.కె.త్రిపాఠి

జ్ఞానాపురం, నవంబరు 24, ప్రభాతవార్త

కిరండోల్ లైన్‌లో తిరిగే రైళ్ళను తాత్కాలికంగా కొన్ని మార్పులు చేశారు. కిరండోల్ లైన్‌లో ఏర్పడిన భద్రతా కారణాల నేపథ్యంలో రైళ్ళను మధ్యలో రూట్ మార్పులు, రీషెడ్యూల్ చేసినట్టు రైల్వే సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎ.కె.త్రిపాఠి తెలిపారు. ఈ కారణంగా రైలు నెంబర్ 18514 విశాఖ-కిరండోల్ ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 23వ తేదీ నుంచి డిసెంబర్ 12వ తేదీ వరకు కిరండోలు వరకు కాకుండా దంతేశ్వర్ వరకు మాత్రమే నడువనుంది. అదేరైలు 18513 నెంబర్‌తో దంతేశ్వర్ నుంచి విశాఖకు ఈనెల 24వ తేదీ నుంచి డిసెంబర్ 12వ తేదీ వరకు నడవనుంది. విశాఖ-కిరండోల్ పాసింజర్ రైలు (08551) ఈనెల 24వ తేదీ నుంచి డిసెంబరు 8వ తేదీ వరకు దంతేశ్వర్ వరకు నడుపనున్నారు. తిరుగు ప్రయాణంలో ఈ రైలు దంతేశ్వర్ నుంచి ఈనెల 25వ తేదీ నుంచి డిసెంబర్ 9వ తేదీ వరకు దంతేశ్వర్ నుంచి విశాఖకు నడుపనున్నారు. రీషెడ్యుల్ చేసిన రైలు - షాలిమార్ -చెన్నై (12841) కోరమండల్ ఎక్స్‌ప్రెస్ రైలు షాలిమార్ నుంచి ఈనెల 24వ తేదీన రాత్రి 11.20 గంటలకు బయలుదేరనుంది. ఈ రైలు షాలిమార్‌లో వాస్తవంగా మధ్యాహ్నం 3.20 గంటలకు బయలుదేరాల్సి ఉంది. ప్రయాణికులు ఈ మార్పును గమనించాలని రైల్వే అధికారి కోరారు.

## ఇరిగేషన్ స్థలంలో ఆక్రమణలు తొలగించిన అధికారులు

**పాయకరావుపేట, నవంబర్ 24 ప్రభాతవార్త**

వార్త ప్రభావం

కోట్లు విలువచేసే ఇరిగేషన్ స్థలం ఆక్రమణ అనే శీర్షికన గురువారం ప్రచురించబడిన ప్రభాతవార్త కథనంపై ఇరిగేషన్, రెవెన్యూఅధికారులు స్పందించారు. ఇరిగేషన్‌స్థలం ఆక్రమణకు గురైన భూమి ఆనకట్టప్రాంతానికి తహసిల్దార్ జయప్రకాష్ ఆధ్వర్యంలో ఇరిగేషన్ ఏఈ లోకేష్ తమసిబ్బందితో వెళ్ళి ఆక్రమించుకున్న స్థలంలో వేసిన పాకలు అదేవిధంగా ముళ్ళకంచెలు తొలగించారు. ఆక్రమణదారుల స్థలంలో పాకలు వేయడమేకాక దానికి కరెంటుసప్లై కూడా ఇచ్చేసారు. వీటన్నిటిని అధికారులు





కూల్చిపారేశారు. అధికారులు తక్షణమే స్పందించి ఆక్రమణలను తొలగించిన తీరుపై పలువురు హర్షంవ్యక్తంచేస్తున్నారు. పాయకరావుపేటలో ఇదేతరహాలో కోట్లు విలువచేసే అనేక పంచాయితీ స్థలాలు ఆక్రమణలకు గురయ్యాయి. మరికొన్ని స్థలాలు రికార్డులు తారుమారు చేసి అమ్మేశారు. పంచాయితీ అధికారులు కూడా ఇదేతరహాలో స్పందించి ఆక్రమణదారులను తరిమికొడితే పాయకరావుపేటలో ఇంకెవరూ ప్రభుత్వస్థలాలు ఆక్రమించేందుకు ముందుకురారని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

## ఎస్.నర్సాపురం సచివాలయంలో వైఎస్సార్ కాన్సప్టు క్లినిక్ ప్రారంభం

**పాయకరావుపేట రూరల్, నవంబర్ 24 ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా పాయక రావుపేట మండలం శ్రీరామపురం ప్రాథమి కారోగ్య వైద్యకేంద్రం పరిధి ఎస్‌నర్సాపురం సచివాలయంలో వైఎస్సార్ ఫ్యామిలీ కాన్సప్టు క్లినిక్‌ను ఆగ్రామసర్పంచ్ మంచాలఅనిత ప్రారంభించారు. వైద్యాధికారిణి పికావ్య, 104 మెడికల్ ఆఫీసర్ రత్నాశేఖర్ రోగులను పరీక్షించి అవసరమైన వారికి రక్తపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు అందరూ ఫ్యామిలీకాన్సెప్టు డాక్టర్ క్లినిక్‌ను వినియోగించుకున్నారు. మధుమేహము, పక్షవాతం, పిట్సు గుండెజబ్బులు, థైరాయిడ్, టిబిక్యాన్సర్ మొదలగు వ్యాధులతో ఎంతోకాలంగా మంచానపడి ఉన్న రోగులకు కూడా క్లినిక్‌లో భాగంగా వారి ఇళ్ళకు వెళ్ళి పరీక్షించి వారికి వైద్యాధికారులు పికావ్య, రత్నశేఖర్ ఇందుకు సంబందించిన సూచనలు సలహాలు ఇచ్చారు. అంగన్వాడీకేంద్రాలవద్ద ఉన్న పిల్లలను డాక్టర్ల బృందం పరీక్షించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యవిస్తరణాధికారి ఆర్‌జెబాలాజీసింగ్, హెల్తుసూపర్‌వైజర్ డిసూర్యనారాయణ, కాంట్రాక్టు హెల్త్ అసిస్టెంట్ మలేరియా ఇంచార్జి నోడల్ ఆఫీసర్ పిఎన్‌వివిఎస్ ప్రసాద్, సచివాలయం సీహెచ్‌ఓ దుర్గారాణి, సచివాలయం హెల్తుసెక్రటరీ ఎస్‌లక్ష్మి, గ్రామపెద్దలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లకు అవగాహనా సదస్సు

**పాయకరావుపేట, నవంబర్ 24 ప్రభాతవార్త**



సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ ఉద్యోగులకు ఎండీఓ సాంభశివరావు ఆధ్వర్యంలో మండల కాంప్లెక్సు ఆవరణలో గురువారం అవగాహనా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ట్రెనింగ్ పొందిన డిజిటల్ అసిస్టెంట్లు అమరేష్, వినోద్‌లు మాట్లాడుతూ సచివాలయాల పనితీరు మెరుగ్గా ఉండేందుకు ఉద్యోగులు మరింత కృషిచేయాలన్నారు. గతంలో కంటే ఇప్పుడు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకుగాను ఏవిధంగా సచివాలయ ఉద్యోగులు పనితీరు ఉండాలో అనేదానిపై అవగాహన కల్పించారు. నూతనవిధానం ద్వారా సచివాలయ సిబ్బంది తమపనితీరు మెరుగుపరుచుకుంటే ప్రజలకు మరింత సేవలు అందివచ్చునని అన్నారు. అదేవిధంగా తక్కువ సమయంలో ప్రజలకు మెరుగైన సేవలు ఏవిధంగా అందించవచ్చు అనేదానిపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఓలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నూతన పిసిసి అధ్యక్షులకు అభినందనలు

**పాయకరావుపేట, నవంబర్ 24 ప్రభాతవార్త**

ఇటీవల నూతనంగా కాంగ్రెస్‌పార్టీ అధిష్టానం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా గిడుగురుద్రరాజును నియమించిన విషయం తెలిసిందే. నూతనఅధ్యక్షులు రుద్రరాజు గురువారం విశాఖపట్నం వచ్చిన ఆయనను కాంగ్రెస్ పార్టీ అధికారప్రతినిధి జగతా శ్రీనివాస్ కలిసి అభినందనలు తెలియజేశారు.

## కోడూరు కొండగెడ్డపై ఆక్రమణ

### స్పందన ఫిర్యాదుతో అధికారుల కదలిక

**మాకవరపాలెం నవంబరు 24 ప్రభాతవార్త**



జి.కోడూరులో కొండగడ్డపై అక్రమార్కులు నిబంధనలకు విరుద్ధంగా కట్టడాలను రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు పరిశీలించారు. కోడూరు గ్రామాన్ని అనుకొని ఉన్న నీటిపారుదల శాఖ చెందిన కొండ గెడ్డపై కొంతమంది ఆక్రమణలు చేసి నిర్మాణాలు చేట్టారని అదే గ్రామానికి చెందిన జైరాం అనే వ్యక్తి స్పందనలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన రెవిన్యూ నీటిపారుదల శాఖ అధికారులు గురువారం సంఘటన స్థలంలో విచారణ చేశారు. విచారణకు వెళ్లిన అధికారులు వచ్చే సమయానికి అక్రమణ చేసిన స్థలంలో యధేచ్ఛగా నిర్మాణం చేసిన విషయం గమనించారు. గ్రామంలో కొంతమంది అధికారపార్టీ నాయకులు అండ దండలతో అక్రమణ దారులు నిర్మాణాలు చేపట్టారని దీనిపై స్థానిక అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఫిర్యాది చెబుతున్నారు. దీంతో ఆక్రమణలు అరికట్టాలంటూ కలెక్టర్‌కు స్పందనలో ఫిర్యాదు చేసినట్లు ఫిర్యాది జైరాం తెలిపారు. ఆక్రమణ కట్టడాలపై ఇరిగేషన్ ఇంజనీర్ రవికుమార్ వివరణ కోరగా కోడూరు కొండ గెడ్డపై ఆక్రమణ జరిగిందన్నారు. దీనిపై తాను ఈ స్థలం సంబందించి సర్వేచేసి సరిహద్దులు నిర్ణయించాలని మాకవరపాలెం తహశీల్దార్‌కు ధరఖాస్తుచేయడం జరిగిందన్నారు. రెవిన్యూ అధికారులు సర్వే సరిహద్దులు నిర్ణయించిన మేరకు ఆక్రమణలపై తగిన చర్య తీసుకోనున్నట్లు ఎఇ రవికుమార్ తెలిపారు.

## చెట్టినాడ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**కశింకోట, నవంబరు 24,ప్రభాతవార్త**




ఇ.ఎస్.ఐ.సి ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పరేషన్ చెట్టినాడ్ సిమెంట్ కార పరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో చెట్టినాడ్ కంపెనీ వర్కర్లకు ఈ.ఎస్.ఐ.సి మీద అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ.ఎస్.ఐ.సి వర్కర్లకు వారి కుటుంబానికి ఏ విధంగా హెల్త్ పరంగా రక్షణ ఇస్తుంది దానికి ఎలా వినియో వినియోగించుకోవాలో ఈ.ఎస్.ఐ.సి అధికారి వి.రఘునాద్ వివరించారు. కార్యక్రమంలో కంపెనీ యూనిట్ హెడ్ జనార్ధనరావు ఏ.జి.ఆర్.హెచ్.ఆర్ ఎమ్.నరసింహరాజు పాల్గొన్నారు.



## మార్గశిర పూజలు ప్రారంభం

**కశింకోట, నవంబరు 24,ప్రభాతవార్త**

మండల కేంద్రమైన కశింకోట గవరపేటలో గల శ్రీకనక మహలక్ష్మి అమ్మవారి ఆలయంలో గురువారం మార్గశిరం మాసం పూజలు ప్రారంభమయ్యాయి. గురువారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## చీరకు నిప్పంటుకున్న సంఘటనలో చికిత్సపొందుతూ మహిళ మృతి

**పాయకరావుపేట రూరల్, నవంబర్ 24 ప్రభాతవార్త**

పాయకరావుపేట మండలం కేశవరం గ్రామానికి చెందిన మేడిశెట్టిచిన్న ఇంటివద్ద గ్యాస్ స్టవ్ మీద టీ కాస్తుండగా ప్రమాదవశాత్తూ చీరకు నిప్పంటుకుని ఆమె శరీరభాగం అంతా కాలిపోతుండగా ప్రాణభయంతో కేకలు వేయగా కోడలు చుట్టుపక్కలవారి సహాయంతో మంటలు ఆర్పి తుని వైద్యాసుపత్రికి చికిత్సనిమిత్తం తరలించగా అక్కడనుండి కాకినాడ ప్రభుత్వ వైద్యాసుపత్రికి పంపినట్లు ఏఎస్ఐ గోవిందు తెలిపారు. చికిత్సపొందుతూ మేడిశెట్టిచిన్న మధ్యాహ్నం మృతిచెందిందని ఆమె కుమారుడు ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.



చినవాల్తేరులోని ఈస్ట్ పాయింట్ కాలనీలోని షిర్డీ సాయిబాబాను దర్శించుకున్న విశాఖ తూర్పు నియోజకవర్గం వైకాపా సీనియర్ నాయకులు అక్కరమాని వెంకటరావు (అల్లిపురం - ప్రభాతవార్త)

## సీపీ శ్రీకాంత్ నేతృత్వంలో...

## ప్రశాంతంగా ముగిసిన అనంత పద్మనాభ స్వామి కోటి దీపోత్సం

**(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)**



విశాఖ నగర పోలీస్ కమిషనర్ శ్రీకాంత్ నేతృత్వంలో అనంత పద్మనాభ స్వామి కోటి దిపోత్సవం ప్రశాంతంగా ముగిసింది. ప్రతి సంవత్సరం ఎంతో ఘనంగా నిర్వహించే అనంత పద్మనాభ స్వామి కోటి దిపోత్సవంకు గత సంవత్సరం కంటే అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. నగర పోలీసులు ముందస్తు చర్యగా అనేక జాగ్రత్తలు తీసుకొని, మొదటి సారిగా ఈ దిపోత్సవంలో ఎటువంటి అపశ్రుతులు జరగకుండా 20 మంది ఫైర్ సిబ్బదితో బందోబస్తు ఏర్పాటు చేశారు. నాలుగు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశారు. రెస్ట్ రూమ్లు, అవసరమైన వారికి గ్లూకోజ్, వాటర్ అందుబాటులో ఉంచారు. పలు ప్రాంతాలలో వీడియో తెరలను ఏర్పాటు చేశారు. పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టిమ్ ద్వారా భక్తులను, ప్రజలను ఎప్పటికప్పుడు సూచనలు అందించారు. తప్పిపోయిన పిల్లల్ని వారి బంధువులు అప్పజెప్పారు. పోలీస్ కమిషనర్ శ్రీకాంత్ నేతృత్యంలో పలు జాగ్రత్తలు తీసుకొని పూర్తి స్థాయి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ ఏడాది జరిగిన దిపోత్సవం ముందేన్నడూ జరగని విధంగా అత్యంత సమర్థవంతంగా నిర్వహించారు. డి.సి.సి సునీల్ సుమిత్ గురుడ్ భద్రతా ఏర్పాట్లును



అను నిత్యం పర్యవేక్షిసూ, నార్త్ ఏ.సి.పి సి.హె.చ్ శ్రీనివాసరావు ఇతన అధికారులు, సిబ్బంది సమన్వయంతో కార్యక్రమన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమం ప్రశాంతంగా నిర్వహించడంలో భాగమైన పోలీసు సిబ్బంది అధికారులకూ సమన్వయం నందు సహకరించిన వివిధ శాఖల సిబ్బందికి, ప్రజలకు నగర పోలీస్ కమిషనర్ శ్రీకాంత్ అభినందనలు తెలియజేశారు.

## వినియోగదారుల హక్కుల రక్షణ కమిటీ పేరిట దందా

### - చిరు వ్యాపారస్తులను బెదిరించి డబ్బులు వసూళ్లు - రంగంలోకి దిగిన కంచరపాలెం పోలీసులు - నలుగురి నిందితులు అరెస్ట్

**(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)**

విశాఖ నగరంలో ప్రభుత్వ అధికారుల పేరిట చిరు వ్యాపారస్తులను బెదిరించి మోసం చేసి డబ్బులు కాజేసే ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్లే.. వివరాల్లోకి వెళ్తే కంచరపాలెం, బర్మ కాలనీ నెహ్రూ నగర్‌కి చెందిన బెలమర హేమంత్(20) మురళీనగర్ మసీదు సెంటర్ దగ్గరలో శ్రీనూకంబిక పేరిట టిఫిన్ సెంటర్‌ను నడుపుతున్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 16 వ తేదీన ఉదయం ఇద్దరు వ్యక్తులు టిఫిన్ సెంటర్ వద్దకు వచ్చి తాము కలెక్టర్ ఆఫీస్ నుంచి వచ్చామని చెప్పారు. వంటకు వ్యాపార సిలిండర్లకు ఉపయోగించాలని, ఇంట్లో వినియోగించేవి వాడకూడదని చెప్పారు. లేదంటే పదివేల రూపాయలు జరిమానా గాని మూడు నెలలు జైలుశిక్ష గాని ఉంటుందని చెప్పి చెదిరించారు. దీంతో సదరు టిఫిన్ షాప్ నిర్వాహకుడు గ్రామ పెద్దలతో మాట్లాడించగా ఇప్పటికి తప్పించుకున్నావనీ ఎప్పుడైన దొరికితే వదిలేది లేదని హెచ్చరించి వెళ్లి పోయారు. ఇదిలా వుండగా ఈనెల 22వ తేదీన తిరిగి ఆ ఇద్దరు వ్యక్తులే వచ్చి ఇంతకుముందే ఇంట్లో వాడే గ్యాస్ సిలిండర్ను టిఫిన్ షాప్‌లో వాడరాదు హెచ్చరించామని గుర్తు చేశారు. టిఫిన్‌సెంటర్‌పై కలెక్టర్ ఆఫీస్‌కి ఫిర్యాదు చేసి పదివేలు జరిమానా గాని మూడు నెలలు జైలు శిక్ష గాని విధిస్తామని బెదిరించారు. తర్వాత వారి వద్ద ఉన్న కూన్జూమర్ రైట్స్‌ప్రొటెక్షన్ కమిటీ అని సంస్థలకు చెందిన రసీదుపై టిఫిన్ సెంటర్ యజమాని సంతకం, పేరు, ఫోన్ నెంబరు తీసుకొని రూ. 1500లకు రసీదు రాసి ఇచ్చారు. డబ్బులు కట్టకపోతే కలెక్టర్ ఆఫీస్‌కి ఫిర్యాదు చేసి పది వేల రూపాయలు జరిమానా లేదా మూడు నెలలు జైలు శిక్ష విధిస్తామని బెదిరించి అతని నుంచి రూ. 1500లు తీసుకున్నారు. దీంతో వారు చేస్తున్న హడావిడికి అనుమానం వచ్చి టిఫిన్ షాప్ నిర్వాహకుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో బాధితుని ఫిర్యాదు మేరకు కంచరపాలెం పిఎస్ ఎస్సై కే.రవి కిశోర్ కేసు నమోదు చేశారు. వెస్ట్ జోన్ ఏసీపీ ఎ. నరసింహమూర్తి, కంచరపాలెం సిఐ ఫిర్యాదు మేరకు కంచరపాలెం పిఎస్ ఎస్సై కే రవి. కిశోర్ కేసు నమోదు చేశారు. వెస్ట్‌జోన్ ఏసీపీ ఎ.నరసింహమూర్తి, కంచరపాలెం సిఐ ఎస్.విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో కంచరపాలెం ఎస్సై కే.రవి. కిశోర్ సిబ్బందితో ఒక ప్రత్యేక బృందం ఏర్పాటు చేశారు. సమగ్ర విచారణ అనంతరం నేరస్టులు కోనాడ సుదర్శన్(43), గెడ్డ రాజేష్ ప్రభు కిరిన్(44),కొముమ నాగరాజు(28), సత్తి చిన్నారెడ్డి(30)లను అదుపులోని తీసుకొని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలిచారు.

### నాణ్యత లోపాలను గుర్తించి బెదిరించి.. మోసం చేసి..

చిరు వ్యాపారాలలో నాణ్యతా లోపాలను గుర్తించి బెదిరించి మోసాలకు పాల్పడిన నేరస్తులు కె.నాగరాజు అనే వ్యక్తి సలహా మేరకు 2019 సంవత్సరం డిసెంబర్ నెలలో కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ పేరిట ఒక సంస్థను స్థాపించి దాన్ని ద్వారకానగర్ సబ్ రిజిస్టర్ ఆఫీసులో రిజిస్టర్ చేయించారు. సదరు సలహాదారుడు నాగరాజు ప్రస్తుతం విజయవాడలో లాయర్‌గా పనిచేయుటకు వెళ్లడం చేత ప్రస్తుతం వారి సంస్థ నిర్వహిస్తున్న అవగాహన సదస్సులకు హాజరు కావడం లేదని పోలీసులు దర్యాప్తులో తేల్చారు. సంస్థ ద్వారా వినియోగదారులకు లభించాల్సిన సౌకర్యాల గురించి (ఉదాహరణకు పెట్రోల్ బంకులో ఫ్రీ హెయిర్, టాయిలెట్లు కల్పించడం, ఇంట్లో వాడే గ్యాస్ సిలిండర్‌ను వ్యాపారానికి వినియోగించరాదని చెప్పడం) అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తుండేవారు. వారిని కార్యక్రమాలను నిర్వహించమని ప్రభుత్వానికి చెందిన ఫుడ్, లీగల్ మెటలర్జీ, డ్రగ్, బ్యూరో ఆఫ్ ఇండియా స్టాండర్డ్, సివిల్ సప్లై, వంటి ప్రభుత్వ సంస్థలు చెబుతుండేవారని, అందుకు వారు ఎవరు వద్ద ఎటువంటి రుసుములు డబ్బులు తీసుకోకుండా స్వచ్ఛందంగా సదరు కార్యక్రమాలను నిర్వహించేవారని దర్యాప్తులో తేలింది. కొద్ది రోజులు తర్వాత నలుగురు నిందితులు చిన్న చిన్న వ్యాపారస్తుల దగ్గర నాణ్యత లోపాలను గుర్తించి వాటిని ఆసరాగా తీసుకుని వారి తాహత్తుకు తగ్గట్టుగా వారిని భయపెట్టి, బెదిరించి వారిని మోసగించి ప్రభుత్వ అధికారులమని నమ్మబలికి వారి వద్దనుంచి డబ్బులు తీసుకొని అనంతరం పోర్జరీ రసీదును ఇచ్చేవారని విచారణలో తీల్చారు.

## బయో బిజినెస్‌కు పెరుగుతున్న ప్రాధాన్యత

### గీతంలో బోగర్‌ల్యాబ్ అధినేత రమేష్‌బాబు

**రుషికొండ, నవంబర్ 24, ప్రభాతవార్త**



వైద్య రంగంలో ఉపయోగపడే జీవశాస్త్ర సంబంధ స్టార్టప్‌లకు ప్రపంచవ్యాప్తంగా ప్రాధాన్యత పెరుగుతోందని ముఖ్యంగా బయోబిజినెస్‌గా నవతరం వ్యాపారవేత్తలకు అవకాశం కల్పిస్తోందని అమెరికాలో బోగార్ ల్యాబోరేటరీస్ స్థాపించిన భారతీయ నిపుణుడు డాక్టర్ రమేష్‌బాబు బొగ్గా వెల్లడించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ బయోటెక్నాలజీ విభాగంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. బయోథెరప్యూటిక్స్, జన్యు చికిత్సా విధానాలు, రోగ నిర్ధారణలో కొత్త పరిజ్ఞానం బయోఫార్మా రంగంలో కొత్త అవకాశాలను యువతకు సృష్టిస్తున్నాయని ఆయన తెలిపారు ఆమెరికా సహా పలు అభివృద్ధి చెందిన దేశాలలో జీవశాస్త్ర పరిశోధకులు డిఎన్ఏ మరియు ఆర్ఎన్ఏ ఆధారిత సాంకేతిక పరిజ్ఞానంతో స్టార్టప్‌లను ఏర్పాటు చేసుకుని విజయం సాధిస్తున్నారని ఆయన వెల్లడించారు. కార్యక్రమానికి బయోటెక్నాలజీ విభాగం అధిపతి ప్రొఫెసర్ ఖాసింబీబీ అధ్యక్షత వహించారు.

## సూర్య ఉత్సవ కమిటీ సహకారంతో ఘనంగా దీపోత్సవం

**విశాఖపట్నం, నవంబర్ 24, ప్రభాతవార్త**



సూర్య ఉత్సవ కమిటీ శృతి సహకారంతో హరే కృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన లక్ష దిపోత్సవం కార్యక్రమం అత్యంత వైభవం ముగిసింది. నగరంలో ఐదు రోజులపాటు నిర్వహించిన లక్ష దీపోత్సవ కార్యక్రమం గురువారం పూర్తయింది. ఈ లక్షదీపోత్సవ కార్యక్రమం ఐదు రోజు అత్యంత ఘనంగా జరిగింది. రంగు రంగుల రంగవల్లిలు వేసి అందులో దీపాలతో అలంకరించి ఈ పరమేశ్వరుడికి భక్తులు దీపారాధన చేశారు. సూర్య ఉత్సవ కమిటీ సన్ గ్రీన్ శృతి ఆధ్వర్యంలో జరిగిన దీపోత్సవంలో అశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పరమేశ్వరునికి అంత్యంత ప్రతీతిపాత్రమైన కార్తీక మాసంలో భక్తులందరూ దీపారాధన చేశారు. లక్ష దీపోత్సవ కార్యమ్రంలో అశేష సంఖ్యలో పాల్గొని, దీపారాధన చేసి తమ భక్తిని చాటుకున్నారు. హరి కృష్ణ మూమెంట్ అధ్యక్షులు భక్తదాస్, విశాఖ అధ్యక్షులు యదరాజా దాస, సూర్య ఉత్సవ కమిటీ సన్ గ్రీన్ శృతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో దీపారాధన విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా సూర్య ఉత్సవ కమిటీ సన్ గ్రీన్ శృతి మాట్లాడుతూ, లక్ష దీపోత్సవ కార్యక్రమానికి భక్తుల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. లక్ష దీపోత్సవ కార్యక్రమంతో పాటు ఆకాశదీపం, అఖండ దీపం వెలిగించడంతో పాటు అనేక ఆధ్యాత్మిక సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు.

## వుడాకాలనీ పార్క్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఆడారి

**అల్లిపురం, నవంబర్ 24, ప్రభాతవార్త**



బాపూజీనగర్ సచివాలయం పరిధిలోని వుడా కాలనీకి చెందిన వుడా కాలనీ పార్క్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన పశ్చిమ నియోజవకవర్గం సమన్వయకర్త ఆడారి



ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. 92వ వార్డు బెహరా భాస్కరరావు ఆధ్వర్యంలో వుడాకాలనీ నందుగల వుడాకాలనీ పార్క్ బ్యూటిఫికేషన్ కొరకు సుమారు 13.50 లక్షల రూపాయలతో చేయు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి ఉన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆడారి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలు మానసికంగాను ఆరోగ్యవంతంగాను దృఢంగా ఉండటం కోసం ఈ పార్కులు ఎంతో మేలు చేస్తాయని ఇటువంటి పార్కులను అబివృద్ధి చేయించే అవకాశం తనకు వచ్చినందుకు గాను సంతోషం వ్యక్తం చేసి అన్నారు. ఈ పార్కు సుంద్రీకరణ ఆనంతరం పిల్లలకి మంచి మంచి నాణ్యమైన ఆటవస్తువులను జిమ్ వస్తువులను అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత పార్కు నిర్వాహకులకు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ నాయడు జోన్ 8 విభాగం, 92వ వార్డు అధ్యక్షులు గుణిశెట్టి శ్రీనివాసరావు, జీవీఎంసీ సంబంధిత అధికారులు, పార్కు నిర్వాహకులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, ఆర్పిలు, వైఎస్సార్సీపీ ముఖ్య కార్యకర్తలు, పశ్చిమ నియోజకవర్గం పరిధిలో గల కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు స్టేట్ జిల్లా సిటీ సంఘాల సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు మహిళలు, యువత, తదితరులు పాల్గొన్నారు.

## విజేతలను అభినందించిన ప్రాజెక్టు అధికారి గోపాలకృష్ణ

**పాడేరు, నవంబర్ 24,ప్రభాతవార్త**



జనజాతీయ గౌరవ్ దివస్ -2022 భగవాన్ బిర్సా ముండా 148వ జయంతి సందర్భంగా ఈనెల 11వ తేదీ నుంచి 21వ తేదీ వరకూ విశాఖపట్నంలో గిరిజన సాంస్కృతి పరిశోధన శిక్షణా మిషన్ టిసిఆర్ అండ్ టిఎం ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. అందులో భాగంగా రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు గీతం యూనివర్సిటీ క్రీడా మైదానంలో నిర్వహించారు. ఈ పోటీల్లో రాష్ట్రంలో ఉన్న 8 ఐటిడిఎ నుండి క్రీడా జట్లు పాల్గొన్నాయి. ఇందులో బాలువ విభాగంలో స్పోర్ట్స్ చాంపియన్ షిప్, ఆర్చరీ టీం చాంపియన్ షిప్ బాలీబాల్ ప్రథమ, ఖోఖో ద్వితీయ స్థానాలు, అద్లెటిక్ నందు క్రీడా అంశాలలో బహుమతులను సాధించారు. బహుమతులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి గోపాలకృష్ణ, గిరిజన సంక్షేమశాఖ ఉపసంచాలకులు కొండలరావు, ఎటిడబ్ల్యూఓ రజని, పిడిలు సోమెలి సింహాచలం, నాగభూషణం, సుబ్బారావు, సీతారామ్,మన్మధరావు, ప్రభాకర్, కుమారి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### ముందస్తు సమాచారంతో నిర్వహించిన వాహన తనిఖీల్లో..

## పట్టుబడ్డ 10 కిలోల గంజాయి, ఇద్దరు అరెస్ట్

**కొయ్యూరు, నవంబర్ 24, ప్రభాతవార్త**



ముందస్తు సమాచారం మేరకు కొయ్యూరు సిఐ ఎ.స్వామినాయుడు నేతృత్వంలో కొయ్యూరు ఎస్ఐ రాజారావు ఆధ్వర్యంలో సిబ్బంది గురువారం మండలంలోని కాకరపాడు శివారులో నిర్వహించిన వాహన తనిఖీల్లో 10కిలోల గంజాయి పట్టుబడగా, ఇద్దరు నిందితులను అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు అందించిన వివరాలిలా ఉన్నాయి. వాహనతనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులను చూసి కేడిపేట నుండి రాజవమ్మంగివైపు స్కూటీపై వెళ్తోన్న ఇద్దరు వ్యక్తులు కంగారుగా స్కూటీని వెనక్కుతిప్పే ప్రయత్నంచేస్తుండగా వారిని పట్టుకుని తనిఖీచేయగా లగేజ్ బ్యాగులో 10 కిలోల గంజాయి పట్టుబడింది. వారివద్దనుండి గంజాయితో పాటు స్కూటీ, మూడు మొబైల్‌ఫోన్లు పోలీసులు స్వాధీనం చేసుకుని వారిని రిమాండ్‌కు తరలించారు. పట్టుబడిన నిందితులు అనకాపల్లి జిల్లా, నర్సీపట్నం మండలానికి చెందిన నక్కాశ్రీను ఒకరుకాగా, మరొకరు ముంబయికి చెందిన జోకిమ్‌డిసౌజగా గుర్తించినట్టు ఎస్ఐ రాజరావు వివరించారు.

## ఆసక్తిగా బాల 'రాజకీయ' వనభోజన మహోత్సవం

### ఒకరి తర్వాత ఒకరు.. అన్ని పార్టీల, వర్గాల నేతలు హాజరు

**కొయ్యూరు, నవంబర్ 24, ప్రభాతవార్త**




మండలంలోని రేవళ్లలో గురువారం ఆడంబరంగా సాగిన బాల'రాజకీయ' వనభోజన మహోత్సవం ఆసక్తిని రేకెత్తించింది. ఇటీవలకాలంలో మాజీమంత్రి బాలరాజు తనదైన శైలిలో పావులుకదుపుతూ అధికారవైసిపిలో తనకంటూ ఒకవర్గానికి తెరలేపారన్న ప్రచారం సాగుతోంది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైసిపినుండి టికెట్‌ను ఆశించే ఉద్దేశ్యంతోనే బాలరాజు ఇలా వర్గరాజకీయాలను ప్రోత్సహిస్తున్నారంటూ అధికారవైసిపి ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి వర్గంగా చెప్పుకునే కొంతమంది విమర్శలు గుప్పిస్తున్నట్టు ప్రచారం సాగుతోంది. ఇటువంటి తరుణంలో బాలరాజు వర్గీయులుగా ముద్రపడిన మట్టపర్తిరాజుబాబు, జుర్రారంబాబు, కూనిశెట్టి రాంబాబు తదితరులు గురువారం మండలంలోని రేవళ్లలో వనభోజనం పేరుతో హడావుడిచేయడం అసక్తిని రేకెత్తించింది. దీనికి మాజీమంత్రి బాలరాజు ఆహ్వానించడమేకాక మండల కేంద్రంలో బైక్‌ర్యాలీ నిర్వహించి ఒకవిధంగా బలప్రదర్శన చేయడం మరింత ఆసక్తికర చర్చకు దారితీసింది. ఈ వనభోజనానికి మండలంలోని అన్ని పార్టీలకు, వర్గాలకు చెందిననేతలు ఒకరికి తెలియకుండా ఒకరు, ఒకరి తర్వాత ఒకరుగా హాజరవడం చూపరులను విస్మయానికి గురిచేసింది. ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి బాసటగా ఉండే మండలంలోని ముఖ్య ప్రజాప్రతినిధుల సన్నిహితులు కొందరు ఈ వనభోజనానికి విచ్చేయడం, బాలరాజు కంట్లో పడటానికి తహతహలాడటం కనిపించింది. ఈ సందర్భంగా బాలరాజు చేయకనే సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో తనహయాంలో జరిగిన అభివృద్ధిపనులు వచ్చినవికావని, తాను తెచ్చినవని అన్నారు. ప్రస్తుతం జరిగే పనులన్నీ వచ్చినవే అనే అర్థంవచ్చేటట్టు చెప్పకనే చెప్పారు. మండలంలోని, నియోజకవర్గంలో చాలాసమస్యలున్నాయని, వాటిని సిఎం జగన్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని, తనకు ప్రజల మద్ధతు ఉండాలని కోరారు. పార్టీలో తాను వర్గాలను ప్రోత్సహించడం లేదని, టికెట్‌ను ఆశించడానికి ప్రస్తుతం ఎన్నికల్లేవని ఒకప్రశ్నకు సమాధానంగా వ్యాఖ్యానించారు. ఈ సమయంలో బాలరాజుతో మాట్లాడటానికి, అతని దృష్టిలో పడటానికి కొందరు వైసిపినేతలు, కార్యకర్తలు ఉత్సాహం చూపించడం కనిపించింది. అటుపై బాలరాజు చేతులమీదుగా అయ్యప్ప, శివ భక్తులకు తాంబూలాలు అందింపజేశారు. మొత్తంమీద రాజకీయరంగు పులుముకున్న ఈ రేవళ్ల బాలరాజకీయ వనభోజనమహోత్సవం ప్రస్తుతం మండలంలో హాట్‌టాపిక్‌గా మారింది.

## అక్రమ గ్రావెల్ తవ్వకందార్లపై రైతుల ఆగ్రహం

### - రెవెన్యూ అధికారుల అనుమతితోనే గ్రావెల్ తవ్వుతున్నామంటున్న తవ్వకందారులు, రైతులు అబ్జెక్షన్ చేస్తే గ్రావెల్ పనులు నిలిపివేస్తాం... తహశీల్దార్ జయప్రకాష్

**పాయకరావుపేట, నవంబర్ 24 ప్రభాతవార్త**



తమపొలం ప్రక్కన అక్రమంగా గ్రావెల్ త్రవ్వుతున్నారంటూ కొంతమంది రైతులు గ్రావెల్ తవ్వకందారులపై గురువారం ఆగ్రహం వ్యక్తంచేసారు. తహసిల్దార్ అనుమతితోనే గ్రావెల్ త్రవ్వుతున్నామంటూ గ్రావెల్ తవ్వకందారులు రైతులతో వాదనకు దిగారు. దీనికి సంభందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని సీతారామపురం గ్రామంలో సర్వేనెంబర్ 49/7, 49/8, 49/9లలో ఎకరాన్నర పొలాన్ని బొడ్డపుఅక్కయ్యమ్మ, బొడ్డపునారాయుడు, బొడ్డపు సన్యాసమ్మ తదితర పలువురు రైతులు ప్రభుత్వానికి భూమి అమ్మేసారు. ఆ భూములలో గతంలో గ్రావెల్ త్రవ్వకాలు జరుగుతుంటే తాము సుమారు 6నెలలు క్రితం తహశీల్దార్‌కి ఫిర్యాదుచేశారు. అప్పటి తహసిల్దార్ గ్రావెల్ త్రవ్వకాలు జరగకుండా అడ్డుకున్నారని రైతులు చెప్పారు. కొత్తగా వచ్చిన తహసిల్దార్ జయప్రకాష్ ఆ స్థలంలో గ్రావెల్ త్రవ్వకునేందుకు కొన్ని నిబందనల ప్రకారం అనుమతి ఇచ్చారు. తవ్విన గ్రావెల్ కేవలం జగనన్న కాలనీకి మాత్రమే తరలించాలని షరతులతో కూడిన పర్మిషన్ గ్రావెల్ తవ్వకందారులకు ఇచ్చారు. ఇదిలాఉండగా ఇళ్ళస్థలాలకోసం తమ భూమిని ప్రభుత్వానికి అమ్మివేసిన రైతులకు పక్కనే సుమారు ఎకరాన్నర మామిడితోట ఉంది. తమ పక్కభూమిలో సుమారు 4 అడుగులు లోతున గ్రావెల్ తవ్వకాలు వల్ల తమపంటభూమిస్థలం క్రిందకు జారిపోయి పంటనాశనం అయ్యే ప్రమాదం ఉందని తక్షణం గ్రావెల్ తవ్వకాలు నిలిపివేయాలని రైతులు గ్రావెల్ తవ్వకందారులతో వాదనకు దిగారు. తాము ఇళ్ళస్థలాలకోసం భూమి ఇస్తే అందులో ఇష్టంవచ్చినట్లు గ్రావెల్ త్రవ్వడం ఏమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇలా అయితే ప్రభుత్వానికి భూమి ఇచ్చేవారిమికామని రైతులు అంటున్నారు. గ్రావెల్ త్రవ్వకం ప్రదేశంలో ఉన్న వైసీపీకి చెందిన కేశనకుర్తి సత్తిబాబు మాట్లాడుతూ ఎమ్మార్వో అనుమతితోనే గ్రావెల్ తవ్వకం చేస్తున్నామని జగనన్న కోలనీకి ఈ గ్రావెల్ తరలిస్తున్నామని తహసిల్దార్ త్రవ్వకం ఆపేమంటే ఆపేస్తామని చెప్పారు. దీనిపై ప్రభాతవార్త తహసిల్దార్ జయప్రకాష్‌ను వివరణ కోరగా సీతారామపురంలో గ్రావెల్ త్రవ్వకానికి అనుమతి ఇచ్చిన విషయం వాస్తవమేనని కొన్ని షరతులకు లోబడి గ్రావెల్ తవ్వేందుకు అనుమతి ఇచ్చామని తాము ఇచ్చిన నిభందనలకు విరుద్దంగా గ్రావెల్ తవ్వకాలు జరిపితే పర్మిషన్ రద్దుచేస్తామని చెప్పారు. గ్రావెల్ త్రవ్వుతున్న స్థలం చుట్టుపక్కల రైతులుగ్రావెల్ తవ్వకాలపై అబ్జెక్షన్‌లు చేస్తే తవ్వకాలు నిలిపివేయడం జరుగుతుందని అన్నారు.



## విశాఖ జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులుగా నియామకమైన

# పంచకర్లకు అభినందనల వెల్లువ

7వ పేజీ తరువాయి



చాలా ఆనందంగా వుందన్నారు. పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ వైసీపీ జిల్లా అధ్యక్షులుగా నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీ రాష్ట్రంలో తిరిగి పగ్గాలు చేపట్టేవిధంగా తనవంతు కృషి చేస్తానని వైసీపీని గెలిపించే క్రమంలో తాను ఒక సైనికుడిగా పనిచేస్తానని అన్నారు. ఈ అభినం దనలు తెలిపిన కార్య క్రమంలో ఎంపీ ఎంవివి సత్యనా రాయణ, జీవి, మాజీ ఎమ్మెల్యే చింతల పూడి వెంకట్రామయ్య, రాష్ట్ర మైనారిటీ శాఖ ప్రధాన కార్యదర్శి ఐ.హెచ్. ఫరూఖీ, జిసిసి చైర్ పర్సన్ డా.స్వాతి శోభా రాణి, వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ఆయన అభిమానులు పాల్గొని ఆయనకు అభినందనలు తెలిపారు.













## క్రికెట్ క్రీడాకారిణి యం.డి.షబ్బం ఆదర్శప్రాయం కావాలి

### -నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు



అల్లిపురం, నవంబర్ 24, ప్రభాతవార్త

అండర్-19 క్రికెట్ క్రీడాకారిణి యం.డి. షబ్బం యువతకి ఆదర్శప్రాయం కావాలని విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు అన్నారు. ఈమేరకు జీవీఎంసీ 53వ వార్డు పరిధి డాక్టర్ జాకీర్ హుసేన్ నగర్ మజీద్-ఈ-ఆల్ ఖదీర్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం మస్జిద్ ప్రాంగణంలో నిర్వహించిన సన్మాన సభకు కె కె రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈమేరకు స్టాండింగ్ కమిటీ మెంబర్ 53వ వార్డు కార్పొరేటర్ బర్కత్ అలీతో కలిసి క్రికెట్ క్రీడాకారిణి యండి షబ్బంను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ 130 మంది కోట్ల జనాభాలో ఒక టీంకు 15మంది ఎంపిక చేయవలసి వచ్చిన సమయంలో టాప్ 15లో యండి షబ్బం ఎంపిక కావడం గర్వించదగ్గ గొప్ప విషయం అన్నారు. క్రికెట్ క్రీడాకారిణిగా భవిష్యత్తులో ఉన్నత శిఖరాలన్ని అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆమె క్రీడాకారిణిగా ఎదిగేందుకు సహకరించిన యం డి షబ్బం తల్లిదండ్రులు మొహమ్మద్ షకీల్, కరణం ఈశ్వరమ్మ లను ప్రత్యేకంగా అభినందించారు. క్రికెట్ క్రీడాకారిణి యం డి షబ్బంకు ఎటువంటి సహకారం పూర్తిస్థాయిలో అందిస్తానని కె కె రాజు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ కమిటీ అధ్యక్షులు మున్నా, కార్యదర్శి, అన్సర్ వల్లి, సహాయక కార్యదర్శి నూరి శివ శివాని స్కూల్ అడ్వైజర్ ఇక్బాల్ బేగం, ప్రిన్సిపాల్ రోజి దూత భాష, రామలక్ష్మి, రామారావు, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న క్రీడా సంబరాలు ప్రారంభం



అనకాపల్లి, నవంబర్ 24, ప్రభాతవార్త

జగనన్న క్రీడా సంబరాలలో భాగంగా గురువారం అనకాపల్లి స్థానిక మునిసిపల్ గ్రౌండ్‌లో జరిగిన జిల్లాస్థాయి సీఎం కప్ పోటీలను ప్రారంభించిన అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ సత్యవతమ్మ, ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదినం డిసెంబర్ 21న సందర్భంగా యువతలో క్రీడా స్ఫూర్తి నింపాలనే ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ భీశెట్టి వరాహ సత్యవతి ఎంపీపీ గొర్లె సూరిబాబు, వార్డు కార్పొరేటర్స్ మందపాటి సునీత జానికిరామరాజు జాజుల లక్ష్మీప్రసన్న రమేష్, సాప్ బోర్డు మెంబర్ శ్రీనివాసరావు, నెహ్రూ యువజన కేంద్ర మహేష్, క్రీడాకారులు కోచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీప్రమధ ఉమావిశ్వేశ్వరస్వామి ఆలయానికి విచ్చేసిన ఆడారి ఆనంద్‌కుమార్



అల్లిపురం, నవంబర్ 24, ప్రభాతవార్త

52వ వార్డు పరిధిలోని ఎన్ఏడి జంక్షన్ నందు గురువారం శ్రీ ప్రముద ఉమావిశ్వేశ్వర స్వామివారి ఆలయము నందు నిర్వ హిస్తున్న అన్నసంతర్పణలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందిన పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్. ఈ కార్యక్రమంలో ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ విశ్వేశ్వరస్వామి వారి ఆశీస్సులు ప్రజలు అందరూ సంపూర్ణ ఆరోగ్యంతో సుభిక్షంగా ఉండాలని స్వామివారిని ప్రార్థించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ జియాని శ్రీధర్, ఆలయ ధరకర్త రామకృష్ణ, ఆలయ కమిటీ నిర్వహకులు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమతత్వాన్ని సేవను అందరూ ఆచరించాలి

### శిష్టకరణ సంఘం అధ్యక్షులు ఎస్ఎన్‌కె మహంతి



అల్లిపురం, నవంబర్ 24, ప్రభాతవార్త

విశాఖ జిల్లా శిష్టకరణ సంఘం ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి 97వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర శిష్టకరణ సంఘం అధ్యక్షుడు ఎస్ఎన్‌కె మహంతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు ప్రసంగిస్తూ శ్రీసత్యసాయి బాబా అనుసరించిన ప్రేమతత్వాన్ని సేవను అందరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. సేవలందించిన మహనీయులు దేవుడిగా సమాజంలో ప్రసంసిండబడతారని అటువంటి వ్యక్తులు ప్రజల మనసులో పదిలంగా ఉంటారని ఈ సందర్భంగా తెలిపారు. సత్యసాయి బాబా సన్నిధిలో సేవలు ఇప్పటికే కొనసాగుతున్నాయన్నారు. ఉచితంగా విద్య విలువైన వైద్యం, నిరంతరం మంచినీరు వంటి సేవలు అందిస్తున్నారని అన్నారు. ప్రేమే దైవం సేవా మార్గం అని చెప్పి ఆచరించి జనం గుండెల్లో చిరస్మరణీయంగా ఉండే సత్యసాయిబాబా అని అన్నారు. అల్లిపురం, శిష్టికరణ కమ్యూనిటీ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర శిష్టకరణ అధ్యక్షులు ఎస్ఎన్ కె మహంతి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ అనూష శశిధర్ పట్నాయక్ 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు, ఆల్ ఇండియా శిష్టకరణం సంఘం అధ్యక్షులు కె వెంకటేశ్వర బెనర్జీ, రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి ఆరికతోట చంద్రమౌళి, రాష్ట్ర సంఘం కన్వీనర్ కంటి మహంతి శివప్రసాదరావు రాష్ట్ర సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ రాష్ట్ర జయతి ఉమామహేశ్వరరావు,రాష్ట్ర సంఘం మహిళా అధ్యక్షురాలు డబ్బీరు ప్రశాంతి పట్నాయక్ హెచ్ఎం పాత్రో విశాఖ జిల్లా శిష్టకరణ సంఘం ప్రధాన కార్యదర్శి మంత్రి నరసింహమూర్తి, జిల్లా సంఘం కోశాధికారి హరనాద్, జిల్లా ఉపాధ్యక్షులు కె దివాకర్, ఎండాడ బ్రాంచ్ అధ్యక్షులు వలేలపల్లి శంకర్రావు కూర్మాణపాలెం బ్రాంచ్ ప్రెసిడెంట్ గంగవరం గోపి విశాఖ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగు మంత్రి నరసింహరావు, కుప్పిలి ఆనంద్, కుప్పిలి మల్లిఖార్జున రావు,కరణం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 14వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కె కె రాజు



అల్లిపురం, నవంబర్ 24, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం 14వ వార్డు నరసింహనగర్ పోర్టు స్టేడియం వెనుకల రోడ్డు వద్ద ముప్పై ఎనిమిది లక్షల రూపాయల వ్యయంతో నరసింహనగర్ ఇంటర్నల్ బిటి రోడ్డు నిర్మాణం పనులకు సంబంధించి శంకుస్థాపన కార్యక్రమం 14వ వార్డు కార్పొరేటర్ కె అనిల్‌కుమార్‌రాజు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాక్సర్ రాజు, ఏఈ శ్రీరాంమూర్తి, బల్ల శ్రీనివాస్, సత్యనారాయణ, కాలనీ పెద్దలు, సచివాలయం సిబ్బంది వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.



## ఆహ్లాదంతోనే ఆనందం ఆధ్యాత్మికతో మనశ్శాంతి

### మురళీనగర్ వైశాఖి స్పోర్ట్స్ పార్క్ అధ్యక్షులు సనపల వరప్రసాద్



అల్లిపురం, నవంబర్ 24, ప్రభాతవార్త

ఆహ్లాదంతోనే ఆనందం.. ఆధ్యాత్మికతో మనశ్శాంతి.. మనశ్శాంతి వల్ల ఆరోగ్యం వస్తుందని మురళీనగర్ వైశాఖి స్పోర్ట్స్ పార్క్ అధ్యక్షులు సనపల వరప్రసాద్ అన్నారు. గురువారం స్థానిక మురళీనగర్ వైశాఖి స్పోర్ట్స్ పార్క్ ప్రాంగణంలో వాకర్ మండపాక శ్రీనివాస్ ఆహ్లాదం, ఆధ్యాత్మికత కొరకు 50 తులసి మొక్కలు అన్ని వారాల భక్తి గీతల సమ్మేళణపు 7 పెన్ డ్రైవ్‌లను వైశాఖి స్పోర్ట్స్ పార్క్ అధ్యక్షులు సనపల వరప్రసాద్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వాకర్స్ పార్కులో 50 తులసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ మరళీనగర్ వాకర్స్ పార్క్‌లో ఎంతోమంది వాకర్స్ వాకింగ్‌నకు వస్తారని వారి కొరకు ఔషధ గుణాలు కల్గిన తులసి మొక్కలు ఆధ్యాత్మిక దేవ చింతన కూడిన ఏడు రాజుల పాటలతో కూడిన పెన్ డ్రైవ్లను అందించడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా వాకర్ మండపాక శ్రీనివాస్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్క్ సెక్రటరీ సూర్యనారాయణ, శంకు, వెంకటేశ్వరావు, రొంగళి జగన్నాథం, నాగరాజు వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా పోలీసు కార్యాలయాన్ని సందర్శించి రిజిస్టర్లు తనిఖీ చేసి సంతృప్తి

### రాష్ట్ర సమాచార కమిషనర్ యు.హరిప్రసాద్‌రెడ్డి




అనకాపల్లి, నవంబర్ 24, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంకు ఆర్టిఐ కమిషనర్ యు హరిప్రసాద్‌రెడ్డి సందర్శించి అనకాపల్లి జిల్లా పోలీసు పిఐఓ అదనపు ఎస్పీ బి విజయభాస్కర్ ఏపిఐఓ, జిల్లా పోలీసు కార్యాలయం ఏం ఓ బి శారద ఆధ్వర్యంలో కార్యాలయం ఆర్టిఐ యాక్ట్ రిజిస్టర్,ఫస్ట్ అప్లట్ రిజిస్టర్లను, పోలీసు కార్యాలయంలోని 4(1)(బి) అప్‌డేట్ చేయబడిన డిస్ప్లే బోర్డులు సమాచారాన్ని తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేసిన ఆర్టిఐ కమిషనర్ పౌరులు ప్రభుత్వం నుంచి సమాచారం కోరితే పారదర్శకతతో జాప్యం లేకుండా ఆ సమాచారాన్ని 30 రోజుల లోపు అందజేయాలని ఈ సందర్భంగా తెలిపారు.

## జిల్లాపరిషత్ పాఠశాలను సందర్శించిన 98వ వార్డు కార్పొరేటర్



సింహాచలం, ప్రభాతవార్త

98వ వార్డు జిల్లాపరిషత్ హైస్కూల్‌ను వార్డు కార్పొరేటర్ పి.వి.నరసింహం గురువారం సందర్శించారు. నాడు నేడు కార్యక్రమంలో భాగంగా సుమారు 60 లక్షల రూపాయలు నిధులతో నిర్మిస్తున్నటువంటి ఆరు నూతన భవనాలకు శ్లాబ్ పనులకు స్కూలు సిబ్బంది, స్కూల్ కమిటీ వారితో కలిసి కొబ్బరికాయ కొట్టి పని ప్రారంభించారు. అనంతరం స్కూల్ పరిసర ప్రాంతాలను సందర్శించి విద్యార్థులతో యోగక్షేమాలను తెలుసుకొన్నారు. పాఠశాల క్రీడాప్రదేశంను పరిశీలించి అక్కడ ఉన్న స్కూల్ సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ సభ్యులు, 98వ వార్డు తెలుగుదేశం అధ్యక్షుడు పంచకర్ల శ్రీనివాస్, నరసింహమూర్తిరాజు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఇమంది పైడిరాజు పాల్గొన్నారు.

## ఫార్మసిటీ కాలనీలో ఘనంగా జాతీయ గ్రంథాలయాల ముగింపు వారోత్సవాలు



అగనంపూడి నవంబర్ 24, ప్రభాతవార్త

జీవీఎంసీ 85వ వార్డు ఫార్మసిటీ కాలనీలో 55వ జాతీయ గ్రంథాలయాల వారోత్సవాలు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన 85వ వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు ఇల్లపు వరలక్ష్మీ పాల్గొని మాట్లాడుతూ గ్రంథాలయాలూ దేవాలయాలు లాంటివి అని గ్రంథాలయాలు జ్ఞానాన్ని ఆత్మస్థైర్యన్ని పెంపొందిస్తాయని అన్నారు. ప్రతిఒక్కరు విధిగా రోజుకు ఒక గంట అయిన పుస్తక పఠనం చేయ్యాలని ముఖ్యంగా విద్యార్థులు పుస్తక పఠనం చిన్న వయస్సులోనే అలవాటు చేసుకోవాలని సూచించారు. ఫార్మసిటీ గ్రంథాలయం అభివృద్ధికి కావలసిన అన్ని అభివృద్ధి పనులకు నా సాయిశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మరో ముఖ్యఅతిథి అభివృద్ధి కమిటీ చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రంథాలయాలూ విజ్ఞాన బండాగారాలు అని సమాజ అభివృద్ధికి గ్రంథాలయాలు ఎంతో తోడ్పాటు అందిస్తాయని అన్నారు. భూమి పుట్టిన నాటి నుంచి సైన్స్, చరిత్ర, కవుల స్వాతంత్ర్య సమరయోధులు విజయాలు వంటి ఎన్నో అద్భుతమైన సమాచారం విజ్ఞానం, రహస్యాలు అందించగలిగేవే గ్రంథాలయాల గొప్ప విశిష్టత అని కొనియాడారు. అనంతరం వ్యాసరచన పోటలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు కార్పొరేటర్ చేతులమీదుగా ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వరలక్ష్మీ గ్రంథాలయానికి కుర్చీలను వితరణ చేశారు.


ఈ కార్యక్రమంలో ఫార్మసిటీ గంథ్రాలయాల వ్యవస్థాపకులు దాసరి శ్రీనివాసరావు, సహా వ్యవస్థాపకులు జంపా చిన అప్పారావు, రాష్ట్ర వైసీపీ సేవాదల్ కార్యదర్శి ఇల్లపు ప్రసాద్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు అమ్మాజీ, 85వ వార్డు టిడిపి అధ్యక్షులు కర్రీ దసంధ్ర జిల్లా టిడిపి అధికార ప్రతినిధి కసిపల్లి శ్రీనివాసరావు, 85వ వార్డు జనసేన నాయకులు దాసరి రమేష్, దాసరి శ్రీనివాసరావు వైసీపీ గాజువాక యుత్ ఇంచార్జి ఇల్లపు వాసు, జిల్లా టీడీపీ కార్యదర్శి ఎదురి గౌరినాయుడు, స్థానిక వైద్యులు డా.తాతాజీ, వ్యాయామ ఉపాధ్యాయులు అమ్మాజి, దాసరి చంటి కరణం చినఅబ్బాయి, చింతల శ్యాం ప్రసాద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 49వ రోజుకు చేరిన గడప గడపకు మన ప్రభుత్వం

### -ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆడారి ఆనంద్‌కుమార్

అల్లిపురం, నవంబర్ 24, ప్రభాతవార్త

గడపగడపకు మన ప్రభుత్వం 49వ రోజుకు గురువారం నాడు చేరింది. ఈ కార్యక్రమంలో భాగంగా జాలారి వీధి సచివాలయం పరిధిలో విశాఖ పశ్చిమ నియోజకవర్గం సమన వ్యయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొని ఈ నేపథ్యంలో ఆయనకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. సాయంత్రం 62వ వార్డు కార్పొరేటర్ బల్లా లక్ష్మణరావు ఆధ్వర్యంలో 3వ రోజు గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో 400 గడపలను సందర్శించారు. జగనన్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయింటూ జనం మెచ్చుకున్నారు. ప్రతి గడపలో హారతలు పడుతూ పూల వానతో స్వాగతం పలికిన ప్రజలు దుష్ట చతుష్టయం ఎన్ని ఆరోపణలు చేసిన 2024లో జగనన్నకు అండగా ఉంటామని భరోసా. మల్కాపురం ప్రకాష్‌నగర్ ఏరియా జాలారి వీధిలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం 3వ రోజు కార్యక్రమానికి జనం పెద్దఎత్తున హాజరై బ్రహ్మరథం పట్టారు. ప్రతి ఇంట సమన వ్యయకర్త ఆనంద్‌కి హారతలు పట్టి, పూల వర్షం కురిపించి తమ ఆనందాన్ని వ్యక్తపరిచిన అక్క చెల్లెమ్మలు ఈ సందర్భంగా జగనన్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ అలాగే ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని అలాగే అర్హత ఉండి పథకాలు అందని లబ్ధిదారులకు చర్యలు తీసుకోవాని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 62వ వార్డు కార్పొరేటర్ బల్లా లక్ష్మణరావు, స్టాండింగ్ కమిటీ



సభ్యులు పి వి సరేష్, వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కలదిండి బద్రీనాథ్, మాజీ కార్పొరేటర్ పిల్లా కన్నబాబు పార్టీ నాయకులు, భీశెట్టి గణేష్, 90 వార్డు నాయకులు నమ్మి శ్రీను, సోషల్ మీడియా స్పందన బాబురావు, సంపత్‌కుమార్ సచివాలయ సిబ్బంది, ఆర్పీలు, వాలంటీర్లు జివిఎమ్‌సి సిబ్బంది, పెద్ద ఎత్తున వార్డు నాయకులు కార్యకర్తలు యువత, మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడం జరిగింది.

VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, (DITTAKAVI BHARDWAJ) S/o (D Nagabhushana Rao) Born On (06/07/1990) Changed My Name To Dittakavi Krishna Bhardwaj Vide Affidavit Dated (03/11/22) At Visakhapatnam (Ro.No.40838)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైనసంబంధం లేదు.

వార్త న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

— 35 ఏళ్ళ లోపు వయస్సు
— స్థానికంగా నివాసం
— ఇంటర్ లేదా డిగ్రీ
— ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు

ఎంవిపికాలనీ, సింధియా, పెందుర్తి, ములగాడ, స్టీల్‌ప్లాంట్, ఎన్ఏడి, కె.కోటపాడు, రావికమతం, దేవరాపల్లి, నాతవరం, రోలుగుంట

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 26-11-2022 శనివారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము
ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం
ఫోన్ నెంబర్ 9848306312

APGVB we are with you! ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్
చిన్నవాల్తేరు బ్రాంచి

మినీ వ్యాన్ వేలం / అమ్మకం

| వ.నెం. | రిజిస్ట్రేషన్ నెం. | కంపెనీ | మోడల్ | రిజర్వు ధర | ధరావత్తు |
|---|---|---|---|---|---|
| 1 | AP 31 TH 3250 | MAHINDRA JEETOX7-16 BSIII | 2016 | రూ.1,600,000/- | రూ.16,000/- |

1. వాహనమును సందర్శించుటకు సంప్రదించవలసిన ఫోన్ నెం.8333989024, 9394123457
2. ధరావత్తు ఖాతా నెం.95243033884 లో NEFT ద్వారా చెల్లించగలరు. IFSC Code : APGV0003388
3. వేలం జరుగు ప్రదేశం : APGVB, చిన్నవాల్తేరు బ్రాంచి
4. వేలం తేదీ మరియు సమయం : 22.12.2022 ఉ॥ 11.00 గం.ల నుండి మ॥ 12.00 గం.ల వరకు వేలం నిర్వహించబడును.
5. బిడ్ పెంపుదల మొత్తం : రూ.5,000/-
6. "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే" అను పద్ధతిలో
7. వేలం రద్దు చేయుటకు / వాయిదా వేయుటకు బ్యాంక్ వారికి సర్వహక్కులు కలవు.

తేది : 24-11-2022 సం/-అధీకృత అధికారి, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
చిట్టివలస బ్రాంచ్, (బ్రాంచ్ కోడ్-02704), టాటా థియేటర్ ఎదురుగా, మెయిన్ రోడ్డు, చిట్టివలస, విశాఖపట్నం జిల్లా-531162, ఫోన్: 08933-225779, ఇ మెయిల్: sbi.02704@sbi.co.in

(Rule 8(1)) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చిట్టివలస బ్రాంచ్, విశాఖపట్నం జిల్లా యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(2)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీత(లు): మెస్సర్స్ ఉప్పల మంగరాజు, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీ ఉప్పల మంగరాజు, తండ్రి: చిన వెంకట రమణ, డి.నెం.5-48-37, మార్కెట్ వీధి, తగరపువలస, విశాఖపట్నం జిల్లా-531162. మరియు హామీదారు(లు): 1) శ్రీ ఉప్పల మంగరాజు, తండ్రి: వి.చిన వెంకట రమణ, డి.నెం.5-48-37, మార్కెట్ వీధి, తగరపువలస, విశాఖపట్నం జిల్లా-531162. 2) శ్రీ ఉప్పల రమేష్ బాబు, తండ్రి: వి.చిన వెంకట రమణ, డి.నెం.6-45-185, సత్యనారాయణపేట, తగరపువలస, విశాఖపట్నం జిల్లా-531162. (ఖాతా నెం.లు : క్యాష్ క్రెడిట్ : 31066167419 & జిఇసిఎల్ : 39466520715) వారు తేది.26-08-2022 నాటికి రూ.35,12,453/- (అక్షరాల ముప్పై ఐదు లక్షల పన్నెండు వేల నాలుగు వందల యాభై మూడు రూపాయలు మాత్రమే) + తేది.27.08.2022 నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ, వ్యయాలు, కాస్ట్స్ ఛార్జీలు, ఇతరఖర్చులు మొదలగునవి కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తేది.02-09-2022న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది మరియు సంక్షిప్త డిమాండ్ నోటీసు తేది:16-09-2022న వార్త మరియు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ దినపత్రికలలో ప్రచురించడమైనది.

ఋణగ్రహీతలు/హామీదారులు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని తేది.21-11-2022న స్వాధీనత తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీతలు/హామీదారులు/చట్టపరమైన వారసులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా తేది.26-08-2022 నాటికి రూ.35,12,453/- (అక్షరాల ముప్పై ఐదు లక్షల పన్నెండు వేల నాలుగు వందల యాభై మూడు రూపాయలు మాత్రమే) + తేది.27.08.2022 నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు, ఇతర ఖర్చులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చిట్టివలస బ్రాంచ్, విశాఖపట్నం వారి ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలు/హామీదారు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు/హామీదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

తనఖా పెట్టబడిన స్థిరాస్తి వివరములు

విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం యస్ఆర్ఓ, భీమునిపట్నం మున్సిపాలిటీ, తగరపువలస, సత్యనారాయణపేట దగ్గర, విజయనగరం రోడ్డు, వార్డు నెం.10, బ్లాక్ నెం.45, సర్వే నెం.45/1లోని 69.25 చ॥గ॥లు లేదా 57.902 చ॥మీ॥ల కమర్షియల్ స్థలం అందుగల అస్సెస్మెంట్ నెం.1089007946, డోర్ నెం.6-45-189తోగల 312 చ॥అ॥ల పరిధిలో మంగుళూరు టైల్స్ రూఫింగ్‌తో క్రింద అంతస్తుతో కూడిన భవనం శ్రీ ఉప్పల రమేష్ బాబు, తండ్రి: శ్రీ చిన వెంకట రమణ గారికి చెందినది. (డాక్యుమెంట్ నెం.455/2010, తేది.15-02-2010 ప్రకారం). హద్దులు: తూర్పు: శేఖర్ మహంతి మురళి మరియు ఈ ఆస్తికి మధ్యగల ఉమ్మడి గోడ, పడమర: ఈ ఆస్తికి మరియు మార్గాన రాజేంద్ర ప్రసాద్ వారికి మధ్యగల ఉమ్మడి గోడ, దక్షిణం: కొప్పాల వెంకట రమణ డైలీ మార్కెట్, ఉత్తరం : మున్సిపల్ రోడ్డు.

తేది : 21-11-2022 సం/- అధీకృత అధికారి / చీఫ్ మేనేజర్
ప్రదేశం : విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చిట్టివలస బ్రాంచ్

ఆంధ్ర యూనివర్సిటీ అంతర కళాశాలల

## ఉమెన్స్ కబడ్డీ పోటీలలో సత్య డిగ్రీ కళాశాలకు తృతీయ స్థానం



**మాధవధార, నవంబర్ 24 ప్రభాతవార్త**

విజయనగరం స్థానిక తోటపాలెం పరిధి లోగల సత్య డిగ్రీ, పీజీ కళాశాల కబడ్డీ జట్టుకు ఆంధ్ర యూనివర్సిటీ గేమ్స్ 2022-23లో తృతీయ స్థానం లభించిన ట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి. సాయిదేవమణి తెలిపారు. ఈ అంతర కళాశాలల పోటీలు ఆంధ్ర యూనివర్సిటీలో ఈనెల 21, 22న గోల్డెన్ జూబ్లీ గ్రౌండ్స్‌లో జరి గాయి. సుమారు ఇందులో 21 జట్లు తలపడ్డాయి. ఫైనల్స్‌లో ఎస్డిసి చీపురుపల్లి జట్టుతో సత్యా డిగ్రీ కళాశాల జట్టు ఆడి 24 -15 స్కోరుతో తృతీయ స్థానంలో నిలిచారు. ఈ కళాశాల జట్టుకు డిగ్రీ ద్వితీయ సంవత్సరం బిఏ చదువుతున్న కుమారి టి లావణ్య కెప్టెన్‌గా వ్యవహరించారు. ఈ జట్టులో మంచి నైపుణ్యం చూపించిన కుమారి టీ లావణ్యను అంతర్ యూనివర్సిటీ సౌత్ జోన్ కబడ్డీ పోటీలకు ఎంపిక చేశారు. కుమారి ఎస్.భానును స్టాండ్ బైగా ఎంపిక చేశారు. ఈ సం దర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో కళాశాల సంచాలకులు డాక్టర్.ఎం.శశి భూషణరావు ఈ జట్టు క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజ యాలు సాధించాలని ఆకాంక్షించారు. కళాశాల కల్పించిన మౌళిక సదుపాయాలు ఫిజికల్ డైరె క్టర్ జే.మహేశ్వర్ రావు కృషి వీరి విజయానికి కారణం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళా శాల ఎన్సిసి ఆఫీసర్ కెప్టెన్ సత్యవేణి, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ బి.సూరపు నాయుడు అధ్యాపక అధ్యా పకేతర బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వుడా కాలనీ రైతుబజార్‌ను సందర్శించిన జేసీ

**మాధవధార, నవంబర్ 24 ప్రభాతవార్త**



52వ వార్డు మర్రిపాలెం వుడా కాలనీ రైతు బజార్‌ను గురువారం జేసీ-5 ఆర్‌జివి కృష్ణ, రాజేష్ అమోహ్, పైడి రాజు, ఏసీ ఎస్.జనధన్, ఎస్ఎస్, కె.ఏడుకొండలు, డివైఈఈ-5బి, మలేరియా ఎస్ఐ, తదితరులు సందర్శిం చారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ అవగాహన, విభజన ప్రచార కార్యక్రమం, ఎఎల్ఓ కార్య కలాపాలు, ఇంటింటికి సేకరణ, వినియోగదారు ఛార్జీలు, క్లాప్ వాహన తనిఖీ, డెంగ్యూ అవగా హన సమావేశం తదితర అంశాలను కార్యదర్శులు, వాలంటీర్లు నిర్వహించారు.

## రంపుడు వలసలో రెవెన్యూ సమస్యలపై అవగాహన సదస్సు



**అరకులోయ నవంబర్ 24 ప్రభాతవార్త**

అరకులోయ మండలం బొండం పంచాయితీ రంపుడువలస గ్రామంలో గురువారం రెవెన్యూ సమస్యలపై అవగాహన సదస్సు నిర్వహిం చారు. దీనిలో భాగంగా భూమి రీ సర్వే గ్రామ సభతో పాటు రెవెన్యూ అధికారులు అవగాహ న సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల తహశీల్దార్ వేణుగోపాల్ మాట్లాడుతూ భూ సర్వేలో భూ సమస్యలు, సరిహద్దులు సాగుబడిలో ఉన్న భూములు సర్వే నెం బర్ సమస్యలు, తండ్రి నుండి సంక్రమించిన భూములు కొడుకులకు పంపకాలు, సర్వే నెంబర్ లు ఏవైనా ఇబ్బందులు ఎదురైనా భూమి పట్టాల సమస్యలు భూ యజమాన్యానికి అన్ని రకాల భూ సమస్యలపై భూమి రీ సర్వే ద్వారా సమస్యలను మండల సర్వే మండల రెవెన్యూ సిబ్బంది ద్వారా రైతుల యొక్క భూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వే వీఆర్వో లక్ష్మి వీఆర్ఏ అప్పారావు, మండల సర్వేయర్ శ్రీని వాసరావు, బొండం పంచాయితీ సర్పంచ్ దూరియా భాస్కరరావు, బొండం పంచాయితీ పీసా కమిటీ సభ్యుడు, మండల యూనియన్ అధ్యక్షులు సుంకరి ఆనందరావు, పంచాయితీ వార్డు మెంబర్‌లు స్థానిక గిరిజనులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై రైతులతో అవగాహన కార్యక్రమం

**గూడెంకొత్తవీధి నవంబర్ 24 ప్రభాతవార్త**



గూడెంకొత్తవీధి మండలం మంగలపాలెం గ్రామంలో ప్రకృతి వ్యవసాయం విధానాలను పాటించడం ద్వారానేల ఆరోగ్యాన్ని, తద్వారా నాణ్యమైన పంట దిగుబడిని సాధించడానికి అవ కాశం ఉందని బీసీటీ కృషి విజ్ఞాన కేంద్రం సీని యర్ శాస్త్రవేత్త డాక్టర్ తైలజ కుర్రా అన్నారు. గురువారం మంగళపాలెం గ్రామంలో చుట్టు పక్కల గ్రామ రైతులతో బీసిటీ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రకృతి వ్యవ సాయ విధానాలపై రైతు శాస్త్రవేత్తల అవగాహన సదస్సు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాటు ఆవు ద్వారా వచ్చే మూత్రాన్ని పేడని వినియోగిం చుకొని బయటినుంచి ఖర్చు చేయకుండా నాణ్యమైన పంట దిగుబడులు సాధించగల మార్గా లను సూచించారు. సేద్య శాస్త్రవేత్త డాక్టర్ వాని ప్రసాదరావు మాట్లాడుతూ వరి, చిరుధాన్యాలు, వేరుశనగ వంటి పంటలలో ప్రకృతి వ్యవసాయ విధానాలను సూచించారు. పొలంలోని వ్యర్థాలతో, ఇంటిదగ్గర ఎరువును రైతులే స్వయంగా తయారు చేసుకునే వర్మి కంపోస్ట్, జీవామృతం వంటి పద్ధతులను గురించి చర్చించారు. చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రసాయన విధానాల్లో పండించే పంటల కన్నా సేంద్రియ విధానాలలో పండించే పంటలకు గిరాకీ ఎక్కువని అయితే వినియోగదారుల నమ్మకాన్ని పొందేందుకు ధ్రువీకరణ (సర్టిఫికేషన్) ఉండాలని వివరించారు. రాబోయే కాలంలో వివిధ పంటల ధరలలో ఉండే హెచ్చు తగ్గులను అంచనాలను వివరించారు. సస్యరక్షణ శాస్త్రవేత్త బండి నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ దేశీ ఆవు యొక్క ప్రాధాన్యత, ఆవు మూత్రం, ఆవు పేడ, ఆవు నెయ్యి వాడకం ద్వారా మనుషులకి, నేల తల్లికి పెంపకోగలిగే ఆరోగ్య, భూసార లక్షణాలను గురించి వివరిం చారు. గిరిజన వికాస్ సంస్థ ప్రకృతి వ్యవసాయ కోఆర్డినేటర్ పురుషోత్తం నాయుడు సేంద్రియ సర్టిఫికేషన్ విధానాలను అందుకు అవలంభించవలసిన పద్ధతులను రైతులకు వివరించారు. అభ్యుదయ రైతులు బాబురావు, పోతురాజు, రామకృష్ణ, నడిపి పడాల్ తదితర 88 మంది రైతు లు పాల్గొన్నారు. ప్రకృతి వ్యవసాయ విధానంలో పండించిన వరి, మిరప పంటలను పరిశీలించారు.

## లక్కవరపుపేటలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన వైసిపి నాయకులు



**గూడెంకొత్తవీధి నవంబర్ 24 ప్రభాతవార్త**

గూడెంకొత్తవీధి మండలంలో లక్కవరపు పేట నుండి చుట్టుగొంది వరకు సిమెంటు రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ వీరేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో గూడెంకొత్తవీధి ఎం పీపీ బోయిన కుమారి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు వైఎస్సీ మండల అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్ మాట్లాడుతూ గ్రామాలలో రహదారులు నిర్మించడానికి వైఎస్సీ ప్రభు త్వం ఎంతగానో కృషి చేస్తుందని రహదారి నిర్మాణాలతో గ్రామాలు అభివృద్ధి చెందడానికి అవకా శం ఉంటుందని అన్నారు. అనేక సంక్షేమ ఫలాలు అందిస్తున్నటువంటి రాష్ట్ర ప్రభుత్వాన్ని దేశం లో అన్ని రాష్ట్రాల సీఎంలు ఆదర్శంగా తీసుకుంటున్నారని తెలిపారు. ఎంపీపీ బోయిన కుమారి, మండల అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, లక్కవరపుపేట సర్పంచ్ వీరేంద్ర ప్రసాద్, వైసీపీ ఆనంద్, పెదవలస సర్పంచ్ వంతెక్కష్ణ, వైస్ సర్పంచ్ గంగాధర్, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## వ్యవసాయ పరిశోధనా కేంద్రాన్ని సందర్శించిన నాగిరెడ్డి

**నవంబర్ 24 ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధిలో గల కొక్కిరాపల్లి వ్యవసాయ పరిశోధన కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ ఎంవీఎస్ నాగిరెడ్డి గురువారం సందర్శిం చారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ అవకాశం ఉన్న చోట వరి పం డించే రైతులు అధిక ఆదాయం సమకూర్చే పంటలు పండించుకోవాలని సూచించారు. మొక్క జొన్న, జొన్న గంటి, నువ్వులు, జనుము, పండ్ల తోటలు తదితర పంటలు వేసే ఆలోచన వచ్చిన ప్పుడు వాతావరణం అనుకూలంగా ఉందో లేదో ఖచ్చితంగా అవగాహన తెచ్చుకోవాలన్నారు. రైతులు తమ పరిధిలో ఉన్న వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం ప్రతీ రైతు భరోసా కేంద్రం పరిధిలో అందుబాటులో ఉందని దానిలో వ్యవసాయ సంబంధించి వ్యవసాయ పరికరాలు అద్దెరూపంలో దొరుకుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు వ్యవసాయ మిషన్ మెంబర్ చంద్ర శేఖర్ రెడ్డి, తులసి, లక్ష్మి, శిరీష ఎఈఓ నూకరాజు, దేముడు, రైతులు పాల్గొన్నారు.

## కనబడటం లేదు

**పాడేరు, నవంబర్24, ప్రభాతవార్త**



ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న పాంగి వెంకటరమణ గత 14 రోజులుగా కనిపంచటం లేదని కుటుం సభ్యులు గురువారం పేర్కొన్నారు. ఈ నెల 11వ తేదీ నుంచి కనిపించకుండా పోయారని వారు తెలిపారు. ఆయన ఆచూకీ తెలియ జేసిన వారికి రూ.5000 నగదు బహుమతి ఇవ్వబడునని తెలిపారు. ఆచూకీ తెలిస్తే ఈ ఫోన్ నంబర్స్‌లో 79015 23209లో లేదా సంప్రదించాలని కుటుంబసభ్యులు కోరారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**చింతపల్లి నవంబర్ 24 ప్రభాతవార్త**



రాజకీయాలకతీతంగా అర్హులందరికీ సం క్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభు త్వం తమదేనని పాడేరు ఎమ్మెల్యే భాగ్య లక్ష్మి అన్నారు. చింతపల్లి మండలం కొమ్మంగి సచివాలయం పరిధిలోని కిక్కిస బంద, ఉరి సింగు, ముళ్ళమెట్ట, మెండిదొంగ, లంకపాకలు, లబ్బ గుంట, పెంకాలపాడు, గ్రామాల్లో ఆమె గురువారం గడపగడపకు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గడపగడపకు తిరుగుతూ ప్రభుత్వం చేస్తున్న మేలును వివరించారు. గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి మధ్య తేడాను గమనించాలని జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా కొనసాగితే గిరిజనులకు చేకూరే లబ్ధి గురించి ఆమె అవగాహన కల్పించారు. గ్రామ సచివాలయ వ్యవస్థతో సంక్షేమ పథకాలు అమలుతీరు ఏ విధంగా ఉన్నాయో నేరుగా అడిగి తెలుసుకున్నారు. దేశవ్యాప్తంగా గ్రామ సచివాలయం వ్యవస్థకు ప్రశంసలు లభిస్తున్నాయని ఆమె తెలిపారు. మిగతా రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్‌ను ఒక నమూనాగా తీసుకొని గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు అంటే ఇది ఎంత గొప్ప వ్యవస్థ మనం అర్థం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాంగి లక్ష్మి ఎంపీటీసీ రూత్, ఎంపీపీ అనూష దేవి, జడ్పీటీసీ పోతురాజు బాలయ్య, ఎంపీటీసీలు మీనా, పద్మ, జయలక్ష్మి, మోహన్ రావు, లోవరాజు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు దురియా పుష్పలత పార్టీ మండల అధ్యక్షులు మోరి రవి స్వచ్ఛాంధ్రప్రదేశ్ డైరక్టరు ఎస్కె మీరా తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపార దుకాణ సముదాయాలకు శంకుస్థాపన



**చింతపల్లి నవంబర్ 24 ప్రభాతవార్త**

వారపు సంతలో సరిపడినన్ని వ్యాపార దుకాణాలు లేనందున దుకాణాలన్నీ రహదారి కిరువైపులా నిర్వహించడం వలన వాహనాల రాకపోకలకు తీవ్ర అం తరాయం ఏర్పడుతుందని పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. నాబార్డ్ నిధులు రూ.15 లక్షలు, పంచాయితీ నిధులు రూ.5 లక్షల వ్యయంతో వారపు సంత నిర్వహిస్తున్న స్థలంలో నిర్మిస్తున్న 40 వ్యాపార దుకాణ సముదా యాలకు గురువారం ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బుధ వారం వారపు సంత రోజున రహదారిపై కనీసం ద్విచక్ర వాహనాలు సైతం వెళ్లలేని పరిస్థితి నెల కొందన్నారు. వారపు సంతలో జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పిఓ వాహనాలు వెళ్లలేని సందర్భాలు అనేక మన్నారు. నూతన వ్యాపార సముదాయాల నిర్మాణంతో రహదారి కిరువైపులా దుకాణాలు ఏర్పా టు చేయక పోవడం వలన వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడకుండా ఉంటుంద న్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత, ఎంపిపి కోరాబు అనుషాదేవి, జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, చింతపల్లి-1,2 ఎంపిటిసిలు దాసరి దార లక్ష్మి, చింతాడ జయ లక్ష్మి, కో ఆప్షన్ మెంబర్ నాజర్ వల్లి, ఉప సర్పంచ్ నూరు సాహెబ్, వార్డు మెంబర్లు బుజ్జమ్మ, కామాక్షి, వైకాపా మండల అధ్యక్షుడు మోరి రవి, గుత్తేదారుడు శ్రీనివాస్(జెమిని) పాల్గొన్నారు.

## జి.మాడుగులలో రక్తదానం కార్యక్రమం

**జి.మాడుగుల, నవంబర్ 24 ప్రభాతవార్త**



జి.మాడుగుల తహశీల్దార్ ఆధ్వర్యంలో సిఐ సత్యనారాయణ, ఎస్సై శ్రీనివాస్ నేతృత్వంలో గురువారం మండల కార్యా లయం వద్ద సిఆర్పీఎఫ్ ఎ/198 బిఎన్ ఓసీ హంసరాజు, ఎపీఎస్పీ పార్ట్ తదితరు లతో కలిసి రెడ్ క్రాస్ అల్లూరి సీతారామ రాజు జిల్లాలో రక్తదానం కార్యక్రమం నిర్వ హించారు. జి.మాడుగులు పోలీసులు రక్తదాన కార్యక్రమం నిర్వహిస్తూనే యువతకి ఉద్యోగ అవ కాశాలు కొరకు అవగాహన కల్పించారు. జి.మాడుగుల పోలీసులు ఎల్లప్పుడూ చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరిని ఫ్రెండ్లీ పోలీసింగ్ భాగంలో కలుపుకుంటూ ఎస్ఎస్‌డి, జీడి ఉద్యో గాల నియామకంపై యువతకి అవగాహన కల్పించారు. తహశీల్దార్, రెడ్ క్రాసింగ్ అల్లూరి సీతా రామరాజు జిల్లా, జి.మాడుగుల పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సేవా భావంతో రెడ్ క్రాస్ సేవలు విస్తరణ

### రెడ్ క్రాస్ చైర్మన్ ఐటిడిఏ పిఓ రోణంకి గోపాల క్రిష్ణ




**పాడేరు నవంబరు 24 ప్రభాతవార్త**

సేవా భావంతో ఇండియన్ రెడ్ క్రాస్ సేవలను జిల్లా వ్యాప్తంగా విస్తరించాల ని రెడ్‌క్రాస్ చైర్మన్ ఐటిడిఏ పీఓ రోణంకి గోపాలక్రిష్ణ స్పష్టమైన ఆదే శాలు జారీ చేశారు. గురువారం ఐటి డీఏ సమావేశ మందిరంలో ఇండియన్ రెడ్ క్రాస్ అల్లూరి సీతారామ రాజు జిల్లా విభాగం సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చేనెలలో రాష్ట్ర గవ ర్నర్ జిల్లాలో పర్యటించే అవకాశం ఉందని అన్నారు. పాడేరు డివిజన్ పరిధిలో జరిగే మెగా వైద్య శిబిరంలో పాల్గొనే అవకాశం ఉందని దానికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచిం చారు. డిసెంబరు 1 నుండి 10వ తేదీ వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పది వేల మందిని రెడ్ క్రాస్ జీవిత సభ్యులుగా చేర్చాలన్నారు. రంప చోడవరం, చింతూరు డివిజన్‌లకు రెడ్‌క్రాస్ సేవల ను విస్తరించాలని చెప్పారు. మహోన్నత లక్ష్యం కోసం ఏర్పాటు చేసిన సంస్థ సేవలు గిరిజనుల కు పూర్తి స్థాయిలో అందించి గిరిజనుల జీవితాల్లో ఆరోగ్య వెలుగులు నింపాలన్నారు. రక్తం కొరత లేకుండా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు షెడ్యూలు ప్రకారం రక్తదాన శిబిరాలు నిర్వహిం చాలని అన్నారు. ప్రతీ నెలా రెడ్ క్రాస్ కమిటీ సమావేశం నిర్వహించి సంస్థ నిర్వహణలో జరిగిన ఖర్చులకు ఫైనాన్స్ కమిటీ ఆమోదం పొందాలన్నారు. సంస్థకు వచ్చిన నిధులకు సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. ఐటిడిఏ నుండి రెడ్‌క్రాస్‌కు పూర్తి సహా య సహకారాలు అందిస్తామన్నారు. అవసరమైన స్టేషనరీని అందిస్తామన్నారు. సేకరించిన రక్తం నిల్వలు, పంపిణీ చేసిన రక్తం వివరాలను సక్రమంగా రికార్డులలో నమోదు చేయాలన్నారు. సబ్ కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ముందుగా రెడ్‌క్రాస్ ట్రెజరర్ టి.అప్పారావు సంస్థ ఆదాయ, వ్యయాలను సభకు వివరించారు. అనంతరం రెడ్ క్రాస్ సంస్థ జీవిత కాల సభ్యులు ఐటిడిఏ పిఓ రోణంకి గోపాల క్రిష్ణను ఛైర్మన్‌గా ఎన్నుకున్నారు. వైస్ ఛైర్మన్ ఎస్.గంగరాజు, సెక్రటరీ ఈశ్వరరావు, లైఫ్ మెంబర్లు డా.లీలా ప్రసాద్, లోహితాస్, పి.సూర్యారావు జి.సుబ్రహ్మ ణ్యం, గౌరీ శంకర్, జయమ్మ, కన్యాకుమారి, స్వాతి సమన్వయ కర్త కోటేశ్వరరావు పాల్గొన్నారు.


## గర్భిణులు, బాలింతలకు అవగాహన కార్యక్రమం

**అనంతగిరి, నవంబర్ 24 ప్రభాతవార్త**



మండలంలో లుంగపర్తి పీహెచ్‌సీ మేడపర్తి సబ్ సెంటర్ గ్రామంలో అమెరికా ఇండియన్ సంస్థ ప్రతి నిధులు బాలింతలు, గర్భిణులకు ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించారు. మతా శిశు మరణాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు గర్భిణులు తీసుకోవాల్సిన పౌష్టికాహారం రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణు లకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కంట్రీ డైరెక్ట్, డాక్టర్ సుచిత, స్టేట్ ప్రోగ్రాం మేనేజర్, శ్రీకృష్ణ, మండల కోఆర్డినేటర్, సంపత్ కుమార్, క్లస్టర్ కోఆర్డినేటర్, అప్పలకొండ, మానసి మిత్ర భైరవమూర్తి, ఆశ కార్యకర్తలు అంగన్వాడి టీచర్, బోడమ్మ పాల్గొన్నారు.

## పోలిపాడ్యమి పురస్కరించుకుని సముద్రంలో దీపాలు వదులుతున్న మహిళలు




**భీమునిపట్నం, నవంబర్ 24, ప్రభాతవార్త**

పోలిపాడ్యమి పురస్కరించుకుని గురువారం భక్తులు తెల్లవారుజామున మూడు గంటల నుంచే సముద్రస్నానాలు ఆచరించి దీపాలు వదిలారు. మహిళలు నెలరోజుల నుంచి కార్తీక మాసం స్నానాలు భక్తితో ఆచరించి పోలిపాడ్యమి రోజున చెరువులలో, నదులలో, సముద్రంలో అరటి డొప్పల మీద దీపాలు పెట్టి వదలడం ఆనవాయితీగా వస్తుంది. అనంతరం మహిళలకు తాంబూళాలు ఇచ్చుకుంటారు. ఈ నేపథ్యంలో భక్తులు, తెల్లవారు జామునుంచే సముద్ర స్నానాలు ఆచరించి, దేవాలయం నకు వెళ్ళడంతో దేవాలయాలు కిటకిటలాడాయి.

## యువతి అదృశ్యం

**భీమునిపట్నం, నవంబర్ 24, ప్రభాతవార్త**



తగరపువలస దగ్గర, వలందపేటలో యువతి అదృశ్యమైనట్లు ఫిర్యాదు అందిందనీ పోలీసులు చెప్పారు. వివరాలిలా ఉన్నాయి. వలందపేటకు చెందిన కోనాడ ధనలక్ష్మి కుమార్తె కోనాడ యమున(17) ఇంటర్మీడియ ట్ మధ్యలో ఆపివేసి ఇంటి వద్దనే ఉంటుంది. అయితే ఈనెల 22 రాత్రి 9.30 ప్రాంతంలో ధనలక్ష్మి నీళ్ళు పట్టుకుని ఇంట్లో చూడగా తన కుమార్తె కన్పించలేదు. చుట్టుపక్కల వెతికినకూడా కన్పించకపోవడంతో బుధవారం భీమిలి పోలీస్‌స్టేషన్‌లో ధనలక్ష్మి ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదులో వలందపేటకు చెందిన ఎరుసు శ్రీను తన కుమార్తె వెంట పడి ఇబ్బంది పెట్టడం తో శ్రీనుకు వార్నింగ్ ఇచ్చామనీ అయినా ఆ అబ్బాయిలో మార్పు రాలేదనీ ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పంచాయితీలలో పారిశుద్ధ్యం మెరుగు పరచండి

### ఐటిడిఏ పిఓ రోణంకి గోపాలక్రిష్ణ

**పాడేరు నవంబరు 24 ప్రభాతవార్త**



గ్రామ పంచాయితీలలో పారిశుధ్యపు పనులు మెరుగు పరచాలని ఐటిడిఏ పిఓ రోణంకి గోపాల క్రిష్ణ ఆదేశించారు. గురువారం ఐటిడిఏ కార్యాలయం నుండి 11 మండలాల ఎంపిడిఓలు, ఈఓపీఆర్‌డిలు, పం చాయితీరాజ్, గిరిజన సంక్షేమశాఖ, గ్రామీణ నీటి సరఫరా, రహదారులు భవనాలు, విద్యాశాఖ, ఉపాధి హామీ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ స్పందన సమస్యలు పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు చొరవ చూపాలన్నారు. ఈఓపిఆర్‌డిలు, పం చాయితీ కార్యదర్శులు పారిశుద్ధపు పనుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పర్యాటక ప్రాంతాలపై శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రతీ మండలంలో రోజుకి ఐదు వేల మందికి ఉపాధిహామీ పనులు కల్పించాలని లేబర్ మొబలైజేషన్‌పై ఎంపిడిఓలు, ఉపాధి హామీ ఎపిఓలు శ్రద్ధ తీసు కోవాలన్నారు. ఉపాధిహామీ పథకంలో జరుగుతున్న నిర్మాణ పనులకు బిల్లులు చెల్లింపులు ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారన్నారు. ప్రభుత్వ ప్రాధా న్యతా భవన నిర్మాణాలు, మన బడి నాడు నేడు పనులు సకాలంలో నిర్ధిష్టమైన సమయానికి పూర్తి చేయాలని చెప్పారు. గడప గడపకు మన ప్రభుత్వంలో 193 పనులు మంజూరు చేశామ న్నారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలన్నారు. క్లాప్ మిత్ర జీతాలు చెల్లింపులకు ఎంపిడిఓలు చొరవ చూపి త్వరితగతిన చెల్లించాలన్నారు. మాస్టర్ రోల్స్ పెండింగ్ లేకుంగా ఎప్పటికప్పుడు సంబంధిత యాప్‌లో నమోదు చేయాలని చెప్పారు. ఆధార్ సీడింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. బ్యాంకు ఖాతాల సమస్యలను పరిష్క రించాలని ఎంపిడిఓలకు సూచించారు. వాతావరణం అనుకూలంగా ఉందని భవన నిర్మాణాలు, రహదారుల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలన్నారు. గృహ నిర్మాణాల పురోగతిపై ఆరా తీశారు. లబ్ధిదారులకు బిల్లులు సకాలంలో చెల్లింపులు చేయాలన్నారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమశాఖ డిడి ఐ.కొండలరావు, డి.ఇ.ఓ డా.పి.రమేష్, గిరిజన సంక్షేమ శాఖ ఇఇలు డివిఆర్ ఎం.రాజు, కె.వేణు గోపాల్, పంచాయితీ రాజ్ ఇఇ కొండయ్య పడాల్, హౌసింగ్ పిడి బి.హెచ్, శ్రీనివాస్ ఎటిడబ్ల్యూఓ ఎల్.రజని, ఎం.ఇ.ఓ. సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన మార్గశిర మహోత్సవాలు



**యలమంచిలి, నవంబర్ 24 ప్రభాతవార్త**

పట్టణంలో ధర్మవరం వీధిలో కొలువైయున్న శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మహోత్స వాలు ఆలయ ధర్మకర్త కొఠారు రాంబాబు వం శీకులు కొఠారు గోవిందు దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం వలే ఈ సంవత్సరం కూడా మార్గశిర మాసం రోజుల పాటూ అమ్మవారికి అభి షేకములు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ గురు, శుక్రవారాలలో లక్ష పుష్పార్చన, కుంకుమార్చ నలు వంటి ప్రత్యేక పూజలు నిర్వహించబడతాయని తెలియజేశారు. ఈ పూజా కార్యక్రమాలలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు కొఠారు కొండబాబు, మడుగుల సత్యనారాయణ, కొఠారు గోవిందు, అలిమెల్ల రాజు, చిన్నాజీ, గుబ్బం మురళి, కొసిరెడ్డి నాగు తదితరులు పాల్గొన్నారు.

## దేవవరంలో చింతకాయల విజయ్ పుట్టిన రోజు వేడుక

**నక్కపల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త**



మాజీ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు కుమారుడు టీడీపీ రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ పుట్టిన రోజు వేడుకలను ఐటిడిపి ఆధ్వ ర్యంలో గురువారం సాయంత్రం ఘనం గా పార్టీ శ్రేణుల మధ్య నిర్వహించారు. అనితమ్మ పల్లె పలకరింపు కార్యక్రమంలో భాగంగా దేవవరం గ్రామంలో చింతకా యల విజయ్ పుట్టిన రోజు కేక్‌ను రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, పోలిట్ బ్యూరో సభ్యురాలు, నియోజకవర్గపు ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే వంగపూడి అనిత చేతుల మీదుగా కట్ చేయించారు. అనకాపల్లి జిల్లా ఐటిడిపి అధ్యక్షులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాయక రావుపేట ఐటిడిపి అధ్యక్షులు సతీష్ నక్కపల్లి రమేస్, టీడీపీ పట్టణ అధ్యక్షులు పెదిరెడ్డి శ్రీను, మండల అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు, చింతకాయల రాం బాబు, ఎంపీటీసీ మేరుగు నాగేశ్వరరావు, విలియంకేరీ, అల్లాడ తాతారావు, అడ్డారి లోవరాజు, సూర్యగణేష్, మాడతా రాంబాబు, గోసల తాతరావు, నానేపల్లి రాఘవులు, ఏడిద సత్యనారా యణ, గింజాల శ్రీనువాసరావు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు, నానేపల్లి రాఘవులు, పిక్కి గంగరాజు, మాజీ వైస్ ఎంపీపీ వైబోయిన వెంకటరమణ, అల్లు చంటి, పిక్కి కోదండలరావు, వెలగా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## చినముసిలి కుటుంబాన్ని పరామర్శించిన టీడీపీ రాష్ట్ర మహిళా నేత అనిత




**నక్కపల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త**

టీడీపీ సీనియర్ పార్టీ నాయకులు, ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన దేవవరపు చినముసిలి కుటుంబాన్ని రాష్ట్ర టీడీపీ మహిళా అధ్యక్షురాలు, పోలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే వం గలపూడి అనిత గురువారం పరామర్శిం చారు. మండలంలోని దేవవరంలో చినముసిలి ఇంటికి వెళ్లి చిత్రపటానికి పువ్వుల మాలలు వేసి నివాళ్లు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. పరామర్శించిన వారిలో మాజీ ఎంపీపీ దేవర సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ వైయిబోయిన వెంకటరమణ, కొరిమి సూర్యగణేష్, మహిళా మండల అధ్యక్షురాలు అకేటి శాంతి, నానేపల్లి రాఘవులు, ఎంపీటీసీ మేరుగు నాగేశ్వరరావు, బొత్తుల రమణ, తాతబ్బాయి, పైలా విఘ్నేశ్వరుడు, సకిరెడ్డి అప్పారావు, తదితరులు ఉన్నారు.

## సచివాలయాన్ని తనిఖీ చేసిన ఇవో ఆర్టీ

**నక్కపల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త**



మండలంలోని దేవవరం సచివాలయాన్ని ఇవో ఆర్టీ వెంకటనారాయణ గురువారం తనిఖీ చేశారు. సచివాలయంలో ప్రజలకు అందించే సేవలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సేవలు విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా ప్రజలపట్ల ఉండాలని, ఎటువంటి ఫిర్యాదులు రాకుండా చూడాలన్నారు. సేవలు వినియోగం పై సర్పంచ్, ఎంపీటీసీ గొర్ల రాఘవకుమారితో చర్చించారు. అనంతరం చెత్త ఉంచి సంపద తయారు చేసే కేంద్రాన్ని రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలించారు. త్వరితగతంగా పూర్తి చేయా లని సూచించారు. మాజీ ఎంపీపీ గొర్ల నర్సింహమూర్తి, కార్యదర్శి సాయిలక్ష్మి, వార్డు సభ్యులు, యలమంచిలి సూరి సత్తిబాబు, వైస్ సర్పంచ్ చంటి ఉన్నారు.

## జిల్లా ఆస్పత్రిని తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జమాల్ భాషా

**పాడేరు, నవంబర్24, ప్రభాతవార్త**

గురువారం పాడేరు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి తనిఖీ చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జమాల్ భాషా తెలియజేశారు. జిల్లా ఆసుపత్రి పాడేరులో మాతా శిశువులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను సూపరిండెంట్ డా. కృష్ణా రావుని అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ సేవలను, ఎస్.ఎన్. సి.యూను పరిశీలించారు. మం దుల నిల్వలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కార్యాలయంలో పి.హెచ్.సి ల ఆశ నోడల్ అధికా రులతో రివ్యూ నిర్వహించి గ్రామ స్థాయిలో ఆశ కార్యకర్తల ద్వారా అందుతున్న వైద్య సేవలు ఫ్యామిలీ ఫిజిషియన్ సేవలు మాటా శిశు సేవల గురించి, ఎయిడ్స్, కుష్టు వ్యాధుల స్క్రీనింగ్ గురించి, రివ్యూ నిర్వహించడం జరిగింది. అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కె లీలాప్రసాద్, జిల్లా ఎయిడ్స్, లెప్రసి అధికారి డా.కె.సుబ్రహ్మణ్యం రెడ్డి, డి.టి.సి.ఓ, ఫ్యామిలీ ఫిజిషియన్ ప్రోగ్రామ్ జిల్లా కో ఆర్డినేటర్ డా.విశ్వేశ్వరరావు, డి.ఐ.ఓ డా.ప్రభావతి పాల్గొన్నారు.




**రాష్ట్ర టీడీపీ మహిళా అధ్యక్షురాలు, పోలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత మండలంలోని గురువారం చేపట్టిన అనితమ్మ పల్లె పలకరింపు కార్యక్రమంలో మహిళలు హారతి ఇచ్చి స్వాగతం పలికిన దృశ్యం. గ్రీన్ కార్పెట్‌పై మహిళలు పువ్వులు జల్లి ఇంటి ఇంటికి తీసుకువెళ్లారు. మాజీ ఎంపీపీ దేవర సత్యనారాయణ, సూర్య గణేష్, వైయిబోయిన రమణలు ఉన్నారు. (నక్కపల్లి - ప్రభాతవార్త)**

## శరీరం స్పర్శ లేకుంటే కుష్టి వ్యాధి లక్షణాలు



ఆనందపురం నవంబర్ 24, (ప్రభాతవార్త

శరీరం స్పర్శ లేకుంటే కుష్టి వ్యాధి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని సామాజిక ఆరోగ్య అధికారి పి.సాంబమూర్తి పేర్కొన్నారు. వేంతేరు కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థులకు గురువారం కుష్టివ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ చర్మంపై స్పర్శ లేని, రాగి రంగు కలిగి, చర్మం పొడిగా ఉన్న, కనుబొమ్మలు, కనురెప్పల వెంట్రుకలు రాలిపోవుట, అరచేతులు, కాళ్లలో స్పర్శ కోల్పోవడం, కళ్లకు వేసుకున్న చెప్పులు జారిపోవడం, చల్లని లేదా వేడి వస్తువులతో స్పర్శ తెలియకపోవడం ఇటువంటి అనుమానిత లక్షణాలు ఉంటే ఆశా కార్యకర్తగాని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. వైద్యులు నిర్ధారించిన తర్వాత ఉచితంగా మందులు ఇవ్వబడుతాయన్నారు. లక్షణాలు ఉంటే అశ్రద్ధ చేయొద్దని వ్యాధి నివారణ చర్యలు ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కుష్టు వ్యాధిపై పూర్తి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ బి.భీమేశ్వరరావు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ప్రధానోపాధ్యాయులు ఎం.చంద్రకళ, ఆరోగ్యపరివేక్షకులు ఎన్.వి.రమణ, ఆరోగ్య కార్యకర్తలు ఎం.సత్యవతి, దేవి. ఆశా కార్యకర్త ఉమా ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల బయోమెట్రిక్‌ను వేగవంతం చేయాలి

### సమగ్ర శిక్ష సీఎంవో శిరీష రాణి

ఆనందపురం, నవంబర్ 24, (ప్రభాతవార్త)



విద్యార్థుల బయోమెట్రిక్ పనులను వేగవంతం చేసి అప్డేట్ చేయాలని సమగ్ర శిక్ష సీఎంఓ సిహెచ్.శిరీష రాణి పేర్కొన్నారు. గురువారం ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అందిస్తున్న పుస్తకాలు, షూస్, బ్యాగులు, బట్టలు వివిధ పథకాలకు సంబంధించి విద్యార్థులతో పూర్తిస్థాయిలో బయోమెట్రిక్ తీసుకోవాలన్నారు. ఇప్పటికే అన్ని రకాల పరికరాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. బయోమెట్రిక్ మాత్రం 80% మాత్రమే నమోదయిందన్నారు. జిల్లాలో 620 పాఠశాలలో 92,721 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తు న్నారు. విద్యార్థుల బయోమెట్రిక్‌ను అప్డేట్ చేయాల్సి ఉందన్నారు. ఈ మేరకు బయోమెట్రిక్ పరిశీలించి ఉపాధ్యాయులతో మాట్లాడారు. అనంతరం మండల విద్యాశాఖ కార్యాలయంలో సీఆ ర్పీలతో సమావేశం ఏర్పాటు చేసి బయోమెట్రిక్‌ను వేగవంతం చేయాలని పలు సూచనలు చేశారు. అన్ని పాఠశాలలో విద్యార్థుల బయోమెట్రిక్ తీసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి ణి పద్మావతితో మాట్లాడారు. ఎంఈఓ పద్మావతి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు సీఆర్పి లు శినగంశెశాజీ, వెంకట్రావు, గౌరీ శంకర్ నాయుడు, జి.శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నారాయణరావు

ఆనందపురం నవంబర్24, (ప్రభాతవార్త)



గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా కడగల నారాయణ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈనెల 22న విశాఖపట్నంలో గ్రామీణ వైద్యుల సంఘం సమావేశం నిర్వహించారు. సామాజిక గ్రామీణ వైద్యుల వ్యవస్థాపక అధ్యక్షులు జంగం జోషి, లీగల్ అడ్వైజర్ కెకె దేశ్యు ఆంధ్రప్రదేశ్ కలాం ట్రస్ట్ చైర్మన్ మమ్ము తిరుపతిరావు సీనియర్ అడ్వైజర్ లాడ త్రినాధరావు సమక్షంలో నూతన కార్యవర్గం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆనందపురం వేములవలస చెందిన కడగల నారాయణరావు ను జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నారాయణరావు మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు సమస్యలను జిల్లా స్థాయిలో చర్చించి పరిష్కారానికి పాటుపడతానన్నారు. తనపై నమ్మకం ఉంచిన ఉత్తరాంధ్ర గ్రామీణ వైద్యుల వ్యవస్థాపక అధ్యక్షులు జంగం జోషికి ధన్యవాదాలు తెలిపారు.

## టీడీపీ అవగాహన సదస్సు

పాడేరు, నవంబర్24, ప్రభాతవార్త



ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి టీడీపీ నాయకులు కార్యకర్తల అవగాహన సదస్సులో పాల్గొన్నమాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి పాల్గొన్నారు. అల్లూరి జిల్లా పాడేరు జిల్లా కేంద్రంలో టిడిపి పార్టీ అధినేత జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు తలపెట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ పాలన వల్ల ప్రజలు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే విధంగా తయారయిందని ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని మండల ఇన్‌చార్జులు, బూత్ స్థాయి ఇన్‌చార్జులు, గ్రామ కమిటీ గ్రామాలలో ప్రతి ఇంటింటికి వెళ్ళి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అరచకలపాలను తెలియజేయాలని 2024లో వైసిపి ప్రభుత్వని గద్దె దించే వరకు ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వానికి స్వస్తిపలికే రోజులు దగ్గర పడ్డాయని గ్రామస్థాయిలో బూత్ స్థాయి కమిటీలు, గ్రామస్థాయి కమిటీలు ప్రతి ఒక్కరూ వైసిపి ప్రభుత్వం యొక్క వైఫల్యాలను ప్రజలోకి తీసుకు వెళ్లాలని రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ గెలుపుకు ప్రతి ఒక్క కార్యకర్త నాయకులు కృషి చేసి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేయాలని అదే విధంగా పాడేరు, అరకు నియోజకవర్గల్లో తెలుగుదేశం పార్టీ గెలిపించే విధంగా నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర ఐటీడీపీ అధ్యక్షులు చింతకాయల విజయ్ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు సివేరి అబ్రహాం, పాడేరు నియోజకవర్గ అబ్జార్వేయర్ నారాయణరావు, టీడీపి సీనియర్ నాయకులు మాజీ జిసీసీ చైర్మన్ శెట్టి లక్ష్మణుడు, వైస్ ఎంపిపి గంగపూజారి శివకుమార్, రాష్ట్ర ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమెలి చిట్టిబాబు, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ సాగర సుబ్బారావు, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి బాకురు వెంకటరమణ రాజు, మండల అధ్యక్షులు అరకువేలి శెట్టి బాబురావు, హుకుంపేట కొర్ర తులసీరావు, డుంబ్రిగూడ తుడుము సుబ్బారావు, ముంచంగిపుట్టు కిలో బలరాం, పెదబయలు సికారి సుకుమారి, అనంతగిరి అంటిపర్తి బుజ్జిబాబు, జి.మాడుగుల వంతల కొండలరావు, చింతపల్లి పూర్ణ చందర్ రావు, కొయ్యూరు గొలసింగి సత్యనారాయణ, పాడేరు కిలో రామానాయుడు, జి.మాడుగుల సూపర్ ఎంపిపి కొర్ర కొండబాబు, గూడ సర్పంచ్ కమిటీ జ్ఞాన ప్రకాష్, అరకు పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కొడ సురేష్ కుమార్, అరకు పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు తామర్ల సత్యనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి జోగులు, టీడిపి డివిజన్ నాయకులు పాంగి పాండురంగ స్వామి, రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు కమిడి సుబ్బారావు, పొద్దు అమ్మన్న, మండల ప్రధాన కార్యదర్శులు సిరగం సూర్యకాంతం, ఆనంద్, కొంటేరి జగత్ రాయ్, అరకు పార్లమెంట్ టిఎన్టీయుసి ప్రధాన కార్యదర్శి మండ్యగురు స్వామి అరకు పార్లమెంట్ మహిళ ప్రధాన కార్యదర్శులు ఎల్.బి కళావతి, పెనుమల నిర్మల, నీరజ, ఎంపీటీసీలు శెట్టి ఉమ మహేశ్వరరావు, కిలో సాయిరామ్, కొమ్మ రామ, తెలుగు యువత అధ్యక్షుడు పల్లసింగి కామేశ్వరరావు, టిడిపి సీనియర్ నాయకులు బుజ్జిబాబు, కూడ భూషణరావు, నారాజి ప్రసాద్, సత్యంగి రవికుమార్, తైసభు ఉమాశంకర్, ప్రశాంత్, లకే రాజారావు, రమణ దొర, బాలం నాయుడు, బత్తిరి రామారావు, దన్నేటి పలస్ సురేష్ కుమార్, వంజలి చిరంజీవి నాయుడు, కిల్లో శ్యామ్, కొర్ర వాసుదేవరావు, చొంపి అప్పల స్వామి, సూరిబాబు, కొర్ర సత్తిబాబు, కిలో లైకాన్, మండి కిషోర్ కుమార్, అరకు అసెంబ్లీ తెలుగు యువత ఆర్గనైజర్ సెక్రటరీ దనసాని రమేష్, అరకు అసెంబ్లీ ఐటీడీపి కో కన్వినర్ శివ సాగర్, శ్రీనివాసరావు, చిరంజీవి, వెంకట్, దుంబ్రిగూడ గ్రామ కమిటీ బాబూరావు, అరకు పాడేరు నియోజకవర్గ టీడీపీ సర్పంచులు ఎంపీటీసీలు వార్డు మెంబర్లు సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పాల్గొన్నారు.

## అల్లూరిజిల్లా కేంద్రం నుండి భరోసాలేని ఆర్టీసీ బస్ ప్రయాణం



రాజవొమ్మంగి, నవంబర్ 24, (ప్రభాతవార్త)

ఆర్టీసీ బస్సులో ప్రయాణం ప్రయాణీకులకు భరోసాలేకుండా పోతుంది. అల్లూరిజిల్లా కేంద్రం నుండి రంపచోడవరం వెళ్లే బస్సు గమ్యం చేరడంలో గురువారం ప్రయాణీకులకు ఇబ్బం దులు పడ్డారు. ఉదయం రంపచోడవరం నుం డి పాడేరు వెళుతున్న బస్సు పాడేరు సమీపం లో టైరు పంక్చర్ అయ్యింది. వేరొక బస్సులో ప్రయాణీకులను ఎక్కించి పంపారు. మరలా అదే బస్సు పాడేరులో 3 గం.లకు బయలుదేరి జి.కె. వీధి మండలం రింతాడ వచ్చే సరికి టైరు పంక్చర్ అయ్యింది. మరలా కొంతమంది ప్రయాణీకులను మంప బస్సులో ఎక్కించి పంపారు. రంపచోడవరం వరకూ వెళ్ళే ప్రయాణీకులు బస్సులో ఉండిపోవాల్సి వచ్చింది. పాడేరు నుండి రంపచోడవరం మధ్యలో ఆర్టీసీ డిపో లేదు. అర్ధరాత్రులు ఘాట్ రోడ్డులో ప్రయాణం ఆందోళనకరంగా ఉందని గ్యారేజిలో పూర్తిస్థాయిలో సిబ్బంది ఉండాలని పాడేరు నుండి రంపచోడవరం 230 కి.మీ ఒకవైపు ప్రయాణం చేయాలని జిల్లా కేంద్రానికి వెళ్లే బస్సులు కండిషన్‌లో ఉండేలా అధికారులు పట్టించుకోవాలని రంపచోడవరం, చింతూరు డివిజన్ల నుండి పాడేరు జిల్లా కేంద్రానికి రావడానికి ఒకే బస్సు సర్వీసును పాడేరు నుండి కొనసాగిస్తున్నారని దీనిపై వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రయాణీకులు కోరుతున్నారు.



## ఘనంగా పోలి పాడ్యమి... పోటెత్తిన భక్తులు

నక్కపల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త



కార్తీక మాసం ముగింపు సందర్భంగా భక్తులు పోలిపాడ్యమిని ఘనంగా నిర్వహించారు. గురువారం తెల్లవారు జామునుంచే గ్రామాల్లో మహిళలు ఆయా చెరువులు, కోనేరుల వద్దకు దీపాలతో బారులు తీరారు. ఉపమాక శివాలయం వద్ద భక్తులు తెల్లవారు జామునుంచే వేలాదిగా చేరుకుని, బందుర సరస్సులో దీపాలు వదిలి, ఒడ్డున ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ధ్వజ స్తంభం వద్ద దీపాలంకరణ చేసి పండితులకు దానాలిచ్చారు. శివనామ స్మరణతో శివాలయం మారుమ్రోగింది. మండలంలోని వేంపాడు, గొడిచెర్ల, రాజయ్యపేట, మూలపర్ర శివారు పాటిమీద దేవాలయాలు కళకళలాడాయి.

## అనితను చుట్టుముట్టిన విద్యార్థులు



నక్కపల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త

టీడీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, పొలిట్ బ్యూరో సభ్యురాలు నియోజకవర్గపు ఇన్ చార్జి, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనితను ఒక్కసారిగా చూసిన విద్యార్థినీ, విద్యార్థులు చుట్టుముట్టి సంతోషం వ్యక్తం చేశారు. అనితమ్మ పల్లె పలకరింపు కార్యక్రమంలో భాగంగా మండలంలోని దేవవరం గ్రామానికి వచ్చిన ఆమెకు ఎదురుపడిన విద్యార్థులు మన అనిత వచ్చిందంటూ ఆమె చుట్టూ చేరారు. అంతే ఒక్కసారిగా వారిని దగ్గరకు తీసుకుని పేరు పేరున పలకరించి బాగా చదువుకోవాలని అమ్మ, నాన్నల కోరికలు తీర్చండంటూ వారితో ముఖాముఖిగా గడిపారు. ఈ సన్నివేశం చూసిన వారు ఆశ్చర్యానికి గురయ్యారు.

## సంక్షేమ రథసారధి ముఖ్యమంత్రి : అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ

### గడప గడపకు మన ప్రభుత్వంలో బ్రహ్మరథం పట్టిన గిరిజనులు

ముంచంగిపుట్టు, నవంబర్ 24 ప్రభాతవార్త



సంక్షేమ రథసారధి ముఖ్యమంత్రి జగనన్న అని అరకు నియోజకవర్గ ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ అన్నారు. మండలంలో గల పెద గూడ పంచాయితీ కేంద్రంతోపాటు గూడ మాలిపుట్టు, బాకుబెడ గ్రామాల్లో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో 421 గడపలకు వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఫాల్గుణ, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఇంటింటికి వెళ్లి అమ్మా మీ పిల్లలు చదువుకుంటున్నారా... అమ్మఒడి వస్తుందా... రైతు భరోసా వస్తుందా... అవ్వా మీకు ఒకటో తారీకు పింఛన్ వస్తుందా అంటూ అప్యాయంగా పలకరిస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నదీ లేనిదీ గిరిజనులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి సందేశంతో కూడిన బుక్‌లెట్‌ను లబ్ధిదారులకు పంపిణీ చేసి ప్రభుత్వం నుంచి పొందిన పథకాలను వివరించారు. గ్రామాల్లో గిరిజనులంతా ఎమ్మెల్యేకు పూల మాలలు వేసి బ్రహ్మరథం పట్టారు. జై జగన్ అంటూ నినాదాలు చేశారు. పథకాలు సక్రమంగా అందుతున్నాయని గతంలో పంచాయితీ కేంద్రాలకు వెళ్లి పథకాలు పొందేవారమని ఇప్పుడు నేరుగా ఇంటికే పథకాలు అందుతున్నాయని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఫాల్గుణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు గడప వద్దకే ప్రజా సంక్షేమ పాలనకు దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుతున్నాయని, ఇతర రాష్ట్రాలు ఆంధ్రను చూసి నేర్చుకునే విధంగా పాలన కొనసాగుతుందన్నారు. నాడు నేడుతో పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రులు, అంగన్వాడీ కేంద్రాలు మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నారని ఆయన అన్నారు. ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైసీపీ మండల అధ్యక్షులు పాంగి మల్లికార్జున్, సర్పంచ్‌లు మండి బాబూరావు, వెంగడ రమేష్, ఎంపీ టీసీలు గణపతి, కమల, వైసీపీ మండల నేతలు, జగబంధు, కొండలరావు, పులిరాజు, హరిప్రసాద్, దాసు, పిత్ భాష్, సన్యాసిరావు, పద్మారావు, శంకర్, సచివాలయ సిబ్బంది వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కర్నికపాలెం పాఠశాల నిర్మాణానికి భూమి పూజ

కొయ్యూరు, నవంబర్ 24, ప్రభాతవార్త

గురువారం మండలంలోని కొమ్మిక పంచాయితీ, కర్నికపాలెం గ్రామంలో నాడు నేడు పథకంలో భాగంగా పాఠశాల భవన నిర్మాణానికి గాను భూమి పూజ నిర్వహిం చారు. కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ సెగ్గెసూరిబాబు, ఎంపిటిసి కమటం అర్జమ్మ, మాజీ సర్పంచులు కమటం చెల్లారావు, అల్లం నూకరాజు, మాజీ ఎంపిటిసి ధోని బాబ్జీ మాట్లాడుతూ పాఠశాల భవన నిర్మాణానికి గాను రూ.24 లక్షలు నిధులు మంజూరుచేసిన సిఎం జగన్‌కు, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల విద్యాకమిటి చైర్మన్, పాఠశాల ఉపాధ్యాయులు, ఇంజనీరింగ్ అసిస్టెంటు, గ్రామపెద్దలు పాల్గొన్నారు. నాడు నేడులో పాఠశాల భవన నిర్మాణంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రైతుల భూములు దోపిడి చేసేందుకే భూ హక్కు-భూరక్షణ పథకం

### -బుద్ధ నాగజగదీష్

అనకాపల్లి, నవంబర్ 24, ప్రభాతవార్త



పట్టాదారు పాస్ పుస్తకాలపై ప్రభుత్వ రాజముద్ర ఉండాలే తప్ప ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన ఏ ముఖ్యమంత్రి తమ ఫోటోలు పెట్టుకోలేవని పిచ్చి పరాకాష్టకు చేరిందని ఫోటోలు వేసుకొని ప్రజల భూములు తాలూకా హక్కులపై పెత్తనం చెలాయించడానికి చూస్తున్నాడని ఇటువంటి చర్యలను తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నామని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసన సభ్యులు బుద్ధ నాగజగదీష్‌రావు విలేకరుల సమావేశంలో ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. పొలాల్లో హద్దుల కోసం వేసే సర్వే రాళ్ల మీద కూడా జగన్మోహన్‌రెడ్డి ఫోటోలు వేయడం ఇది సిగ్గుమాలిన చర్యఅని రైతులు అందరూ ఆశ్చర్యపోతాన్నారని నాగజగదీష్ అన్నారు. భూదోపిడికి యదేచ్ఛగా కొనసాగించడానికే జగన్‌రెడ్డి శాశ్వత భూహక్కు భూరక్షణ పథకాన్ని తీసుకొచ్చారని వీటిని చట్టబద్ధం చేసుకునేందుకే కుట్ర పన్నుతున్నారని ప్రేవేటు వ్యక్తుల ప్రశ్నించిని వారి భూములను నిషేదిత జాబితాలో (22ఎ) చేర్చి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ప్రభుత్వానికి చెందాల్సి న భూములను 22-ఏ జాబితా నుంచి తొలగిస్తూ వేలాది కోట్ల లూటీకి జగన్‌రెడ్డి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఇప్పటికే రైతన్నల పక్కాదార్ పాస్ పుస్తకాలపై పేర్లు రంగులుమార్చి జగన్‌రెడ్డి బొమ్మ ముద్రించుకున్నారని ప్రజల ఆస్తులపై తన బొమ్మ ముద్రించుకోవడానికి జగన్‌రెడ్డికి ఉన్న అదికారమేమిటిని నాగజగదీష్ ప్రశ్నించారు. ఈ పథకం కింద భూ రికార్డులు ఇష్టం వచ్చినట్లు మార్చడంతో పాటు ఎవరు భూములు ఎవరు ఖాతాల్లోకి వెళ్తాయో అర్ధం కాని పరిస్థితిని రైతుల అయోమయంలో అన్నారని జగన్‌రెడ్డి ప్రభుత్వం రైతులకు అప్పీల్‌కి వెళ్ళే అవకాశం ఉంటుందని చెబుతున్నప్పటికీ రిసర్వే సమయంలో వచ్చిన 19వేల ఫిర్యాదులు ఇంకా అపరిస్కృతంగానే ఉన్నాయని అన్నారు. పైగా రైతులకు సమాచారం ఇవ్వకుండా వారి అంగీకారం లేకుండా హడావిడి తొందరపాటు నిర్ణయాలు తీసుకుంటున్నారని ఏ ఒక్క పథఖం కూడా ప్రజామోదం పొందలేదని ప్రకటించడం మధ్యలో వదిలేయడమే జరుగుతుందని ఆపీళ్ల పరిష్కారం కాకుండా భూహక్కు పత్రాలు పంపిణీ చేసేందుకు జగన్‌రెడ్డి చూపించే తాపత్రయం ప్రజలు ఆస్తులపై హక్కు కోల్పోయేలా చేస్తుందని మండిపడ్డారు. భూములు సర్వే అనంతరం రికార్డులు తయారీలో తమకు నచ్చిన పని చేసుకునేందుకు జగన్‌రెడ్డి చివరి నిమిషంలో కూడా భూములు రికార్డులను మార్చుకునేలా ఏపీ భూ హక్కు చట్టం 1971 అమలుకు ఉద్దేశించిన రూల్స్‌ను కాజేయడానికి కాదా అని అన్నారు. తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఉగ్గిని రమణమూర్తి మాట్లాడుతూ ఇప్పుడు ఆర్వో ఆర్ రూల్స్ ఆర్ రూల్స్ మార్చడం వల్ల భూరికార్డుల సవరణ విషయంలో జగన్‌రెడ్డికి విశిష్ట అధికారులు కల్పించుకున్నారని దీంతె తమకు నచ్చినట్లుగా చివరి నిమిషంలో కూడా భూమి రికార్డును ఖరారు చేసే వెసులబాటును రెవెన్యూ శాఖకు కట్టబెడుతూ జీవో 573 జారీ చేయడం దుర్మార్గమైన చర్యని మండిపడ్డారు. విలేకరుల సమావేశంలో పార్లమెంట్ కార్యదర్శి మల్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంక్ ఆఫ్ బరోడా ఎంఎస్ఎం ఈ రుణాలు

అల్లిపురం, నవంబర్ 24, ప్రభాతవార్త



బ్యాంక్ ఆఫ్ బరోడా ప్రాంతీయ కార్యాలయంలో విశాఖ లో బుధవారం విఐపి రోడ్డులో ఉన్న ప్రముఖ హోటల్ నందు వివిధ వ్యాపారస్తులు నిరుద్యోగ యువతతో ఎంఎస్ఎంఇ రుణాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రీజనల్ మేనేజర్ వైవిఎస్ కోటేశ్వరరావు , డిప్యూటీ రీజినల్ మేనేజర్ కె రవీంద్ర సంయుక్తంగా జ్యోతి ప్రజ్వాలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీనిలో భాగంగా ప్రస్తుతం వ్యాపారం చేస్తున్న వారికే కాక నూతన వ్యాపారం ద్వారా స్థిరపడాలనే నిరుద్యోగ యువతకు ఉపయోగకరమైన వివిధ రుణ పథకాలు ముద్రయోజన, బరోడా ప్రాపర్టీ ఫైడ్ ప్రిమియస్సు లోన్ ఎగినెస్ట్ ప్రోపరీటీ, స్టేడ్ ఆప్ ఇండియా ఆరోగ్య ధామ్ , కమర్షియల్ వాహన్ రుణాలు గురించి వివరించారు. పదివేల రూపాయలు ముద్రలోన్ మొదలుకొని పదికోట్ల మధ్య తరగతి, వ్యాపార, పారిశ్రామిక రుణాల వరకు వివిధ తరగతుల వ్యాపారస్తులకు అవుతున్నాయని సంతోష్ అందరికి వివరించారు. తదుపరి రిటైల్ రుణాలు గృహ , వాహన వ్యక్తిగత రుణాల గురించి విపులంగా వివరించారు. అనంతరం అపురూప్ డిజిటల్ ఐటి విభాగ అధికారి డిజిటల్ సేవలు బాబ్ వరల్డ్ ఐపిజి పీవోస్, క్రెడిట్ కార్డులు వ్యక్తిగత వాహన రుణాలు, ఖాతాదారులు వారి ఇంటి వద్దనే కూర్చుని ఎన్నో బ్యాంకు సంబందిత పనులను లావాదేవీలను , బా ్యంకు వెళ్ళకుండానే చేసుకొనవచ్చునని వివరించారు. ఇప్పుడు వ్యక్తిగత వాహన రుణాలు కూడా డిజిటల్ గానే అంటే బ్యాంకుకు వెళ్ళకుండా వారివారి ఇల్లు ఆఫీస్ వద్ద కూర్చునే రుణాలు పొందవచ్చునని పరిమిత డ్యాకుమెంట్‌లు కావాలని తెలిపారు. డిజిటల్ పథకాలలో ఎంఎస్ఎంఈ లబ్ధిదారులకు ఉపయోగకరమైన వ్యాపార సంబందిత కరెంట్ ఖాతాలు వ్యక్తిగత సేవింగ్స్ ఖాతాలు అతి ఎక్కువ వడ్డీలలో వున్నాయని తెలిపారు. రీజనల్ మేనేజర్ వైవిఎస్ కోటేశ్వరరావు చేతుల మీదుగా నగరంలో ఉన్న శాఖల రుణా లబ్దిదారులకు 33కోట్లు వరకు రుణాలు కాగితాలను అందజేశారు.

## చినబాబుకు 40 ఏళ్ళు నిండుతున్నాయి... రాజకీయ పాఠాలు చెప్పించండి చంద్రన్నయ్యా..!

7వపేజీ తరువాయి

నెమ్మదిగా జేబులో కుక్కుకోగలిగారన్నారు. ఏపీ సీఎం జగన్ తనతో దుర్మార్గంగా వ్యవహరించిన కాంగ్రెస్ పార్టీతో స్వచ్ఛందంగా తెగతెంపులు చేసుకున్నారని వివరించారు. వెంటనే సొంత రాజకీయ మార్గాన్ని ఎంచుకుని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని స్థాపించారన్నారు. కొడుకు లోకేష్‌కు రాష్ట్ర రాజకీయ చరిత్రపై మంచి అవగాహన కలిగించేందుకు ఒక 'పొలిటిక్స్ ప్రయివేటు మేస్త్రారు' కోసం చంద్రబాబు వెదకడం మంచిదని హితవు పలికారు. చారిత్రక వాస్తవాలతో రాజకీయ పాఠాలు ఇప్పుడు చెప్పించకపోతే చినబాబు 'శాశ్వత జూనియర్'గా మిగిలిపోతాడని చెప్పారు. ఈ రాజకీయ మొద్దబ్బాయికి రెండు నెలల్లో 40 ఏళ్ళు నిండుతాయని, ఈ దశలో చరిత్ర తెలుసుకోవడం అతనికెంతో అవసరమన్నారు. లేకుంటే, జనంలో పలచనైపోతాడని, ఎన్నటికీ 'ఓల్డ్ బాయ్'గానే నిలిచిపోతాడని విజయసాయిరెడ్డి అన్నారు.

## ఘనంగా ప్రారంభమైన మార్గశిర మాసోత్సవాలు

7వపేజీ తరువాయి



దేవస్థానం ఛైర్మన్ కొల్లి సింహాచలం, ఈఓ శిరీషా, ట్రస్టుబోర్డు సభ్యులు సుబ్రహ్మణ్యం, వెంకటరత్నం, అనురాధ, సతీష్, రూపవాణి, ధనలత, సురేష్ తదితరులు దగ్గరుండి అమ్మవారి దర్శనం చేయించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. భక్తులకు పలు అధ్యాత్మిక యువజన స్వచ్ఛంద సంస్థలకు చెందిన ప్రతినిధులు సహాయసహకారాలు అందించారు. ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వైద్య శిబిరం ద్వారా వైద్యులు సిబ్బంది భక్తులకు వైద్య సేవలను అందించారు. ఈ సందర్భంగా స్వచ్ఛందంగా ఉచిత సర్వీసు అందించే నిమిత్తం ఓ బస్సు, ఓ ఆటోను ఈఓ, ట్రస్టు బోర్డు ఛైర్మన్, సభ్యులు ప్రారంభించారు. నెలరోజుల కూడా శ్రీ అమ్మవారి దర్శనంకు వచ్చే భక్తులకు ప్రతిరోజూ అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు అమ్మవారి దేవస్థానం ఛైర్మన్ కొల్లి సింహాచలం, ఈఓ శిరీషా వివరించారు.

## పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించండి

7వపేజీ తరువాయి

స్టేషన్ ఇన్స్పెక్టర్ల పని తీరును సిపి శ్రీకాంత్ పరిశీలించారు. నగరంలో యాక్టీవ్ గా ఉంటూ అరెస్టు కానీ రౌడీ షీటర్స్‌పై ఆరా తీశారు. డైరక్టర్ ఆర్ ఎఫ్ ఎస్ఎల్ వారి బృందరం సంబందిత విషయాలను ఎస్హెచ్ఓలు తెలుసుకొన్నారు. పోలీస్ స్టేషన్లో పెండింగ్లో ఉన్న కేసులు వివరాలు, కేసు పెండింగ్ ఉండడానికి గల కారణాలు తెలుసుకొని సదరు పెండింగ్లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించవలందిగా ఆదేశించారు. క్రైమ్ ట్రాఫిక్ విభాగాలు పనితీరు సమీక్షమించారు, కోర్టు తీర్పు వెలు వరించిన కేసులు వివరాలు, లోక్అధాలత్ కేసుల వివరాలు తెలుసుకొన్నారు. ప్రధానమంత్రి పర్యటన విజయవంతం కావడానిఇ హోమ్ గార్డ్ స్థాయి నుంచి ఉన్నతాధికారులు వరకూ అందరూ కష్టపడ్డారని తెలియజేస్తూ ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. రివ్యూ మీటింగ్‌లో ఈనెలలో విధి నిర్వహణలో అత్యంత ప్రతిభ కనబరిచిన 26 మంది పోలీసులు రివార్డులు ప్రశంసాప్రతాలు ఇచ్చి అభినందించారు.

## 'సీతంరాజు'ను మర్యాదపూర్వకంగా కలిసిన పలువురు నేతలు

విశాఖపట్నం, నవంబర్ 24, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గురువారం ఆయన కార్యాలయంలో వైఎస్సార్‌సీపీకి చెందిన పలువురు నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీతంరాజు సుధాకర్ మాట్లాడుతూ, ఎమ్మెల్సీ ఓటర్ నమోదు చేయించుకోలేని వారిని, ఓటర్లను చేర్పించేందుకు కృషిచేయాలని పలువురు నేతలకు సూచించారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ సీఎంగా జగన్మోహన్‌రెడ్డిని గెలిపించేందుకు అందరూ చురుకుగా పనిచేయాలని పేర్కొన్నారు. సుధాకర్‌ను కలిసిన వారిలో వైఎస్సార్‌సీపీ నాయకులు కార్పొరేషన్ డైరెక్టర్ రొట్ట మోహన్‌బాబు, సీనియర్ నాయకులు గొలుగుల నాని, వైసీపీ నగర కార్యదర్శి బొగ్గు శ్యామ్ తదితరులు వున్నారు.

## నక్కపల్లి జాతీయ రహదారిపై త్రుటిలో తప్పినప్రమాదం

### స్కూల్ బస్సుపైకి దూసుకువచ్చిన లారీ - నలుగురు విద్యార్థులకు గాయాలు - అప్రమత్తమైన స్థానికులు - ఊపిరి పీల్చుకున్న తల్లిదండ్రులు

నక్కపల్లి,నవంబర్24,ప్రభాతవార్త:



నక్కపల్లి జాతీయ రహదారిపై ఒక స్కూలు బస్సుకు త్రుటిలో పెద్దప్రమాదం తప్పింది. సాయంత్రానికి స్కూలు నుంచి పిల్లలు ఇంటికి వస్తారని ఎదురుచూసిన తల్లిదండ్రులకు ఒక్కసారిగా ప్రమాద వార్త తెలియడంతో ఆందోళనకు గురయ్యారు. వివరాలు ఇలా ఉన్నాయి. పాయకరావుపేట శ్రీప్రకాష్ విద్యాసంస్థలకు చెందిన నక్కపల్లి, అడ్డురోడ్డు విద్యార్థులు ప్రయాణించే స్కూల్ బసు ్సను ఏపీ రెసడెన్సియల్ పాఠశాల వద్దకు వచ్చేసరికి వెనుక నుండి వస్తున్న లారీ అదుపు తప్పి బస్సుపైకి దూసుకువచ్చింది. ఆ సమయంలో స్కూల్ బస్సు డ్రైవర్ రాజు అప్రమత్తమై వ్యవహరించడంతో పెద్ద ప్రమాదం





తప్పింది. బస్సుపైకి లారీ దూసుకు రావడంతో పక్కనే ఉన్న కల్వర్టుపైకి బస్సు దూసుకు పోయి ఆగిపోయింది. డ్రైవర్ బస్సు బోల్తా పడకుండా అప్రమ త్తమై నైపుణ్యంగా ప్రమాదం నుంచి తప్పించాడు. ఆ సమయంలో పిల్లలు ఒకరిపై ఒకరు పడిపోవడంతో ఆందోళనకు గురయ్యారు. ఈవిషయం తెలుసుకున్న స్థానికులు ఒక్కసారిగా జాతీయ రహదారిపైకి వచ్చారు. బసు ్సలో ఉన్న విద్యార్థులను కాపాడే ప్రయత్నం చేశారు. ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో ఊపిరి పిల్చుకున్నారు. 45మంది విద్యార్థులు ప్రయాణిస్తున్న ఈ బసు ్సలో నక్కపల్లికి చెందిన గురుసాయి, దుర్గా గణేష్, నున్న హాసి, డి.వాసులకు విద్యార్ధికి స్వల్ప గాయాలయ్యాయి. విషయం తెలిసిన వెంటనే అడ్డురోడ్డు, నక్కపల్లి నుంచి తల్లిదండ్రులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఎవరికీ ఏమీ కాలేదని తెలియడంతో ఊపిరిపీల్చుకున్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న రాష్ట్ర కాపుకార్పోరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, వైస్ ఎంపిపి వీసం నానాజీతో పాటు పలువురు యువకులు సహాయక చర్యలు చేపట్టి, గాయపడిన వారిని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులకు తీసుకువెళ్లారు. డాక్టర్ కిషోర్‌కుమార్ వైద్యసేవలందించారు. ఎస్.ఐ శిరీషా సంఘటనా స్థలానికిచేరుకొని ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాతీయ ట్రాఫిక్‌ను నియంత్రించారు. కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## దేవవరంలో పల్లె పలకరింపులో అనితమ్మ

### - మన ఆడపడుచు వచ్చిందంటూ హారతులు పట్టిన మహిళలు

నక్కపల్లి,నవంబర్24,ప్రభాతవార్త:



అమ్మా . . అక్కా . . చెల్లి . . నాన్నా . . తమ్ముడు . . . ఎలా ఉన్నారంటూ మీ అనితమ్మ అంటూ, సమర్ధవంతమైన లీడర్‌గా నియోజకవర్గ ప్రజలకు సేవచేసే విధంగా ఆదరించి అక్కున చేర్చుకుని ఎమ్మెల్యేగా మీరు చూపించిన ఆధరణ ఎన్నటికీ మరువలేనంటూ మిమ్మల్ని అందర్ని పలకరించి వెళ్లాలనే ఆశతో వచ్చానంటూ అనితమ్మ పల్లె పలకరింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాయకరావుపేట నియోజకవర్గంలో అనితమ్మ పల్లెపలకరింపు కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని దేవవరం గ్రామానికి రాష్ట్ర టీడీపీ మహిళా అధ్యక్షురాలు, పొలిట్‌బ్యూరో సభ్యురాలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత పాల్గొన్నారు. ముందుగా దేవవరం గ్రామానికి వచ్చిన అనితమ్మకు మాజీ ఎంపిపి దేవర సత్యనారాయణ ఆధ్వర్యంలో కొరిమి సూర్యగణేష్, తాతబ్బాయి, బత్తుల రమణ, పైల విఘ్నేశ్వరుడు, కశిరెడ్డి అప్పారావు స్వాగతం పలికారు. అనంతరం పార్టీ జెండాను ఎగురవేశారు. అనితమ్మ పల్లె పలకరింపు కోసం ఇంటింటికి వెలుతున్న సందర ్భంలో మహిళలు ఎదురుపడి హారతులు ఇచ ్చి, వారి గృహాలకు ఆహ్వానించారు. ఆ సమయంలో మీ ఆడపడుచుగా భద్రత కల్పిస్తూ, ఆపదలో అండగా నిలుస్తూ ప్రతీ విషయంలో మేమున్నామంటూ నాకు ధైర్యం కల్పించిన మిమ్మల్ని అందరినీ పలకరించాలనే ఆశతో వచ్చానని, మహిళలతోని, గ్రామస్థులతో మాట్లాడినపుడు వారు కొంతసేపు ఆవేదనకు



గురయ్యారు. మేము తప్పుచేశామంటూ, మీ లాంటి నాయకురాలిని దూరం చేసుకున్నామని ఆవేదనతో అన్నారు. పరవాలేదని రానున్నరోజులు మంచివని, చంద్రన్న మళ్లీ మనందరి ఆశలు నెరవేర్చేందుకు వస్తారని చెబుతూ, ఈరాష్ట్ర ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధిపొందుతున్నారా అంటూ ప్రశ్నించారు. ఆ సమయంలో కొంతమంది మహిళలు ఇచ్చినట్లే ఇస్తున్నారు, ఊహించని విధంగా ధరలు పెంచేస్తున్నారని ఏమీ కొనుక్కోలేని పరిస్థితిలో ఉంటున్నామని చెప్పడంతో రాష్ట్ర ప్రభుత్వం తీరుపట్ల ప్రజలు విరక్తిచెంది ఉన్నారని అనిత వారితో అన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు పూర్తిస్థాయిలో న్యాయం చేయలేకపోయిందని, ప్రజలను బాధడమే పనిగా పెట్టుకున్నారని, అటువంటి పరిస్థితిలో ఎలా ఉన్నారో అంటూ మిమ్మల్ని కలవడానికి వచ్చానని వారికి చెబుతూ, ఇంటింటికి వెళ్లి అందరినీ కలుస్తూ, మీ ఇంటికి ఆడపడుచు అనే కరపత్రాన్ని గత ఐదు సంవత్సరాల కాలంలో వెయ్యికోట్ల రూపాయలతో నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశానంటూ, ఆమె చేసిన అభివృద్ధిని కరపత్రం ద్వారా వారికి తెలియజేశారు. మళ్ళీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వస్తే గాని మన బ్రతుకులు బాగుపడవని, ఆయన కోసం ప్రతీ ఒక్కరూ కష్టపడి పనిచేయాలని కోరారు. ఆమెతో పాటు టీడీపీ జిల్లా, మండల నాయకులు కురందాసు నూకరాజు, గింజాల లక్ష్మణరావు, వైబోయిన రమణ, పెదిరెడ్డి చిట్టిబాబు, చింతకాయల రాంబాబు, పెదిరెడ్డి శ్రీను, విలియంకేరీ, నానేపల్లి రాఘవులు, గోసల చినతాతారావు, కొండ్ర కాసులు, మేరుగ నాగేశ్వర్రావు, అల్లు చంటి, వెలగా శ్రీనివాసరావు, అల్లాడ తాతారావు, అడ్డూరి లోవరాజు, పిక్కి గంగరాజు, కోదండరావు, జానకి శ్రీను, ఏడిద సత్యనారాయణ, ఐటిడిపి నాయకులు శ్రీనివాస్, సతీష్, రమేష్, మహిళా అధ్యక్షురాలు ఆకేటి శాంతి, ఆకేటి సత్యనారాయణ, కోసూరి శ్రీను, బద్దా ప్రకాష్ ఉన్నారు.

## నేడు శాంతినగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**మాధవధార, నవంబర్ 24 ప్రభాతవార్త**

ఏపీఈపీడీసీఎల్ జోన్-2 శాంతినగర్ 11కెవి విద్యుత్ ఫీడర్లో మరమ్మత్తులు నిర్వహిస్తున్న కారణంగా శుక్రవారం 25 నవంబర్ ఉదయం 9గం. నుంచి మధ్యాహ్నం 2గం.వరకు శాంతినగర్, అంబేద్కర్ నగర్, నేతాజీ కాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.కె.నాయుడు తెలిపారు.

## నిబంధనలు అతిక్రమించడంవల్లే లాడ్జికి నోటీసులు జారీ

### సర్పంచ్ దాసుబాబు, ఈవో రాజకుమార్

**అరకులోయ, నవంబర్ 24, ప్రభాతవార్త**



అరకులోయలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమీపంలో నిర్మించిన విజయ్ విలాస్ రిసార్ట్స్, పంచాయితీ నిబంధనలను అతిక్రమించి నిర్మించడం వలనే నోటీసులు జారీ చేయడం జరిగిందని పెదలబుడు మేజర్ పంచాయితీ సర్పంచ్ పెట్టేలి దాసుబాబు, ఈవో రాజ్‌కుమార్ స్పష్టం చేశారు. గురువారం పంచాయితీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ విజయ్ విలాస్ రిసార్ట్స్ పంచాయితీ నిబంధనలను అతిక్రమించడం వలనే నోటీసులు జారీ చేసి నట్లు తెలిపారు. విజయ్ విలాస్ రిసార్ట్స్ నిర్మాణంపై స్థానిక ప్రజలు, వార్డ్ మెంబర్లు, చుట్టు పక్కల నివాసముంటున్న వారి ఫిర్యాదు మేరకు రెండుసార్లు లాడ్జికి నోటీసులు జారీ చేశామని తెలిపారు. లాడ్జి నిర్వహకుడు జంపరంగి అశ్వద్దామ అనే గిరిజన ఉద్యోగి ఇంటి నిర్మాణం కోసం కేవలం గ్రౌండ్ ఫ్లోర్‌కి అనుమతి పొంది, బహుళ అంతస్తులు (విజయ్ విలాస్ లాడ్జి) నిర్మిం చడాన్ని వ్యతిరేకిస్తూ చుట్టుపక్కల నివాసం ఉంటున్న గిరిజనులు ఫిర్యాదు చేశారని వారు చెప్పా రు. లాడ్జి నిర్మించినప్పుడు పంచాయితీ నిబంధనల చట్ట ప్రకారం జి ప్లస్ టు అనుమతి పొంద వలసి ఉందని వారు తెలిపారు. అయినా ఎటువంటి అనుమతి పొందలేదన్నారు. నోటీసులు జారీ చేసిన తర్వాత కూడా అతని నుంచి ఎటువంటి స్పందన రాలేదన్నారు. దీనికి తోడు పంచాయి తీకి చెల్లించవలసిన 2020-2021కి సంబంధించి పన్ను బకాయి కూడా చెల్లించలేదన్నారు. దీంతో పంచాయితీ నిబంధనల ప్రకారం లాడ్జికి నోటీసులు జారీ చేశామని వారు తెలిపారు. దీనికి తోడు లాడ్జి అప్పటికే నిర్మాణం చేపట్టి ఉండడంతో యజమాని గిరిజనుడు కావడంతో పంచాయితీ నుంచి అప్రూవల్ తీసుకోవాలని సూచించినా స్పందించలేదన్నారు. దీంతో నోటీ సులు జారీ చేశామన్నారు. ఇవేమీ పట్టించుకోని లాడ్జి నిర్వాహకుడు అశ్వద్దామ మాత్రం తనకేదో అన్యాయం జరిగిందని పంచాయితీ నిర్వాహకులు తప్పులు చేసినట్లు ప్రజా సంఘాల వద్ద వాపో వడం సమంజసం కాదన్నారు. నిబంధనలు అతిక్రమించి పంచాయితీపై బురద జల్లే ప్రయత్నం చేయడం తగదన్నారు. ఇంటిపేరుతో అనుమతి పొంది లాడ్జి నిర్మించినప్పుడు పంచాయితీ అను మతి తప్పనిసరిగా పొందాలని వారు స్పష్టం చేశారు పంచాయితీపై బురద జల్లె ప్రయత్నం మానుకుని అప్రూవల్ పొందాలని వారు సూచించారు. లేనిపక్షంలో నిబంధనల ప్రకారం దర్యాప్తు నిర్వహించి తదుపరి చర్యలు తీసుకోక తప్పదని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ ఎల్బీ భీమరాజు, పంచాయితీ వార్డు మెంబర్లు కిరణ్, త్రినాద్ పాల్గొన్నారు.

## మూడు వందల లీటర్ల సారా, పులుపు ధ్వంసం



**హుకుంపేట, నవంబర్ 24 ప్రభాతవార్త**

ఉప్ప గ్రామంలో సారా తయారీకి సిద్ధంగా ఉన్న బెల్లంపులుపు, విక్రయిస్తున్న సారాను ధ్వంసం చేశామని ఎక్సైజ్ డీఎస్పీ డీవీజీ రాజు తెలిపారు. మండలంలో మత్స్య పురం పంచాయితీ ఉప్ప గ్రామంలో గురువారం ఎక్సైజ్ ఆధ్వర్యంలో మూకుమ్మడిగా దాడులు చేసి సారా విక్రయిస్తున్న వారిని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో భారీగా బెల్లం పులుపు, సారా విక్రయాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం మేరకు దాడులు చేశామని తెలిపారు. ఈ దాడుల్లో సుమారు 300లీటర్ల సారా, పులుపును ధ్వంసం చేశామని పేర్కొన్నారు. ఆగ్రామంలో సారా విక్రయిస్తున్న వెంకటేష్, జయప్రదలను అరెస్టు చేశామన్నారు. గ్రామంలో సారా తయారీలు చేసేవారిని కూడా హెచ్చరించడం జరిగింది అన్నారు. ఏఈఎస్ సీఐ స్పెషల్ ఇన్ ఫార్మెంట్ కూర్మారావు, ఎక్సైజ్ సీఐ సంతోష్ ఎస్ఐ వీరాజు, సురేష్ కుమార్ పాల్గొన్నారు.

## జీకేవీధిలో వ్యవసాయ అధికారుల సమీక్ష సమావేశం

### కాఫీ దిగుబడి వివరాలను వెల్లడించిన డిఏఓ నందు

**గూడెంకొత్తవీధి నవంబర్ 24 ప్రభాతవార్త**



గూడెంకొత్త వీధి మండల కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు అధ్యక్షతన వ్యవసాయ అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా స్థాయి అధికారి డీఏవో నందు ముఖ్యఅతిథిగా పాల్గొని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డిఏఓ మాట్లాడుతూ కాఫీ రైతుల దిగుబడి వివరాలను వెల్లడించారు. నాణ్యమైన కాఫీ రావాలంటే పూర్తిగా పండిన తర్వాతే కాఫీ పళ్ళు తీయాలని అన్నారు. అప్పుడే ఎక్కువ దిగుబడి ఆశించడానికి అవకాశం ఉంటుందని నాణ్యతగా ఉండి అధిక రేట్లు ఆశించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. మండలంలో సంబంధిత వ్యవసాయ అధికారులు ప్రతి గ్రామంలో లైజన్ వర్కర్లతో రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి కాఫీ నాణ్యత దిగుబడి ప్రమాణాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అనంతరం రైతు భరోసా జమ కాని రైతుల గురించి మాట్లాడుతూ సాంకేతిక సమస్యల కారణంగా మండలంలో పట్టాదారులకు రైతు భరోసా జమ కావడం లేదని వాటన్నింటినీ సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. డీఈవో నందు, ఏడిఏ జాహ్నవి, మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు, హెచ్ఓ కర్ణ, ఏవో శ్రీనివాస్, మండల అగ్రికల్చర్ అసిస్టెంట్, హార్టికల్చర్ అసిస్టెంట్, లైజన్ వర్కర్లు పాల్గొన్నారు.

## మండలంలో ట్రైబుల్ వెల్ఫేర్ అధికారుల సమీక్ష సమావేశం



**గూడెంకొత్తవీధి నవంబర్ 24 ప్రభాతవార్త**

గూడెంకొత్తవీధి మండలంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ట్రైబల్ ప్రోగ్రాం ఇంప్లిమెంటేషన్ అధికారులు రాం గోపాల్, మల్లికార్జున్‌రావు వెల్ఫేర్ అసిస్టెంట్లతో, డిజిటల్ అసిస్టెంట్లతో, పంచాయితీ సెక్రెటరీ, అగ్రికల్చర్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రైబల్ ప్రోగ్రాం ఇంప్లిమెంటేషన్ అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి ప్రజలకు జమ అవుతున్నటువంటి నగదు వివరాలను వివరించడం జరిగింది. రైతు భరోసా, అమ్మఒడి, లబ్దిదారులందరూ ఆధార్ అప్‌డేట్ చేసుకోవాలని 2010 నుండి 2016 మధ్యలో ఎవరైతే ఆధార్ నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరు అప్డేట్ చేసుకోవాలని ఆధార్ కార్డులో తప్పులను సరిదిద్దుకోవాలని తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ పనులు తక్కువగా చేస్తున్నటువంటి గ్రామాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మండలంలో అధికారులందరూ ప్రభుత్వం నుంచి ప్రజలకు అందించాల్సిన కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించాలని అన్నారు. సాంకేతిక సమస్యలు ఉంటే సంబంధిత అధికారులు వెంటనే సంబంధితపై అధికారులకు తెలియజేసి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు, ఏపీవో ఈవోపీఆర్డీ పాపారావు రాంప్రసాద్, అన్ని పంచాయితీల సెక్రటరీలు, వీఆర్వోలు, డిజిటల్ అసిస్టెంట్స్, అగ్రికల్చర్ అసిస్టెంట్స్, వెల్ఫేర్ అసిస్టెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## కాఫీ పంటకు గిట్టుబాటు ధర కల్పించుటకు అవగాహన సమావేశం

**జి.మాడుగుల, నవంబర్ 24 ప్రభాతవార్త**



కాఫీ పంటకు గిట్టుబాటు ధర కల్పించుట గురించి అవగాహన సమావేశం ఎంపిడిఒ ఆఫీస్ మీటింగ్ హాల్‌లో జిల్లా వ్యవసాయ సల హా మండలి చైర్ పర్సన్ మినుములు సరస్వతి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.బి.ఎస్.నందు మాట్లాడుతూ కాఫీ సాగు, ఉత్పత్తి మెళుకువలు గురించి అవగాహన కల్పించారు. తద్వారా మంచి రేటును పొందవచ్చు అన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్‌పర్సన్ మాట్లాడుతూ జిల్లా కలెక్టరు అల్లూరి సీతారామరాజు జిల్లా ఇచ్చిన ఆదేశాలు ప్రకారం కాఫీ లైజన్ వర్కర్స్, వ్యవసాయ, ఉద్యాన వన సహాయకులు కాఫీ రైతులకు అన్ని విధాలుగా మార్కెట్ రేట్లు ఎప్పటికప్పుడు తెలియజేయాలని మధ్యవర్తులు తరుగు తీయకుండా చూడాలని కోరారు. కలెక్టర్ సూచించిన రేట్లు ప్రకారం కాఫీ రేట్లు పండ్లు కేజీ రూ.60, పర్చ్‌మెంట్ కేజీ రూ.330, డ్రై చెర్రీ కేజీ రూ.270 మార్కెట్ ధర ఉందని, కావున రైతులు గమనించ వలసిందిగా కోరారు. అందుకు తగ్గట్లుగా అమ్ముకోవాలని, వర్తకులు ఈ రేట్లను పాటించాలని కోరారు. మార్కెటింగ్ ఏడి రాకేశ్ మాట్లాడుతూ రైతులు పండించిన పంటను కల్తీ చెయ్యకుండా మంచి ఉత్పత్తులను అమ్మితే గిట్టుబాటు ధర వస్తుందని అన్నారు. ఈ సమావేశంలో రైతులు, వ్యాపారులు మాట్లాడుతూ ఇప్పుడు ప్రస్తుతం మార్కెట్ రేట్లు, జరుగుచున్న లావాదేవీలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కె.బాలకర్ణ, హార్టికల్చర్ అధికారి, ఎల్ఆర్‌బి పాత్రుడు వ్యవసాయ అధికారి, అప్పలనాయుడు కాఫీ హెచ్ఓ కాఫీ లైజన్ వర్కర్స్, వ్యవసాయ,ఉద్యాన వన సహాయకులు, వర్తకులు, రైతులు పాల్గొన్నారు.

## వివిధ పోలీస్ శాఖల్లో ఖాళీలు



**చింతపల్లి నవంబర్ 24 ప్రభాతవార్త**

అర్హులైన గిరిజన యువతీ యువకులు వివిధ పోలీస్ శాఖల్లో ఖాళీగా ఉన్న కానిస్టేబుల్ ఉద్యోగాల కొరకు ఈ నెల 30లోగా ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలని చింతపల్లి పోలీస్ సబ్ డివిజన్ అధికారి(ఎఎస్పి) శివ శంకర్ ప్రతాప్ అన్నారు. గురువారం మహిళా పోలీస్, గ్రామ వాలంటీర్లతో స్థానిక డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్ఫూర్తి అనే పోలీస్ కార్యక్రమాన్ని ఉమ్మడి జిల్లాలో ఎస్పీగా పని చేసిన బాపూజీ ప్రవేశపెట్టారని ఆయనన్నారు. ఈ మధ్య కాలంలో స్టాఫ్ సెలక్షన్ కమిషన్ నుంచి జనరల్ డ్యూటీ కానిస్టేబుల్ (సిఐఎస్ఎఫ్, బిఎస్ఎఫ్, ఏఆర్, ఎస్ఎస్బి, ఐటిబిపి) క్రింద 25 వేల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ రావడం జరిగిందన్నారు. మన్య ప్రాంతానికి ఇది ఒక సువర్ణ అవకాశమన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణత కలిగి, 18-28 ఏళ్ల వయసు, యువకుల ఎత్తు165.5 సెం.మీ., యువతుల ఎత్తు 150 సెం.మీ. కలిగిన యువతీ యువకులు అర్హులన్నారు. శరీర దారుఢ్యం, ఆన్ లైన్ పరీక్ష ఉంటుందన్నారు. పరీక్షకు సంబంధించి పోలీస్, ఐటిడిఏ సహకారంతో ఉచిత వసతి, భోజనం, శిక్షణ కల్పించడం జరుగుతుందన్నారు. ఈ ఉద్యోగాలకు రిజిస్ట్రేషన్ ఆఖరి తేదీ ఈ నెల 30 లోగా అర్హులైన, ఆసక్తిగల అభ్యర్థులు స్ఫూర్తి కార్యక్రమంలో భాగంగా ఎస్ఎస్‌సి, జిడి కానిస్టేబుల్ ఎంట్రీ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తులో కొన్ని ఇబ్బందులు ఉంటాయన్నారు. ఏ ఫోటో ఎలా అప్లోడ్ చేయాలి, సంతకం ఏ విధంగా ఉండాలి, ఏ ధృవపత్రాలు అవసరం, ధ్రువపత్రాలలో అభ్యర్థులకు నెలకొన్న సమస్యలు అన్ని సరి చేయడానికి వారి అభ్యర్థిత్వం తిరస్కరించబడకుం డా సక్రమంగా అప్లికేషన్ అప్లోడ్ చేసుకోవడానికి దగ్గరలోని పోలీస్‌స్టేషన్ పరిధిలో సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళా పోలీసులందరూ అందరి దగ్గర వివరాలు సేకరిస్తున్నారన్నారు. దగ్గరలో ఉన్న వాలంటీర్, మహిళా పోలీస్ లేదా నేరుగా పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని ఆయన తెలిపారు. అభ్యర్థులకు దరఖాస్తులో నెలకొన్న సమస్యలన్నింటికి పోలీస్ స్టేషన్లో పరిష్కరిస్తామన్నారు. దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఒక సాధారణ పరీక్ష నిర్వహి స్తామన్నారు. అందులో ఎంపిక చేసిన వారికి ఉచిత శిక్షణ ఇచ్చి, ఉద్యోగం కొరకు సన్నద్ధం చేస్తా మన్నారు. మారుమూల ప్రాంతాల్లో అర్హులైన వారందరికి తెలిసేలాగా చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐ రమేష్, ఎస్ఐ మహమ్మద్ షరీఫ్ ఆలీ, సిబ్బంది పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశం

### హాజరైన మండల స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు

### -ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు కాస్మోటిక్ పంపిణీ చేయాలి

**చింతపల్లి నవంబర్ 24 ప్రభాతవార్త**



గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థులకు గత ఏడాది నుంచి కాస్మోటిక్స్ పంపిణీ చేయలేదని, వెంటనే పంపిణీ చేయాలని లోతుగడ్డ సర్పంచ్ చింతల్ల సునీల్ అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపిపి అనూషదేవి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. పలువురు సభ్యులు వివిధ రకాల అభ్యంతరాలను వ్యక్తం చేశారు. ఎర్రబొమ్మల పంచాయితీలోని 4 గ్రామాల్లో ఇంతవరకు పాఠశాలల భవనాలు లేవని, విద్యార్థులు చెట్ల క్రింద చదువుకుంటున్నారని సర్పంచ్ పండయ్య తెలిపారు. మండలంలోని అనేక పంచాయితీల్లో ఉపాధ్యాయులు విధులకు గైర్హాజరవుతున్నారని పలువురు సర్పంచులు ఎంఈఓ ప్రసాదుకు తెలిపారు. తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకుంటామన్నారు. మండల కేంద్రంలో గత కొద్దిరోజులుగా మంచినీరు సరఫరా కాకపోవడంతో ప్రజలు నీటి కొరకు అల్లాడారని సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షురాలు దురియా పుష్పలత తెలిపారు. ఈవిషయానికి సంబంధిత అధికారులకు తెలపడానికి ప్రయత్నిస్తే కనిపించరని, కనీసం చరవాణికీ కూడా సమాధానం లేదని ఆమె తెలపగా రక్షిత మంచినీటి సరఫరా విభాగం జెఈ స్వర్ణ సమాధానం చెప్పడానికి తడబడ్డారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గ్యాస్ ఒక్కొక్కటి రూ.1,120లకు విక్రయిస్తున్నారని సభ్యులు తెలపగా జిసిసి డిఎం సింహాచలం స్పందిస్తూ మండల కేంద్రం నుంచి 6 కిలోమీటర్ల పరిధిలో గ్యాస్ రూ.1080లకు విక్రయించాలని అధిక ధరకు అమ్మితే ఫిర్యాదు చేయాలన్నారు. గ్యాస్ గోదాం వద్ద ధరల పట్టిక ఏర్పాటు చేయాలని సభ్యులు సూచించారు. మండలంలోని పలు గ్రామాలకు నూతనంగా రహదారులు మంజూరు అయ్యాయని, అటవీశాఖ అధికారులు రహదారులు నిర్మించకుండా కొర్రి పెడుతున్నారని సభ్యులు తెలపగా సంబంధిత అధికారి ఇంత వరకు 60 రహదారుల నిర్మాణాలకు డిఎఫ్ఓ అనుమతులు ఇచ్చారన్నారు. గత ఏడాదిగా గిరి విద్యార్థులకు సబ్బు లు, తలనూనె తదితర కాస్మోటిక్ మంజూరు చేయాలని, విద్యార్థులకు బట్టలు ఇచ్చారని వాటి కుట్టు కూలి చెల్లించలేదని సభ్యులు తెలపగా వాటికి సంబంధించిన నిధులు విద్యార్థుల పల్లుల ఖాతాలో జమ అవుతాయన్నారు. ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గ్రామాల్లో ఎటువంటి సమస్య లు ఉన్న సంబంధిత అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించుకోవాలని ప్రజాప్రతినిధులకు ఆమె సూచించారు. జెడ్పిటిసి పోతురాజు బాలయ్య, ఎంపీడీవో రమేష్, వైస్ ఎంపీపీ గోపీనాయక్ శారద, సర్పంచుల పోరం అధ్యక్షురాలు దురియా పుష్పలత, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

### డాబగూడ వద్ద పోలీసులు స్వాధీనం చేసుకున్నట్టు ప్రకటించిన

## భారీడంపు పోలీసుల సృష్టే

### పోలీసుల నకిలీ డంపుల వ్యవహారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం : భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)

**జి.మాడుగుల, నవంబర్ 24 ప్రభాతవార్త**

ఏఓబీలోని కటాఫ్ ఏరియాలో డాకడ్‌పాదూర్, డాబగూడ వద్ద 23న భారీడంపును స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు ప్రకటించారు. ఈ డంపుతో మాకు ఎటువంటి సంబంధం లేదని మల్కన్ గిరి కోరాపుట్ బోర్డర్ డివిజన్ కమిటీ కార్యదర్శి రాకేష్ అన్నారు. డిసెంబర్ 2నుంచి వారోత్సవాలు రాబోతున్న సందర్భంగా ఈ డంపును కనిపెట్టి నిర్వీర్యం చేసినట్లుగా, పెద్ద విధ్వంసాన్ని అడ్డుకున్నట్లుగా, మావోయిస్టులపై పైచేయి సాధించామని దుష్ప్రచారం చేసి ప్రజలను గందరగోళపర్చడానికే ఎప్పటిలాగానే పోలీసులే ఈ నకిలీ డంపును సృష్టించారని, గత 10వ తేదీన పోలీసులు గంజాయి కూలీలపై కాల్పులు జరిపి హత్య చేయడానికి నిరసనను, ప్రజల ఆందోళనల నుండి ప్రజలను పక్కదారి పట్టించేందుకే పోలీసులు ఈ బూటకపు ప్రచారానికి పూనుకున్నారన్నారు. ఈ నకిలీ డంపుల వ్యవహారాన్ని ఇటీవలే ఖండిస్తూ ప్రకటనను ఇచ్చామని మరోసారి ఈ నకిలీ డంపు పోలీసుల బూటకపు దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఇక ముందు పోలీసులు ఎటువంటి డంపులను స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించినా అవి మాకు సంబంధం లేనివని అర్థం చేసుకోవాల్సిందిగా, పోలీసుల బూటకపు ప్రచారాన్ని ఖండించాల్సిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామని ఆయన తెలిపారు.

## 340 కేజీల బియ్యం, ఆటో సీజ్ : జిల్లా సరఫరా అధికారి శివ ప్రసాద్



**పాడేరు, నవంబర్ 24 ప్రభాతవార్త**

ప్రజా పంపిణీ వ్యవస్థకు చెందిన 340 కేజీల రేషన్ బియ్యంతో పాటు బియ్యం తరలిస్తున్న ఒక ఆటోను సీజ్ చేసినట్లు జిల్లా పౌర సరఫరాల అధికారి ఆర్.శివప్రసాద్ తెలిపారు. గురువారం జిల్లా పౌర సరఫరాల అధికారి పౌర సరఫరాల ఉప తహశీల్దార్ బి.ప్రశాంత్ కుమార్‌తో కలసి పాడేరు మండలం గుత్తులపుట్టు సంతను సందర్శించి తనిఖీలు చేపట్టామన్నారు. తనిఖీలో భాగంగా ఒక ఆటోలో అక్రమంగా తరలిస్తున్న 340 కేజీల పిడిఎస్ బియ్యాన్ని గుర్తించి ఆటోతో పాటు బియ్యాన్ని సీజ్ చేయడం జరిగిందని, వీటి విలువ రూ.1,08,500లుగా లెక్క కట్టడం జరిగిందన్నారు. వీరిపై 6ఎ నోటీసులు జారీ చేసి సంయుక్త కలెక్టర్ కోర్టులో హాజరు పరుస్తామని శివప్రసాద్ వివరించారు. ఆ వ్యక్తిపై క్రిమినల్ కేసు కూడా నమోదు చేయటం జరుగుతుందని డిఎస్ఓ తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్ఓ మాట్లాడుతూ పిడిఎస్ బియ్యం, ఇతర ఆహార పదార్థాలు కొనుగోలు అమ్మకాలు చట్ట రీత్యా నేరమని, అటువంటి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### 28లోగా ఉచిత బియ్యం పొందండి

పిఎమ్ జికెఎవై (ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన) పథకం కింద అర్హులైన లబ్ధిదారులందరూ వారికి సరఫరా చేస్తున్న ఉచిత బియ్యాన్ని ఈ నెల 28వ తేదీలోగా విడిపించుకోవాలని డిఎస్ఓ తెలిపారు. అర్హుల జాబితాను అన్ని సచివాలయాలతో పాటు రేషన్ డిపోలలో ప్రకటించడం జరిగిందన్నారు. లబ్ధిదారులు జాబితాను పరిశీలించి అర్హత మేరకు ఉచిత బియ్యం పొందవచ్చని వివరించారు.

## మహిళలపై అత్యాచారాలు అరికట్టాలని రహీం పాదయాత్ర

### పాడేరులో మహిళా సంఘాలు సంఘీభావం

**పాడేరు, నవంబర్24, ప్రభాతవార్త**




రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలని చింతపల్లి మండలం నుంచి రహీం అనే వ్యక్తి అమరావతి వరకూ పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్రలో భాగంగా పాడేరు వచ్చిన రహీంకు సంఘీభావంగా దళిత సంఘర్షణ సమితి జాతీయ కార్యదర్శి చిన్ని, కెజియా రాణీ, రుడి రవణమ్మ పలువురు సంఘీభావం తెలుపుతూ అంబేడ్కర్ జంక్షన్ వద్ద ఆడపిల్లలకు రక్షణ కల్పించాలని మహిళలు నినాదాలుచేశారు.

## పారిశుధ్య నిర్వహణ బాధ్యత పంచాయితీ కార్యదర్శులదే

### -జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**పాడేరు, నవంబర్ 24, ప్రభాతవార్త**

పంచాయితీ కార్యదర్శులు జిల్లాలో పారిశుధ్య నిర్వహణ బాధ్యత వహించాలని అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. జిల్లాలో క్షేత్ర స్థాయి పర్యటనలలో జిల్లా వ్యాప్తంగా పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేనట్లు గుర్తించడం జరిగిందని, పారిశుధ్య నిర్వహణ సక్రమంగా అమలు చేయాలని కలెక్టర్ తగు సూచనలు జారీ చేశారు. గ్రామాల్లో రోడ్లకిరువైపులా, ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల పరిసరాలలో పారిశుధ్యం మెరుగుకు సంబంధిత ఎంపిడిఓలు, విస్తరణాధికారులు, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ అధికారులు, గ్రామ వాలంటీర్లు భాగస్వామ్యం కావాలన్నారు. ప్రతి మండలానికి రెండు ట్రాక్టర్లు అద్దెకు తీసుకుని ఆయా మండల పరిధిలో గల అన్ని గ్రామాల్లో, రోడ్లకు ఇరువైపులా పేరుకుపోయిన చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు. ట్రాక్టర్ల అద్దెను పంచాయితీ నుంచి లేదా కలెక్టరేట్ నుంచి పొందవచ్చన్నారు. అందుకు బాధ్యత సంబంధిత ఎంపిడిఓ, పంచాయితీ విస్తరణాధికారి చేపట్టాలన్నారు. ప్రతి పంచాయితీ పరిధిలో పారిశుధ్య నిర్వహణ బాధ్యత సంబంధిత కార్యదర్శిదేనని కలెక్టర్ స్పష్టం చేశారు. అదేవిధంగా గ్రామాల్లో రోడ్లకిరువైపులా మలమూత్ర విసర్జన పూర్తిగా నిషేధించాలని, ప్లాస్టిక్ వాడకాన్ని పర్యాటక కేంద్రాలతో సహాజిల్లా వ్యాప్తంగా పూర్తిగా నిషేధించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ విషయాల్లో ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించాలని సూచించారు. పారిశుధ్య నిర్వహణకు సరిపడా పారిశుధ్య కార్మికులు లేని వారు సమయానుకూలంగా అందుబాటులో ఉన్న ప్రక్క పంచాయితీ నుంచి కార్మికులను తెప్పించుకుని వారి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా, డివిజన్ స్థాయి పంచాయితీ అధికారులు తమ క్షేత్రస్థాయి పర్యటనలలో జిల్లా కలెక్టర్ ఆదేశాల అమలును పరిశీలించి నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా జారీ చేసిన సూచనాదేశాలు తప్పనిసరిగా పాటించాలని, లేని పక్షంలో శాఖాపరమైన చర్యలు తప్పవని ఆదేశించారు.ప్రతి 15 రోజులకు ఒకసారి పారిశుధ్య నిర్వహణపై సమీక్ష నిర్వహిస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

## క్షేత్ర స్థాయి పర్యటనలు, సమీక్షలు నిర్వహించాల్సిందే

**పాడేరు, నవంబర్ 24, ప్రభాతవార్త**

జిల్లా స్థాయి అధికారులు క్రమం తప్పకుండా జిల్లాలో క్షేత్ర స్థాయి పర్యటనలు జరిపి సంబంధిత సిబ్బందితో సమీక్షా సమావేశాలు నిర్వహించాల్సిందేనని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం చేశారు. నూతన జిల్లాగా అవతరించిన అల్లూరి జిల్లా భారీ గిరిజన ప్రాంతంలో విస్తరించి ఉందని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం చివరి లబ్దిదారు వరకు సంక్షేమ పథకాలను మంజూరు చేసి అమలు చేస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా హౌసింగ్, పెన్షన్లు, రేషన్ పంపిణీ, గడపగడపకు మన ప్రభుత్వం పనులు, ఇతర సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులందరికీ అందేలా నిశితంగా పర్యవేక్షించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ సూచించారు. రంపచోడవరం, చింతూరులలో విధులకు సక్రమంగా హాజరుకాని ఉద్యోగులపై ప్రజలు, ప్రజాప్రతినిధుల నుంచి తరచూ ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో అధికారులు తనిఖీలు చేయాలని, సమీక్షలు నిర్వహించాలని, ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అధికారులు కనీసం రెండు రోజులు రంపచోడవరం ఒక రోజు చింతూరు డివిజన్లలో పర్యటించాలని, పర్యటనలో సంబంధిత కార్యాలయాలను తనిఖీ చేసి శాఖాపరమైన సమీక్షా సమావేశాలను నిర్వహించాలని, సిబ్బంది హాజరును ధృవీకరించాలని, సూచించారు. అదేవిధంగా ఆయా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులను కలవాలని ఆదేశించారు. పర్యటన పూర్తి అయిన తర్వాత పూర్తి నివేదికను జిల్లా కలెక్టర్‌కు తప్పని సరిగా సమర్పించాలని ఆ ఉత్తర్వులలో కలెక్టర్ ఆదేశించారు.

## కాంతిలాల్ దండే ఉత్తర్వులు వ్యతిరేకించిన జిఎస్‌యు

**పాడేరు, నవంబర్24,ప్రభాతవార్త**

గిరిజన విద్యార్థి సంఘాలకు ప్రవేశం లేదని ఉత్తర్వులు ఇవ్వడం సరికాదని చేతనైతే గిరిజన సంక్షేమ పాఠశాలలో సమస్యలను పరిష్కరించండని, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రశ్నించే హక్కు విద్యార్థి ప్రజా సంఘాలు మీడియాకు లేదా అని నేడు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయులు ఆరోగ్య కార్యకర్తలు లేని స్థితి ఉందని అటువంటి సమస్యలను పరిష్కారం చేయాలని దిక్కుమాలిన జీవోలను ఏర్పరిచి గిరిజన విద్యార్థులను అన్యాయం చేయవద్దని విద్యార్థుల సమస్యల పట్ల పోరాటం చేసే సంఘాలను ఎందుకు విద్యాసంస్థల్లో ప్రవేశానికి ఎందుకు మొగ్గు చూపటం లేదని విద్యార్థుల సమస్యలను బయటకు పెడితే పరిపాలనలో ఉన్న ప్రభుత్వానికి సిగ్గు లేక అవమానమా అని గిరిజన విద్యార్థి సంఘం జిఎస్‌యు నాయకులు డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రస్తుతం పాఠశాలల్లో వాచ్‌మెన్‌లు ఎక్కడ అని అలాగే విద్యార్థులకు సరిపడా వంటవారు ఎక్కడ అని ప్రస్తుతం ప్రభుత్వం దీనిని ఎందుకు పట్టించుకోవడం లేదని పాఠశాలల్లో హెల్త్ వర్కర్స్ లేకపోవడం వల్లనే గిరిజన విద్యార్థుల మృతుల సంఖ్య పెరిగిపోతుందని ప్రాణం విలువ తెలిసి కూడా ప్రభుత్వం ఎందుకు హెల్త్ వర్కర్స్‌ను పెట్టలేక పోతుదని గిరిజన విద్యార్థి సంఘం జిఎస్‌యు పూర్తిగా ఖండిస్తుందని ఇలాంటి పరిస్థితుల్ని పట్టించుకోకుండా విద్యాసంస్థలోనికి సంఘాల ప్రవేశాన్ని నిషేధాన్ని ప్రభుత్వం ఎందుకు కొత్త జీవోలను ఏర్పరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం నాయకులు (జిఎస్‌ఎయు) వెచ్చని నాని బాబు గెమ్మెలి ప్రసాద్ కేరంగి రామకృష్ణ తామర్ల దేవదాస్ పాల్గొన్నారు.

## పాఠశాల సందర్శించిన జెడ్పీటీసీ



**అనంతగిరి, నవంబర్ 24 ప్రభాతవార్త**

చిలకలగెడ్డ పంచాయితీ వెంకయ్యపాలెం మండల ప్రజాపరిషత్ పాఠశాలను జెడ్పీటీసీ దిసరి గంగరాజు గురువారం సందర్శించారు. జెడ్పీటీసీ గంగరాజు పాఠశాల విద్యార్థిని, విద్యార్థులతో మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం సరిగా అందుతుందా లేదా అని పాఠశాల సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. గతంలో మూతబడిన పాఠశాలను జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులను గ్రామస్తులు ప్రజాప్రతినిధులు తిరిగి కొనసాగించాలని కోరగా అధికారులు కొనసాగించడం సంతోషకరమన్నారు. 30 మంది పిల్లలకుగాను ఒక్క టీచర్‌తో నడిపిస్తున్నారని పూర్తి స్థాయిలో ఉపాధ్యాయులను నియమించి అన్ని సౌకర్యాలు కల్పించేలా జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టోకురు సర్పంచ్ కిల్లో మోస్య గ్రామస్తులు గెమ్మెల భీమన్న, గెమ్మెల, దేముడు పాల్గొన్నారు.

## పట్టణంలో ఓ ఇంట్లో చోరీ

**యలమంచిలి, నవంబర్ 24 ప్రభాతవార్త**

పట్టణంలో స్థానిక రైల్వే స్టేషన్ రోడ్‌లో గల శ్యామలానగర్ కాలనీ -9లో గల ఒక ఇంట్లో చోరీ జరిగింది. ఈ ఘటనపై గురువారం సాయంత్రం టౌన్ ఎస్సై కె.పాపినాయుడు తెలిపిన వివరాల ప్రకారం యలమంచిలి పట్టణం రైల్వే స్టేషన్ రోడ్డులో గల శ్యామలా నగర్‌లో ఒక ఇంట్లో మహిళ ఒక్కరే ఉంటారు. ఆమె ఈ నెల 2వ తేదీన కాశీకి వెళ్లి 22వ తేదీన రాత్రి వచ్చి చూసే సరికి ఇంట్లో బీరువాలో ఉన్న 2 తులాల బంగారు ఆభరణాలు, రూ.30వేల నగదు అపహరణకు గురైనట్లు 22వ తేదీన ఆమె ఫిర్యాదు చేయగా క్లూస్ టీమ్‌తో పరిశీలించామన్నారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై తెలియజేశారు.

## నేడు ఏఎస్ఆర్ నగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**విశాఖపట్నం, నవంబర్ 24 ప్రభాతవార్త**

విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తగ్గించే నిమిత్తం శుక్రవారం 25 నవంబర్‌న ఆశీలమెట్ట సెక్షన్ ఆఫీస్ పరిధిలో 11కేవీ ఏఎస్ఆర్ నగర్ ఫీడర్, 11కెవి వుడా చిల్డ్రన్ పార్క్ ఫీడర్, 11కేవీ బిఎస్ లేఔట్ ఫీడర్‌లో విద్యుత్ మరమ్మతులు, చెట్టు కొమ్మలు ట్రిమ్మింగ్ చేయు నిమిత్తం, ఉదయం 9.30గం.ల నుండి మధ్యాహ్నం 2.30గం. వరకు షిరిడీ సాయి టెంపుల్ ఏరియా ఎస్ఎఫ్ఎస్ స్కూల్ ఏరియా, అల్లూరి సీతారామరాజు స్టాట్యూ ఏరియా, ఏఎస్ఆర్ నగర్, వుడా చిల్డ్రన్ పార్క్, రాకెట్ పార్క్ ఏరియా, క్షత్రియ కళ్యాణ మండపం ఏరియా, బిఎస్ లేఔట్ ఏరియాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని జోన్-1 ఈఈ జి.సత్యనారాయణ తెలిపారు.


## పోటీ పరీక్షలు.. లక్ష్య సాధనపై 27న ఫ్రీ డెమో క్లాస్

**యలమంచిలి, నవంబర్ 24 ప్రభాతవార్త**

విద్యార్థులు ఒక లక్ష్యంతో పయనిస్తే లక్ష్యసాధన తమను వెతుక్కుంటూ వస్తుందని వేదవ్యాస గ్రూప్-2 స్టడీ సెంటర్ డైరెక్టర్స్ బీరా వెంకట్రావు, మలసాల నాగేషుబాబులు గురువారం తెలిపారు. ప్రస్తుత పోటీ సమాజంతో పోటీ పడుతూ అత్యున్నత శిఖరాలను అధిరోహించాలనుకుంటే ప్రస్తుతం డిగ్రీ, పీజీలు చదివిన విద్యార్థులు ఏ ఒక్కరు కూడా ఖాళీగా ఉండకుండా పట్టుదల తో చదవాలని, తాము ఉన్నతంగా స్థిరపడటానికి కృషి చేయాలని, నిరంతర తపనతో ముందు కు సాగాలని ఆయన పేర్కొన్నారు. 27న ఆదివారం గాంధీనగర్ ఎల్ఐసి బిల్డింగ్ ప్రక్క న గల తమ స్టడీ సెంటర్‌లో ఫ్రీడెమో క్లాస్ నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ సదవకాశాన్ని యల మంచిలితో పాటుగా పరిసర ప్రాంత విద్యార్థులు, అలాగే గ్రూప్-2, ఎస్ఎస్‌సి జీడీ బ్యాంక్స్, ఏపీ పోలీసు మొదలగు పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఘనంగా అయ్యప్ప పూజా, మహానారాయణ సేవ (భిక్ష) కార్యక్రమం

**భీమునిపట్నం, నవంబర్ 24, ప్రభాతవార్త**



భీమిలి నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తగరపువలస అవంతి కళాశాల ఆడిటోరియంలో గురువారం ఉదయం ఆకెళ్ళ నరసింహమూర్తి అయ్యప్ప పూజా కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్వాములు, భవానీలు, ఇతర దీక్షా పరులు మహెూత్సవంలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పరవశించి, అయ్యప్ప స్వామి పాటలు భక్తిశ్రద్ధలతో ఆలపించారు. పడి పూజ అయ్యప్పస్వా ములు భక్తి పాటలు పాడారు. గణపతి, లక్ష్మీదేవి, అయ్యప్పస్వామి, శివుడు, కుమారస్వామి మండ పాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భవానీ స్వాములు, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మహానారాయణ (భిక్ష) కార్యక్రమంలో స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం విజయనగరం పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త
శుక్రవారం, 25 నవంబర్ 2022

## ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి



– ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి

**వీరఘట్టం, నవంబర్ 24 ప్రభాతవార్త :** ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకుని తద్వారా ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి అన్నారు. గురువారం మండలంలోని వండువ గ్రామంలో 2023-24 సంవత్సరానికి సంబంధించి పనులు గుర్తించేందుకు జరిగిన గ్రామ సబలో ఆమె పాల్గొని మాట్లాడారు. వండువ పంచాయతీలోని పాపంపేట, శృంగరాయపురం గ్రామాల్లో 61 పనులను అధికారులు ప్రజల ఆమోదంతో గుర్తించారన్నారు. ఈ పనులను ఒక కోటి 74 లక్షల రూపాయల వ్యయంతో పనులు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేసారన్నారు. పంచాయతీలో 471 జాబ్‌కార్డులు ఉన్నాయని, వీటిని వేతనదారులు ఉపయోగించుకుని జీవనోపాధిని మెరుగు పర్చుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరికి వంద రోజులు పని దినాలు కల్పించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఎపిఓ జి.సత్యం నాయుడు అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో సర్పంచ్ మిడితాన కళ్యాణి, ఎంపిడిఓ రమణ, ఎపిడి జి.శ్రీహరిరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ పాపారావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రం ద్వారా విత్తనాలు పంపిణీ



**కొత్తూరు, నవంబర్ 24 ప్రభాతవార్త :** మండలంలోని మారుమూల లబ్బ గిరిజన పంచాయతీలో రైతు భరోసా కేంద్రం పరిధిలో గురువారం స్థానిక సర్పంచ్ తులాల రాజకుమారి చేతుల మీదుగా రబీలో రైతులు వేసుకునే మినుములు, పెసలు విత్తనాలను పంపిణీ చేశారు. ఈ మేరకు లబ్బ గ్రామానికి చెందిన 15 మంది గిరిజన రైతులకు విత్తనాలు సరఫరా చేశారు. ఒక్కో రైతుకు మినుములు 4 కేజీలు, పెసలు 4 కేజీలు చొప్పున ఆర్‌బికె ద్వారా అందించడమైంది. విత్తనాల పంపిణీలో పాల్గొన్న ఎపిసిఎన్ఎఫ్ ప్రాజెక్ట్ మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణస్వామి మాట్లాడుతూ రబీ కాలంలో మినుములు, పెసలు ప్రధాన పంటగా వేసుకుంటూ వాటిలో అంతర పంటలుగా బబ్బుర్లు, తోటకూర, గోంగూర, కట్టెజనుము తదితర పంటలు రైతులు వేసుకోవచ్చని ఆయన సూచించారు. అలాగే సరిహద్దు పంటలుగా మొక్కజొన్న కొర్రలు వేసుకోవాలన్నారు. విత్తనాలు వేసే ముందు బీజామృతంతో విత్తనశుద్ధి తప్పకుండా చేసుకోవాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లబ్బ పంచాయతీ సర్పంచ్ తులాల రాజకుమారి మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ గ్రామ వ్యవసాయ సహాయకులు సుధాకర్‌తో పాటు కొంత మంది రైతులు పాల్గొన్నారు.



## కార్తీక మాస వనభోజనాలు

**సంతకవిటి, నవంబర్ 24 ప్రభాతవార్త :** మండలంలో సోమన్నపేట, సంత కవిటి, మందరాడ, అక్కరపల్లి శ్రీహరి నాయుడుపేట పలు గ్రామాల్లో పూల పాడ్యమి సందర్భంగా కార్తీక మాస భక్తుల సాలగ్రహ పూజలు, కార్తీక దామోదరడికి పూజలు చేసి పంతుళ్లకు వస్త్రదానం, స్వయంపాకం, దీపదానం ఇవ్వడం జరిగింది. సోమన్నపేట గ్రామంలో కార్తీక మాస వన భోజనాలు పెట్టడం జరిగిందని భక్తులు యావన్మంది కార్తీక దామోర పూజలు నిర్వహించారు. కార్తీక మాసంలో చివరి రోజు కావడంతో పూలపాడ్యమి రావడంతో మహ అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్తీక మాసంలో పంతులుకు దానం చేస్తే మహా పుణ్యం అని భక్తులు నమ్మకం. కార్తీక మాసంలో శివున్ని ఆరాధిస్తే మహాపుణ్యం అని భక్తులు నమ్మకం.

## వాలంటీర్ పోస్టులకు ఇంటర్వ్యూలు



**సంతబొమ్మాళి, నవంబర్ 24 ప్రభాతవార్త :** వాలంటీర్ పోస్టులకు ధరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు ఎంపిడిఓ ఉమా సుందరి గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండలంలోని పలు పంచాయతీలో 14 వాలంటీర్ పోస్టులు ఖాళీగా ఉండగా దీని కోసం 23 మంది ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకున్నారు. డిపిఓ ఆదేశాల మేరకు ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సంబంధించిన ధృవపత్రాలు పరిశీలించి వారికి మౌఖిక పరీక్ష నిర్వహించామని ఎంపిడిఓ తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు ఈ నెల 25న నియామక పత్రాలు అందిస్తామని ఎంపిడిఓ ఉమాసుందరి అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కెబిఎస్ రామదాసు, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ బాధితునికి అంబేద్కర్ సేవా సంఘం ఆర్థిక సహాయం



**మందస, నవంబర్ 24 ప్రభాతవార్త :** మండలంలో ఇటీవల కాలంలో కిడ్నీ వ్యాధితో బాధ పడుతూ చికిత్స పొందుతున్న సిండిపూడి గ్రామానికి చెందిన యువకుడు దడ్డ ప్రశాంత్‌కి గురువారం కొత్తపల్లి గ్రామానికి చెందిన అంబేద్కర్ సేవా సంఘం సభ్యులు వైద్య ఖర్చుల నిమిత్తం 22,500 రూపాయలు అందించారు. ఈ సహాయ కార్యక్రమంలో కొత్తపల్లి అంబేద్కర్ సేవా సంఘం సభ్యులు గవ్వ భీమారావు, తెప్పల రవికుమార్, కొత్తపల్లి పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి సేనాపతి, ఈశ్వరరావు, మూలిపాడు సర్పంచ్ గుసిరి వెంకటరావు, ఉపాధ్యాయులు నగిరి కరుణాకర్, దుంపల మోహనరావు, సంక నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎక్‌నాలెడ్జ్‌మెంట్లు పంపిణీ



**కవిటి, నవంబర్ 24 ప్రభాతవార్త :** కవిటి పంచాయతీ పరిధిలో ఈక్రాప్ చేసిన రైతులకు ఫిజికల్ ఎక్‌నాలెడ్జ్ మెంట్లును పంపిణీ చేశారు. ఈ మేరకు సర్పంచ్ పూడి లక్ష్మణరావు వీటిని అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మాణిక్ శంకర్, జయకృష్ణ, పిన్నింటి జయరాం, ఇఓ వీరభద్రస్వామి, వ్యవసాయశాఖ సహాయకులు కళ్యాణ్ పాల్గొన్నారు.

## ముగిసిన షిరిడీసాయి 21వ శంకుస్థాపన వార్షికోత్సవం



**పాతపట్నం, నవంబర్ 24 ప్రభాతవార్త :** పాతపట్నం షిరిడీ గిరిపై వెలసిన శ్రీషిరిడిసాయినాధుని 21వ శంకుస్థాపన వార్షికోత్సవం బుధవారంతో ముగిసాయి. ఈ సందర్భంగా గత మూడు రోజులు పాటుపలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. చివరి రోజైన బుధ వారం ఆధ్యాత్మికవేత్త గురువులు, నెమలికొండ శాంతి ఆశ్రమ వ్యవస్థాపకులు సదానంద గురూజీ చే ఆధ్యాత్మిక ఉపన్యాసాలు చేయించారు. అదే విధంగా ఈనెల 3వ తేదీ నుంచి 21 వరకు అఖండ సాయి నామ సంకీర్తన కార్యక్రమం దిగ్విజయంగా సాగింది. చివరి రోజు బుధవారం భారీస్థాయిలో అన్నసంతర్పణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్లాకిమిడికి చెందిన రామనందదాస్ మహంతి, నిర్విసినానంద స్వామిజీ, పాతపట్నంకు చెందిన ఆధ్యాత్మిక వేత్త హరిదాసు మాస్టర్‌లు పాల్గొని అజ్ఞాత ఉపన్యాసాలు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధిపై మొదట పోరాటం చేసింది జనసేనే



**ఇచ్ఛాపురం, నవంబర్ 24 ప్రభాతవార్త :** ఉద్దానం కిడ్నీ వ్యాధిపై మొదట పోరాటం చేసింది జనసేన పార్టీ అని ఆ పార్టీ నియోజకవర్గ నాయకులు దాసరి రాజు చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నరసన్నపేట బహిరంగ సభలో చేసిన ప్రసంగంపై విమర్శించారు. 2017లో పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ కిడ్నీ బాధితులతో సమావేశం ఏర్పాటు చేసి అప్పటి తెలుగుదేశం ప్రభుత్వానికి డెడ్‌లైన్ విధించడంతో కదలిక వచ్చిందని చెప్పారు. కిడ్నీ బాధితులకు ఇస్తున్న 10వేల రూపాయల పింఛను పది వేల జీతం వచ్చే కాంట్రాక్ట్ ఉద్యోగస్తుల ఇంటిలో కుటుంబ సభ్యులకు వర్తింపజేయడం లేదని విమర్శించారు. పవన్‌కళ్యాణ్ డిమాండ్ మేరకు ఆర్‌ఓ ప్లాంట్లు, డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో తిప్పన దుర్యోధనరెడ్డి, కలియా గౌడో, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మాన పర్యటన విజయవంతం చేయండి



**కంచిలి, నవంబర్ 24 ప్రభాతవార్త :** రోడ్లు భవనాల శాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావు పర్యటనను విజయవంతం చేయాలని రాష్ట్ర బ్యూటిఫికేషన్ గ్రీనింగ్ ఛైర్మన్ నర్తు రామారావు, ఇచ్ఛాపురం నియోజకవర్గం ఇన్‌చార్జ్ పిరియా సాయిరాజ్ కోరారు. గురువారం కంచిలి ఎంపిపి దేవదాసు చాంబర్‌లో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ మంత్రి ధర్మాన ప్రసాదరావు ఇచ్ఛాపురం, కవిటి మండలాల్లో పలు ప్రారంభోత్సవాలకు, శంకుస్థాపనలకు విచ్చేస్తున్నారని, కొర్లాం జంక్షన్ వద్ద నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని సాదర స్వాగతం పలకాలని కోరారు.

**ఒక్క రాజధానితో అభివృద్ధి సున్నా :**

ఆంధ్ర రాష్ట్రం ఒక్క రాజధానితో ఏర్పాటుచేస్తే ఉత్తరాంధ్ర, రాయలసీమలకు అభివృద్ధి లేక వెనుకబడతాయని నర్తు రామారావు, పిరియా సాయిరాజ్ పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆంధ్రరాష్ట్ర వికేంద్రీకరణ చేయడానికి గొప్ప ముందస్తు ప్రణాళిక తీసుకోవడం ఎంతో హర్షించదగ్గ విషయమని అన్నారు. రాష్ట్ర ప్రజలంతా జగన్మోహన్‌రెడ్డి నిర్ణయానికి శిరాధార్యం పాటించాలన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వజ్జ మృత్యుంజయం, పిఎసిఎస్ అధ్యక్షులు గుమ్మిడి రాందాసు, ఆర్‌బికె అధ్యక్షులు లడ్డుకేశ్వరపాత్రో, మాజీ పిఎసిఎస్ అద్యక్షులు దుర్గాశి ధర్మారావులు పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా కొత్తమ్మతల్లిని దర్శించుకున్న ఎంపీ



**కోటబొమ్మాళి, నవంబర్ 24 ప్రభాతవార్త :** కోటబొమ్మాళిలో వేంచేసియున్న కొత్తమ్మతల్లిని శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు కుటుంబ సమేతంగా గురువారం దర్శించుకున్నారు. ముందుగా ఆలయ ప్రధాన ద్వారం నుంచి ఆలయ మర్యాదలతో ఆలయ సిబ్బంది టీడీపీ నాయకులు, కార్యకర్తలు మంగళవాయిద్యాలతో పురోహితుల మంత్రోచ్చరణల మధ్య గర్భగుడి వరకు తోడ్కొని వచ్చారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శించుకున్న వారిలో ఆయన తల్లి లలితకుమారి, సతీమణి శ్రావ్యలతో పాటు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, మాజీ ఎఎంసి అధ్యక్షురాలు వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, మాజీ ఎంపిపి తర్ర రామకృష్ణ, టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు బోయిన రమేష్, కోరాడ గోవిందరావు, మాజీ సర్పంచ్‌లు కమ్మకట్టు అప్పలరాజురెడ్డి, దేవాది సింహాద్రి, తంగుడు సునీల్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## గిరిజన గ్రామాల్లో బాదుడే బాదుడు



**సీతంపేట,ప్రభాతవార్త నవంబర్ 24 :** మన్యంలోని మారుమూల గ్రామాలైన జామితోట, ఉప్పరజమ్మి, అయ్యప్ప గూడ, పనసగూడ, సీడిమానుగూడ తదితర గ్రామాల్లో బాదుడే బాదుడు కార్యక్రమాన్ని నిర్వహించారు. పాల కొండ తెదేపా నియోజకవర్గ బాధ్యులు నిమ్మక జయక్రిష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గిరిజనుల నుండి మంచి స్పందన వచ్చింది.ఈ సందర్భంగా జయక్రిష్ణ మాట్లాడుతు నిరుపేదల నడ్డివిరిచిన ఈ వైసీపి ప్రభుత్వాన్ని రానున్న రోజుల్లో ప్రజలు భూస్థాపితం చేస్తారన్నారు.నిత్యవసర ధరలతో పాటు విద్యుత్,పెట్రోల్,డీజిల్,ఆర్టీసి చార్జీల పై కూడ వైకాపా ప్రభుత్వం బాదుడే బాదుడు అని అన్నారు.రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరిస్తే ప్రజలందరికి ఎంతో మేలు కలుగుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల గిరిజనులు పలు సమస్యలను జయక్రిష్ణకు విన్నివించారు.ఈ కార్యక్రమంలో తెదేపా మండల పార్టీ కన్వీనర్ సవరతోట మొఖలింగం,మాజీ ఎంపిపి సవర కుంపి,రాష్ట్ర ఎస్టీసెల్ అధ్యక్షులు బి.చంద్రావు, మాజీ సర్పంచ్ సూర్యారావు,సొడంగ,కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## పథకం పడకేసింది



**గార, నవంబర్ 24 ప్రభాతవార్త :** మండలంలో గార వంశధార నదిపై తలపెట్టిన ఎత్తిపోతల పథకం పడకేసింది. గత దేశం ప్రభుత్వ హయాంలో 2018న 275.63 లక్షల వ్యయంతో ఎత్తిపోతల పథకం మంజూరు చేశారు. అయితే ఈ పథకం ద్వారా గార, వమరవెల్లి, కళింగపట్నం పంచాయతీల్లో సుమారు 2200 ఎకరాలకు సాగు నీరందించడానికి ఈ పథకం శంకుస్థాపన చేశారు. అయితే అది ఇక్కడ పంపు హౌస్, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పనులు పూర్తయ్యాయి. నదిలో ఇన్‌ఫిల్టేషన్ బావి పనులు కూడా దాదాపు పూర్తి అయినా అది పూర్తి స్థాయిలో పని జరగక వినియోగంలోకి రాలేదు. అప్పటి ప్రభుత్వం ఎంత వరకు పనులు చేశాయో ఇప్పటికి అలాగే అర్ధాంతరంగా నిలిచిపోయాయి. జగన్ ప్రభుత్వం వచ్చి సుమారు మూడున్నరేళ్ల అయినా ఒక రూపాయి పని కూడా జరగలేదు. దీంతో ఈ శివారు రైతాంగానికి నిరాశే మిగిలింది. ఇప్పటికైనా పనులు పూర్తి చేసి ఈ ఖరీఫ్ నాటికైనా సాగు నీరందించాలని ఆయా రైతులు కోరుతున్నారు.

## గోల్డ్ మెడల్ సాధించిన కృష్ణకాంత్



**సోంపేట, నవంబర్ 24 ప్రభాతవార్త :** సోంపేట మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన గుంట కృష్ణకాంత్ ఎంఎస్సీ డేటా సైన్స్ అండ్ కంప్యూటింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించారు. ఈయన శ్రీసత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ కళాశాల బెంగుళూరులో చదువుతున్నారు. సొంత ఊరు బంటు కొత్తూరు పలాస మండలం అయినప్పటికీ చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయిన కృష్ణకాంత్‌ను వృత్తిరీత్యా ఉపాధ్యాయుడైన తన మామయ్య కామరాజు మాస్టారు చదివించారు. 1వ తరగతి నుంచి 8వ తరగతి వరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మామిడిపల్లి, 9 నుంచి ఇంటర్ వరకు నవోదయ వెన్నెలవలస మరియు బీటెక్ శ్రీసత్యసాయి ఇన్‌స్టిట్యూట్ బెంగుళూరులో చదివారు. కృష్ణకాంత్ మాట్లాడుతూ తన మామయ్య కామరాజు మాస్టారు ప్రోత్సాహంతోనే గోల్డ్ మెడల్ సాధించానని తెలిపారు. కృష్ణకాంత్ విజయం పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

### నాణ్యమైన విద్యను ప్రతి ఒక్కరికీ
## అందివ్వడమే ప్రభుత్వ ప్రధాన కర్తవ్యం



**పలాస, నవంబర్ 24 ప్రభాతవార్త :** పలాస మండలంలోని బ్రాహ్మణ తర్లా జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో బాలికల జూనియర్ కళాశాలను హైస్కూల్ ప్లస్‌గా ఉన్నతీకరణ ప్రారంభ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్యకార పశుసంవర్ధకశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ నాణ్యమైన విద్యను ప్రతి ఒక్కరికీ అందివ్వడమే ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని తద్వారా మనము ఉన్నత స్థితికి చేరుకోగమని ఆ దిశగా విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. దీనికి ఉదాహరణ నేడు గ్రామీణ ప్రాంతంలో విద్యార్థినులు పదవ తరగతి తర్వాత విద్య మానేయకుండా ఇక్కడే ఇంటర్మీడియెట్ చదువుకునే గొప్ప సదవకాశాన్ని ప్రతిఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొర్ల వైకుంఠరావు అధ్యక్షతన జరగగా మండల పరిషత్ అధ్యక్షులు ప్రతినిధి ఉంగ సాయి, జిల్లా ప్రాదేశిక సభ్యులు ప్రతినిధి మచ్చ ధనరాజు, గ్రామ సర్పంచ్ బాడాన పుష్ప, ఎంపిటిసి సభ్యురాలు తుంగాన రమణమ్మ, ఎంపిడిఓ రమేష్‌నాయుడు, ఎంఇఓ శ్రీనివాసరావు, పిఎసిఎస్ అధ్యక్షులు పైల వెంకటరావు, పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ రఘుపాత్రుని రమేష్‌బాబు, ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## ప్రతి మనిషికి ఆధ్యాత్మిక చింతన అవసరం



**ఆమదాలవలస, నవంబర్ 24 ప్రభాతవార్త :** ప్రతి మనిషికి ఆధ్యాత్మిక చింతన అవసరమని జిల్లా టీడీపీ పార్లమెంటరీ అధ్యక్షులు కూన రవికుమార్ అన్నారు. గురువారం ఆమదాలవలస మున్సి పాలిటీ పరిధికి చెందిన గేదెలవానిపేట గ్రామంలో ఉమా రామలింగేశ్వర శివాలయంలో నియోజకవర్గ జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధ్యక్షులు, మాజీ విప్ కూన రవికుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పేదవారికి ఆలయ ప్రాంగణం వద్ద వస్త్రదానం, అన్నదానం కార్యక్రమాలను నిర్వహించారు. కార్తీకమాసం శుద్ధపాడ్యమి సందర్భంగా ఈ ఆధ్యాత్మిక మరియు సేవా కార్యక్ర మాల్లో పాల్గొన్నట్లు కూన రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈయనతో పాటు మురళి, చిన్నారావు, బి.రామచంద్రమూర్తి, బి.శ్రీనివాసరావుశర్మ పాల్గొన్నారు.

## గ్రామ వాలంటీర్ల పోస్టులకు ఇంటర్వ్యూలు

**హిరమండలం, నవంబర్ 24 ప్రభాతవార్త :** 9 గ్రామ వాలంటీర్ల పోస్టులకు గాను గురువారం ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ బొడ్డేపల్లి శైలజ, ఈఓపిఆర్‌డి ఎస్.వెంకటేశ్వరరావులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండలంలోని కొండరాగోలు 2, పింద్రువాడ 2, తుంగతంపర 2, మహాలక్ష్మిపురం 2, హిరమండలం 1 గ్రామల్లో గ్రామ వాలంటీర్ల పోస్టులకు గాను 19మంది ఇంటర్వ్యూలకు హాజరైనట్లు ఎంపిడిఓ శైలజ తెలిపారు.

## నిధులు మంజూరు చేసిన సీఎంకు కృతజ్ఞతలు

**హిరమండలం, నవంబర్ 24 ప్రభాతవార్త :** పాతపట్నం నియోజకవర్గంలో త్రాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి అందుకు కృషి చేసిన ఎమ్మెల్యే రెడ్డికి వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు గురువారం కృతజ్ఞతలు తెలిపారు. హిరమండలంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు మీసాల రామకృష్ణ, పిఎసిఎస్ అధ్యక్షులు ఎ.వి.సురేష్, సర్పంచ్ దేవుదల సుందరమ్మ, ఉపసర్పంచ్ వెలమల బాలరాజులు గురువారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటు వంశధార నది అటు రిజర్వాయర్ పక్కన ఉన్న త్రాగునీటికి ప్రజలు పలు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే శాంతి సిఎం దృష్టికి తీసుకోచ్చారని నిధులు మంజూరు చేయాలంటూ సిఎం జగన్మోహన్‌రెడ్డికి కోరడంతో తక్షణమే స్పందిస్తూ 24వేల పనులుకు నిధులు విడుదల చేయడంతో ఆనందంగా ఉందన్నారు. నియోజకవర్గంలో 5 మండలాలకు 260 కోట్లు మంజూరుచేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం హర్షనీయమని అన్నారు. గత ప్రభుత్వాలు త్రాగునీటికి ఎలాంటి నిధులు మంజూరుచేయకపోవడం త్రాగునీటికి ప్రజలు ఇబ్బంది పడ్డారని వంశధార నది నుంచి రిజర్వాయర్‌కు అనుసంధానంగా ఎత్తిపోతల పథకానికి 176 కోట్లు రూపాయలతో లిఫ్ట్ ఇరిగేషన్ పథకం నిర్మాణంనకు అనుమతి, వంశధార నిర్వాశితులకు అదనపు పరిహారం కింద 216.71 కోట్లు మంజూరు చేయడంలో ఎమ్మెల్యే శాంతి కృషి ప్రశంసనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.పోలయ్య, పుల్లా రమణ, కె.భూలోక తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి సిరిపురం కార్యక్రమం



**మెళియాపుట్టి, నవంబర్ 24 ప్రభాతవార్త :** మెళియాపుట్టి మండలం వెంకటాపురం పంచాయతీ ఎగువ బందపల్లి మరియు పలు గ్రామాల్లో ఇంటింటికి సిరిపురం కార్యక్రమంలో భాగంగా విద్యావేత్త సిరిపురం తేజేశ్వరరావు ప్రతి ఇంటికి వెళ్లి పాతపట్నం నియోజకవర్గం యొక్క వెనుకబాటుకు కారణాలను వివరించారు. వెనుకబాటుకు కారణం స్థానికేతురులని అని దానికి ఉదాహరణ నియోజకవర్గంలో ఇప్పటి వరకు స్థాపించని అగ్నిమాపక కేంద్రమేనని, సరైన స్థానిక నాయకులు లేకపోవడం అని, కావున ఈ సారి 2024 ఎన్నికల్లో అసెంబ్లీ అభ్యర్థిగా పోటీలో ఉంటానని అన్నారు. 2024లో నన్ను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే మీ కోసం మన నియోజకవర్గం కోసం మీ కుటుంబ సభ్యుడిగా నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆయనతో పాటు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

ప్రభాత వార్త
రిపోర్టర్లు కావలెను
అభ్యర్థులకు కావలసిన అర్హతలు
–35 ఏళ్ళ లోపు వయస్సు –స్థానికంగా నివాసం ఇంటర్ లేదా–డిగ్రీ
రిపోర్టర్లు కావలెను
రాజాం, పొందూరు, వంగర, సారవకోట, శ్రీకాకుళం (స్టాఫ్ రిపోర్టర్), ఎచ్చెర్ల, లావేరు, పోలాకి, జి.సిగడాం, బామిని, నందిగాం, వజ్రపుకొత్తూరుకు రిపోర్టర్లు కావలెను. సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు : 9848306312, 9848997281

# ఎన్‌సి22 టైటిల్ 'కస్టడీ'

అక్కినేని నాగ చైతన్య, వెంకట్ ప్రభు క్రేజీ కాంబినేషన్ లో తెలుగు, తమిళ భాషల్లో రాబోతున్న చిత్రం రెండు నెలల కిందటే సెట్స్‌పైకి వెళ్లింది. ఎన్‌సి22 అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందు తున్న ఈచిత్రంలో కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోం ది. నాగచైతన్య కెరీర్ లో అత్యంత భారీ చిత్రాల్లో ఎన్‌సి 22 ప్రాజెక్టు ఒకటి.. శ్రీని వాసా సిల్వర్ స్క్రీన్ పతాకంపై శ్రీనివాస చిట్టూరి ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. నాగ చైతన్య పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ శుభాకాంక్షలు తెలు పుతూ అభిమానులకు సర్‌ప్రైజ్ అందించారు. ఈచిత్రానికి 'కస్టడీ' టైటిల్‌ను లాక్ చేశారు. ఈసందర్భంగా విడు దల చేసిన ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో నాగచైతన్య ఫెరోషియస్



అవతార్‌లో కన్పిం చారు. నిజాయితీ, దృఢ నిశ్చయంతో ఉన్న పోలీసు ఆఫీసర్ ఎ.శివ పాత్రలో అతను చూడాలనుకునే మార్పు కోసం అన్ని అసమానతలకు వ్యతిరేకంగా నిలబడి పోరాడతాడని పోస్టర్‌ను చూస్తే అర్థమైపోతోంది. శివ తాను నమ్మే విధానం కోసం తన సొంత వ్యవస్థతో పోరాటం చేస్తాడని ఫస్ట్‌లుక్‌లో స్పష్టమవు తోంది.. అరవింద్‌స్వామి విలన్ పాత్రలో నటిస్తుండగా, ప్రియమణి పవర్‌ఫుల్ పాత్రలో కన్పించ నుంది.. ఇళయరాజా, యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్నారు. పవన్‌కుమార్ సమర్పి స్తున్నారు.







లేటెస్ట్ ఈవెంట్ ఫొటో షూట్
హన్సిక మోత్వాని ప్రీవెడ్డింగ్ డే సెలబ్రేషన్

# మీ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తా నాన్నా: మహేష్ ట్వీట్





సూపర్‌స్టార్ మహేష్‌బాబు తాజాగా తన తండ్రి కృష్ణను గుర్తుచేసుకుంటూ సోషల్ మీడియాలో స్పందించారు. కృష్ణ బ్లాక్‌అండ్ వైట్ ఫొటోను ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు.. ఓ ఎమోషనల్ నోట్‌తోపంచుకున్నారు. .. ' నేను మీ వారస త్వాన్ని ముందుకు తీసుకెళతాను. నేను నిన్ను ఇంకా గర్వపడేలా చేస్తాను. లవ్ యూ నాన్న.. మై సూపర్‌స్టార్ అని పేర్కొన్నారు.. 'మీ జీవితం గొప్పగా సెలబ్రేషన్‌గా సాగింది. ఇది మీ గొప్పతనం.. మీరు మీ జీవితాన్ని నిర్భయంగా గడిపారు. డేరింగ్ అండ్ డాషింగ్ మీ స్వభావం.. నా స్ఫూర్తి నా ధైర్యం.. నేను చూసుకున్నదంతా.. నిజంగా ముఖ్యమైనవన్నీ అలాగే వెళ్లిపో యాయి.. కానీ విచిత్రమేమింటే.. నేను ఇంతకు ముందెన్నడూ లేనంగా బలంగా ఉన్నానని పిస్తోంది.. ఇపుడు నేను నిర్భయంగా ఉన్నాను. మీ కాంతి నాలో ఎప్పటికీ ప్రకాశిస్తుంది.. నేను మీ వారసత్వాన్ని ముందుకు తీసుకువెళతాను. అంటూ మహేష్

# స్టైలిష్‌గా మెగా పవర్‌స్టార్ లుక్!

మెగాపవర్ స్టార్ రామ్‌చరణ్ తాజాగా తన తదుపరి చిత్రం ఆర్‌సి 15 వర్కిం గ్ టైటిల్ మూవీ షూటింగ్ లో బిజీగా ఉన్నారు. ఈచిత్రానికి కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ శంకర్ షణ్ముగం దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రంలో కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తోది.. తాజాగా గురు వారం మెగా హీరో తన సోషల "మీడియాలో అతని హెయిర్ స్టైలిస్ట్ అలిమ్ హకీమ్‌తో ఉన్న ఫొటోలను అభిమానులతో పంచుకు న్నారు.. మరో వారం పాటు న్యూజి లాండ్‌లో పాటల చిత్రీకరణ ఉండనుంది. డిసెంబర్ మొదటి వారంలో యూనిట్ తిరిగి హైదరాబాద్‌కు చేరుకోనుంది..కాగా మిలిగిన భాగం చిత్రీకరణ డిసెంబర్ చివరివారంలో ప్రారంభంకానుంది.. ఈమేరకు కొత్త షెడ్యూల్‌ను రూపొందిం చనున్నారు. దిల్‌రాజుఈచిత్రాన్ని భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు థమన్ సంగీతం అందిస్తున్నారు.



# ఇంద్ర సినిమా గుర్తుకొస్తోంది

## 'రణస్థలి' ప్రీరిలీజ్ ఈవెంట్‌లో అశ్వనీదత్

సురెడ్డి విష్ణు సమర్పణలోన ఏజె ప్రొడక్షన్ పతాకంపై హీరో ధర్మ, హీరోయిన్స్ అమ్ము అభిరామ్, చాందిని రావు, నటులు సమ్మెట గాంధీ , బెనర్జీ, దిల్ రమేష్ , ఆర్ఆర్ఆర్ చంద్రశేఖర్, మధువ ఎణి, ప్రశాంత్ , శివ జామి, అశోక్ సంగా, నాగేంద్రతదితరులు నటిస్తున్న చిత్రం రణస్థలి.. పరశురామ్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్నారు. అనుపమ సూరెడ్డి నిర్మిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకని ఈచిత్రం ఈనెల 26న విడుదలకు సిద్ధమైంది. ఈచిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ రిలీజ్ చేస్తోంది.. ఈచిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ప్రముఖ నిర్మాత అశ్వనీదత్, హీరోలు ఆకాష్ పూరి,నందు , గౌతమ్‌తోపాటు యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. ఈసందర్భంగా అశ్వనీదత్ మాట్లాడుతూ, విజయ పిక్చర్స్ అధినేత వెంకటరత్నంగారు ఆ సంస్థను చాలా సక్సెస్‌ఫుల్‌గా 50 సంవత్సరాలు నడిపిన గౌరవ ప్రదమైన వ్యక్తి అనాన్రు. ఆయన తమకు గురుతుల్యులు వంటివారి అన్నారు. వారి అబ్బాయి విష్ణు విజయవాడలో కన్‌స్రక్షన్ బిజినెస్‌లో ఎంతో పేరుతెచ్చుకుని ఇపుడు సినిమా రంగంలోకి రావటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆయన తీసిన రణస్థలం సినిమా ట్రైలర్ , టీజర్‌లోని



కొన్ని సన్నివేశాలు చూస్తుంటే ఇంద్ర సినిమా గుర్తుకొస్తోందన్నారు. కచ్చితంగా ఈసినిమా హిట్ అవుతుందని అన్పిస్తోందన్నారు.విష్ణు ఏకధాటిగా 50 సినిమాలు తీయాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. వీడియో బైట్ ద్వారా దర్శకుడు పూరి జగన్నాథ్, హీరో ఆకాష్ పూరి, హీరో నందు, చిత్ర నిర్మాతలు విష్ణు, జ్యోతి, చిత్ర దర్శకుడు పరశురామ్ శ్రీనివాస్, నటుడు సమ్మెట గాంధీ, చిత్ర హీరో ధర్మ, హీరోయిన్ చాందిని, మరో హీరోయిన్ అభిరామి, కెమెరామెన్ జాస్టి బాలాజీ, ఆకాశ వీధుల్లో హీరో గౌతమ్ తదితరులు మాట్లాడారు.

# విశ్వక్‌సేన్ తొలిపాన్ ఇండియా మూవీ



యంగ్ ప్రామిసింగ్ హీరో విశ్వక్‌సేన్ తొలిపాన్ ఇండియా మూవీ 'దాస్ కా ధమక్కీ'.. షూటింగ్ పూర్తిచేసుకుని ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ దశలో ఉంది.. ఈచిత్రాన్ని ఫిబ్రవరిలో విడుదల చేస్తామని నిర్మాతలు ఇదివరకే వెల్లడించారు. కాగా గురువారం మేకర్స్ రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. వచ్చే ఏడాది ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 17న ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నట్టు తెలిపారు. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో విశ్వక్‌సేన్ లుక్ ఆకట్టుకుంది.. ఆయన టైటిల్ రోల్ పోషించటంతోపాటు చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. వన్మయే క్రియేషన్స్, విశ్వక్ సేన్ సినిమాస్ బ్యానర్లపై కరాటే రాజు నిర్మిస్తున్నారు. ఈసినిమాలో నివేదా పేతురాజ్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రానికి ప్రసన్నకుమార్ బెజవాడ డైలాగులు అందిసున్నారు. ఇటీవల మేకర్స్ విడుదల చేసిన ట్రైలర్ కు అద్భుతమైన స్పందన వచ్చింది. యాక్షన్, థ్రిల్లర్ ఎలిమెంట్స్ కూడిన రోమ్-కామ్‌గా రూపొందిస్తున్నారు. తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానున్న ఈచిత్రంలో రావు రమేష్, హైపర్ ఆది, రోహిణి, పృధ్వీరాజ్ తదితరులు నటిస్తున్నారు.

# చక్కటి ప్లానింగ్‌తో 'మణిశంకర్'

శివ కంఠమనేని, సంజన గల్రాని , ప్రియా హెగ్డే చాణక్య ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం మణిశంకర్.. డబ్బు చూట్టూ తిరిగే ఒక ఆసక్తికరమైన కథ, కథనాలతో యాక్షన్ ఎలిమెంట్స్ తో ఒక డిఫరెంట్ మూవీగా తెరకెక్కింది. ఈచిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వ బాధ్యతలను జివికె నిర్వహించారు. లైట్ హౌస్ సినీ క్రియేషన్స్ పతాకంపై కెఎస్ శంకరరావు, ఆచార్య శ్రీనివాసరావు, ఎం.ఫణిభూషణ్ సంయుక్తంగా నిర్మించారు. ఈచిత్రం యూనిట్ మీడియాతో




మాట్లాడింది.. హీరో శివ కంఠమనేనిమాట్లాడుతూ, సినిమా బాగా వచ్చింది.. ఒక సంఘటన చుట్టూనే ఈసినిమా అంతా తిరుగుతుందన్నారు. ఇందులో ఓ ఫిలాసఫీ కూడ ఉంటుందన్నారు. సినిమా ఫస్ట్‌సీన్ నుంచి చివరి సీన్ వరకు ప్రేక్షకుడు లీనమయ్యేలా ఉంటుం దన్నారు. సినిమా రెడీగా ఉందని, జనవరి మొదటివారంలో ప్రేక్షకుల ముందుకు రాబోతోం దన్నారు. సంజన మాట్లాడుతూ, కరోనా తర్వాత తనకు ఈ ఆఫర్ వచ్చిందన్నారు. మేకర్స్‌కు థాంక్స్ అని అన్నారు. శివ కంఠమనేని గారు ఎంతో బాగా నటించారన్నారు. ఆయన ఎంతో ఎత్తుకు ఎదగాలని కోరుకుంటున్నానని, ప్రభాకర్‌రెడ్డిగారితోపనిచేయటం హ్యాపీగా ఉందన్నారు. మా నిర్మాతలు చక్కటి ప్లానింగ్‌తో సినిమాను నిర్మించినట్టు తెలిపారు. దర్శకుడు టి.వెంకట్ కృష్ణన్ మాట్లాడారు.

# 'మట్టి కుస్తీ' నుంచి అందమైన పెళ్లిపాట

విష్ణు విశాల్ హీరోగా చెల్లా అయ్యావు దర్శకత్వంలో తెరకెక్కుతున్న స్పోర్ట్స్ డ్రామా 'మట్టి కుస్తీ'.. ఆర్‌టి టీం వర్క్స్, విష్ణు విశాల్ స్టూడియోస్ బ్యానర్లపై మాస్ మహారాజా రవితేజతో కలిసి విష్ణు విశాల నిర్మించిన ఈచిత్రం డిసెంబర్ 2న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. మట్టికుస్తీలో విష్ణు విశాల్‌కు జోడీగా ఐశ్వర్య లక్ష్మి హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే



విడుదలైన ఈచిత్రం ట్రైలర్‌కు అద్భుతమై స్పందన వచ్చింది.. తాజాగా ఈచిత్రం నుంచి చల్ చక్కటి చిలక ..పాటను విడుదల చేశారు. విష్ణు విశాల్ , ఐశ్వర్యలక్ష్మి ల అందమైన పెళ్లిపాట ఇది.. జస్టిన్ ప్రభాకరన్ ఈ పెళ్లి పాటను మళ్లీ మళ్లీ వినాలన్పించే క్యాచీ ట్యూన్‌గా కంపోజ్ చేశారు.. రెహామాన్ పాటకు చక్కని సాహిత్యం అందించారు. హేమచంద్ర వాయిస్ పాటకు మరింత ఆకర్షణ తెచ్చింది. ఈ పెళ్లి పాటలో విష్ణు విశాల్, ఐశ్వర్యలక్ష్మిల కెమిస్ట్రీ చూడముచ్చటగా ఉంది..

# అందరూ చూడాల్సిన సినిమా

అల్లరి నరేష్ తాజా చిత్రం 'ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం' ఈనెల 25న విడుదల కానుంది. ఏఆర్ మోహన్ దర్శకత్వం వహించారు. ఆనంది హీరోయిన్‌గా నటించింది. ఈ సందర్భంగా యూనిట్ మీడియాతో మాట్లాడింది.. అల్లరి నరేష్ మాట్లాడుతూ, ఈచిత్రం ఒక నిజాయితీగల సినిమా అన్నారు. మన చుట్టూ జరిగే కథ అన్నారు. సినిమా అద్భుతంగా వచ్చిందన్నారు. దర్శకుడు మోహన్ ఆర్ట్ డైరెక్టర్ బ్రహ్మకడలి, మ్యూజిక్ డైరెక్టర్ శ్రీచరణ్ అందరూ మంచి వర్క్‌చేశా




రన్నారు. చివరి 20 నిముషాల్లో చాలా కీలకమైన యాక్షన్ సీక్వెన్స్ ఉంటాయన్నారు. నిర్మాతగా రాజేష్‌కుమంచి పేరొస్తుందని అన్నారు. అందరూ కష్టపడి ఇష్టపడి చేసిన సినిమా అన్నారు. కొత్త ప్రయత్నంతో ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈచిత్రం తప్పకుండా అందరూ చూడాల్సిన సినిమా అన్నారు. కార్యక్రమంలో ఆనంది, నిర్మాత రాజేష్ దండా, దర్శకుడు ఏఆర్ మోహన్, నిమ్మకాయల ప్రసాద్, శ్రీచరణ్ పాకాల, అబ్బూరి రవి తదితరులు ప్రసంగించారు.



## శత్రుచర్లకు మన్యం జిల్లా కిరీటం

**కురుపాం, నవంబర్ 24 ప్రభాతవార్త :** శత్రుచర్ల పరిషత్‌రాజును పార్వతీ పురం మన్యం జిల్లా వైసిపి పార్టీ జిల్లా అద్యక్షులుగా పార్టీ అద్యక్షుడు, ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మంత్రి వర్గం పునర్నిర్మాణం తరువాత ప్రతి జిల్లాకు పార్టీ జిల్లా అద్యక్షులను నియమించారు. అప్పుడు కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్ప శ్రీవాణికి జిల్లా పగ్గాలు అప్పగించారు. పార్టీ కోసం, పార్టీ తన ప్రాణంగా ఉంటున్న పరిషత్ రాజుకు అరుకు పార్లమెంటు నియోజకవర్గ పార్టీ అద్యక్షుడుగా నియమించారు. ఈ జిల్లా పరిధిలో ఉన్న కురుపాం, పాలకొండ, పార్వతీపురం, సాలూరు నియోజక వర్గంలో శత్రుచర్ల కుటుంబానికి మంచి పలుకుబడి, గుర్తింపు ఉంది. అందుకే చురుకైన యువకులు, రాజకీయ అనుభవం ఉన్న పరిషత్‌రాజుకు పార్టీ అభివృద్ధికి అతని సేవలు అవసరంగా భావించిన పార్టీ మన్యం జిల్లా పగ్గాలు ఇచ్చారు. జిల్లా పార్టీ అధ్యక్షులుగా ఎన్నికవ్వటంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నేడు డిగ్రీ కాలేజ్‌లో జగనన్న క్రీడా సంబరాలు



**సాలూరు, నవంబర్ 24 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాదికార సంస్థ ఆధ్వర్యంలో నేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రౌండ్‌లో జగనన్న క్రీడా సంబరాలు నిర్వహిస్తున్నామని జిల్లా క్రీడల చీఫ్ కోచ్ ఎస్.వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం ఉదయం డిప్యూటీ సిఎం రాజన్నదొర చేతుల మీదుగా జగనన్న క్రీడా సంబరాల లోగో పోస్టర్‌ను విడుదల చేశారని చీఫ్‌కోచ్ ఈ మేరకు ఒక ప్రకటన ద్వారా స్థానిక విలేకర్లకు తెలిపారు. ఆయన వివరాలు ప్రకారం 50 లక్షల క్యాష్‌ప్రైజ్‌తో కబడ్డీ, వాలీబాల్, క్రికెట్ పోటీలను నియోజకవర్గ జిల్లా, జోనల్, రాష్ట్రస్థాయిలలో నాలుగు దశలలో నిర్వహించడం జరుగుతుందని వివరించారు. జిల్లాలో నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలలో నిర్వహిస్తున్నామని చెప్పారు. డిగ్రీ కళాశాల మైదానంలో నియోజకవర్గస్థాయి ఎంపికలు ఉదయం 8 గంటలకు నుంచి జరుగుతాయని, క్రీడలలో పాల్గొన్నవారు ధృవపత్రాలతో రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలియజేశారు.

## త్వరలో గ్యాస్ సిలిండర్‌పై కోడ్ అమలు



**శృంగవరపుకోట, నవంబర్ 24 ప్రభాతవార్త :** గ్యాస్‌సిలిండర్ వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం త్వరలో తీపికబురు అందించనుంది. ఇక గ్యాస్ లిసిండర్‌పై క్యుఆర్‌కోడ్ వ్యవస్థను అమలు చేయనుంది. గ్యాస్ సిలిండర్ ఏజెన్సీ నుంచి డెలివరీ అవుతుంది, ఎక్కడ ఫిల్ చేశారు, ఎన్ని కేజీలు బరువు ఉందనే వివరాలు ఈ క్యుఆర్‌కోడ్ ద్వారా తెలియనుంది. గ్యాస్ సిలిండర్ బరువు కేజి నుంచి సుమారు రెండు కేజీల వరకు తగ్గుతున్నట్లు పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ క్యుఆర్ కోడ్‌ను అమలులోకి తీసుకురానున్నట్లు తెలుస్తోంది. మరో మూడు నెలల్లో గ్యాస్ సిలిండర్‌పై క్యుఆర్ కోడ్ పూర్తి స్థాయిలో అందుబాటులో రానున్నట్లు సమాచారం. మరి గ్యాస్ సిలిండర్ వినియోగదారులకు ఇది తీపి కబురే.

## పాకీ వీధిలో అన్నదాన కార్యక్రమం



**రామభద్రపురం, నవంబర్ 24 ప్రభాతవార్త :** స్థానిక పాకీవీధిలో అభయాంజ నేయ విగ్రహం ఏర్పాటు చేసి సంవ త్సరం అయిన సందర్భంగా, గురు వారం కారంగి శ్రీను లక్ష్మీదంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అలాగే గ్రామ సర్పంచ్ రవ్వా ఈశ్వరరావు, ఉప సర్పంచ్ చింతల రామకృష్ణలు పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలకు మేము కూడా ముందుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పస్వాములు, శివస్వాములు, దుర్గాదేవి స్వాములు తదితరులు పాల్గొన్నారు.


## ప్రజా సమస్యలపై అధికారులకు నిర్లక్ష్యమేలా?

### – సాధారణ సర్వసభ్య సమావేశంలో అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం



**బొబ్బిలి, నవంబర్ 24 ప్రభాతవార్త :** ప్రజా సమస్యలు పదేపదే తెలియ జేస్తున్నా నిర్లక్ష్యం వహించడం మంచిది కాదని ఎమ్మెల్యే అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి శంబంగి లక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు మాట్లాడుతూ విద్యా, విద్యుత్ ఇరిగేష్ శాఖలవారీగా సమీక్ష చేసి సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పడం కాదు క్షేత్రస్థాయిలో పని ఎంత వరకు పూర్తి చేశారన్నది కావాలని వారిపై తీవ్ర స్థాయిలో అసహనం వ్యక్తం చేసారు. ధాన్యం కొనుగోలుపై సభ్యులకు వచ్చే సమస్యలపై ఆయన సున్నితంగా సమాదానం చెప్పారు. గతంలో మనం ఇబ్బందులు పడ్డాం దానిని ఆసరాగా తీసుకొని దళారులకు ఇవ్వవద్దని, మీపంటను సచివాయంలో నమోదు చేసువాలని, అనంతరం మీరు గన్నీలను సమకూర్చ కొండి దానికి 3.39 రూపాయలు మీ ధాన్యం సొమ్ముతో కలిపి, కళాశీల కూలి కూడా 21 రోజుల్లో మీ అకౌంటుకు వేస్తారన్నారు. విద్యుత్ సమస్యలపై విద్యుత్ శాఖకు ఎన్నిసార్లు చెప్పినా ఫలితం లేకుండా ఉందని, సభ్యులు ఏకరవు పెట్టారు. దీనితో సహనం కోల్పోయి మీ పనితీరు మార్చుకోవాలని ఇరిగేషన్ శాఖవారికి కూడా హెచ్చరించారు. అనంతరం 2022-23,2023-24 బడ్జెట్ ఖర్చులు అన్ని పోయి రూ.17002382.00 ఉన్న నిల్వ తేల్చారు. 23-24 సంవత్సరాని అంచనా విలువ 17002382 రూపాయులు, రాబడులు 831786510, మొత్తం రూ.848788892 చెల్లింపులు వ్యయంగా రూ.827889140, మిగులు బడ్జెట్ రూ.20899752 అని నిర్ణయించి ఆమోదం తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి శంబంగి వేణు గోపాలనాయుడు, జెడ్పటీసి సంకిలి శాంతకుమారి, ఎంపిడిఒ అల్లు భాస్కరరావు, ప్రజా ప్రతినిధులు వివిధ శాఖాధికారులు పాల్గొన్నారు.

## పెదవేమలి అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించిన పిఒ



**గంట్యాడ, నవంబర్ 24 ప్రభాతవార్త :** పెదవేమలి గ్రామంలో గల ఐదు అంగన్వాడీ కేంద్రాలను ఐసిడిఎస్ పిఒ ఉమాభారతి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాలలో రికార్డులను పరిశీలించి సూచనలు అందజేశారు. ప్రీస్కూల్ విద్యార్థుల తక్కువగా ఉన్నందున గ్రామంలో తక్షణమే సర్వే చేపట్టి ప్రీస్కూల్ విద్యార్థుల సంఖ్య పెరిగేటట్టు చర్య తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ఎస్సీ కాలనీలో గల అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించగా అపరిశుభ్రంతో కేంద్రం ఉన్నందున మెమో ఇస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, బాలింతలు గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

## నోడల్ సెక్రటరీల పనితీరుపై ఆరోపణలు!

### – ఓ ప్లానింగ్ సెక్రటరీ రూటే సెప "రేట్"
### – కమిషనర్ ఆశయానికి తూట్లు



**విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 24 ప్రభాతవార్త :** విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కొంతమంది వార్డు సచివాలయాల నోడల్ సెక్రటరీల పనితీరుపై అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి. నగరంలో వార్డు సచివాలయాల పని తీరును మెరుగుపరిచేందుకు, సచివాలయాల నుంచి ఎప్పటికప్పుడు సమాచారం సేకరించేందుకు, మోనటరింగ్ చేసేందుకు కొద్ది రోజుల క్రితం నోడల్ సెక్రటరీలను కమిషనర్ శ్రీరాములునాయుడు నియమించారు. నగరపాలక సంస్థలో 60 సచివాలయాలు ఉన్నాయి. ఆయా సచివాలయాలకు సంబంధించి ఒక్కొక్క విభాగం నుంచి ఒక్కొక్క సెక్రటరీని ఎంపిక చేసి బాధ్యతలు అప్పగించారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా ప్రజానీకానికి పారదర్శకమైన సేవలు సకాలంలో అందించాలనే సదుద్దేశ్యంతో ఏర్పాటు చేసిన నోడల్ సెక్రటరీల పనితీరును కొంతమంది సెక్రటరీలు అపహస్యం చేస్తున్నారు. ముఖ్యంగా ప్లానింగ్ విభాగానికి చెందిన ఓ సెక్రటరీ చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు తెలిసింది. కమిషనర్ దగ్గర ఉత్తముడిగా పేరు తెచ్చుకున్న ఆ ఉద్యోగి 'మామూళ్ల'కు అలవాటుపడినట్లు తెలిసింది. ఇన్‌ఛార్జ్ బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్‌గా వ్యవహరిస్తున్న ఆ ఉద్యోగి టౌన్‌ప్లానింగ్‌లో భవన నిర్మాణాల అనుమతుల మంజూరుకు సంబంధించిన ఫైళ్ళ క్లియరెన్స్ చేయడానికి అమ్యామ్యాలకు పాల్పడుతున్నట్లు తెలిసింది. ఈ వ్యవహారంపై నగరపాలకసంస్థ కమిషనర్ శ్రీరాములు నాయుడు ప్రత్యేకంగా దృష్టిసారించారని పలువురు కోరుతున్నారు.

## ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు : ఎమ్మెల్యే అప్పలనర్సయ్య



**గజపతినగరం, నవంబర్ 24 ప్రభాతవార్త :** ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందజేస్తున్న ఘనత తమ ప్రభుత్వానిదేనని స్థానిక ఎమ్మెల్యే బొత్స అప్పల నర్సయ్య అన్నారు. గురువారం సాయంత్రం మండలంలోని పురిటిపెంట మామిడిడబంద కాలనీలో ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. కాలనీలో ప్రతి ఇంటికి వెళ్ళి సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతున్నదీ... లేనిదీ అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ఇంకా పరిష్కారం కాని సమస్యలు ఏమైనా ఉంటే తనదృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. మునుపెన్నడూ జరగని అభివృద్ధి, సంక్షేమ పథకాలు జగన్మోహన్‌రెడ్డి అమలు చేసి చూపుతోందన్నారు. అభివృద్ధి చేసి చూపుతున్నాం కాబట్టే ఇంటింటి కెళ్ళి ధైర్యంగా మాట్లాడుతున్నామన్నారు. ఎమ్మెల్సీ డాక్టర్ సురేష్‌బాబు మాట్లాడుతూ నిరంతరం ప్రజల సంక్షేమ కోసం ఆలోచించే ఏకైక ముఖ్యమంత్రి జగన్మో హన్‌రెడ్డి మాత్రమే అన్నారు. రాష్ట్రంలో ఎన్నోవిప్లవాత్మకమైన మార్పులు పరిశీలనలో తీసు కొచ్చిన ఘనత జగన్మోహన్‌రెడ్డిదేనన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గారతవుడు, ఎంపిపి బెల్లాన జ్ఞానదీపిక, ఎఎంసి చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, ఎంపిడిఒ కె.కిశోర్‌కుమార్, తహశీల్దార్ మరడాన అరుణకుమారి, ఇఒ జనార్ధనరావు, ఉప సర్పంచ్ మండల సురేష్, రేగసురేష్, బూడి వెంకటరావు, కరణం ఆదినారాయణ, బెల్లాన త్రినాథరావు, సామంతుల పైడిరాజు, కర్రి రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## షిరిడీ సాయి ఆలయంలో అన్న సమారాధన



**పాచిపెంట, నవంబర్ 24 ప్రభాతవార్త :** మండలంలోని కర్రివలస గ్రామంలో వెలసిన షిరిడీ సాయి ఆలయం ప్రాంగ ణంలో శ్రీకాకుళం వాస్తవ్యులుచే అన్న సమారాధన గురువారం జరిగింది. ఆల యంలో ప్రతి గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్ర మానికి వివిధ గ్రామాల నుంచి భక్తులు స్వామివారి ఆశీర్వాదములు తీసుకుని అన్నప్రసాదం స్వీకరించారు. ఆసక్తికలిగిన అన్నదాన కార్యక్రమానికి సహకరించాలని ఆలయ నిర్వాహకులు కోరుతున్నారు. ఆంగ్లంలో ఏకైక షిరిడీ సాయి ఆలయం కర్రివలస గ్రామంలో ఉండటంతో ఆలయానికి భక్తులు తాకిడి ఎక్కువగా ఉంటుంది.

## ప్రతిభను వెలికి తీయడమే యువజనోత్సవాల ఉద్దేశ్యం



**పార్వతీపురం, నవంబర్ 24 ప్రభాతవార్త :** విద్యార్థులలో నిగూఢంగా ఉన్న ప్రతిభను ప్రోత్సహించడమే యువజ నోత్స వాల ఉద్దేశమని స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో ప్రదర్శించి ప్రతిభకు మరింత పదును పెట్టే అవకాశం ఉంటుందని ఆయన చెప్పారు. యువజన సర్వీసులశాఖ ఆధ్వర్యంలో గురువారం శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి యువజనోత్సవాలను ఎమ్మెల్యే గురువారం జ్యోతి ప్రజ్వలన చేసి, స్వామి వివేకానందుని చిత్రపటానికి పూలమాల వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వామివివేకానంద జయంతి వేడుకల సందర్భంగా జిల్లాస్థాయి యువజ నోత్సవాలను మొట్టమొదటగా జిల్లాలో జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవడం యువత వల్ల సాధ్యమన్నారు. సాంస్కృతిక పోటీలలో భాగంగా జానపద నృత్యాలు, జానపద గీతాలు, సాంప్రదాయ గాత్రం, వాయిద్యాలు పోటీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోటీలో గెలుపొందిన మొదటి, ద్వితీయ, తృతీయ విజేతలకు బహుమతులు, సర్టిఫికేట్లను అందజేస్తామన్నారు. పోటీలలో ప్రధమ స్థానంలో గెలుపొందిన విజేతలను డిసెంబర్ 13 నుంచి 15 వరకు గుంటూరులో జరిగే రాష్ట్రస్థాయి యువజనోత్సవాలకు పంపించడం జరుగుతుందని ఆయన వివరించారు. రాష్ట్రస్థాయిలో విజేతలు 2023 జనవరి 12 నుంచి 16 వరకూ జరిగే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొం టారని ఆయన పేర్కొన్నారు. వివిధ కళాశాల విద్యార్థినుల ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమంలో సెట్విజ్ సిఇఒ బి.రామానందం, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చలపతిరావు, సెట్విజ్ మేనేజర్ మూర్తి, వివిధ కళాశాల అధ్యాపకులు, ఐఆర్‌పిడబ్ల్యు సంస్థ అధ్యక్షులు ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

## బిఎల్‌ఒలు అప్రమత్తంగా ఉండాలి!



**గరుగుబిల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త :** మండల రెవెన్యూ కార్యాలయంలో గురువారం తహశీల్దార్ అజూరఫీజాన్ అద్యక్షతన బిఎల్‌ఒ అందరికీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ శుక్ర వారం చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ వస్తున్న తరుణంలో మండలంలో బిఎల్‌ఒలు అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతీ పోలింగ్ కేంద్రంలో బిఎల్‌ఒలు అందుబాటులో ఉంటూ ఆరు రకాల రిజిస్ట్రేషన్ పత్రాలను నింపి సిద్ధం చేయాలన్నారు. ఫారం (18) మెదటివిడత ప్రచురణలో ఆక్షేపణలు, చేర్పులు ఉంటే తెలియజేయాలన్నారు. ఓట్లుకు సంబంధించి అన్ని విషయాలు స్పష్టంగా వివరించడమైంది. మండలంలో పట్టభద్రుల ఓట్లు దరఖాస్తులు 666 రాగా అందులో రెండేసి పేర్లుతో 62 తిరస్కరించడమైంది. మొత్తం 604 ఓట్లు ప్రచురణ చేయడమైంది. ఎవరైనా దరఖాస్తు చేసుకోవాలన్నచో డిసెంబర్ 9 తేదీవరకు చేసుకోవచ్చునన్నారు. డిసెంబర్ 30 తేదీన తుది జాబితా వెల్లడిస్తామన్నారు. ఇందులో భాగంగా నీటితీరువా వసూళ్ళు వేగవంతం చేయాల న్నారు. అలాగే రీసర్వేలో ఐదు గ్రామాలు క్షేత్రస్థాయిలో శివ్వాం, సాంబన్నవలస, సంతోష పురం మరుపెంట గ్రామాల్లో రికార్డులు పరిశీలించడమైందన్నారు. ఫారం (6) తయారు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఉప తహశీల్దార్ పి.ఎస్.లక్ష్మీకుమార్, ఆర్.ఐలు ఉన్నారు.

శ్రీకాకుళం విజయనగరం పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త
శుక్రవారం, 25 నవంబర్ 2022

## పారదర్శక పాలన అందిస్తున్న ప్రభుత్వంపై విమర్శలా?

### చిన్న పిల్లలతో రాజకీయాలేంటి? – టీడీపీపై జెడ్పి చైర్‌పర్సన్ ధ్వజం



**విజయనగరం (ప్రభాత వార్త) :** పాదర్శకంగా పరిపాలన ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి సారధ్యంలో అందిస్తుంటే ప్రతిపక్షానికి చేసేందుకు ఏమీ లేక విమర్శలు చేస్తున్నారని టీడీపీపై జెడ్పి చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు ధ్వజమెత్తారు. గురు వారం జెడ్పి మీటింగ్ హాల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అర్హతే ప్రమాణికంగా ప్రభుత్వం ప్రతీ ఒక్కరికి అందిస్తుందన్నారు. ఉమ్మడి జిల్లాలో జలజీవన్ మిషన్ క్రింద తొలి విడతలో 270 కోట్ల రూపాయలతో ఇంటింటికి కుళాయి పనులు చేపట్టామని, 70 శాతం పూర్తయ్యాయన్నారు. రెండో విడతలో 856 కోట్ల రూపాయలతో ఏడాది కాలంలో పూర్తి చేసేవిధంగా సుమారు రెండున్న లక్షల కుళాయి కనెక్షన్‌లు గ్రామంలోని ప్రతీ కుటుంబానికి ఇస్తామన్నారు. పట్టణ ప్రాంతాల్లో విజయనగరం, బొబ్బిలి, సాలూరులో ఇప్పటికే పనులు చేపట్టామని, నెల్లిమర్లలో త్వరలో చేపడతామని చెప్పారు. భూగర్భ జలాలు పుష్కలంగా ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేస్తామన్నారు. ప్రభుత్వ నిధులు, ఉపాధి హామీ నిధులు జోడించి జిల్లాలోని వివిధ సాగునీటి ప్రాజెక్టుల క్రింద పంట కాలువలను పూడిక తీసే పనులు చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేసామన్నారు. రబీలో పంటలు తక్కువగా సాగవుతాయని, ఆ కొద్ది మేరకు పంటలకు వారి సొంత జల వనరులను వినియోగించుకోవాలని కోరారు. ప్రాజెక్టులు క్రింద సాగునీరు రబీకి ఉండదని పరోక్షంగా చెప్పారు. ఉమ్మడి జిల్లాలో 120 కోట్ల రూపాయలతో రహదారుల అభివృద్ధికి ఆర్ అండ్ బి ద్వారా ప్రతిపాదనలు పంపామన్నారు. మార్కెటింగ్ శాఖ నిధులు 100 కోట్ల రూపాయలతో గ్రామీణ రహదారులు అభివృద్ధి చేస్తున్నామన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణం శంకుస్థాపన కార్యక్రమం త్వరలో జరుగుతుందన్నారు. గిరిజన యూనివర్సిటీ పనులు కూడా త్వరలోనే సకారమవుతాయని చెప్పారు. తెలుగుదేశం పార్టీ వారి హాయంలో చేసింది ఏమీ లేక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సాధ్యంలోని ప్రభుత్వంపై అర్ధం లేని విమర్శలు చేస్తున్నారని ఖండించారు. చీపురుపల్లిలో సమగ్ర సంక్షేమ వసతి గృహం అభివృద్ధికి తామంతా చర్యలు తీసుకున్నామని, అయితే టీడీపీ నాయకులు హాస్టల్‌కు వెళ్లి అక్కడ విద్యార్థులు చేత చెప్పించిన మాటలు చిన్న పిల్లలతో రాజకీయం చేసినట్లుగా ఉన్నా యని విమర్శించారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో రైతులు పండించిన ధాన్యం కొనుగోళ్లలో ఏ ఒక్క రైతుకు ఇబ్బందులు రానీయమని స్పష్టం చేశారు. జిల్లాలోని 800 సచివాయాలకు సుమారు 170 కోట్ల రూపాయలు అభివృద్ధి పనులకు కేటాయించారని చెప్పారు. టీడీపీ ఎలాంటి కార్యక్రమాలు చేసినా ప్రజల మద్దతు మాకేనన్నారు.

## ఘనంగా అదితి గజపతిరాజు పుట్టిన రోజు వేడుకలు



**విజయనగరం (ప్రభాత వార్త) :** విజయనగరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పూసపాటి అదితి గజపతి రాజు పుట్టిన రోజు వేడుకలను టిఎన్ ఎస్‌ఎఫ్, తెలుగు యువత నాయకులు ఘనంగా నిర్వహించారు. విజయ నగరం పార్లమెంట్ టిఎన్‌ఎస్‌ఎఫ్ ఉపాధ్యక్షులు బెవర భరత్, రాయపాటి సంతోష్, పీతాల కోదండరాం, బందారు రాజేష్, హర్ష రాజు, శ్రీను, ఇమ్రాన్, నరేష్ తదితరులు కలిసి సారధి వెల్ఫేర్ అసోసియేషన్‌లో ఉంటున్న వికలాంగ విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వికలాంగ విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు.

**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
రెడ్డిపల్లి బ్రాంచ్ (02771), మెయిన్ రోడ్, రెడ్డిపల్లి, విశాఖపట్నం జిల్లా - 531219.
ఫోన్ : 81433 56388, Email: sbi.02771@sbi.co.in

**(Rule 8(1)) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రెడ్డిపల్లి బ్రాంచ్, విశాఖపట్నం జిల్లా** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 సందలి సెక్షన్ 13(2)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: 1) శ్రీ ఆదిరెడ్డి వినోద్,** తండ్రి: రామునాయుడు (లేటు), డి.నెం.40-2-150, కాంతినగర్, హరగోపాల స్కూల్ దగ్గర, కైలాసపురం, విశాఖపట్నం-530024. **వేరొక చిరునామా:** డి.నెం.1-17/3-5, రామమందిరం వెనుక, చెరువు దగ్గర, గోకపేట, విజయనగరం-535003. **2) శ్రీ ఆదిరెడ్డి వరలక్ష్మి,** భర్త: ఎ.వినోద్, డి.నెం.40-2-150, కాంతినగర్, హరగోపాల స్కూల్ దగ్గర, కైలాసపురం, విశాఖపట్నం-530024. **వేరొక చిరునామా:** డి.నెం.1-17/3-5, రామమందిరం వెనుక, చెరువు దగ్గర, గోకపేట, విజయనగరం-535003 **3) మెస్సర్స్ మానస ఏజన్సీస్,** ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీ ఆదిరెడ్డి వినోద్, డి.నెం.40-2-150, కాంతినగర్, హరగోపాల స్కూల్ దగ్గర, కైలాసపురం, విశాఖపట్నం-530024 **(A/c Nos:Home Loan: 39094203457,SBI Suraksha: 39097880889; Cash Credit: 37172463481; FITL:40394226453; FITL: 39608019719: GECL : 39467658982)** వారు **తేది.16.09.2022** నాటికి చెల్లించవలసిన **రూ.71,99,351.00** (అక్షరాల డెభై ఒక లక్షల తొంభై తొమ్మిది వేల మూడు వందల యాభై ఒక రూపాయులు మాత్రమే) + **తేది:17-09-2022** కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం భవిష్య వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు, ఇతర ఖర్చులు మొదలగునవి కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.16-09-2022న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత/హామీదారు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు 2002 సందలి రూలు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని **22-11-2022న స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.16.09.2022** నాటికి చెల్లించవలసిన **రూ.71,99,351.00** (అక్షరాల డెభై ఒక లక్షల తొంభై తొమ్మిది వేల మూడు వందల యాభై ఒక రూపాయులు మాత్రమే) + **తేది:17-09-2022** వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు, ఇతర ఖర్చులు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రెడ్డిపల్లి బ్రాంచ్, విశాఖపట్నం జిల్లా** వారి ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలు/హామీదారు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు/హామీదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**తనఖా స్థిరాస్తి వివరములు:**

విజయనగరం జిల్లా, విజయనగరం సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు (పడమర), విజయనగరం 1వ బిట్, గోకపేట, రెవెన్యూ వార్డు నెం.35, సర్వే నెం.33/25, ప్లాటు నెం.164లోని 117 చ॥గ॥లు లేదా 97.82 చ॥మీ॥లలో క్రింద అంతస్తు, మొదటి అంతస్తు మరియు రెండవ అంతస్తులు యొక్క ఏరియాలు క్రింద అంతస్తు 800 చ॥అ॥లు, మొదటి అంతస్తు 800 చ॥అ॥లు మరియు రెండవ అంతస్తు 800 చ॥అ॥ల పరిధిలో కొత్త డోర్ నెం.1-17/3-5, (పాత డోర్ నెం.1-18), కొత్త మున్సిపల్ అసెస్‌మెంట్ నెం.1093028772 (పాత అసెస్‌మెంట్ నెం.66861) ఎలక్ట్రిసిటీ కనెక్షన్ నెంలు. 121103R031 043740, 121103R031 048283 & 121103R031 068171తో గల అర్‌సిసి రూఫ్ రెసిడెన్షియల్ ఇల్లు శ్రీ ఆదిరెడ్డి వినోద్, తండ్రి: రామునాయుడు (లేటు) గారి పేరున కలదు. **(డాక్యుమెంట్ నెం.686/2020, తేది:25-01-2020ప్రకారం) హద్దులు : ఐటమ్ నెం.1 (విస్తీర్ణం 81 చ॥గ॥లు లేదా 67.72 చ॥మీ॥లు): తూర్పు :** ఐటమ్ నెం.2 మరియు గోకా రంగయ్య గారి స్థలం, **పడమర :** గోకా భీమారావు గారి స్థలం, **దక్షిణం :** దెబరికి అప్పల నరసమ్మ గారి ఇల్లు, **ఉత్తరం :** దారి. **కొలతలు : తూర్పు నుండి పడమర :** 28.00 అ॥లు లేదా 8.53 మీ॥లు, **ఉత్తరం నుండి దక్షిణం :** 26.00 అ॥లు లేదా 7.92 మీ॥లు.,
**ఐటమ్ నెం.2 (విస్తీర్ణం 36 చ॥గ॥లు లేదా 30.10 చ॥మీ॥లు): తూర్పు :** మున్సిపల్ సిమెంట్ రోడ్డు, **పడమర :** ఐటమ్ నెం.1, **దక్షిణం :** దెబరికి అప్పల నరసమ్మ గారి ఇల్లు, **ఉత్తరం :** గోకా రంగయ్య గారి స్థలం. **కొలతలు : తూర్పు నుండి పడమర :** 18.00 అ॥లు లేదా 5.48 మీ॥లు, **ఉత్తరం నుండి దక్షిణం :** 18.00 అ॥లు లేదా 5.48 మీ॥లు.,

**తేది : 22-11-2022** సం/- అధీకృత అధికారి / చీఫ్ మేనేజర్
**ప్రదేశం : విజయనగరం** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రెడ్డిపల్లి బ్రాంచ్

## కేన్‌మామను కొనేవారెవరు?



**న్యూఢిల్లీ:** భారత్‌తోమూడు టి20ల సిరీస్‌లో కివీస్‌జట్టు ఓడిపోయిన నేపథ్యంలో వచ్చేనెల 23వ తేదీ జరిగే ఐపిఎల్ మినీ వేలంలో న్యూజిలాండ్ కెప్టెన్ కేన్‌విలియమ్సన్‌ను ఎవరు కొంటారన్న సందేహాలు పెరుగుతున్నాయి. ఐపిఎల్ గురించి కేన్‌మామనే మీడియా ప్రతినిదులు ప్రశ్నిస్తే స్పందించిన కేన్ విలియమ్సన్ అదంతా నాచేతుల్లో ఉండదుకదా ఆజట్లు తమకు తమ జట్టుకు ఏంకావాలో అదే వెదుక్కొంటారు. ఆస్థాయిలోనే నిర్ణయాలు తీసుకుంటారు. అలాంటివన్నీ అక్కడేజరుగుతాయి. నేను వేచి చూడటం తప్ప ఏమీ చెయ్యలేను కదా అని జవాబిచ్చాడు. మినీవేలానికిముందు కేన్‌మామను సన్‌రైజర్స్ జట్టు వేలానికి వదిలేసింది. తన కెప్టెన్సీలో గత ఏడాది ఆరెంజ్ ఆర్మీ పెద్దగా రాణించలేదు. ఆడిన 14 మ్యాచ్‌ల్లో కేవలం ఆరింటిలోనే నెగ్గింది. కేన్‌మామకూడా అంతగా రాణించలేదు. జట్టును నడిపించాల్సిన కెప్టెన్ అయినా 19.64 సగటుతో కేవలం 216 పరుగులుమాత్రమేచేసాడు. వీటిలో ఒక అర్ధశతకం ఉంది. మిగిలినమ్యాచ్‌లన్నీ కలిపి కేన్‌మామచేసింది 160ప్లస్‌పరుగులే. పేలవంగా ఆడటం వల్లనే ఆతడిని సన్‌రైజర్స్ వదిలించుకుంది. ఆతనితో పాటు రూ.10 కోట్లుపెట్టి కొన్న నికోలస్ పూరన్‌ను కూడా వదిలేసింది. గత ఏడాది ఐపిఎల్‌లో ఎంతమాత్రం నికోలస్ రాణించలేదు.



## జిమ్‌లో బోల్డ్‌గా కోహ్లీ కసరత్తులు

**ముంబయి:** టి20 ప్రపంచకప్‌తర్వాత విశ్రాంతి తీసుకున్న విరాట్‌కోహ్లీ కొద్దిరోజులపాటు కుటుంబంతో సంతోషంగా గడిపి త్వరలోనే బంగ్లాదేశ్ టూర్‌కు సిద్ధం అవుతున్నాడు. ఈనేపథ్యంలో జిమ్‌లో కోహ్లీ చెమటోడుస్తూ ఫిట్‌నెస్‌పై శ్రద్ధపెట్టాడు. జిమ్‌సెషన్‌లో పాల్గొన్న విడియోను విరాట్ ఇన్‌స్టాలో పోస్టుచేసాడు. ట్రెడ్‌మిల్‌పై పరిగెడుతూ చొక్కా విప్పి బరువులను లాగుతున్న దృశ్యాలను కోహ్లీ అభిమానులకు చూపించాడు. ఈ విడియోకు కోహ్లీ ఫ్యాన్స్ ఫిదా అయిపోయారు. కోహ్లీ సహచరుడు సూర్యకుమార్ యాదవ్‌అయితే చిరుత ఎమోజీని పోస్టుచేసి మాజీ కెప్టెన్‌ను చిరుతతో పోల్చాడు. కండలు తిరిగే దేహం సొంతంచేసుకున్న కోహ్లీ శాకాహారి కావడం గమనార్హం. ఒకప్పుడు బటర్‌చికెన్‌ను ఇష్టంగా ఇనత్న విరాట్ నాన్‌వేజ్‌మానేశాక కూరగాయలు ఎక్కువ తింటున్నాడు. గుడ్లు, రెండుకప్పుల కాఫీ, క్వినోవా, స్పినాక్‌తోపాటు దోసెలు ఆహారంగా తీసుకుంటున్నట్లు తెలిపాడు. 2018 దక్షిణాఫ్రికా పర్యటనలో కోహ్లీకి సెర్వికల్ స్పైన్ సమస్య వచ్చింది. ఈ సమస్య తీవ్రంగా ఇబ్బందిపెట్టి సరిగా నిద్రపట్టేదికాదని అందువల్లనే మాంసాహారం మానేసానని ఎంతో ఉపకరించిందన్నాడు.



## కెనడాపై బెల్జియం విజయభేరి

### గెలిచే ఛాన్స్ వినియోగించుకోలేని కెనడా

**దోహా:** ఖతార్‌లోజరుగుతున్న ఫిఫా ఫుట్‌బాల్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌పోటీల్లో కెనడా బెల్జియం జట్లమధ్య జరిగిన పోటీలో బెల్జియం విజేతగా నిలిచింది. ఆట ప్రారంభంనుంచీ తన జోరుచూపించిన కెనడా జట్టు చివరికి వాటిని గోల్స్‌గా మలుచుకోలేకపోయింది. అదేసమయంలో తమకు దక్కిన ఛాన్స్‌ను బెల్జియం ప్లేయర్ మిచీ బాట్సుషాయి గోల్స్‌గా మలిచాడు. దీనితో తొలి అర్ధభాగం చివరికి బెల్జియం 1:0తో ఆధిక్యతంతో నిలిచింది. అంతకుముందు బెల్జియం ఆటగాడు యానిక్ కారస్కో బాక్సులోచేసిన తప్పువల్ల ఆతనికి ఎల్లోకార్డుచూపించడంతో కెనాడాకు పెనాల్టీకిక్‌కూడా లభించింది. అయితే బెల్జియం గోల్‌కీపర్ థిబాట్ కర్టాయిస్ ముందుకు ఉరికి గోల్ అడ్డుకున్నాడు. ఈ ఛాన్స్‌ను కెనడా ఉపయోగించుకోలేకపోయింది. తొలి అర్ధభాగంలో అధిక్యంతోనిలిచిన బెల్జియం జట్టు రెండో హాఫ్‌లో కూడా అదే రెట్టించిన ఉత్సాహంతో నిలిచింది. ఫస్టాఫ్‌తో పోలిస్తే ఆటతీరుకూడా మెరుగుపరుచుకున్నారు. కెనడా కూడా తీవ్రస్థాయిలోనే పోరాడింది కానీ గోల్స్ చేయలేకపోయింది. ఈవిజయంతోగ్రూప్‌ఎఫ్‌లో తొలివిజయంసాధించిన జట్టుగా బెల్జియం నిలిచింది. ఫిఫా వరల్డ్‌కప్ గ్రూప్‌దశలో వరుసగా ఎనిమిది విజయాలు సాధించిన జట్టుగా బ్రెజిల్ రికార్డును బెల్జియం సమంచేసింది. జట్టు మిడ్‌ఫీల్డర్ డిబ్రూన్‌కు ప్లేయర్ ఆఫ్‌దిమ్యాచ్ అవార్డు దక్కింది. ఈగ్రూప్లఓమూడు పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. అంతకుముందు ఈగ్రూప్‌లో క్రోయేషియా, మొరాకోలు కూడా తలపడ్డాయి. కానీ ఈ మ్యాచ్‌డ్రాగా ముగిసింది. దీనితో రెండుజట్లకు చెరొకపాయింట్ లభించింది.

## కామెరూన్‌పై స్విట్జర్లాండ్ గెలుపు



**దోహా:** ఖతార్‌వేదికగాజరుగుతున్న ఫిఫా వరల్డ్‌కప్ పోటీల్లో స్విట్జర్లాండ్ బోణీ కొట్టింది. గ్రూప్‌జిలో భాగంగా గురువారం కామెరూన్‌తోజరిగిన మ్యాచ్‌లో స్విట్జర్లాండ్ 1:0తో విజయంసాధించింది.మ్యాచ్‌లో తొలి అర్ధభాగం ఎలాంటి గోల్‌లేకుండానే ముగిసింది. అయితే రెండో అర్ధభాగం మొదలైన కాసేపటికే ఆట 47వ నిమిషంలో స్విట్జర్లాండ్ ఆటగాడు బ్రీల్ ఎంబోలో తన సహచర ఆటగాడినుంచి వచ్చిన సూపర్‌పాస్‌ను చక్కగా వినియోగించుకుని గోల్‌చేసాడు. దీనితో స్విట్జర్లాండ్ 1:0తో ఆధిక్యంలోకి వెళ్లింది. తర్వాత పలుమార్లు రెండుజట్లు అటాకింగ్ స్థాయిలో ఆడినా మరో గోల్‌రాలేదు. నిర్ణీత సమయం ముగిసాక ఇచ్చినఅదనపు సమయంలోకూడా స్విట్జర్లాండ్‌కు గోల్‌ఛాన్స్ వచ్చినా మిస్‌చేసుకుంది. ఈలోగా గడువుపూర్తికావడంతో స్విట్జర్లాండ్ విజేతగా నిలిచింది. అయితే మ్యాచ్‌లో గోల్ కొట్టినా జట్టులోని ఆటగాడు బ్రీల్ ఎంబోలో తన సక్సెస్‌ను ఎంజాయ్‌చేయలేకపోయాడు. కారణం ఆతడు కామెరూన్ వాస్తవ్యుడు కావడం. తన సొంతదేశంపైనే గోల్‌కొట్టిన ఎంబోలో కామెరూన్‌లోనే పుట్టిపెరిగాడు. పరిస్థితుల ప్రభావంతో స్విట్జర్లాండ్‌కు వచ్చాడు. అక్కడే ఫుట్‌బాల్‌కెరీర్‌ప్రారంబించి ఇపుడు స్విట్జర్లాండ్‌కు ప్రాతినిద్యం వహిస్తున్నాడు. అందుకే గోల్‌చేసినా సొంతదేశంపై గోల్‌రావడంతో సెలబ్రేట్‌చేసుకోలేకపోయాడు.

## కివీస్‌తో నేడు వన్డేసిరీస్‌కు భారత్‌జట్టు రెడీ



**ఆక్లాండ్:** న్యూజిలాండ్‌తోజరిగే మూడు వన్డేల సిరీస్‌కోసం భారత్ జట్టు సిద్ధం అవుతోంది. కెప్టెన్‌గా శిఖర్‌ధావన్‌సేన ఇప్పటికే ఆక్లాండ్‌చేరుకుని ప్రాక్టీస్‌ప్రారంభించింది. టి20లకు కెప్టెన్‌గా ఉన్న హార్ధిక్ పాండ్యా వన్డేలకు ఎంపిక కాలేదు. ఆతడితోపాటు ఇషాన్‌కిషన్, భువనేశ్వర్‌కుమార్, హార్షల్‌పటేల్‌లకు వన్డేజట్టులో స్థానం ఇవ్వలేదు. వన్డేసిరీస్‌లో భారత జట్టును శిఖర్‌దావన్ నడిపిస్తున్నాడు. ఈనేపథ్యంలో ఓపెనర్లుగా ధావన్‌తోపాటు శుభ్‌మన్‌గిల్‌లు వస్తారనిఅంచనా. ఇక బౌలింగ్‌లోకూడా మార్పులు జరుగుతాయి. భువీ, హర్షల్‌పటేల్‌ల స్థానాల్లో శార్ధూల్ ఠాకూర్, దీపక్‌చాహర్‌లు ఉంటారని చెపుతున్నారు. అదేసమయంలో ఉమ్రాన్ మాల్లిక్ వన్డేల్లో అరంగేట్రంచేయవచ్చనికూడా అంచనా. ప్రధాన స్పిన్నర్‌గాయుజువేంద్రచాహల్ ఉంటాడు. రెండోస్పిన్నర్‌గా దీపక్ హుడాను ఆడిస్తారని చెపుతున్నారు. దాంతో వాషింగ్టన్‌సుందర్‌కు నిరాశతప్పదు. సంజుశాంసన్ తన చివరి అంతర్జాతీయ సిరీస్‌ను దక్షిణాఫ్రికాతోజరిగే వన్డేసిరీస్‌లో ఆడాడు. మూడు మ్యాచ్‌ల్లోనూ నాటౌట్‌గా నిలిచాడు. అయినా శాంసన్‌కు మళ్లీ ఛాన్స్ రాలేదు. కివీస్‌తోముగిసిన మూడు మ్యాచ్‌ల టి20 సిరీస్‌లో బెంచ్‌కే పరిమితం అయ్యాడు. అదేసమయంలో వరుసగా విఫలం అవుతున్న రిషబ్‌పంత్‌కు ఛాన్స్‌లు ఇస్తున్నారు. ఇదే ఇపుడు విమర్శలకు తావిస్తోంది. కనీసం వన్డేసిరీస్‌లో అయినా శాంసన్‌కు ఛాన్స్ ఇవ్వాలని కోరుతున్నారు. ఈక్రమంలో పంత్‌వైపే ఉంటారా లేక శాంసన్‌ను ఆడిస్తారా అన్నది అంతుబట్టకుండా ఉంది. ఆక్లాండ్‌లో వర్షం పడేసూచనలున్నాయి. అయితేశుక్రవారం అంతగా ఉండకపోవచ్చని వాతావరణ శాఖప్రకటించింది. భారత కాలమానం ప్రకారం ఉదయం ఏడుగంటలకు ప్రారంభం అవుతుంది. తుదిజట్టులో శిఖర్‌ధావన్, శుభ్‌మన్‌గిల్, శ్రేయస్‌అయ్యర్, సూర్యకుమార్‌యాదవ్, సంజూసామ్సన్, రిషబ్‌పంత్, దీపక్‌హుడా, శార్ధూల్‌ఠాకూర్; దీపక్ చాహర్, అర్ష్‌దీప్‌సింగ్, ఉమ్రాన్ మాలిక్, యుజ్వేంద్రచాహల్‌లు ఉంటారని అంచనా.

## పసికూనపై చెలరేగిన స్పెయిన్

### 7:0తో మ్యాచ్ గెలుపు



**దోహా:** ఖతార్‌లోజరుగుతున్న ఫిఫా ప్రపంచ కప్‌పోటీల్లో స్పెయిన్‌జట్టు చెలరేగింది. పసికూన కోస్టారికాను 7 గోల్స్‌తో చిత్తుచేసింది. అంతకుముందు ఇదే గ్రూప్‌లో బలమైన జర్మనీకి జపాన్‌షాకిచ్చింది. ఈ తర్వాత జరిగిన మ్యాచ్‌ను స్పెయిన్ సీరియస్‌గా తీసుకుంది. కోస్టారికాకు ఏమాత్రం ఛాన్స్ ఇవ్వకూడదని ముందునుంచే చెలరేగింది. మ్యాచ్ మొదటి అర్ధభాగంలో బంతి 85శాతం స్పెయిన్ ఆటగాళ్లవద్దనే ఉందంటే వాళ్లు ఎంత దూకుడుచూపించారో తెలుస్తోంది. స్పెయిన్ చివరగా ఆడిన ఐదు మ్యాచ్‌లో నాలుగు విజేతగా నిలిచి ఒక్కమ్యాచ్‌లో ఓడింది. అదేజోరును ప్రపంచకప్‌లోకూడా కొనసాగించేందుకు నిర్ణయించింది. కోస్టారికా కూడా తక్కువేమీ తినలేదు. చివరి ఐదు మ్యాచ్‌ల్లో నాలుగింట గెలిచి ఒకటి డ్రాచేసుకుంది. ఈ ప్రపంచకప్‌లోకూడా పెద్ద ఆఫ్‌సెట్‌లు చూపించాలని భావించినా వారి జోరుకు స్పెయిన్ కళ్లెంవేసింది. స్పెయిన్‌కెప్టెన్ లూయిస్ ఎన్రిక్ ఆలోచించిన తర్వాతనే ఆడేజట్టును ఎంపికచేసుకున్నాడు. జట్టును వరల్డ్‌కప్ చివరిదశకు తీసుకెళ్లేందుకు వ్యూహాత్మకంగా ఉన్నాడు. ఆటమొదలైన 11 నిమిషాల్లోనే స్పెయిన్ తొలిగోల్‌చేసింది. కోస్టారికా తేరుకునేలోపే మరో రెండు గోల్స్‌చేసింది. తొలి అర్ధభాగం 3:0తో ఆధిక్యంలో ఉంది. భారీ ఆధిక్యం సాధించాక స్పెయిన్ కొంత నెమ్మదిస్తుందని కోస్టారికాకు ఊరటకలుగుతుందని భావించినా స్పెయిన్‌జట్టు వేరే ప్లాన్‌తో బరిలోకి దిగింది. రెండో అర్ధభాగంలో ఎడాపెడా గోల్స్‌కోసం ప్రయత్నించింది. ఒకరితర్వాత ఒకరుగా స్పెయిన్ ఆటగాళ్లు గోల్స్‌కోసం ప్రయత్నించారు. చివరకు రెండో అర్ధభాగంలో మరో నాలుగు గోల్స్ పూర్తిచేసారు. మ్యాచ్‌ను 7:0తో ముగించి మిగిలిన జట్లకు హెచ్చరికలు పంపించింది. స్పెఇయన్ ఆటగాళ్లలో ఆరుగురు ఈఏడు గోల్స్‌చేసారు.

## విక్రయానికి బిస్లరీ కంపెనీ

**న్యూఢిల్లీ, నవంబరు 24:** ప్రముఖ ప్యాకేజ్డ్ వాటర్ వ్యాపార సంస్థ బిస్లరీని విక్రయించనున్నట్లు ఆ కంపెనీ చైర్మన్ రమేష్ చౌహాన్ తెలిపారు. కొనుగోలుదారుల కోసం అన్వేషణ జరుగుతోందన్నారు. అందులో భాగంగా టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ సహా మరికొన్ని కంపెనీలతో చర్చలు జరుపుతున్నట్లు పేర్కొన్నారు. అయితే ఇప్పటికే టాటా గ్రూప్‌తో రూ.7వేల కోట్లకు డీల్ ఖరారైందంటూ వస్తున్న వార్తల్లో నిజం లేదని ఆయన తేల్చి చెప్పారు. బిస్లరీ విక్రయానికి గత కారణాన్ని వివరిస్తూ తన కుమార్తె వ్యాపార నిర్వహణపై పెద్దగా ఆసక్తి చూపడం లేదని, అందుకే దీన్ని నిర్వహించడానికి ఎవరో ఒకరి చేతుల్లో పెట్టాలి కాబట్టి అమ్మాలనుకుంటున్నట్లు కూడా ఆయన తెలిపారు. మూడు



దశాబ్దాల క్రితం చౌహాన్ తమ సాఫ్ట్ డ్రింగ్స్ వ్యాపారాన్ని బెవరేజెస్‌లో దిగ్గజ సంస్థ కోకా-కోలాకు విక్రయించారు. థమ్సప్, గోల్డ్ స్పాట్, సిట్రా, మాజా, లిమ్కా బ్రాండ్లను 1993లో కోకా-కోలాకు బదలీ చేశారు. ఇందులో థమ్సప్ ఇప్పటికే బిలియన్ డాలర్ బ్రాండ్‌గా అవతరించింది. 2024 నాటికి కల్లా మాజా కూడా ఈ మైలురాయిని అధిగమిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. 2016 లో బిస్లరీ ద్వారా చౌహాన్ తిరిగి సాఫ్ట్ డ్రింక్స్ వ్యాపారంలోకి అడుగుపెట్టారు.

## ఉద్యోగులకు అమెజాన్ బెదరింపులు

**వాషింగ్టన్, నవంబరు 24:** భారత్‌లో తమ ఉద్యోగుల తొలగింపు ప్రక్రియను అమెజాన్ వేగవంతం చేసింది. ఈ నెల 30వ తేదీలోపు స్వచ్ఛందంగా రాజీనామా చేయాలని కొంతమంది ఉద్యోగులను కోరింది.తద్వారా కంపెనీ అందించే బెనిఫిట్స్‌తో అమెజాన్‌ను విడిచి వెళ్లిపోవాలని చెప్పింది.

అమెజాన్ ప్రపంచవ్యాప్తంగా ఈ వారం దాదాపు 10వేల మంది ఉద్యోగులను విధుల నుంచి తొలగించింది. భవిష్యత్తులో మరింత మందికి ఉద్వాసన పలికే అవకాశం ఉంది. ఈ నేప



థ్యంలో కంపెనీలో పని చేస్తున్న అనేక మంది భారతీయ ఉద్యోగులు స్వచ్ఛంద విభజన కార్యక్రమం (వీఎస్పీ)కోసం ప్లాన్ చేస్తున్నారు. కంపెనీ వారి ఒప్పందాన్ని ముగించే బదులు స్వచ్ఛందంగా రాజీనామా చేయ వలసిందిగా అమెజాన్ కూడా కోరుతోంది. అమెజాన్ ఎక్స్‌పీరియన్స్ అండ్ టెక్నాలజీ టీమ్‌లో ఎల్1 నుంచి ఎల్7 బ్యాండ్‌లో పని చేస్తున్న కొంతమంది భారతీయ ఉద్యోగులు కంపెనీ స్వచ్ఛంద విభజన కార్యక్రమానికి అర్హులు అంటూ ఒక నోటీసు అందుకున్నారు. దీన్ని కోరే ఉద్యోగులు ఈ నెల 30వ తేదీలోపు సంతకం చేయాల్సి ఉంటుంది. నిర్ణీత గడువులోపు తమ సమ్మతి తెలిపేఉద్యోగులు కంపెనీ అందించేఇతర ప్రయోజనాలు పొందేందుకు కూడా అర్హులు అవుతారు. భారత కాలమానం ప్రకారం నవంబరు 30వ తేదీ ఉదయం 6.30 గంటలలోపు స్మార్ట్ ఫారమ్‌ల వచ్చే వీఎస్పీ దరఖాస్తులను మాత్రమే స్వీకరిస్తామని అమెజాన్ స్పష్టంచేసింది. ఉద్యోగులు వీఎస్పీపై సంతకం చేసినట్లయితే వారు 22వారాల వరకు మూల వేతనం పొందేందుకు అర్హులు. అలాగే ప్రతి ఆరు నెలల సర్వీస్‌కు ఒక వారం మూల వేతనం అందుకుంటారు. ఇన్సూరెన్స్ బెనిఫిట్ పాలసీ ప్రకారం ఆరు నెలల పాటు మెడికల్ ఇన్సూరెన్స్ కవరేజీని లేదా దాని బదులుగా సమానమైన బీమా ప్రీమియం మొత్తాన్ని పొందేందుకు ఉద్యోగులు అర్హులు అవుతారు.

## భారత్‌కు అప్పగింతపై సుప్రీంకు వెళతా: నీరవ్ మోడీ!

**లండన్, నవంబరు 24:** పరారీలో ఉన్న వజ్రాల వ్యాపారి నీరవ్ మోడీ తనను భారత్‌కు అప్పగించాలన్న తీర్పును యుకే సుప్రీంకోర్టులో అప్పీలు చేసుకోవడానికి అనుమతి కోరుతూ లండన్ హైకోర్టులో వ్యాజ్యం దాఖలుచేశారు. మానసిక అనారోగ్యం దృష్ట్యా తనను భారత్‌కు అప్పగించొద్దంటూ ఆయన చేసుకున్న విన్నపాన్ని ఇటీవలే కోర్టు తిరస్కరించిన విషయం విదితమే. ఆత్మహత్య చేసుకునే ముప్పు ఉందన్న కారణంతో నీరవ్‌ను భారత్‌కు అప్పగించకుండా ఉండడం సరికాదని న్యాయస్థానం తేల్చి చెప్పింది. పంజాబ్ నేషనల్ బ్యాంకును రూ.11వేల కోట్ల మేరకు మోసగించి నీరవ్ మోడీ బ్రిటన్‌కు పారిపోయిన విషయం విదితమే. నీరవ్‌ను భారత్‌కు అప్పగించడానికి సమ్మతిస్తూ గతేడాది అప్పటి హోంమంత్రి ప్రీతి పటేల్ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ నీరవ్ లండన్ హైకోర్టులో అప్పీల్ చేసుకున్నారు. ఈ అప్పీల్‌పై ఈ యేడాది ఆరంభం నుంచి విచారణ జరిపిన



న్యాయస్థానం ఆయన అభ్యర్థనను తిరస్కరించింది. అయితే హైకోర్టు తీర్పును 14 రోజుల్లోగా నీరవ్ సుప్రీంకోర్టులో సవాల్ చేసుకునే వెసులుబాటు ఉండడంతో తాజాగా ఆయన అందుకు అనుమతి కోరారు. అక్కడ కూడా ఆయనకు ప్రతికూల నిర్ణయం వెలువడితే యూరోపియన్ కోర్టు ఆఫ్ హ్యూమన్ రైట్స్ నుంచి 39వ రూల్‌ను కోరుకునే అవకాశం కూడా ఉంటుంది.

## ఐపిఓకు ధర్మజ్ కార్ప్ గార్డ్

**న్యూఢిల్లీ, నవంబరు 24:** ఆగ్రో కెమికల్స్ తయారీ సంస్థ 'ధర్మజ్ కార్ప్ గార్డ్' ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ ఈ నెల 28 నుంచి మొదలు కానుంది. 30వ తేదీన ఇష్యూ ముగుస్తుంది. ఒక్కో షేరుకు ధరల శ్రేణిగా3 రూ.216-237ను ప్రకటించింది. గరిష్ట ధర ప్రకారం చూస్తే ఈ ఐపిఒ ద్వారా కంపెనీ రూ.251 కోట్ల వరకు సమీకరించనుంది. రూ.216 కోట్ల విలువ చేసే షేర్లను తాజా జారీ ద్వారా, మరో 14.83 లక్షల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ ద్వారా విక్రయించనుంది. ఐపిఒ రూపంలో కంపెనీకి సమకూరే రూ.216 కోట్లను గుజరాత్‌లోని బరూచ్‌లో తయారీ కేంద్రం ఏర్పాటుకు వినియోగించనుంది. అలాగే మూలధన అవసరాలకు, రుణాలను చెల్లించేందుకు ఉపయోగించుకోనుంది. పురుగు మందులు, శిలీంద్ర సంహారిణి రసాయనాలు, సూక్ష్మ ఎరువులు తదితర ఉత్పత్తులను ధర్మజ్ తయారు చేస్తోంది. 25కుపైగా దేశాలకు తన ఉత్పత్తులను ఎగుమతి చేస్తోంది.



## బీమా కంపెనీలకు ఐఆర్‌డిఎఐ ఆదేశాలు

**న్యూఢిల్లీ, నవంబరు 24:** ఔట్ పేషెంట్ (ఒపిడి), ఇతర సేవలను అందించేందుకు డాక్టర్ల నెట్‌వర్క్, ఇతర ఆరోగ్య రంగ నిపుణులతో రిజిస్ట్రీ ఏర్పాటు చేసుకోవాలని, బీమా రంగ నియంత్రణ, అభివృద్ధి సంస్థ (ఐఆర్‌డిఎఐ) కోరింది. 'ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ కింద నేషనల్ హెల్త్ అథారిటీ ఆరోగ్య సంరక్షణ నిపుణుల రిజిస్ట్రీ(హెచ్‌పిఆర్)ని ఏర్పాటు చేసింది. ఇందులో నమోదిత డాక్టర్లు, ఇతర ఆరోగ్య రంగ నిపుణుల వివరాలు ఉన్నాయి. దేశవ్యాప్తంగా ఆధునిక, సంప్రదాయ ఆరోగ్య సేవలను అందించేందుకు ఇది సాయపడుతుంది. సాధారణ, ఆరోగ్య బీమా కంపెనీలు కూడా పాలసీదారులకు ఒపిడి, ఇతర సేవలు అందించేందుకు వీలుగా, ఈ హెచ్‌పిఆర్ సాయంతో డాక్టర్లు లేదా ఆరోగ్య రంగ నిపుణులతో నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకోవాలని ఐఆర్‌డిఎఐ తన ఆదేశాల్లో పేర్కొంది. మెడికల్ ప్రాక్టీషనర్ల గుర్తి, ధృవీకరణకు హెచ్‌పిఆర్ ఐడిని ఉపయోగించుకోవాలని సూచించింది.



## రిలయన్స్, టిసిఎస్, ఐటిసి కొనుగోళ్ల మద్దతు

**ముంబై, నవంబరు 24:** అంతర్జాతీయ సానుకూల సందేశాలతో దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిసాయి. దాదాపు అన్ని రంగాల షేర్లు లాభాలతో రికార్డుల మోత మోగించాయి. సెన్సెక్స్ 62,252 పాయింట్ల వద్ద రికార్డు గరిష్టానికి చేరింది. నిఫ్టీ కూడా యేడాది గరిష్టానికి చేరింది. అలాగే బ్యాంకింగ్ షేర్లు లాభాలంతో బ్యాంకు నిఫ్టీ రికార్డు హైకి చేరింది. చివరి నిమిషాల్లో రిలయన్స్, టిసిఎస్, ఐటిసిల్లో కొనుగోళ్లు జోరందుకోవడంతో కూడా మార్కెట్లకు ఊతమిచ్చినట్లయింది. చివరికి సెన్సెక్స్ 762 పాయింట్లు పెరిగి 62,272 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ కూడా 247 పాయింట్ల లాభంతో 18,514 పాయింట్ల వద్ద నిలిచింది. ముఖ్యంగా ఐటి, ఎఫ్‌ఎంసిజి రంగాల షేర్లు లాభాలతో సెన్సెక్స్ 62 వేల పాయింట్లు సునాయాసంగా అధిగమించింది. హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, అపోలో హాస్పిటల్స్, బిపిసిఎల్, ఇన్ఫోసిస్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐటిసి, టిసిఎస్ వంటి షేర్లు లాప్ విన్నర్స్‌గా నిలిచాయి. బిస్లరీ కొనుగోలు వార్తలతో టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ దాదాపు 4శాతం పెరిగింది. సిప్లా, కోల్ ఇండియా, కోటక్ మహీంద్రా, టాటా మోటార్స్, బజాజ్ ఫిన్ సర్వ్ వంటి షేర్లు నష్టాల్లోముగిసాయి. డాలరుతోమారకంలో రూపాయి విలువ 26పైసలు పెరిగి రూ.81.63 వద్ద నిలిచింది.



## వాణిజ్యం

### కీస్టోన్‌కు లిస్టింగ్ జోష్

**ముంబై, నవంబరు 24:** గురువారం మార్కెట్లోకి అడుగుపెట్టిన కీస్టోన్ రియల్టర్స్ రియాల్టీ రంగంలో వ్యాపారం నిర్వహిస్తోంది. ఈ కంపెనీ 'రుస్తోమ్‌జీ' బ్రాండ్ పేరుతో ఆస్తులను విక్రయిస్తోంది. ఈ నెల 14న ప్రారంభమైన ఈ ఐపిఒ 16న ముగిసింది. ఐపిఒలో కంపెనీ 86,47,858 షేర్లను ఆఫర్ చేయగా, 1,73,72,367 షేర్లకు బిడ్లు దాఖలయ్యాయి. కీస్టోన్ రియల్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఐపిఒ స్టాక్ మార్కెట్లలో గురువారం లిస్ట్ చేయబడింది. లిస్టింగ్‌తో పాటు ఇన్వెస్టర్లకు కంపెనీ మంచి లాభాలను అందించింది. ఎన్ఎస్ఇలో ఒక్కో




షేరు రూ.555 చొప్పున, బిఎస్ఇలో షేర్ రూ.541 చొప్పున లిస్టయింది. లిస్టింగ్ తర్వాత బిఎస్ఇలో స్టాక్ రూ.568 మార్కుకు చేరింది. మార్కెట్లో లిస్టయిన తర్వాత స్టాక్ ప్రస్తుతం ఫ్లాట్‌గా కొనసాగుతున్నాయి. కీస్టోన్ రియల్టర్లు యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.190 కోట్లకుపైగా సేకరించారు. యాంకర్ ఇన్వెస్టర్లు అబుదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ, మోర్గాన్ స్టాన్లీ, సెంట్ కేపిటల్ ఒక్కొక్కటి 35శాతం వాటా కలిగి ఉన్నారు. యాంకర్ ఇన్వెస్టర్ పోర్షన్‌లో దేశీయ మ్యూచువల్ ఫండ్స్ ఆదిత్య బిర్లా మ్యూచువల్ ఫండ్, ఐడిఎఫ్‌సి మ్యూచువల్ ఫండ్, టాటా మ్యూచువల్ ఫండ్, క్వాంట్ మ్యూచువల్ ఫండ్ ఇన్వెస్ట్ చేశాయి. వీటితోడు ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ కూడా యాంకర్ ఇన్వెస్టర్లలో భాగంగా ఉన్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.